# SIVA PURANA
## KAILASA SAMHITHA

10



KAUSIKI

# శ్రీ శివ మహా పురాణము

## కైలాస సంహితము

శ్రీ గణేశాయ నమః

ఓం నమశ్శివాయ

# కైలాస సంహితా

## 1 – ముని ప్రశ్న వర్ణనము

**అథ షష్ఠీ కైలాససంహితా ప్రారభ్యతే।**

**నమశ్శివాయ సాంబాయ సగణాయ ససూనవే।**

**ప్రధానపురుషేశాయ సర్గస్థిత్యంతహేతవే ॥**

ఇపుడు ఆరవదియగు కైలాససంహిత ప్రారంభింపబడుచున్నది.

జగన్మాతతో, గణములతో మరియు పుత్రులతో కూడియున్నవాడు, ప్రకృతిని మరియు జీవులను నియంత్రించువాడు, సృష్టిస్థితిలయములకు కారణమైనవాడు అగు శివుని కొరకు నమస్కారము.

**ఋషయ ఊచుః।**

**శ్రుతోమాసంహితా రమ్యా నానాఖ్యానసమన్వితా।**

**కైలాససంహితాం బ్రూహి శివతత్త్వవివర్ధినీమ్ ॥**

ఋషులు ఇట్లు పలికిరి –

సుందరమైనది, అనేకములగు గాథలతో కూడియున్నది అగు ఉమాసంహితను విని యుం◌ంటిమి. శివతత్త్వమును విశేషముగా వర్ధిల్లజేసే కైలాససంహితను చెప్పుము.

**వ్యాస ఉవాచ।**

**శృణుత ప్రీతితో వత్సాః కైలాసాఖ్యాం హి సంహితామ్।**

**శివతత్త్వపరాం దివ్యాం వక్ష్యే వస్స్నేహతః పరామ్ ॥**

**హిమవచ్ఛిఖరే పూర్వం తపస్యంతో మహౌజసః।**

**వారాణసీం గంతుకామా మునయః కృతసంవిదః ॥**

**నిర్గత్య తస్మాత్సంప్రాప్య గిరేః కాశీం సమాహితాః।**

**స్నాతవ్యమేవేతి తదా దదృశుర్మణికర్ణికామ్ ॥**

**తత్ర స్నాత్వా సుసంతర్ప్య దేవాదీనథ జాహ్నవీమ్।**

**దృష్ట్వా స్నాత్వా మునీశాస్తే విశ్వేశం త్రిదశేశ్వరమ్ ॥**

**నమస్కృత్యాథ సంపూజ్య భక్త్యా పరమయాన్వితాః।**

**శతరుద్రాదిభిః స్తుత్వా స్తుతిభిర్వేదపారగాః ॥**

**ఆత్మానం మేనిరే సర్వే కృతార్థా వయమిత్యుత।**

**శివ ప్రీత్యా సుపూర్ణార్థాశ్శివభక్తిరతాస్సదా ॥**

తస్మిన్నవసరే సూతం పంచక్రోశదిదృక్షయా।
గత్వా సమాగతం వీక్ష్య ముదా తే తం వవందిరే ॥
సోఽపి విశ్వేశ్వరం సాక్షాద్దేవదేవముమాపతిమ్।
నమస్కృత్యాథ తైస్సాకం ముక్తి మండపమావిశత్ ॥
తత్రాసీనం మహాత్మానం సూతం పౌరాణికోత్తమమ్।
అర్ఘ్యాదిభిస్తదా సర్వే మునయస్సముపాచరన్ ॥
తతస్సూతః ప్రసన్నాత్మా మునీనాలోక్య సువ్రతాన్।
పప్రచ్ఛ కుశలాన్ తేఽపి ప్రోచుః కుశలమాత్మనః ॥
తే తు సంహృష్టహృదయం జ్ఞాత్వా తం వై మునీశ్వరాః।
ప్రణవార్థావగత్యర్థమూచుః ప్రాస్తావికం వచః ॥

వ్యాసుడు ఇట్లు పలికెను -

ఓ కుమారులారా! శివతత్త్వమును ప్రధానముగా ప్రతిపాదించునది, దివ్యమైనది, శ్రే◌ష్ఠమైనది అగు కైలాససంహితను మీకు ప్రేమతో చేప్పెదను. మీరు ప్రీతితో వినుడు. పూర్వము హిమవత్పర్వతశిఖరముపై తపస్సును చేయుచున్నవారు, మహాతేజశ్శాలురు, జ్ఞానులు అగు మహర్షులు వారాణసికి వెళ్లవలెనని సంకల్పించిరి. వారు దృఢనిశ్చయము గలవారై ఆ పర్వతమునుండి బయటకు వచ్చి కాశీని చేరుకొని తప్పనిసరిగా స్నానమును చేయవలెననీ సంకల్పించిరి. అపుడు వారికి మణికర్ణిక కానవచ్చెను. అపుడు ఆ మహర్షులు అచట స్నానమును చేసి దేవతలు, గంగ మొదలగు వారికి తర్పణములనిచ్చి దేవతలకు ప్రభువగు విశ్వేశ్వరుని దర్శించిరి . వేదవేత్తలగు ఆ ముని ప్రశ్న వర్ణనము

మహర్షులు అపుడు ఆయనకు నమస్కరించి పరమ భక్తితో చక్కగా కొలిచి శతరుద్రీ◌యము మొదలగు స్తోత్రములతో స్తుతించిరి. అపుడు శివుని యందలి ప్రీతిచే పూర్ణమైన పురుషార్థములు గలవారు, సర్వదా శివభక్తియందు ప్రీతి గల వారు అగు ఆ మహర్షులు అందరు తమను గురించి 'మేము కృతార్థులమైతిమి' అని తలపోసిరి. ఆ సమయములో పంచక్రోశము (విశ్వేశ్వరుని సన్నిధానమునకు ఆయిదు క్రోసుల దూరము వరకు గల పవిత్రభూమి) ను చూచు కోరికతో అచటకు విచ్చేసిన సూతుని గాంచి వారు ఆయనకు వద్దకు వెళ్లి నమస్కరించిరి. సాక్షాత్తుగా దేవతలకు ప్రభువు, పార్వతీపతి అగు విశ్వేశ్వరునకు నమస్కరించి ఆయన అపుడు వారితో కలిసి ముక్తిమండపములోనికి ప్రవేశించెను. మహాత్ముడు, పౌరాణికులలో శ్రేష్ఠుడు అగు సూతుడు అచట కూర్చునియుండగా, అపుడు ఆ మునులు అందరు ఆయనకు అర్ఘ్యము మొదలగు వాటితో పూజను చేసిరి. తరువాత ప్రసన్నమగు మనస్సు గల సూతుడు గొప్ప వ్రతనిష్ఠ గల ఆ మహర్షులను చూచి వారిని కుశల ప్రశ్నలను వేసెను. వారు తమ క్షేమ సమాచారమును ఆయనకు తెలిపిరి. సూతుని హృదయము ఆనందముతో కూడియున్నదని యెరింగి ఆ మహర్షులు ఓంకారము యొక్క అర్థమును తెలియుట కొరకై సందర్భానుసారముగా ఇట్లు పలికిరి.

**మునయ ఊచుః।**

వ్యాసశిష్య మహాభాగ సూత పౌరాణికోత్తమ।
ధన్యస్త్వం శివభక్తో హి సర్వవిజ్ఞానసాగరః ॥
భవంతమేవ భగవాన్ వ్యాసస్సర్వజగద్గురుః।
అభిషిచ్య పురాణానాం గురుత్వే సమయోజయత్ ॥
తస్మాత్పౌరాణికీ విద్యా భవతో హృది సంస్థితా।
పురాణాని చ సర్వాణి వేదార్థం ప్రవదంతి హి ॥
వేదాః ప్రణవసంభూతాః ప్రణవార్థో మహేశ్వరః।
అతో మహేశ్వరస్థానం త్వయి ధిష్ణ్యం ప్రతిష్ఠితమ్ ॥
త్వన్ముఖాబ్జపరిస్యందన్మకరందే మనోహరమ్।
ప్రణవార్థామృతం పీత్వా భవిష్యామో గతజ్వరాః ॥
విశేషతో గురుస్త్వం హి నాన్యో ఽ స్మాకం మహామతే।
పరం భావం మహేశస్య పరయా కృపయా వద ॥
ఇతి తేషాం వచః శ్రుత్వా సూతో వ్యాసప్రియస్సుధీః।
గణేశం షణ్ముఖం సాక్షాన్మహేశానం మహేశ్వరీమ్ ॥
శిలాదతనయం దేవం నందీశం సుయశాపతిమ్।
సనత్కుమారం వ్యాసం చ ప్రణిపత్యే దమబ్రవీత్ ॥

మునులు ఇట్లు పలికిరి -

ఓ మహాత్మా! సూతా! వ్యాసుని శిష్యుడవగు నీవు పౌరాణికులలో శ్రేష్ఠుడవు. శివభక్తుడవు, సకలవిజ్ఞానమునకు సముద్రమువంటి వాడవు అగు నీవు ధన్యుడవు. సకలజగత్తులకు గురువగు వ్యాసభగవానుడు నిన్ను మాత్రమే అభిషేకించి పురాణములకు గురువుగా నియమించెను. కావున ఈ పురాణవిద్య నీ హృదయములో నున్నది. పురాణములన్నియు వేదతాత్పర్యమును బోధించును గదా! వేదములు ఓంకారమునుండి పుట్టినవి. మహేశ్వరుడే ఓంకారముయొక్క అర్థము. కావున, మహేశ్వరుని ధామము నీయందు స్థిరముగా నిలబడి యున్నది. నీ ముఖారవిందమునుండి స్రవించే, తేనె వలె తియ్యనైన, ఓంకారముయొక్క అర్థము అనే అమృతమును ద్రావి మేము తాపమును పోగొట్టుకొనెదము. నీవు ప్రత్యేకించి మాకు గురుడవు. ఓ మహాబుద్ధిశాలీ! మాకు మరియొక గురువు లేడు. మహేశ్వరుని పరమతత్త్వమును మాకు దయతో చెప్పుము. వ్యాసునకు ప్రియమైనవాడు, గొప్ప బుద్ధిశాలి యగు సూతుడు వారి ఈ మాటను విని విఘ్నేశ్వరుని, కుమారస్వామిని, సాక్షాత్తుగా మహేశ్వరుని, పార్వతీదేవిని, శిలాదుని పుత్రుడు మరియు సుయశాదేవియొక్క భర్త అగు నందీశ్వరదేవుని, సనత్కుమారుని, వ్యాసుని నమస్కరించి ఇట్లు పలికెను .

సూత ఉవాచ।

సాధు సాధు మహాభాగా మునయః క్షీణకల్మషాః।
మతిర్దృఢతరా జాతి దుర్లభా సాపీ దుష్కృతామ్ ॥
పారాశర్యేణ గురుణా నైమిషారణ్యవాసినామ్।
మునీనాముపదిష్టం యద్వక్ష్యే తన్మునిపుంగవాః ॥
యస్య శ్రవణమాత్రేణ శివభక్తిర్భవేన్నృణామ్।
సావధానా భవంతో ఽ ద్య శృణ్వంతు పరయా ముదా ॥
స్వారోచిషేంతరే పూర్వం తపస్యంతో దృఢవ్రతాః।
ఋషయో నైమిషారణ్యే సర్వసిద్ధనిషేవితే ॥
దీర్ఘసత్రం వితన్వంతో రుద్రమధ్వరనాయకమ్।
ప్రీణయంతః పరం భావమైశ్వర్యం జ్ఞాతుమిచ్ఛవః ॥
నివసంతి స్మ తే సర్వే వ్యాసదర్శనకాంక్షిణః।
శివభక్తి రతా నిత్యం భస్మరుద్రాక్షధారిణః ॥
తేషాం భావం సమాలోక్య భగవాన్ బాదరాయణః।
ప్రాదుర్బభూవ సర్వాత్మా పరాశరతపఃఫలమ్ ॥
తం దృష్ట్వా మునయస్సర్వే ప్రహృష్టవదనే క్షణాః।
అభ్యుత్థానాదిభిస్సర్వైరుపచారైరుపాచరన్ ॥
సత్కృత్య ప్రదదుస్తస్మై సౌవర్ణం విష్టరం శుభమ్।
సుఖోపవిష్టస్స తదా తస్మిన్ సౌవర్ణవిష్టరే ॥
ప్రాహ గంభీరయా వాచా పారాశర్యో మహామునిః ॥

సూతుడు ఇట్లు పలికెను –

చాలా బాగున్నది. మహాత్ములారా! మీరు నశించిన పాపములు గల మహర్షులు. పాపాత్ములకు ు కలుగని మిక్కిలి దృఢమైన సద్బుద్ధి మీకు కలిగినది . ఓ మహర్షులారా! పరాశర పుత్రుడగు వ్యాసగురుదేవుడు నైమిషారణ్యములో నివసించే మునులకు దేనిని ఉపదేశించినాడో, దానిని నేను చెప్పెదను. దానిని వినుట మాత్రము చేతనే మానవులకు శివభక్తి కలుగును. మీరు ఇపుడు ఆ సావధానచిత్తులై వినుడు. పూర్వము స్వారోచిషమన్వంతరమునందు సిద్ధులందరిచే సేవించబడే నైమిషారణ్యమునందు దృఢమగు దీక్ష కలిగి ఋషులు తపస్సును చేయుచుండిరి. వారు చాలకాలము వరకు కొనసాగే సత్రయాగమును చేయుచూ, యజ్ఞమునకు ప్రభువగు రుద్రుని పరమైశ్వర్యముయొక్క తత్త్వమును తెలియగోరి ఆయనను పూజించుచుండిరి. శివభక్తియందు ప్రేమ గలవారు, నిత్యము భస్మను రుద్రాక్షలను ధరించువారు అగు వారందరు వ్యాసుని దర్శించే కుతూహలము గలవారై అచటనే నివసించుచుండిరి. పరాశరుని తపస్సు యొక్క ఫలరూపమై ఉదయించినవాడు, సర్వాత్మస్వరూపుడు అగు వ్యాసభగవానుడు వారి మనో భావమునెరింగి సాక్షాత్కరించెను. ఆయనను చూచి మునులందరు ఆనందముతో

నిండిన ముఖములు మరియు కన్నులు గలవారై ఎదురేగుట మొదలగు ఉపచారములన్నింటితో ఆయనను ఆదరించిరి. వారు ఆయనను సత్కరించి స్వచ్ఛమగు బంగరు ఆసనమును సమర్పించిరి. అపుడా పరాశర పుత్రుడగు వ్యాసమహర్షి దానిపై సుఖముగా కూర్చుండి గంభీరమగు వాక్కుతో నిట్లనెను.

**వ్యాస ఉవాచ।**

**కుశలం కిం ను యుష్మాకం ప్రబ్రూతాస్మిన్మహామఖే।**
**ఆర్చితః కిం ను యుష్మాభిస్సమ్యగధ్వరనాయకః ॥**
**కిమర్థమత్ర యుష్మాభిరధ్వరే పరమేశ్వరః।**
**స్వర్చితో భక్తి భావేన సాంబస్సంసారమోచకః ॥**
**యుష్మత్ప్రవృత్తిర్మే భాతి శుశ్రూషా పూర్వమేవ హి।**
**పరభావే మహేశస్య ముక్తి హేతోశ్శివస్య చ ॥**
**ఏవముక్తా మునీంద్రేణ వ్యాసేనామితతేజసా।**
**మునయో నైమిషారణ్యవాసినః పరమౌజసః ॥**
**ప్రణిపత్య మహాత్మానం పారాశర్యం మహామునిమ్।**
**శివానురాగసంహృష్టమానసం చ తమ బ్రువన్ ॥**

వ్యాసుడు ఇట్లు పలికెను -

మీరందరు కుశలమేనా? నాకీ సంగతిని చెప్పుడు. మీరీ యజ్ఞములో యజ్ఞప్రభువును చక్కగా పూజించినారా?మీరు ఈ యజ్ఞములో సంసారమునుండి విముక్తిని కలిగించువాడు, అంబాసమేతుడు అగు పరమేశ్వరుని భక్తి భావముతో చక్కగా కొలుచుటకు కారణమేమి? మీ ప్రవృత్తి నాకు ముందే తెలిసినది. మీరు మహేశ్వరుడు, ముక్తికి కారణమైనవాడు అగు శివుని పరతత్త్వమును వినగోరుచున్నారు. మహాతేజశ్శాలియగు వ్యాసమహర్షి ఇట్లు పలుకగా, గొప్ప తపశ్శక్తి గలవారు, నైమిషారణ్యమునందు నివసించువారు అగు మునులు మహాత్ముడు, పరాశర పుత్రుడు, శివునియందలి భక్తిచే సంతోషముతో నిండియున్న మనస్సుగల వాడు అగు ఆ మహర్షికి ప్రణమిల్లి ఆయనతో నిట్లనిరి.

మునయ ఊచుః।

భగవన్మునిశార్దూల సాక్షాన్నారాయణాంశజ।
కృపానిధే మహాప్రాజ్ఞ సర్వవిద్యాధిప ప్రభో ॥
త్వం హి సర్వజగద్భక్తుర్మహాదేవస్య వేధసః।
సాంబస్య సగణస్యాస్య ప్రసాదానాం నిధిస్స్వయమ్ ॥
త్వత్పదాబ్జరసాస్వాదమధుపాయితమానసాః।
కృతార్థా వయమద్యైవ భవత్పాదాబ్జదర్శనాత్ ॥
త్వదీయచరణాంభోజదర్శనం ఖలు పాపినామ్।
దుర్లభం లబ్ధమస్మాభిస్స్వస్మాత్సు కృతినో వయమ్ ॥
అస్మిన్ దేశే మహాభాగ నైమిషారణ్యసంజ్ఞకే।
దీర్ఘసత్రాన్వితాస్సర్వే ప్రణవార్థప్రకాశకాః ॥
శ్రోతవ్యః పరమేశాన ఇతి కృత్వా వినిశ్చితాః।
పరస్పరం చింతయంతః పరం భావం మహేశితుః ॥
అజ్ఞాతవంత ఏవైతే వయం తస్మాద్భవాన్ ప్రభో।
ఛత్తుమర్హతి తాన్ సర్వాన్ సంశయానల్పచేతసామ్ ॥
త్వదన్యస్సంశయస్యాస్య ఛేత్తా న హి జగత్త్రయే।
తస్మాదపారగంభీరవ్యామోహాబ్ధౌ నిమజ్జతః ॥
తారయస్వ శివజ్ఞానపోతేనాస్మాన్ దయానిధే।
శివసద్భక్తితత్త్వార్థం జ్ఞాతుం శ్రద్ధాలవో వయమ్ ॥
ఏవమభ్యర్థితస్తత్ర మునిభిర్వేదపారగైః।
సర్వవేదార్థవిన్ముఖ్యశుకతాతో మహామునిః।
వేదాంతసారసర్వస్వం ప్రణవం పరమేశ్వరమ్ ॥
ధ్యాత్వా హృత్కర్ణికామధ్యే సాంబం సంసారమోచకమ్।
ప్రహృష్టమానసో భూత్వా వ్యాజహార మహామునిః ॥

ఇతి శ్రీశివమహాపురాణే కైలాససంహితాయాం మునిప్రశ్నవర్ణనం నామ ప్రథమోఽధ్యాయః ॥

మునులు ఇట్లు పలికిరి -

ఓ దయానిధీ! ప్రభూ! మహాబుద్ధిశాలివగు నీవు విద్యలన్నింటియందు సమర్థుడవు. నీవు సకలజగత్తును సృష్టించి పాలించువాడు, జగన్మాతతో మరియు గణములతో కూడియున్నవాడు అగు మహాదేవుని అనుగ్రహములకు స్వయముగా నిధి వంటి వాడవు . నీ పాదపద్మముల రసమును ఆస్వాదించే తుమ్మెదలవంటి మనస్సులు గల మేము ఈనాడు నీ పాదపద్మముల దర్శనముచే కృతార్థులమైతిమి. నీ పాదపద్మముల దర్శనము పాపాత్ములకు లభింప శక్యము కానిది. కాని, అది మాకు లభించుటచే, మేము పుణ్యాత్ములము. ఓ మహాత్మా! నైమిషారణ్యమనే ఈ స్థానములో దీర్ఘకాలము కొనసాగే సత్రయాగమును చేయుచున్న మునులు అందరు ఓంకారముయొక్క అర్థమును తెలియగోరుచున్నారు. పరమేశ్వరుని గురించి వినవలెనని వారు దృఢనిశ్చయముతో నున్నారు. వారు ఒకరితో నొకరు మహేశ్వరుని పరమతత్త్వమును గురించి చర్చించుకొనుచున్నారు . కానీ, అట్టి మేము ఆ తత్త్వమును తెలియలేకపోతిమి. ఓ ప్రభూ! కావున, అల్ప ప్రజ్ఞ గల మా సంశయములనన్నింటినీ నీవు నివారించ తగుదువు. ముల్లోకములలో నీవు తప్ప ఇతరులు ఈ సంశయమును తీర్చలేరు. కావున, ఆవలి ఒడ్డు లేని లోతైన అజ్ఞానసముద్రములో మునిగిపోవుచున్న మమ్ములను శివజ్ఞానము అనే పడవతో గట్టెక్కించుము. ఓ దయానిధీ! మేము శివుని యందలి సద్భక్తియొక్క తత్త్వమును తెలియవలెననే శ్రద్ధను కలిగియున్నాము. ఆ సమయములో వేదవేత్తలగు మునులచే ఈ విధముగా ప్రార్థింపబడిన వాడై, సకలవేదముల అర్థమునెరింగినవారిలో ప్రముఖుడు, శుకుని తండ్రి అగు వ్యాసమహర్షి వేదాంతముల సారసర్వస్వమనదగిన ఓంకారమును, మరియు జగన్మాతతో కూడియున్న వాడు, సంసారమునుండి విముక్తినిచ్చువాడు అగు పరమేశ్వరుని హృదయపద్మమధ్యములో ధ్యానించి, ఆనందముతో నిండిన మనస్సు గలవాడై ఇట్లు పలికెను .

శ్రీ శివమహాపురాణములోని కైలాససంహితయందు ముని ప్రశ్నవర్ణనమనే మొదటి అధ్యాయము ముగిసినది.

## 2 – పార్వతీదేవి పరమేశ్వరుని ప్రశ్నించుట

**వ్యాస ఉవాచ।**

**సాధు పృష్టమిదం విప్రా భవద్భిర్భాగ్యవత్తమైః।**
**దుర్లభం హి శివజ్ఞానం ప్రణవార్థప్రకాశకమ్ ॥**
**యేషాం ప్రసన్నో భగవాన్ సాక్షాచ్ఛూలవరాయుధః।**
**తేషామేవ శివజ్ఞానం ప్రణవార్థప్రకాశకమ్ ॥**
**జాయతే న హి సందేహో నేతరేషామితి శ్రుతిః।**
**శివభక్తివిహీనానామితి తత్త్వార్థనిశ్చయః ॥**
**దీర్ఘసత్రేణ యుష్మాభిర్భగవానంబికాపతిః।**
**ఉపాసిత ఇతీదం మే దృష్టమద్య వినిశ్చితమ్ ॥**
**తస్మాద్వక్ష్యామీ యుష్మాకమితిహాసం పురాతనమ్।**
**ఉమామహేశసంవాదరూపమద్భుతమాస్తికాః ॥**
**పురాఖిలజగన్మాతా సతీ దాక్షాయణీ తనుమ్।**
**శివనిందా ప్రసంగేన త్యక్త్వా చ జనకాధ్వరే ॥**
**తపః ప్రభావాత్సా దేవీ సుతాఽభూత్ హిమవద్గిరేః।**
**శివార్థమతపత్సా వై నారదస్యోపదేశతః ॥**
**తస్మిన్ భూధరవర్యే తు స్వయంవరవిధానతః।**
**దేవేశే చ కృతోద్వాహే పార్వతీ సుఖమాప సా ॥**
**తత్రైకస్మిన్మహాదేవీ సమయే పతినా సహ।**
**సూపవిష్టా మహాశైలే గౌరీ దేవమభాషత ॥**

వ్యాసుడు ఇట్లు పలికెను –

ఓ బ్రాహ్మణులారా! భాగ్యవంతులగు మీరు చక్కగా ప్రశ్నించితిరి. ఓంకారముయొక్క అర్థమును ప్రకాశింపజేసే శివజ్ఞానము తేలికగా దొరికేది కాదు. గొప్ప శూలమును ఆయుధముగా దాల్చే శివభగవానుడు సాక్షాత్తుగా ఎవరికి ప్రసన్నుడగునో, వారికి మాత్రమే ఓంకారముయొక్క అర్థమును ప్రకాశింపజేసే శివజ్ఞానము కలుగును. దీనిలో సందేహము లేదు. శివభక్తి లేని ఇతరులకు ఆ జ్ఞానము కలుగదని వేదము చెప్పుచున్నది. ఇది నిశ్చయముగా యథార్థము. మీరు దీర్ఘమగు సత్రయాగముచే పార్వతీపతియగు శివుని ఉపాసించుచున్నారను విషయమును నేనీ నాడు కన్నులారా చూచి నిశ్చయించు కొంటిని. ఓ ఆస్తికులారా! కావున, మీకు పూర్వకాలమునకు చెందిన, పార్వతీపరమేశ్వరుల సంవాదరూపమైన అద్భుతగాథను చెప్పెదను. పూర్వము సకలజగత్తులకు తల్లి, దక్షపుత్రి అగు సతీదేవి తండ్రియొక్క యజ్ఞములో శివుడు నిందింపబడిన సందర్భములో దేహమును చాలించెను, ఆ దేవి తపస్సు యొక్క ప్రభావముచే హిమవత్పర్వతుని కుమార్తెయై, నారదుని ఉపదేశము వలన శివుని కొరకై ఆ గొప్ప పర్వతమునందు తపస్సును చేసెను. దేవదేవుడగు శివుడు ఆ పార్వతిని స్వయంవరపద్ధతిచే వివాహమాడగా,

ఆమె సుఖించెను. తరువాత ఒకనాడు మహాదేవియగు ఆ గౌరి భర్తతో గూడి గొప్పది యగు హిమవత్పర్వతమునందు కూర్చుండి శివునితో నిట్లనెను.

**మహాదేవ్యువాచ।**

**భగవన్ పరమేశాన పంచకృత్యవిధాయక।**
**సర్వజ్ఞ భక్తి సులభ పరమామృతవిగ్రహ ॥**
**దాక్షాయణీం తనుం త్యక్త్వా తవ నిందా ప్రసంగతః।**
**ఆసమద్య మహేశాన పుత్రీ హిమవతో గిరేః ॥**
**కృపయా పరమేశాన మంత్రదీక్షావిధానతః।**
**మాం విశుద్ధాత్మతత్త్వస్థాం కురు నిత్యం మహేశ్వర ॥**
**ఇతి సంప్రార్థితో దేవ్యా దేవశ్శీతాంశుభూషణః।**
**ప్రత్యువాచ తతో దేవీం ప్రహృష్టేనాంతరాత్మనా ॥**

మహాదేవి ఇట్లు పలికెను –

ఓ భగవాన్! పరమేశ్వరా! సృష్టిస్థితిలయతిరోధానానుగ్రహములనే అయిదు జగత్కార్యములను చేయువాడవు నీవే. సర్వమును తెలిసిన వాడవు, పరమ- అమృతమగు మోక్షమే స్వరూపముగా గలవాడవు అగు నీవు భక్తిచే తేలికగా లభించెదవు . ఓ మహేశ్వరా! నిన్ను నిందించే ప్రసంగము వలన నేను దక్షపుత్రికరూపములో నున్న దేహమును విడిచి ఇప్పుడు హిమవత్పర్వతుని పుత్రికనై యున్నాను. ఓ పరమేశ్వరా! మహేశ్వరా! నీవు దయతో నాకు మంత్రదీక్షను ఇచ్చి నేను నిత్యము విశుద్ధమగు ఆత్మతత్త్వమునందు ఉండునట్లు చేయుము. చంద్రశేఖరుడగు శివుడు ఈ విధముగా పార్వతీదేవిచే ప్రార్థించబడినవాడై, అపుడు సంతోషముతో నిండిన మనస్సుతో ఆ దేవిని ఉద్దేశించి ఇట్లు పలికెను .

**మహాదేవ ఉవాచ**

**ధన్యా త్వం దేవదేవేశి యది జాతేదృశీ మతిః।**
**కైలాసశిఖరం గత్వా కరిష్యే త్వాం చ తాదృశీమ్ ॥**
**తతో హిమవతో గత్వా కైలాసం భూధరేశ్వరమ్।**
**జగౌ దీక్షావిధానేన ప్రణవాదీన్మనూన్ క్రమాత్ ॥**
**ఉక్త్వా మంత్రాంశ్చ తాం దేవీం కృత్వా శుద్ధాత్మని స్థితామ్।**
**సార్ధం దేవ్యా మహాదేవో దేవోద్యానం గతో ఽ భవత్ ॥**
**తతస్సుమాలినీముఖ్యైర్దేవ్యాః ప్రియసఖీజనైః।**
**సమాహృతైః ప్రఫుల్లైస్తైః పుష్పైః కల్పతరూద్భవైః ॥**
**అలంకృత్య మహాదేవీం స్వాంకమారోప్య శంకరః।**
**ప్రహృష్టవదనస్తస్థౌ విలోక్య చ తదాననమ్ ॥**
**తతః ప్రియకథా జాతాః పార్వతీపరమేశయోః।**
**హితాయ సర్వలోకానాం సాక్షాచ్ఛృత్యర్థసమ్మతాః ॥**

తదా సర్వజగన్మాతో భర్తురంకం సమాశ్రితా।
విలోక్య వదనం భర్తురిదమాహ తపోధనాః ॥

మహాదేవుడు ఇట్లు పలికెను -

దేవతలకు దేవతవగు ఓ ఈశ్వరీ! ఇట్టి సంకల్పము కలుగుటచే నీవు ధన్యురాలవు. కైలాసపర్వతశిఖరమునకు వెళ్లిన పిదప నిన్ను నీవు కోరిన విధముగా చేసెదను . అపుడు ఆయన హిమవత్పర్వతమునుండి పర్వత రాజమగు కైలాసమునకు వెళ్లి ఆమెకు దీక్షావిధానపూర్వకముగా ఓంకారము మొదలగు మంత్రములను క్రమముగా బోధించెను. మహాదేవుడు మంత్రములను చెప్పి ఆ దేవి శుద్ధమగు ఆత్మయందు నిష్ఠ కలిగియుండునట్లు చేసి ఆ దేవితో కూడి దేవతల ఉద్యానవనమునకు వెళ్లెను . తరువాత సుమాలిని మొదలగు పార్వతీదేవి యొక్క చెలికత్తెలు కల్పవృక్షమునుండి పుట్టి వికసించియున్న పుష్పములను తీసుకువచ్చిరి. శంకరుడు మహాదేవిని వాటితో అలంకరించి ఆమెను తన అంకముపై కూర్చుండబెట్టుకొని ఆమె ముఖమును చూచి ఆనందముతో నిండిన ముఖము గలవాడై ఉండెను. తరువాత పార్వతీపరమేశ్వరులు సర్వప్రాణుల క్షేమమును కోరి వేదార్థముతో సరిపోలియున్న ప్రీతికరమగు సంభాషణమును చేసిరి. ఓ తపశ్శాలులారా! ఆపుడు సకలజగత్తులకు తల్లియగు పార్వతి భర్తయొక్క అంకమునాశ్రయించి ఉన్నదై భర్తయొక్క ముఖమును చూచి ఇట్లు పలికేను.

శ్రీదేవ్యువాచ।

ఉపదిష్టాస్త్వయా దేవ మంత్రాస్స ప్రణవా మతాః।
తత్రాదౌ శ్రోతుమిచ్ఛామి ప్రణవార్థం వినిశ్చితమ్ ॥
కథం ప్రణవ ఉత్పన్నః కథం ప్రణవ ఉచ్యతే।
మాత్రాః కతి సమాఖ్యాతాః కథం వేదాదిరుచ్యతే ॥
దేవతాః కతి చ ప్రోక్తాః కథం వేదాదిభావనా।
క్రియాః కతివిధాః ప్రోక్తా వ్యాప్యవ్యాపకతా కథమ్ ॥
బ్రహ్మణి పంచ మంత్రేఽస్మిన్ కథం తిష్ఠంత్యను క్రమాత్।
కలాః కతి సమాఖ్యతాః ప్రపంచాత్మకతా కథమ్ ॥
వాచ్యవాచకసంబంధస్థానాని చ కథం శివ।
కోఽత్రాధికారీ విజ్ఞేయో విషయః క ఉదాహృతః ॥
సంబంధః కోఽత్ర విజ్ఞేయః కిం ప్రయోజనముచ్యతే।
ఉపాసకస్తు కింరూపః కిం వా స్థానముపాసనమ్ ॥
ఉపాస్యం వస్తు కింరూపం కిం వా ఫలముపాసితుః।
అనుష్ఠానవిధిః కో వా పూజాస్థానం చ కీం ప్రభో ॥
పూజాయాం మండలం కిం వా కిం వా ఋష్యాదికం హర।
న్యాసజాపవిధిః కో వా కో వా పూజావిధిక్రమః ॥
ఏతత్సర్వం మహేశాన సమాచక్ష్వ విశేషతః।
శ్రోతుమిచ్ఛామి తత్త్వేన యద్యస్తి మయి తే కృపా ॥

**ఇతి దేవ్యా సమావృష్టో భగవానీందుభూషణః।**

**తాం ప్రశస్య మహేశానీం వక్తుం సముపచక్రమే ॥**

**ఇతి శ్రీశివమహాపురాణే కైలాససంహితాయాం పార్వతీకృత ప్రశ్నవర్ణనం నామ ద్వితీయోఽధ్యాయః ॥**

శ్రీపార్వతీదేవి యిట్లు పలికెను -

ఓ దేవా! నీవు ఓంకారముతో సహా మంత్రములను ఉపదేశించితివి. వాటిలో ముందుగా ఓంకారముయొక్క అర్థమును నేను నిశ్చయముగా తెలియగోరుచున్నాను. ఓంకారము ఎట్లు పుట్టినది? అది ఎట్లు ఉచ్చరింపబడును? దానికి ఎన్ని మాత్రలు గలవు? అది వేదమునకు ఆది అని చెప్పుటకు కారణమేమి? దేవతలు ఎందరు? ఓంకారము వేదమునకు కారణము అని భావించే విధానమేట్టిదీ? కర్మలు ఎన్ని రకములు? వాటికి ఫలములతో గల కారణకార్యభావము ఎట్టిది? ఈ మంత్రములో అయిదు బ్రహ్మలు క్రమములో ఎట్లు ఉండును? కళలు ఎన్ని అని చెప్పబడినవి? ఓంకారము ప్రపంచమునకు ఆత్మ ఎట్లు అగుచున్నది? ఓ శివా! ఓంకారమునకు దానిచే బోధించబడే ఈశ్వరునకు గల సంబంధమెట్టిది? అక్షరములనుచ్చరించే స్థానములేయ్యవి? దీనియందు యెవ్వడు అధికారియని గ్రహించదగును? దీనికి విషయము ఏది? ఇచట సంబంధమును ఎట్లు తెలియవలెను? దీనికి ప్రయోజనమేమీ? ఉపాసకుని స్వరూపమెట్టిది? ఉపాసనకు స్థానము ఏది? ఉపాసింపబడే వస్తువుయొక్క స్వరూపమెట్టిది? ఉపాసకునకు లభించే ఫలము ఏది? అనుష్టానమును చేయు విధానమయ్య ది? ఓ ప్రభూ! పూజకు స్థానము ఏది? పూజలో మండలము ఏది? ఓ హరా! ఋషి మొదలగు వారు ఎవ్వరు? న్యాసమును చేసి జపించు విధమెయ్యది? పూజను చేసే విధానము మరియు క్రమము ఏది? ఓ మహేశ్వరా! ఈ సర్వమును వివరముగా చెప్పుము. నీకు నా యందు దయ ఉన్నచో, నేను ఈ విషయములను యథాతథముగా వినగోరుచున్నాను, ఆ దేవి ఇట్లు చక్కగా ప్రశ్నించగా, చంద్రశేఖరుడగు శివభగవానుడు ఆ మహేశ్వరిని ప్రశంసించి చెప్పుటకు ఉపక్రమించెను.

శ్రీ శివమహాపురాణములోని కైలాససంహితయందు పార్వతీదేవి శివుని ప్రశ్నించుటను వర్ణించే రెండవ అధ్యాయము ముగిసినది.

# 3 – ఓంకార స్వరూపము – సన్న్యాస పద్ధతి

**ఈశ్వర ఉవాచ।**

**శృణు దేవి ప్రవక్ష్యామి యన్మాం త్వం పరిపృచ్ఛసి।**
**తస్య శ్రవణమాత్రేణ జీవస్సాక్షాచ్ఛివో భవేత్ ॥**
**ప్రణవార్థపరిజ్ఞానమేవ జ్ఞానం మదాత్మకమ్।**
**బీజం తత్సర్వవిద్యానాం మంత్రం ప్రణవనామకమ్ ॥**
**అతిసూక్ష్మం మహార్థం చ జ్ఞేయం తద్వటబీజవత్।**
**వేదాది వేదసారం చ మద్రూపం చ విశేషతః ॥**
**దేవో గుణత్రయాతీతస్సర్వజ్ఞస్సర్వకృత్ప్రభుః।**
**ఓమిత్యేకాక్షరే మంత్రే స్థితోఽహం సర్వగశ్శివః ॥**
**యదస్తి వస్తు తత్సర్వం గుణ ప్రాధాన్య యోగతః।**
**సమస్తం వ్యస్తమపి చ ప్రణవార్థం ప్రచక్షతే ॥**
**సర్వార్థసాధకం తస్మాదేకం బ్రహ్మైతదక్షరమ్।**
**తేనోమితి జగత్కృత్స్నం కురుతే ప్రథమం శివః ॥**
**శివో వా ప్రణవో హ్యేష ప్రణవో వా శివః స్మృతః।**
**వాచ్యవాచకయోర్భేదో నాత్యంతం విద్యతే యతః ॥**
**తస్మాదేకాక్షరం దేవం మాం చ బ్రహ్మర్షయో విదుః।**
**వాచ్యవాచకయోరైక్యం మన్యమానా విపశ్చితః ॥**
**అతస్తదేవ జానీయాత్ప్ర ణవం సర్వకారణమ్।**
**నిర్వికారీ ముముక్షుర్మాం నిర్గుణం పరమేశ్వరమ్ ॥**
**ఏనమేవ హి దేవేశి శర్వమంత్రశిరోమణిమ్।**
**కాశ్యామహం ప్రదాస్యామి జీవానాం ముక్తి హేతవే ॥**

ఈశ్వరుడు ఇట్లు పలికెను –

ఓ దేవీ! వినుము. నీవు నన్ను ప్రశ్నించిన విషయమును చెప్పగలను. దీనిని విన్నంనంత మాత్రాన జీవుడు సాక్షాత్తుగా శివుడు అగును. ఓంకారముయొక్క అర్థమును తెలియుట యనగా నా స్వరూపమగు జ్ఞానమును పొందుటయే. ఓంకారము అనే మంత్రమునకు ప్రణవము అని పేరు. అది ఉపాసనలన్నింటికీ మూలము. అది మర్రిచెట్టు విత్తనము వలె మిక్కిలి సూక్ష్మమైనది మరియు గొప్ప అర్థము గలది. వేదమునకు కారణమైనది, వేదముల సారము అగు ఓంకారము విశేషించి నా స్వరూపమే యగుచున్నది . ప్రకాశస్వరూపుడను, సత్త్వరజస్తమోగుణములకు అతీతుడను, సర్వమునెరింగిన వాడను, సర్వమును సృష్టించిన వాడను, సర్వజగన్నాథుడను, సర్వవ్యాపకుడను, మంగళకరుడను అగు నేను ఓం అనే ఒకే అక్షరము గల మంత్రమునందు ప్రతిష్ఠితుడనై యున్నాను. సత్త్వరజస్తమోగుణముల కలయికలోని హెచ్చు తగ్గుల వలన ఈ జగత్తులోని సకలపదార్థములు నిర్మాణమై యున్నవి. ఈ సమస్తము, దానిలోని విభిన్నములగు

అంశములతో సహా ఓంకారముయొక్క అర్థములో అంతర్గతమగునని మహర్షులు చెప్పుచున్నారు. కావున, ఈ అక్షరము సర్వజగత్తునకు అధిష్టానము, అవినాశి యగు పరంబ్రహ్మమే యగుచున్నది. శివుడు సృష్ట్యాదియందు ఈ అక్షరముచే సకలజగత్తును సృష్టించును. శివుడే ఓంకారమనియు, ఓంకారమే శివుడనియు చెప్పబడినది. ఏలయనగా, వాచకమగు ఓంకారమునకు వాచ్యమగు శివునకు భేదము లేశమైననూ లేదు, కావున, ఓంకారస్వరూపుడనగు దేవునిగా నన్ను బ్రహ్మర్షులు తెలియుచున్నారు. విద్వాంసులు వాచకమగు ఓంకారమునకు వాచ్యమగు పరంబ్రహ్మతో ఐక్యమును భావన చేయుచున్నారు. కావున, ముముక్షువు మనస్సులో వికారములు లేనివాడై, సర్వజగత్కారణము, నిర్గుణుడను, పరమేశ్వరుడను అగు నేను ఓంకారస్వరూపుడనని తెలియవలెను, దేవతలకు ప్రభ్వియగు ఓ దేవీ! కావుననే, నేను జీవులు ముక్తిని పొందుట కొరకై కాశీలో సర్వమంత్రములలో శ్రేష్టమైన ఈ ఓంకారమును మాత్రమే ఉపదేశించెదను.

**తత్రాదౌ సంప్రవక్ష్యామి ప్రణవో ద్ధారమంబికే।**
**యస్య విజ్ఞానమాత్రేణ సిద్ధిశ్చ పరమా భవేత్ ॥**
**నివృత్తిముద్ధరేత్పూర్వమింధనం చ తతః పరమ్।**
**కాలం సముద్ధరేతశ్చాద్దండమీశ్వరమేవ చ ॥**
**వర్ణపంచకరూపోఽయమేవం ప్రణవ ఉద్ధృతః।**
**త్రిమాత్రబిందునా దాత్మా ముక్తిదో జపతాం సదా ॥**
**బ్రహ్మాదిస్థావరాంతానాం సర్వేషాం ప్రాణినాం ఖలు।**
**ప్రాణః ప్రణవ ఏవాయం తస్మాత్ప్ర ణవ ఈరితః ॥**
**అద్యం వర్ణమకారం చ ఉకారముత్తరే తతః।**
**మకారం మధ్యత్తశ్చైవ నాదాంతం తస్య చోమితి ॥**
**జలవద్వర్ణమాద్యం తు దక్షిణే చోత్తరే తథా।**
**మధ్యే మకారం శుచివదోంకారే మునిసత్తమ ॥**
**అకారశ్చాప్యు కారోఽయం మకారశ్చ త్రయం క్రమాత్।**
**తిస్రో మాత్రాస్సమాఖ్యాతా అర్ధమాత్రా తతః పరమ్ ॥**
**అర్ధమాత్రా మహేశాని బిందునాదస్వరూపిణీ।**
**వర్ణనీయా న వై చాద్దా జ్ఞేయా జ్ఞానిభిరేవ సా ॥**
**ఈశానస్సర్వవిద్యానామిత్యాద్యాః శ్రుతయః ప్రియే।**
**మత్త ఏవ భవంతీతి వేదాస్సత్యం వదంతి హి ॥**
**తస్మాద్వేదాదిరేవాహం ప్రణవో మమ వాచకః।**
**వాచకత్వానమైషో ఽపి వేదాదిరితి కథ్యతే ॥**

ఓ అంబికా! నీవు అడిగిన ప్రశ్నలలో ముందుగా ఓంకారముయొక్క ఉద్ధా◌ ్ధారము (మంత్రరహస్యములను బయటకు తీయుట, అనగా విడివిడిగా తెలుసుకొనుట) ను చెప్పెదను. దీనిని తెలియుట చేతనే పరమసిద్ధి (మోక్షము) లభించును. ముందుగా నివృత్తి (ఆపివేయుట)ని, తరువాత క్రమముగా

ఇంధనమును, కాలమును, దండము (నియమము) ను మరియు ఈశ్వరుని ఉద్ధారము చేయవలెను. ఈ విధముగా మూడు మాత్రలు, బిందువు, నాదము అను అయిదు వర్ణములతో కూడియున్న స్వరూపము గల ప్రణవమును ఉదారము చేసి నిత్యము జపించువారికి అది ముక్తిని ఇచ్చును. బ్రహ్మ మొదలుకొని గడ్డిపోచ వరకు గల సకలప్రాణుల ప్రాణము ఈ ఓంకారమే. కావుననే, దీనికి ప్రణవమను పేరు వచ్చినది. ఓంకారమునకు అకారము మొదటి వర్ణము; తరువాతిది ఉకారము; మధ్యమునందు మకారము గలదు ; అది నాదముతో అంతమగును. ఓ మహర్షీ! ఓంకారమునందు మొదటి వర్ణము దక్షిణదిక్కునందు గలదు. అది జలస్వరూపము. మధ్యమవర్ణమగు మకారము ఉత్తరమునందు గలదు. అది అగ్ని స్వరూపము . క్రమముగా అకార, ఉకార, మకారములు మూడు మాత్రలు. తరువాతి భాగము సగము మాత్ర అని చెప్పబడినది . ఓ మహేశ్వరీ! బిందువు, నాదము కలిసి అర్ధమాత్ర యగును. జ్ఞానులచే మాత్రమే తెలియబడే ఈ అర్ధమాత్రను సాక్షాత్తుగా వర్ణించుట శక్యము కాదు . ఓ ప్రియురాలా! వేదములు నానుండియే పుట్టుననే సత్యమును 'ఈశానస్సర్వవిద్యానామ్' మొదలైన శ్రుతివాక్యములు చెప్పుచున్నవి. కావున, వేదమునకు ఆదిలోనుండే (కారణమైన) ఓంకారము నన్ను బోధించును. నన్ను బోధించుచుండుట చేతనే ఓంకారముకూడ వేదమునకు ఆది (కారణము) అని వర్ణించబడుచున్నది.

**అకారస్తు మహద్బీజం రజస్స్రష్టా చతుర్ముఖః।**
**ఉకారః ప్రకృతిర్యోనిస్సత్త్వం పాలయితా హరః ॥**
**మకారః పురుషో బీజీ తమస్సంహారకో హరః।**
**బిందుర్మహేశ్వరో దేవస్తిరోభావ ఉదాహృతః ॥**
**నాదస్సదాశివః ప్రోక్తస్సర్వానుగ్రహకారకః।**
**నాదమూర్ధని సంచింత్యః పరాత్పరతరశ్శివః ॥**
**స సర్వజ్ఞస్సర్వకర్తా సర్వేశో నిర్మలో ఽ వ్యయః।**
**అనిర్దేశ్యః పరంబ్రహ్మ సాక్షాత్సదసతః పరః ॥**
**అకారాదిషు వర్ణేషు వ్యాపకం చోత్తరోత్తరమ్।**
**వ్యాప్యం త్వధస్తనం వర్ణమేవం సర్వత్ర భావయేత్ ॥**
**సద్యాదీశానపర్యంతాన్యకారాదిషు పంచసు।**
**స్థితాని పంచ బ్రహ్మాణి తానీ మన్మూర్తయః క్రమాత్ ॥**
**అష్టౌ కలాస్సమాఖ్యాతా అకారే సద్యజాశ్శివే।**
**ఉకారే వామరూపిణ్య స్త్ర యోదశ సమీరితాః ॥**
**అష్టావఘోరరూపిణ్యో మకరే సంస్థితాః కలాః।**
**బిందౌ చతస్రస్సంభూతాః కలాః పురుషగోచరాః ॥**
**నాదే పంచ సమాఖ్యాతాః కలా ఈశాససంభవాః।**
**షడ్విధైక్యానుసంధానాత్ర పంచాత్మకతోచ్యతే ॥**

**మంత్రో యంత్రం దేవతా చ ప్రపంచో గురురేవ చ।**

**శిష్యశ్చ షట్ పదార్థానామేషామర్థం శృణు ప్రియే ॥**

అకారము సర్వజగత్తునకు బీజమగు మహత్తత్త్వమునకు, రజోగుణమునకు, సృష్టికర్తయగు బ్రహ్మగారికి, ఉకారము మహత్తత్త్వమునకు కూడ కారణమగు మాయాశక్తికి, సత్త్వగుణమునకు, జగత్పరిపాలకుడగు. విష్ణువునకు ప్రతీక, మకారము మాయాశక్తిసమేతుడగు ఈశ్వరునకు, తమోగుణమునకు, సంహారకుడగు రుద్రునకు ప్రతీక. బిందువు ప్రకాశస్వరూపుడగు మహేశ్వరునకు, తిరోభావము (కార్యజగత్తు కారణరూపములోనికి విలీనము కాగా, ఆ కారణము కూడ పరమాత్మలో విలీనమగుట) నకు ప్రతీకయని చెప్పబడినది. సర్వము మరల అనుగ్రహించే సదాశివునకు నాదము ప్రతీకయని చెప్పబడినది. సర్వజగత్కారణమగు ప్రకృతికంటే పరుడగు శివుని నాదముయొక్క అగ్రమునందు భావన చేయవలెను. ఆయనయే సర్వమును తెలిసినవాడు, సర్వమును సృష్టించువాడు, సర్వమును పాలించువాడు. శుద్ధుడు, నాశము లేనివాడు, శబ్దములచే సాక్షాత్తుగా నిర్దేశింప శక్యము కానివాడు, కార్యకారణములకు అతీతుడు అగు పరబ్రహ్మ సాక్షాత్తుగా ఆ సదాశివుడే. ఈ ప్రణవములోని అకారము మొదలగు వర్ణములలో తరువాతి వర్ణము దానికి ముందుండే వర్ణమును వ్యాపించును. అనగా, పూర్వవర్ణము వ్యాప్యము కాగా, ఉత్తరవర్ణము వ్యాపకమగును. ప్రణవమంతటా ఈ విధముగా భావన చేయవలెను. సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశానులు అనే నా స్వరూపములై యున్న ఐదు బ్రహ్మలు అకారము మొదలగు అయిదు వర్ణములయందు క్రమముగా ప్రతిష్ఠితులై యున్నారు, ఓ పార్వతీ! అకారమునందు సద్యోజాతుని నుండి పుట్టిన ఎనిమిది కళలు, ఉకారమునందు వామదేవస్వరూపములగు పదమూడు కళలు గలవని చెప్పబడినది, మకారమునందు అఘోరస్వరూపములగు ఎనిమిదీ కళలు గలవు బిందువునందు తత్పురుషస్వరూపములగు నాలుగు కళలు ఉద్భవించి యున్నవి. నాదమునందు ఈశానునినుండి పుట్టిన అయిదు కళలు గలవు. ఆరు విధముల ఐక్యమును అనుసంధానము (భావన) చేయుటచే ప్రణవము ప్రపంచమునకు ఆత్మయగునని చెప్పబడినది. మంత్రము, యంత్రము, దేవత, ప్రపంచము, గురువు, శిష్యుడు అనునవి ఆ ఆరు తత్త్వములు. ఓ ప్రియురాలా! ఈ ఆరు పదార్థముల తత్త్వమును గురించి వినుము .

**పంచవర్ణసమష్టిస్స్యాన్మంత్రః పూర్వముదాహృతః।**

**స ఏవ యంత్రతాం ప్రాప్తో వక్ష్యే తన్మండలక్రమమ్ ॥**

**యంత్రం తు దేవతారూపం దేవతా విశ్వరూపిణీ।**

**విశ్వరూపో గురుః ప్రోక్తశ్శిష్యో గురువపుః స్మృతః ॥**

**ఓమితీదం సర్వమితి సర్వం బ్రహ్మేతి చ శ్రుతేః।**

**వాచ్యవాచకసంబంధో ఒ ప్యయమేవార్థ ఈరితః ॥**

**ఆధారో మణిపూరశ్చ హృదయం తు తతః పరమ్।**

**విశుద్ధిరాజ్ఞా చ తతశ్శక్తిశ్శాంతిరితి క్రమాత్ ॥**

స్థానాన్యేతాని దేవేశి శాంత్యతీతం పరాత్పరమ్।
అధికారీ భవేద్యస్య వైరాగ్యం జాయతే దృడమ్ ॥
విషయస్స్యామహం దేవి జీవబ్రహ్మైక్యభావనాత్।
సంబంధం శృణు దేవేశి విషయస్సమ్య గీరితః ॥
వామదేవస్వరూపములగు పదమూ ॥
జీవాత్మనోర్మయా సార్ధమైక్యస్య ప్రణవస్య చ।
వాచ్యవాచకభావోఽ త్ర సంబంధస్సముదీరితః ॥
వ్రతాదినిరతశ్శాంతస్తపస్వీ విజితేంద్రియః।
శౌచాచారసమాయుక్తో భూదేవో వేదనిష్ఠితః ॥
విషయేషు విరక్తస్సన్నైహికాముష్మికేషు చ।
దేవానాం బ్రహ్మణోఽ పీహ లోకజేషు శివ వ్రతీ ॥
సర్వశాస్త్రా ర్థతత్త్వజ్ఞం వేదాంతజ్ఞానపారగమ్।
ఆచార్యముపసంగమ్య యతిం మతిమతాం వరమ్ ॥
దీర్ఘదండప్రణామాద్యైస్తోషయేద్యతతస్సుధీః।
శాంతాదిగుణసంయుక్తశ్శిష్యస్సౌశీల్యవాన్ వరః ॥

ఈ అయిదు వర్ణముల కలయికయే మంత్రమగునని పూర్వములో చెప్పియుంటిని. ఆ మంత్రమే యంత్రరూపమును దాల్చును. దానీ మండలముల క్రమమును చెప్పెదను . యంత్రము దేవతయొక్క స్వరూపము. దేవత జగత్స్వరూపిణి. గురువు జగత్స్వరూపుడని చెప్పబడినది. శిష్యుడు గురువుయొక్క శరీరమని ఋషులు చెప్పుచున్నారు . ఈ సర్వము ఓంకారమే అనియు, సర్వము బ్రహ్మమేననియు వేదము చెప్పుచున్నది. కావున, ఓంకారము వాచకము, బ్రహ్మ వాచ్యము అనే సంబంధము కూడ ఇదే విషయమును చెప్పుచున్నది . దేవతలకు ప్రభ్వియగు ఓ పార్వతీ ఆధారము, మణిపూరము, హృదయము, విశుద్ధి, ఆజ్ఞ, శక్తి, శాంతీ అనునవి క్రమముగా ఒకదానిపై మరియొకటి ఉండును. ఇవి స్థానములని చెప్పబడినవి. శాంతికి పైన పరాత్పరుడగు సదాశివుడు ఉండును. ఎవనికి దృఢమగు వైరాగ్యము కలుగునో, వాడే అధికారి. జీవబ్రహ్మల ఏకత్వము భావన చేయబడును. కావున, ధ్యానమునకు విషయము నేనే అగుచున్నాను. దేవతలకు ప్రభ్వియగు ఓ పార్వతీ! విషయమును చక్కగా చెప్పియుంటిని. ఇపుడు సంబంధమును వినుము. జీవుడు, ఆత్మ అనువాటికి నాతో అభేదము వాచ్యము. ఓంకారము వాచకము. ఈ సందర్భములో ఇదియే సంబంధమని చెప్పబడినది . వ్రతము మొదలగు వాటియందు చాల ప్రీతి గలవాడు, శాంతస్వభావము గలవాడు, తపశ్శాలి, ఇంద్రియములను జయించినవాడు, శుచిశుభ్రతలు గలవాడు, సచ్ఛీలము గలవాడు, బ్రాహ్మణుడు, వేదమునందు నిష్ఠ గలవాడు, ఇహలోకమునందలి భోగములయందు మాత్రమే గాక పరలోకములో దేవతల భోగములయందు కూడ వైరాగ్యము గలవాడు, శివదీక్ష గలవాడు, మంచి బుద్ధి గలవాడు, శమదమాదిగుణసంపన్నుడు, సౌశీల్యము గలవాడు అగు శిష్య శ్రేష్ఠుడు సకలశాస్త్ర ముల సారమునెరిగినవాడు, వేదాంతజ్ఞానమునందు నిష్ణాతుడు,

బుద్ధిమంతులలో శ్రేష్ఠుడు, సన్న్యాసీ అగు ఆచార్యుని వద్దకు వెళ్లి, సాష్టాంగనమస్కారము మొదలగు వాటిచే ప్రయత్నపూర్వకముగా ఆయనను సంతోష పెట్టవలెను .

యో గురుస శివః ప్రోక్తో యశ్శివస్స గురుస్స్మృతః।
ఇతి నిశ్చిత్య మనసా స్వవిచారం నివేదయేత్ ॥
లబ్ధానుజ్ఞస్తు గురుణా ద్వాదశాహం పయోవ్రతీ।
సముద్రతీరే నద్యాం చ పర్వతే వా శివాలయే ॥
శుక్లపక్షే తు పంచమ్యామే కాదశ్యాం తథాపి వా।
ప్రాతస్స్నాత్వా తు శుద్ధాత్మా కృతనిత్య క్రియస్సుధీః ॥
గురుమాహూయ విధినా నాందీశ్రాద్ధం విధాయ చ।
క్షౌరం చ కారయిత్వాఽథ కక్షోపస్థవివర్జితమ్ ॥
కేశశ్మశ్రునఖానాం వై స్నాత్వా నియతమానసః।
సక్తుం ప్రాశ్యాథ సాయాహ్నే స్నాత్వా సంధ్యాముపాస్య చ ॥
సాయమౌపాసనం కృత్వా గురుణా సహితో ద్విజః।
శాస్త్రో కదక్షిణాం దత్వా శివాయ గురురూపిణే ॥
హోమద్రవ్యాణి సంపాద్య స్వసూత్రోక్తవిధానతః।
అగ్నిమాధాయ విధివల్లౌకికాదివిభేదతః ॥
ఆహితాగ్నిస్తు యః కుర్యాత్ప్రా జాపత్యేష్టినాహితే।
శ్రౌతే వైశ్వానరే సమ్యక్ సర్వవేద సదక్షిణమ్ ॥
అథాగ్నిమాత్మన్యారోప్య బ్రాహ్మణః ప్రవ్రజేద్గృహాత్।
శ్రపయిత్వా చరుం తస్మిన్ సమీదన్నాజ్య భేదతః ॥
పౌరుషేణైవ సూక్తేన హుత్వా ప్రత్యృచమాత్మవాన్।
హుత్వా చ సౌవిష్టకృతీం స్వసూత్రోక్తవిధానతః ॥

ఎవడు గురువో, వాడే శివుడు. ఎవడు శివుడో, వాడే గురువు అని మహర్షులు చెప్పిరి. ఈ విషయమును మనస్సులో నిశ్చయించుకొని తన మనస్సులోని భావమును గురువునకు నివేదించవలెను. సద్బుద్ధి గల బ్రాహ్మణుడగు సాధకుడు గురువుయొక్క అనుజ్ఞను పొంది పన్నెండు రోజులు పాలను మాత్రమే ఆహారముగా తీసుకొని, సముద్రతీరమునందు గానీ, నదీతీరమునందు గానీ, పర్వతమునందు గానీ, శివాలయమునందు గాని, శుక్లపక్ష పంచమినాడు గాని, ఏకాదశి నాడు గానీ, ఉదయమే స్నానమును చేసి పవిత్రమగు అంతఃకరణము గలవాడై నిత్యకర్మలను ఆచరించి, గురువును ఆహ్వానించి యథావిధిగా నాందీశ్రాద్ధమును చేసి, క్షౌరకర్మయందు కక్షములను గుహ్యమును విడిచిపెట్టి శిరోజములను గెడ్డమును మీసమును గోళ్లను తీసివేసి, తరువాత స్నానమును చేసి, ఏకాగ్రమగు మనస్సు గలవాడై, పిండిని భుజించి, తరువాత సాయంకాలమునందు స్నానమును చేసి సంధ్యావందనమును చేసి, గురువుతో కూడి సాయంకాల- ఔపాసనమును చేసి, గురువు రూపములోనున్న శివునకు

శాస్త్రోక్తమగు దక్షిణను ఇచ్చి, హోమద్రవ్యములను సంపాదించి, స్వశాఖాసూత్రములో చెప్పిన విధముగా యథావిధిగా లౌకికాగ్ని మొదలగు విభేదములను అనుసరించి అగ్నిని ప్రతిష్ఠించవలెను . ఆహితాగ్నియగు బ్రాహ్మణుడు ప్రాజాపత్యేష్టిచే ఆధానము చేయబడిన శ్రేతాగ్నియందు చక్కగా ఆహుతులను సమర్పించి సమస్తసంపదను దక్షిణగా ఇచ్చి, తరువాత ఆ అగ్నినీ తన యందు ఆరోపించుకొని, ఇంటినీ విడిచి సన్న్యసించవలెను. తరువాత, ఆతడు స్థిరచిత్తము గల వాడై చరువు (హోమద్రవ్యము) ను వండి ఆ అగ్నియందు సమిధలు, అన్నము, నెయ్యి మొదలగు వివిధద్రవ్యములన, పురుషసూక్తమును పఠిస్తూ ప్రతి ఋక్కునకు అంతమునందు హోమము చేసి స్వశాఖాసూత్రములో చెప్పబడిన విధముగా స్విష్టకృత్ హోమమును చేయవలెను .

**హుత్వోపరిష్టాత్తంత్రం చ తేనాగ్నేరుత్తరే బుధః।**
**స్థిత్వాసనే జపేన్మౌనీ చేలాజినకుశోత్తరే।**
**యావద్బ్రాహ్మముహూర్తం తు గాయత్రీం దృఢమానసః ॥**
**తతస్స్నాత్వా యథాపూర్వం శ్రపయిత్వా చరుం తతః।**
**పౌరుషం సూక్తమారభ్య విరజాంతం హువేద్బుధః ॥**
**వామదేవమతేనాపి శౌనకాదిమతేన వా।**
**తత్ర ముఖ్యం వామదేవ్యం గర్భయుక్తో యతో మునిః ॥**
**హోమశేషం సమాప్యాథ ప్రాతరౌపాసనం హువేత్।**
**తతోఽగ్నిమాత్మన్యారోప్య ప్రాతస్సంధ్యాముపాస్య చ ॥**
**సవితర్యుదితే పశ్చాత్సావిత్రీం ప్రావిశేత్క్ర మాత్।**
**ఏషణానాం త్రయం త్యక్త్వా ప్రేషముచ్చర్య చ క్రమాత్ ॥**
**శిఖోపవీతే సంత్యజ్య కటిసూత్రాదికం తతః।**
**విసృజ్య ప్రాఙ్ముఖో గచ్ఛేదుత్తరాశాముఖోఽపి వా ॥**
**గృహ్ణీయాద్దండకౌపీనాద్యుచితం లోకవర్తనే।**
**విరక్తశ్చేన్న గృహ్ణీయాల్లోకవృత్తివిచారణే ॥**
**గురోస్సమీపం గత్వాఽథ దండవత్ప్రణమేత్త్రయమ్।**
**సముత్థాయ తతస్తిష్ఠేద్గురుపాదసమీపతః ॥**
**తతో గురుస్సమాదాయ విరజానలజం సితమ్।**
**భస్మ తేనైవ తం శిష్యం సముద్ధూళ్య యథావిధి ॥**

తరువాత ఆ విద్వాంసుడు తంత్రోక్తవిధానముగా కూడ హోమమును చేసి, అగ్నికి ఉత్తర దిక్కునందు వస్త్రము, మృగచర్మము మరియు దర్భలతో రచింపబడిన ఆసనమునందు కూర్చుండి దృఢమగు చిత్తము గలవాడై బ్రాహ్మముహూర్తము వరకు గాయత్రిని జపించవలెను. తరువాత ఆ విద్వాంసుడు స్నానమును చేసి యథావిధిగా హోమము కొరకై అన్నమును వండి పురుషసూక్తముతో మొదలిడి విరజాసూక్తము వరకు హోమమును చేయవలెను.

ఈ ప్రక్రియను వామదేవమహర్షి చెప్పిన విధముగా గానీ, శౌనకాది మునులు చెప్పిన విధముగా గాని చేయవచ్చును. కాని వామదేవమహర్షి తల్లి గర్భమునందుండగనే జ్ఞాని యైనాడు గాన, ఆయన చెప్పిన పద్ధతి శ్రేష్ఠము. తరువాత శేషహోమమును పూర్తి చేసి, ప్రాతరౌపాసనమును చేయవలెను. తరువాత అగ్నిని తనయందు ఆరోపించుకొని, ప్రాతస్సంధ్యావందనమును చేసి, సూర్యోదయమైన తరువాత గాయత్రీమంత్రమును జపించవలెను. తరువాత క్రమముగా మూడు ఏషణలను (సంతానము, ధనము, పరలోకములయందు గల ఆసక్తి) విడిచి పెట్టి ప్రేష (సన్న్యసించే సమయములో చెప్పే) మంత్రములను ఉచ్చరించి, పిలక, యజ్ఞోపవీతము, మొలత్రాడు మొదలగు వాటిని పరిత్యజించి, తూర్పు దిక్కు వైపునకు గానీ, ఉత్తరము వైపునకు గాని వెళ్లవలెను. తరువాత లోకములో సంచరించుటకు తగిన దండమును, కౌపీనమును స్వీకరించవలెను. అతడు లోకవ్యవహారమునందు, లోకసంచారమునందు ఇష్టము లేని వాడైనచో, వాటిని స్వీకరించనక్కర లేదు. తరువాత అతడు గురువు వద్దకు వెళ్లి మూడుసార్లు సాష్టాంగ నమస్కారమును చేయవలెను. తరువాత గురువునకు సమీపములో నిలబడవలెను. అపుడు గురువు వీరజాహోమము చేయగా మిగిలి యున్న తెల్లని భస్మను తీసుకొని, దానిని శిష్యునికి యథావిధిగా పూయవలెను.

**అగ్నిరిత్యాదిభిర్మంత్రైః స్త్రీ పుండ్రం ధారయేత్తతః।**
**హృత్పంకజే సమాసీనం మాం త్వయా సహ చింతయేత్ ॥**
**హస్తం నిధాయ శిరసి శిష్యస్య ప్రీతమానసః।**
**ఋష్యాదిసహితం తస్య దక్షకర్ణే సముచ్చరేత్ ॥**
**ప్రణవం త్రిప్రకారం తు తతస్తస్యార్థమాదిశేత్।**
**షడ్విధార్థం పరిజ్ఞానసహితం గురుసత్తమః ॥**
**ద్విషట్ ప్రకారం స గురుం ప్రణమ్య భువి దండవత్।**
**తదధీనో భవేన్నిత్యం వేదాంతం సమ్యగభ్యసేత్ ॥**
**మామేవ చింతయేన్నిత్యం పరమాత్మానమాత్మని।**
**విశుద్ధే నిర్వికారే వై బ్రహ్మ సాక్షిణమవ్యయమ్ ॥**
**శమాదిధర్మనిరతో వేదాంతజ్ఞానపారగః।**
**అత్రాధికారీ స ప్రోక్తో యతిర్విగతమత్సరః ॥**
**హృత్పుండరీకం విరజం విశోకం విశదం పరమ్।**
**అష్టపత్రం కేసరాఢ్యం కర్ణికోపరి శోభితమ్ ॥**
**ఆధారశక్తిమారభ్య త్రితత్త్వాంతమయం పదమ్।**
**విచింత్య మధ్యతస్తస్య దహరం వ్యోమ భావయేత్ ॥**
**ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్మాం త్వయా సహ।**
**చింతయేన్మధ్యతస్తస్య నిత్యముద్యుక్తమానసః ॥**
**ఏవంవిధోపాసకస్య మల్లోకగతిమేవ చ।**
**మత్తో విజ్ఞానమాసాద్య మత్సాయుజ్యఫలం లభేత్ ॥**

ఇతి శ్రీ శివమహాపురాణే కైలాససంహితాయాం సన్న్యాసపద్ధతివర్ణనం నామ తృతీయోఽధ్యాయః ॥

తరువాత ఓ "అగ్నిరితి" అని మొదలయ్యే మంత్రముతో త్రిపుండ్రమును ధరిం◌ిపజేయవలెను. హృదయపద్మమునందు నీతో గూడి ప్రతిష్ఠితుడనై యున్న నన్ను ధ్యానించవలెను . ప్రీతితో నిండిన మనస్సు గల గురువు శిష్యుని శిరస్సుపై చేతిని ఉంచి వాని కుడి చెవిలో ఋషి మొదలగు వాటితో కూడియున్న ప్రణవమంత్రమును మూడు సార్లు చక్కగా ఉచ్చరించవలెను. ఆ గురుశ్రేష్ఠుడు తరువాత ఉపాసనా (స్వానుభవ) సహితముగా దాని ఆరు విధముల అర్థమును బోధించవలెను . ఆ శిష్యుడు గురువునకు పన్నెండు సార్లు భూమిపై సాష్టాంగముగా ప్రణమిల్లి నిత్యము గురువునకు వశుడై యుండి, వేదాంతమును చక్కగా అభ్యసించవలెను. ఆతడు నిత్యము పరిశుద్ధమైన, వికారములు లేని మనస్సులో సాక్షిస్వరూపుడను, వినాశము లేనివాడను, పరంబ్రహ్మను, పరమాత్మను అగు నన్ను మాత్రమే ధ్యానించవలేను. శమదమాదిధర్మములయందు నిత్యము ప్రీతి గలవాడు, వేదాంతజ్ఞానమునందు నిష్ణాతుడు, మాత్సర్యము లేనివాడు అగు ఆ యతి ఈ ధ్యానమునందు అధికారము గలవాడని చెప్పబడినది. దోషములు లేనిది, శోకము లేనిది, శ్రేష్టమైనది, ఎనిమిది పత్రములు గలది, కేసరములతో శోభిల్లునది, తొడిమకు పై భాగమునందు విరాజిల్లునది, మూలాధారశక్తితో మొదలిడి మూడు తత్త్వములకు పైన ఉండునది అగు హృదయపద్మమనే ఈశ్వరధామమును భావన చేసి దాని మధ్యలో దహరాకాశము (ఈశ్వరస్థానము) ను భావన చేయవలెను. పరబ్రహ్మస్వరూపమైన ఓం అనే ఏకాక్షరమంత్రమును ఉచ్చరిస్తూ నీతో గూడియున్న నన్ను ఆ హృదయాకాశమధ్యములో నిత్యము స్థిరమగు మనస్సుతో ధ్యానించవలెను. ఓ ప్రియురాలా! ఈ విధముగా ఉపాసించు సాధకుడు నా లోకమును పొంది నానుండి విజ్ఞానమును పొంది నా సాయుజ్యము అనే ఫలమును పొందును .

శ్రీ శివమహాపురాణములోని కైలాససంహితయందు సన్న్యాసపద్ధతి వర్ణనము అనే మూడవ అధ్యాయము ముగిసినది .

# 4 – సన్న్యాస నియమములు

**ఈశ్వర ఉవాచ।**

**అతః వరం ప్రవక్ష్యామి సన్న్యాసాహ్నికకర్మ చ।**
**తవ స్నేహాన్మహాదేవి సంప్రదాయానురోధతః ॥**
**బ్రాహ్మే ముహూర్త ఉత్థాయ శిరసి శ్వేతపంకజే।**
**సహస్రారే సమాసీనం గురుం సంచింతయేద్యతిః ॥**
**శుద్ధస్ఫటికసంకాశం ద్వినేత్రం వరదాభయే।**
**దధానం శివసద్భావమేవాత్మని మనోహరమ్ ॥**
**భావోపనీతైస్సంపూజ్య గంధాదిభిరను క్రమాత్।**
**బద్ధాంజలిపుటో భూత్వా నమస్కుర్యాద్గురుం తతః ॥**
**ప్రాతః ప్రభృతీ సాయాంతే సాయాది ప్రాతరంతతః।**
**యత్కరోమి మహాదేవ తదస్తు తవ పూజనమ్ ॥**
**ప్రతివిజ్ఞాప్య గురవే లబ్ధానుజ్ఞప్తతో గురోః।**
**నిరుద్ధ ప్రాణ ఆసీనో విజితాత్మా జితేంద్రియః ॥**
**మూలాదిబ్రహ్మరంధ్రాంతం షట్ చక్రం పరిచింతయేత్।**
**విద్యుత్కోటీసమప్రఖ్యం సర్వతేజోమయం పరమ్ ॥**
**తన్మధ్యే చింతయేన్మాం చ సచ్చిదానందవిగ్రహమ్।**
**నిర్గుణం పరమం బ్రహ్మ సదాశివమనామయమ్ ॥**
**సోఽహమస్మీతి మతిమాన్మదైక్యమనుభూయ చ।**
**బహిర్నర్గత్య చ తతో దూరం గచ్ఛేద్య థాసుఖమ్ ॥**
**వస్త్రే ణాచ్ఛాద్య మతిమాన్ శిరో నాసికయా సహ।**
**విశోధ్య దేహం విధివత్తృణమాధాయ భూతలే ॥**
**గృహీతశిశ్న ఉత్థాయ తతో గచ్ఛేజలాశయమ్।**
**ఉద్ధృత్య వార్య థాన్యాయం శౌచం కుర్యాదతంద్రితః ॥**

ఈశ్వరుడిట్లు పలికెను –

ఓ మహాదేవీ! నీయందు నాకు గల ప్రేమచే నేనీపైన సంప్రదాయానుసారముగా సన్న్యా◌్న్యాసియొక్క దినచర్యను గురించి చెప్పెదను. సన్న్యాసి బ్రాహ్మముహూర్తమునందు నిద్రలేచి, శిరస్సునందు తెల్లని పద్మము రూపములో నుండే సహస్రారచక్రమునందు కూర్చుండియున్న గురువును భావన చేయవలెను. స్ఫటికమువలె స్వచ్ఛమైనవాడు, రెండు నేత్రములు గలవాడు, వరద-అభయముద్రలను – దాల్చియున్నవాడు, మనస్సునకు ఆహ్లాదమును కలిగించువాడు, శివస్వరూపుడు ఆగు గురువునకు మనస్సులో భావనలచే సంపాదింపబడిన గంధము మొదలగు ద్రవ్యములతో చక్కగా క్రమములో సర్వోపచారములను చేసి, తరువాత చేతులను జోడించి నమస్కరించవలెను. ఓ

మహాదేవా! నేను ఉదయము మొదలిడి సాయంకాలము వరకు, సాయంకాలము మొదలిడి ఉదయము వరకు ఏయే పనులను చేయుదునో, అవి అన్నియు నీ ఆరాధనయే అగుగాక! తరువాత గురువునకు విన్నవించి, ఆయన అనుమతిని (మానసికముగా)' తీసుకొని, కూర్చుండి ప్రాణాయామమును చేసి మనస్సును ఇంద్రియములను దేహమును జయించి, మూలాధారము మొదలుకొని బ్రహ్మరంధ్రము వరకు ఆరు చక్రములను (స్వాధిష్ఠాన, మణిపూర, అనాహత, విశుద్ధి, ఆజ్ఞా చక్రములు) ధ్యానము చేయవలెను. బ్రహ్మరంధ్రమునకు మధ్యలో కోటి మెరుపులతో సమానమగు తేజస్సు కలిగినట్టియు, సర్వశ్రేష్ఠమగు తేజోమయమగు నా సచ్చిదానందమూర్తిని ధ్యానించవలెను. నిర్గుణపరబ్రహ్మ, దోషరహితుడు అగు సదాశివుని "సోఽహమస్మి (సదాశివుడు నేనే అగుచున్నాను)' అని భావన చేసి ఆ సదాశివునితో ఏకత్వమునను భవించి, తరువాత బయటకు వచ్చి సుఖముగా దూరమునకు వెళ్లవలెను. సావధానచిత్తుడగు ఆ యతి శిరస్సుపై వస్త్రమును కప్పుకొని ముక్కునకు వస్త్రమును కట్టుకొని నేలపై గడ్డిని ఉంచి దేహమును శోధించి చేతితో గుహ్యమును ధరించి పైకి లేచి తరువాత జలాశయమునకు వెళ్లి నీటిని గ్రహించి జాగరూకతతో శౌచమునాచరించవలెను.

**హస్తౌ పాదౌ చ సంశోధ్య ద్విరాచమ్యోమితీ స్మరన్।**
**ఉత్తరాభిముఖో మౌనీ దంతధావనమాచరేత్ ॥**
**తృణపర్ణైస్సదా కుర్యాదమామేకాదశీం వినా।**
**ఆపాం ద్వాదశగండూషైర్ముఖం సంశో ధయేత్తతః ॥**
**ద్విరాచమ్య మృదా తోయైః కటిశౌచం విధాయ చ।**
**అరుణో దయకాలే తు స్నానం కుర్యాన్మృదా సహ ॥**
**గురుం సంస్మృత్య మాం చైవ స్నానసంధ్యాద్యమాచరేత్।**
**విస్తారభయతో నోక్తమత్ర ద్రష్టవ్యమన్యతః ॥**
**ఆబధ్య శంఖముద్రాం చ ప్రణవేనా భిషేచయేత్।**
**శిరసి ద్వాదశావృత్త్యా తదర్ధం వా తదర్ధకమ్ ॥**
**తీరమాగత్య కౌపీనం ప్రక్షాల్యాచమ్య చ ద్విధా।**
**ప్రోక్షయేత్ప్రణవేనైవ వస్త్ర మంగోపమార్జనమ్ ॥**
**ముఖం ప్రథమతో మృజ్య శిర ఆరభ్య సర్వతః।**
**తేనైవ మార్జయేద్దేహం స్థిత్వా చ గురుసన్నిధౌ ॥**
**ఆబధ్యా ద్యామతశ్శుద్ధం కౌపీనం చ సడో రకమ్।**
**తతస్సంధారయేద్భస్మ తద్విధిః ప్రోచ్యతేఽ ద్విజే ॥**
**ద్విరాచమ్య సమాదాయ భస్మ సద్యా దిమంత్రితః।**
**అగ్నిరిత్యాదిభిర్మంత్రై రభిమంత్ర్య స్పృశేత్తనుమ్ ॥**
**ఆపో వేత్యభిమంత్ర్యాథ జలం తేనైవ సేచయేత్।**
**ఓమాపో జ్యోతిరిత్యుక్త్వా మానస్తోకేతి మంత్రతః ॥**

ఓమాపో జ్యోతిరిత్యుక్త్వా మానస్తోకేతి మంత్రతః ॥

సంమర్ద్య కబలద్వంద్వం కుర్యాదేకం తు పంచధా।

శిరోవదనహృద్గుహ్యపదేషు పరమేశ్వరి ॥

ఈశానాది సమారభ్య సద్యాంతం పంచభిః క్రమాత్।

ఉద్ధూల్య కబలం పశ్చాత్ప్రణవేనాభిషేచయేత్ ॥

సర్వాంగం చ తతో హస్తౌ ప్రక్షాల్యాన్యత్సమాహరేత్।

సమర్చ్య పూర్వవత్తత్తు త్రిపుండ్రాంస్తేన ధారయేత్ ॥

చేతులను, కాళ్లను కడుగుకొని రెండు సార్లు ఆచమనమును చేసి ఓంకారమును స్మరిస్తూ ఉత్తరము వైపునకు తిరిగి మౌనముగా పళ్లను తోముకొనవలెను. అమావాస్యనాడు, ఏకాదశి నాడు పళ్లను తోముకొనుటకు గడ్డిని కాని, ఆకులను కాని వాడరాదు. మిగిలిన రోజులలో వాటితో మాత్రమే తోముకొనవలెను. పన్నెండు సార్లు నీటిని పుక్కిలించి తరువాత ముఖమును కడుగుకొన వలెను. రెండు సార్లు ఆచమనమును చేసి మట్టితో మరియు నీటితో వెనుక భాగమును శుద్ధి చేసి అరుణోదయకాలము (సూర్యోదయమునకు అరగంట ముందు) మట్టితో స్నానమును చేయవలెను. గురువును మరియు నన్ను స్మరిస్తూ స్నానమును సంధ్యావందనము మొదలగు వాటిని చేయవలెను. ఆ వివరములను విస్తారమగుననే భయముతో ఇక్కడ చెప్పుట లేదు. వాటిని మరియొక చోట చూచి తెలుసుకొన వలెను. అర చేతులతో శంఖముద్రను పట్టి దానితో నీటిని తీసుకొని ఓంకారమును ఉచ్చరిస్తూ పన్నెండు లేదా ఆరు, లేదా మూడు పర్యాయములు తలపై అభిషేకించుకొనవలెను, ఒడ్డు పైకి వచ్చి, కౌపీనమును ఉతుకుకొని రెండు సార్లు ఆచమనమును చేసి వస్త్రముపై నీటిని చల్లి ఒంటిని తుడుచుకొనవలెను. ముందుగా ముఖమును తుడుచుకొనీ, తరువాత శిరస్సుతో మొదలిడి దేహమును అంతటా అదే వస్త్రముతో తుడుచుకొని, గురువు సన్నిధిలో నిలబడవలెను. శుభ్రమగు లంగోటాను ముడి ఎడమ వైపునకు వచ్చు విధముగా కట్టుకొని, తరువాత భస్మను ధరించవలెను. ఓ పార్వతీ! ఆ విధానమును చెప్పుచున్నాను. రెండు సార్లు ఆచమనమును చేసి సద్యోజాతమంత్రముతో భస్మను తీసుకొని " అగ్నిరితి" అను మంత్రముతో దానిని అభిమంత్రించి దేహమును స్పృశించవలెను. తరువాత ఆపో వా అను మంత్రముతో నీటిని అభిమంత్రించి దానితో భస్మను తడుపవలెను. ఓ పరమేశ్వరీ! ఓమాపో జ్యోతిః, మానస్తోకే అను మంత్రములను పఠించి, దానిని ముద్ద చేసి, రెండు ముద్దలుగా విభజించి, ఒక ముద్దను మరల అయిదు భాగములుగా చేసి, శిరస్సు, ముఖము, హృదయము, గుహ్యము, పాదములు అను స్థానములయందు 'ఈశానః' అను మంత్రముతో మొదలిడీ సద్యోజాతమంత్రము వరకు అయిదు మంత్రములను క్రమముగా పఠిస్తూ ధరించవలెను. తరువాత, దేహమంతటా ఓంకారమును ఉచ్చరిస్తూ ఆ భస్మను పూసుకొనవలెను. తరువాత చేతులను కడుగుకొని రెండవ ముద్దను తీసుకొని దానిని పూర్వమునందు వలెనే చక్కగా పూజించి దానితో త్రిపుండ్రము (లలాటముపై మూడు రేఖలు) ను ధరించవలెను .

త్రియాయుష్యైస్త్ర్యంబకైశ్చ ప్రణవేన శివేన చ।
శిరస్యథ లలాటే చ వక్షసి స్కంధ ఏవ చ ॥
పంచీకరణముచ్చార్య భావయేత్స్వగురుం బుధః।
వక్ష్యమాణప్రకారేణ ప్రాణాయామాన్ షడాచరేత్ ॥
నా భౌ బాహ్వోస్సంధిషు చ పృష్ఠే చైవ యథాక్రమమ్।
ప్రక్షాల్య హస్తౌ చ తతో ద్విరాచమ్య యథావిధి ॥
దక్షహస్తేన సంగృహ్య జలం వామేన పాణినా।
సమాచ్ఛాద్య ద్విషడ్వారం ప్రణవేనాభిమంత్రయేత్ ॥
ఏవం త్రివారం సంప్రోక్ష్య శిరసి త్రిః పిబేత్తతః।
సమాహితేన మనసా ధ్యాయన్నోంకారమీశ్వరమ్ ॥
సౌరమండలమధ్యస్థం సర్వతేజోమయం పరమ్।
అష్టబాహుం చతుర్వక్త్ర మర్ధనారీకమద్భుతమ్ ॥
సర్వాశ్చర్యగుణోపేతం సర్వాలంకారశోభితమ్।
ఏవం ధ్యాత్వాఽథ విధివద్దద్యాదర్ఘ్యత్రయం తతః ॥
అష్టోత్తరశతం జప్త్వా ద్విషడ్వారం తు తర్పయేత్।
పునరాచమ్య విధి వత్ప్రా ణాయామత్రయం చరేత్ ॥
పూజాసదనమాగచ్ఛేన్మనసా సంస్మరన్ శివమ్।
ద్వారమాసాద్య ప్రక్షాల్య పాదౌ మౌనీ ద్విరాచమేత్ ॥
ప్రవిశేద్విధినా తత్ర దక్షపాదపురస్సరమ్।
మండపాంతస్సుధీస్తత్ర మండలం రచయేత్క్ర మాత్ ॥
ఇతి శ్రీశివమహాపురాణే కైలాససంహితాయాం సన్న్యాసాచారవర్ణనం
నామ చతుర్థోఽధ్యాయః ॥.

త్రియాయుషమంత్రమును, త్ర్యంబకమంత్రమును ఒక్కొక్కటి మూడు సార్లు చొప్పున జపించి ఓంకారమును నమశ్శివాయ మంత్రమును పఠించి శిరస్సు, లలాటము, వక్షఃస్థలము, భుజములు అను స్థానములయందు భస్మను ధరించవలెను, అపుడు విద్వాంసుడగు ఆ యతి పంచీకరణమంత్రమునుచ్చరించి తన గురువును భావన చేయవలెను. తరువాత చెప్పబోవు విధములో ఆరు ప్రాణాయామములను చేయవలెను (26), తరువాత నాభి, రెండు బాహువులు, వాటి సంధులు, వీపు అను స్థానములను క్రమముగా స్పృశించి, యథావిధిగా ఆచమనమును చేసి, కుడిచేతితో నీటిని తీసుకొని, ఎడమ చేతితో దానిని కప్పి పన్నెండు సార్లు ఓంకారముతో అభిమంత్రించవలెను. ఈ విధముగా శిరస్సుపై మూడు సార్లు సంప్రోక్షించుకొని, తరువాత మూడు సార్లు ఆ నీటిని త్రాగవలెను. తరువాత ఓంకారమును జపిస్తూ ఏకాగ్రమగు మనస్సుతో, సూర్యమండలమునకు మధ్యలోనున్న వాడు, సకలతేజోరాశి, పరంబ్రహ్మ, ఎనిమిది చేతులు గలవాడు, నాలుగు ముఖములు గలవాడు, అర్ధనారీశ్వరుడు, ఆశ్చర్యమును గొల్పువాడు, సర్వులకు ఆశ్చర్యమును కలిగించే గుణములు గలవాడు, సకలాభరణములతో విరాజిల్లువాడు అగు ఈశ్వరుని ధ్యానించి, తరువాత మూడు సార్లు యథావిధిగా అర్ఘ్యమునీయవలెను. తరువాత గాయత్రిని 108 సార్లు జపించి పన్నెండు తర్పణముల నీయవలెను. మరల ఆచమనమును చేసి యథావిధిగా మూడు సార్లు ప్రాణాయామమును చేయవలెను. తరువాత మనస్సులో శివుని స్మరిస్తూ పూజాగృహమునకు విచ్చేయవలెను. ద్వారము వద్దకు వచ్చి కాళ్లను కడుగుకొని మౌనియే రెండు సార్లు ఆచమనమును చేయవలెను. తరువాత ఆ పూజాగృహములోనికి ముందు కుడి కాలిని పెట్టి యథావిధిగా ప్రవేశించవలెను. పవిత్రాంతఃకరణుడగు యతి ఆ మండపము లోపల క్రమముగా మండలమును రచించవలెను.

శ్రీ శివమహాపురాణములోని కైలాససంహితయందు సన్న్యాసాచారమును వర్ణించే నాల్గవ అధ్యాయము ముగిసినది.

# 5 – సన్న్యాస మండల విధి

**ఈశ్వర ఉవాచ।**

**పరీక్ష విధివద్భూమిం గంధవర్ణరసాదిభిః।**
**మనోఽభిలషితే తత్ర వితానవితతాంబరే ॥**
**సుప్రలిప్తే మహీపృష్ఠే దర్పణోదరసన్నిభే।**
**అరత్నియుగ్మమానేన చతురస్రం ప్రకల్పయేత్ ॥**
**తాలపత్రం సమాదాయ తత్సమాయామవిస్తరమ్।**
**తస్మిన్ భాగాన్ ప్రకుర్వీత త్రయోదశసమాం కలామ్ ॥**
**తత్పత్రం తత్ర నిక్షిప్య పశ్చిమాభిముఖః స్థితః।**
**తత్పూర్వభాగే సుదృఢం సూతమాదాయ రంజితమ్ ॥**
**ప్రాక్ ప్రత్యక్ దక్షిణోదక్ చ చతుర్దశ నిపాతయేత్।**
**సూత్రాణి దేవదేవేశి నవషష్ట్యుత్తరం శతమ్ ॥**
**కోష్ఠాని స్యుస్తతస్తస్య మధ్య కోష్ఠం తు కర్ణికా।**
**కోష్ఠాష్టకం బహిస్తస్య దలాష్టకమిహోచ్యతే ॥**
**దలాని శ్వేతవర్ణాని సమగ్రాణి ప్రకల్పయేత్।**
**పీతరూపాం కర్ణికాం చ కృత్వా రక్తం చ వృత్తమ్ ॥**
**వనభిద్దలదక్షం తు సమారభ్య సురేశ్వరి।**
**రక్తకృష్ణాః క్రమేణైవ దలసంధీన్ విచిత్రయేత్ ॥**
**కర్ణికాయాం లిఖేద్యంత్రం ప్రణవార్థప్రకాశకమ్।**
**అధఃపీఠం సమాలిఖ్య శ్రీకంఠం చ తదూర్ధ్వతః ॥**
**తదుపర్యమరేశం చ మహాకాలం చ మధ్యతః।**
**తన్మస్తకస్థం దండం చ తత ఈశ్వరమాలిఖేత్ ॥**

ఈశ్వరుడు ఇట్లు పలికెను –

గంధము, రంగు, రసము మొదలగు అంశములను ఆధారముగా చేసుకొని భూమిని యథావి◌ిధిగా పరీక్షించవలెను. అచట మనస్సునకు నచ్చిన స్థానములో ఆకాశమును వస్త్రపు పందిరితో కప్పవలెను. ఆ భూభాగమును చక్కగా అలికి అద్దమువలే శుభ్రము చేయవలెను. దానిపై రెండు అరత్నుల (మోచేతినుండి చిటికెన వ్రేలి వరకు గల) పొడవు గల భుజములతో ఒక చతురస్రమును గీయవలెను. తాటియాకును తీసుకొని దాని వెడల్పుతో సమానమగు భుజము గల చిన్న చతురస్రములను పెద్ద చతురస్రములోపల గీయవలెను. నిలువుగా గాని, అడ్డముగా గాని పదమూడు చిన్న చదరములు ఉండును. సాధకుడు దాని లోపల ఆ తోటియాకును ఉంచి, పశ్చిమదిక్కు వైపునకు తిరిగి నిలబడి దాని తూర్పువైపున గట్టి రంగు దారమును కట్టవలేను. దారములు తూర్పు, దక్షిణము, పశ్చిమము మరియు ఉత్తరము అనే నాలుగు దిక్కులయందు వచ్చునట్లు చుట్టవలెను.

దేవతలచే కూడ ఆరాధింపబడే ఓ పార్వతీ! ఈ చతురస్రముల సంఖ్య 169 ఉండును. వాటి మధ్యలో నున్న చతురస్రము తొడిమ యగును. దాని చుట్టు ఉన్న ఎనిమిది చతురస్రములు ఎనిమిది దళములు అగునని చెప్పబడినది . దళములన్నియు తెల్లగను, తొడిమ పచ్చగను ఉండవలెను. చతురస్రము లోపల ఎఱ్ఱని రంగు గల వృత్తమును గీయవలెను. ఓ దేవదేవీ! తూర్పు దిక్కునందు ఉండే దళముతో నారంభించి దళముల మధ్య గల గీతలు క్రమముగా ఎరుపు, నలుపు రంగులో ఉండునట్లు చేయవలెను. కర్ణికాస్థానములో ఓంకారముయొక్క అర్థమును ప్రకటింపజేసే యంత్రమును వ్రాయవలెను. దానికి క్రింద పీఠమును, పైన కంఠమునందు విషము గల శివుని వ్రాయవలెను. దానిపైన అమరేశుని, మధ్యలో మహాకాలుని, ఆ మహాకాలుని పైన దండమును, తరువాత ఈశ్వరుని వ్రాయవలెను.

**శ్యామేన పీఠం పీతేన శ్రీకంఠం చ విచిత్రయేత్।**
**అమరేశం మహాకాలం రక్తం కృష్ణం చ తౌ క్రమాత్ ॥**
**కుర్యాత్సుధూమ్రం దండం చ ధవలం చేశ్వరం బుధః।**
**ఏవం యంత్రం సమాఖ్య రక్తం సద్యేన వేష్టయేత్ ॥**
**తదుత్తైనైవ నాదేన విద్యాదీశానమీశ్వరి।**
**తద్వాసపంక్తీర్గృహ్ణీయాదాగ్నేయాదిక్రమేణ వై ॥**
**కోష్ఠాని కోణభాగేషు చత్వార్యే తాని సుందరి।**
**శుక్లేనాపూర్య వర్ణాది చతుష్కం రక్తధాతుభిః ॥**
**ఆపూర్య తాని చత్వారి ద్వారాణీ పరికల్పయేత్।**
**తతస్తత్పార్శ్వయోర్ద్వంద్వం పీతేనైవ ప్రపూరయేత్ ॥**
**ఆగ్నేయకోష్ఠమధ్యే తు పీతాభే చతురస్రకే।**
**అష్టపత్రం లిఖేత్పద్మం రక్తాభం పీతకర్ణికమ్ ॥**
**హకారం విలిఖేన్మధ్యే బిందుయుక్తం సమాహితః।**
**పద్మస్య నైరృతే కోష్ఠే చతురస్రం తదా లిఖేత్ ॥**
**పద్మమష్టదలం రక్తం పీతకింజల్కకర్ణికమ్।**
**శవర్గస్య తృతీయం తు షష్ఠస్వరసమన్వితమ్ ॥**
**చతుర్దశస్వరో పేతం బిందునాదవిభూషితమ్।**
**ఏతద్బీజవరం భద్రే పద్మమధ్యే సమాలిఖేత్ ॥**
**పద్మస్యేశానకోష్ఠే తు తథా పద్మం సమాలిఖేత్।**
**కవర్గస్య తృతీయం తు పంచమస్వరసంయుతమ్ ॥**

పీఠమునకు నీలము, శ్రీకంఠునకు పచ్చన, అమరేశునకు ఎరుపు, మహాకాలునకు నలుపు రంగులను కల్పించవలెను. వివేకియగు సాధకుడు దండమునకు బూడిదరంగును, ఈశ్వరునకు తెలుపు కల్పించవలెను. ఈ విధముగా యంత్రమును వ్రాసి ఎరుపు రంగు గల అమరేశుని వెంటనే నూతన

వస్త్రముతో చుట్టవలెను . ఓ ఈశ్వరీ! ఆ ప్రణవయంత్రమునుండి నాదము ఉదయించుచున్నట్లు భావన చేసి ఈశానుని ఉపాసించ వలెను. ఈశ్వరుడు ఆ మండలములో నివసించే వరుసలను ఆగ్నేయముతో మొదలిడి వరుసగా గ్రహించ వలెను. ఓ సుందరీ! కోణములయందలి చతురస్రములకు తెల్లని రంగును పూయవలెను. మొదటి నాలుగు అక్షరములను (అ, ఆ, ఇ, ఈ,) ఎర్రని రంగుతో వ్రాసి వాటిని నాలుగు ద్వారములుగా భావించవలెను. ఈ ద్వారములకు రెండు ప్రక్కలనుండే రెండేసి చతురస్రములకు పచ్చరంగును పూయవలెను. ఆగ్నేయదిక్కునందు ఉండే పచ్చని ప్రకాశము గల చతురస్రమునకు మధ్యలో ఎనిమిది దళములు గలది, ఎర్రనీ కాంతులు గలది, పచ్చని తొడిమ గలది అగు పద్మమును వ్రాయవలెను. ఓ మంగళకరురాలా! సాధకుడు సమాహితచిత్తుడై దాని మధ్యలో హకారమును, బిందువును వ్రాసి, పద్మమునకు నైర్రుతి దిక్కులో చతురస్రమును వ్రాసి దానియందు ఎనిమిది దళముల ఎర్రని పద్మమును వ్రాయవలెను. దాని లోని దుద్దు మరియు కింజల్కములు పచ్చగా నుండవలెను. ఆరవ అచ్చు (ఊ) తో కూడిన శవర్గతృతీయవర్ణము (స) ను, బిందువుతో మరియు నాదముతో కూడియున్న పదునాల్గవ అచ్చు ( అమ్) అనే గొప్ప వర్ణమును పద్మమునకు మధ్యలో వ్రాయవలెను. పద్మమునకు ఈశానదిక్కునందలి చతురస్రములో కూడ మరియొక పద్మమును వ్రాసి అయిదవ అచ్చు (ఉ) తో గూడిన కవర్గలోని మూడవ అక్షరము (గ) ను వ్రాయవలెను.

**విలిఖేన్మధ్యతస్తస్య బిందుకంటే స్వలంకృతమ్।**
**తద్బాహ్యపంక్తితయే పూర్వాదిపరతః క్రమాత్ ॥**
**కోష్ఠాని పంచ గృహ్ణీయాద్గిరిరాజసుతే శివే।**
**మధ్యే తు కర్ణికాం కుర్యాత్పీతం రక్తం చ వృత్తకమ్ ॥**
**దలాని రక్తవర్ణాని కల్పయేత్కల్పవిత్తమః।**
**దలబాహ్యే తు కృష్ణేన రంధ్రాణీ పరిపూరయేత్ ॥**
**ఆగ్నేయాదీని చత్వారి శుక్లేనైవ ప్రపూరయేత్।**
**పూర్వే షడ్బిందుసహితం షట్కోణం కృష్ణమాలిఖేత్ ॥**
**రక్తవర్ణం దక్షిణతస్త్రీ కోణం చోత్తరే తతః।**
**శ్వేతాభమర్ధచంద్రం చ పీతవర్ణం చతుష్టయమ్ ॥**
**చతురస్రం క్రమాత్తేషు లిఖేద్బీజం చతుష్టయమ్।**
**పూర్వే బిందుం సమాలిఖ్య శుభ్రం కృష్ణం తు దక్షిణే ॥**
**ఉకారముత్తరే రక్తం మకారం పశ్చిమే తతః।**
**అకారం పీతమేవం తు కృత్వా వర్ణచతుష్టయమ్ ॥**
**సర్వోర్ధ్వపంక్త్యధఃపంక్తౌ సమారభ్య చ సుందరీ।**
**పీతం శ్వేతం చ రక్తం చ కృష్ణం చేతి చతుష్టయమ్ ॥**
**తదధో ధవలం శ్యామం పీతం రక్తం చతుష్టయమ్।**
**అధస్త్రి కోణకే రక్తం శుక్లం పీతం వరాననే ॥**

దాని మధ్యలో బిందువును, కంఠముతో గూడిన గుహారము (గుమ్) ను వ్రాసి చక్కకగా అలంకరించవలెను. ఓ పర్వతరాజపుత్రీ! శివపత్నీ! దానికి బయటనుండే మూడు పంక్తులలో తూర్పునుండి అయిదు చతురస్రములను తీసుకొని మధ్యలో పచ్చని తొడిమను, ఎర్రని వృత్తమును వ్రాయవలెను. ఈ కల్పమునెరింగిన సాధకుడు ఎర్రని దళములను వ్రాయవలెను. దళములకు బయటనుండే రంధ్రములను నల్లని రంగుతో పూర్తిగా నింపవలెను. ఆగ్నేయముతో మొదలిడి నాలుగు కోణములలోని చతురస్రములకు తెల్లని రంగును పూయవలెను. తూర్పు దిక్కునందు ఆరు బిందువులతో కూడియున్న నల్లని షడ్భుజిని వ్రాయవలెను. దక్షిణమునందు ఎర్రని షడ్భుజిని, తరువాత ఉత్తరమునందు తెల్లని త్రిభుజిని, పశ్చిమమునందు పచ్చని అర్ధచంద్రాకారమును వ్రాసి, ఆ చతురస్రములలో క్రమముగా నాలుగు బీజములను వ్రాయవలెను. తూర్పునందు తెల్లని బిందువును, దక్షిణమునందు నల్లని ఉకారమును, ఉత్తరమునందు ఎర్రని మకారమును, తరువాత పశ్చిమమునందు పచ్చని అకారమును, ఈ విధముగా నాలుగు వర్ణములను వ్రాయవలెను. ఓ సుందరీ! అన్నింటికంటే పై పంక్తికి క్రింద, అనగా రెండవ పంక్తితో ప్రారంభించి వరుసగా నాలుగు చతరస్రములను పసుపు, తెలుపు, ఎరుపు, నలుపు అనే నాలుగు రంగులను పూయవలెను. ఓ సుందరీ! వాటి క్రిందనుండే చతురస్రములను తెలుపు, నీలము, పసుపు, ఎరుపు అనే రంగులతో, ఆ క్రింది త్రిభుజినీ ఎరుపు, తెలుపు, పసుపు రంగులతో పూయవలెను.

ఏవం దక్షిణమారభ్య కుర్యాత్సోమాంతమీశ్వరి।

తద్బాహ్యపంక్తౌ పూర్వాదమధ్యమాంతం విచిత్రయేత్ ॥

పీతం రక్తం చ కృష్ణం చ శ్యామం శ్వేతం చ పీతకమ్।

ఆగ్నేయాది సమారభ్య రక్తం శ్యామం సితం ప్రియే ॥

రక్తం కృష్ణం చ రక్తం చ షట్కమేవం ప్రకీర్తితమ్।

దక్షిణాద్యం మహేశాని పూర్వావధి సమీరితమ్ ॥

నైరృతాద్యం తు విజ్ఞేయమాగ్నేయావధి చేశ్వరి।

వారుణం తు సమారభ్య దక్షిణావధి చేరితమ్ ॥

వాయవ్యాద్యం మహాదేవి నైరృతావధి చేరితమ్।

సోమాద్యం పరమేశాని వారుణావధి చేరితమ్ ॥

ఈశానాద్యం తు విజ్ఞేయం వాయవ్యావధి చాంబికే।

ఇత్యుక్తో మండలవిధిర్మయా తుభ్యం చ పార్వతి ॥

ఏవం మండలమాలిఖ్య నియతాత్మా యతిస్స్వతః।

సౌరపూజాం ప్రకుర్వీత స హి తద్వస్తుతత్పరః ॥

ఇతి శ్రీశివమహాపురాణే కైలాససంహితాయాం సన్న్యాసమండలవిధి
వర్ణనం నామ పంచమోఽధ్యాయః ॥

ఓ ఈశ్వరీ! ఈ విధముగా దక్షిణముతో మొదలిడి ఉత్తరము వరకు అదే విధముగా చేయవలెను. దానికి బయటనుండే పంక్తియందు తూర్పుతో మొదలిడి మధ్య వరకు పసుపు, ఎరుపు, నలుపు, నీలము, తెలుపు, పసుపు రంగులను వేయవలెను. ఓ. ప్రియురాలా! ఆగ్నేయముతో మొదలిడి ఎరుపు, నీలము, తెలుపు, ఎరుపు, నలుపు, మరియు ఎరుపు అనే రంగులను వేయవలేనని చెప్పబడినది. ఓ మహేశ్వరీ! మహాదేవీ! పరమేశ్వరీ! అంబికా! దక్షిణముతో మొదలిడి తూర్పు వరకు, నైరృతినుండి ఆగ్నేయము వరకు, పశ్చిమముతో మొదలిడి. దక్షిణము వరకు, వాయవ్యముతో మొదలిడి నైరృతి వరకు, ఉత్తరమునుండి పశ్చిమము వరకు, ఈశాన్యముతో మొదలిడి వాయవ్యము వరకు రంగులు ఈ విధముగనే చెప్పబడినవి. ఓ పార్వతీ! నేను నీకు ఈ విధముగా మండలమును నిర్మించు విధానమును చెప్పియుంటిని. మనోనియంత్రణ గల యతి ఈ విధముగా మండలమును వ్రాసి, బ్రహ్మవస్తువునందు లగ్నమైన మనస్సు గలవాడై తాను స్వయముగా సూర్యపూజను చేయవలెను .

శ్రీ శివమహాపురాణములోని కైలాససంహితయందు సన్న్యాసమండలవిధిని వర్ణించే అయిదవ అధ్యాయము ముగిసినది.

# ౯ – మండల పూజ – న్యాస విధి

**ఈశ్వర ఉవాచ।**

**దక్షిణే మండలస్యాథ వైయాఘ్రం చర్మ శోభనమ్।**
**ఆస్తీర్య శుద్ధతోయేన ప్రోక్షయేదస్త్ర మంత్రతః ॥**
**ప్రణవం పూర్వముద్ధృత్య పశ్చాదాధారముద్ధరేత్।**
**తత్పశ్చాచ్ఛక్తికమలం చతుర్థ్యంతం నమోంతకమ్ ॥**
**మనుమేవ సముచ్చార్య స్థిత్వా తస్మిన్నుదఙ్ముఖః।**
**ప్రాణానాయమ్య విధివత్ప్రణవోచ్చారపూర్వకమ్ ॥**
**అగ్నిరిత్యాదిభిర్మంత్రై ర్భస్మ సంధారయేత్తతః।**
**శిరసి శ్రీగురుం నత్వా మండలం రచయేత్పునః ॥**
**త్రికోణవృత్తం బాహ్యే తు చతురస్రాత్మకం క్రమాత్।**
**అభ్యర్చ్యోమితి సాధారం స్థాప్య శంఖం సమర్చయేత్ ॥**
**ఆపూర్య శుద్ధతో యేన ప్రణవేన సుగంధినా।**
**అభ్యర్చ్య గంధపుష్పాద్యైః ప్రణవేన చ సప్తధా ॥**
**అభిమంత్ర్య తతస్తస్మింధేనుముద్రాం ప్రదర్శయేత్।**
**శంఖముద్రాం చ తేనైవ ప్రోక్షయేదస్త్ర మంత్రతః ॥**
**ఆత్మానం గంధపుష్పాదిపూజోపకరణాని చ।**
**ప్రాణాయామత్రయం కృత్వా ఋష్యాదికమథాచరేత్ ॥**
**అస్య శ్రీసారమంత్రస్య దేవభాగ ఋషిస్తతః।**
**ఛందో గాయత్రమిత్యుక్తం దేవస్సార్వో మహేశ్వరః ॥**
**దేవతా స్యాత్ షడంగాని ప్రోమిత్యాదీని విన్యసేత్।**
**తతస్సంప్రోక్షయేత్పద్మమస్త్రేణాగ్నేరగోచరమ్ ॥**

ఈశ్వరుడు ఇట్లు పలికెను –

తరువాత మండలమునకు దక్షిణమునందు అందమైన వ్యాఘ్రచర్మమును పరిచి ఆస్త్రత్ర మంత్రము (ఫట్) తో శుద్ధమగు నీటిని ప్రోక్షించవలెను. ముందుగా ప్రణవమును, తరువాత మూలాధారమును, ఆ తరువాత శక్తిపద్మమును ఉద్ధరించవలెను (స్పష్టముగా తెలుసుకొని ఉచ్చరించవలేను). మంత్రమును ఉద్ధరించుట యనగా పారిభాషిక పదములతో వాక్యమునందు రహస్యముగా నిక్షేపించ బడిన మంత్రమును తెలుసుకొని పైకి తీయుట. ఆ చర్మముపై ఉత్తరముఖముగా కూర్చుండి ఓం నమశ్శివాయ అను మంత్రమును మాత్రమే ఉచ్చరించి, ఓంకారమును ఉచ్చరిస్తూ యథావిధిగా ప్రాణాయామమును చేయవలెను. తరువాత "అగ్నిరీతి" మొదలగు మంత్ర ములతో భస్మను ధరించవలెను. తరువాత తలను వంచి శ్రీ గురువునకు నమస్కరించి మరల మండలమును రచించవలెను. బయట త్రిభుజిని, వృత్తమును, చతురస్రమును క్రమముగ గీసి, ఓంకారము నుచ్చరించి పూజించి శంఖమును దాని ఆధారముతో

సహో స్థాపించి చక్కగా అర్చించవలెను. ఓంకారమునుచ్చరించి శంఖమును సుగంధభరితమగు శుద్ధజలముతో నింపి ఏడు సార్లు ఓంకారమునుచ్చరిస్తూ దానిని గంధము, పుష్పములు మొదలగు వాటితో అర్చించవలెను. తరువాత దానిని అభిమంత్రించి ధేనుముద్రను (గోవు రూపములో చేతివ్రేళ్లను) చూపవలెను. శంఖముద్రను కూడ చూపి అస్త్ర మంత్రమును పఠిస్తూ నీటిని చల్లవలెను. తనపై, మరియు గంధము, పుష్పములు మొదలగు పూజాద్రవ్యములపై కూడా నీటిని చల్లి, మూడు సార్లు ప్రాణాయామమును చేసి ఋషి మొదలగు వాటిని పఠించవలెను. ఈ సౌరమంత్రమునకు దేవభాగుడు ఋషి ఛందస్సు గాయత్రి. ప్రకాశస్వరూపుడగు సూర్యుని రూపములోనున్న మహేశ్వరుడు దేవతయని చెప్పబడినది. హోమ్ మొదలగు ఆరు అంగన్యాసములను చేయవలెను. తరువాత అగ్నికి (కంటికి) గోచరము కాని పద్మమును అనగా, హృదయపద్మమును అస్త్ర మంత్రముతో సంప్రోక్షించవలెను.

**తస్మిన్ సమర్చయేద్విద్వాన్ ప్రభూతాం విమలామపి।**
**సారాం చాథ సమారాధ్య పూర్వాదిపరతః క్రమాత్ ॥**
**అథ కాలాగ్నిరుద్రం చ శక్తిమాధారసంజ్ఞితామ్।**
**అనంతం పృథివీం చైవ రత్నద్వీపం తథైవ చ ॥**
**సంకల్పవృక్షోద్యానం చ గృహం మణిమయం తతః।**
**రక్తపీఠం చ సంపూజ్య పాదేషు ప్రాగుపక్రమాత్ ॥**
**ధర్మం జ్ఞానం చ వైరాగ్యమైశ్వర్యం చ చతుష్టయమ్।**
**అధర్మాద్యగ్నికోణాదికోణేషు చ సమర్చయేత్ ॥**
**మాయాధశ్ఛదనం పశ్చాద్విద్యోర్ధ్వచ్ఛదనం తతః।**
**సత్త్వం రజస్తమశ్చైవ సమభ్యర్చ్య యథాక్రమమ్ ॥**
**పూర్వాదిదిక్షు మధ్యే చ దీప్తాం సూక్ష్మాం జయామపి।**
**భద్రాం విభూతిం విమలామమోఘం వైద్యుతిమపి ॥**
**సర్వతోముఖసంజ్ఞాం చ కందనాలం తథైవ చ।**
**సుషిరం చ తతస్తంతుకంటకాస్తదనంతరమ్ ॥**
**మూలచ్ఛదనకింజల్క ప్రకాశసకలాత్మనః।**
**పంచగ్రంథికర్ణికాం చ దలాని తదనంతరమ్ ॥**
**కేశరాన్ బ్రహ్మవిష్ణూ చ రుద్రమాత్మానమేవ చ।**
**అంతరాత్మానమపి చ జ్ఞానాత్మపరమాత్మనీ ॥**
**సంపూజ్య పశ్చాత్సౌరాఖ్యం యోగపీఠం సమర్చయేత్।**
**పీఠోపరి సమాకల్ప్య మూర్తిం మూలేన మూలవిత్ ॥**

విద్వాంసుడగు సాధకుడు దానియందు ప్రభూత, విమల, సార అను దేవతలను ఆ క్రమములో చక్కగా ఆరాధించవలెను. తరువాత కాలాగ్నిరుద్రుని, మూలాధారశక్తిని, అనంతుని, పృథివీదేవతను, రత్నద్వీపమును, సంకల్పములను ఈడేర్చే కల్పవృక్షముల ఉద్యానమును, అచటి మణిమయగృహమును, ఎర్రని పాదపీఠమును పూజించవలెను. తూర్పు దిక్కుతో మొదలిడి ధర్మ-జ్ఞాన-వైరాగ్య ఐశ్వర్యములనే నాలుగు (అధిష్ఠాన) దేవతలను, ఆగ్నేయము మొదలగు మూలలయందు అధర్మము మొదలగు అధిష్టానదేవతలను చక్కగా కొలువ వలెను. తరువాత ఆ పద్మమునకు క్రింది ఆకు అనదగిన మాయను, పై ఆకు' అనదగిన విద్యను, తరువాత సత్త్వరజస్తమోగుణములను వరుసగా శ్రద్ధతో పూజించి, తూర్పు మొదలగు దిక్కులయందు, మరియు మధ్యలో దీప్త, సూక్ష్మ జయ, భద్ర, విభూతి, విమల, అమోఘ, వైద్యుత, సర్వతోముఖలను, కందనాల (పద్మముయొక్క దుంపనుండి వచ్చే నాళము) సుషిరము (నాళమునందుండే రంధ్రము) లను, తంతుకంటకము ( నాళమునకు ఉండే ముళ్లు) లను, తరువాత తొడిమను, కింజల్కములను, వాటి ప్రకాశమును, సకలాత్మను, అయిదు ముడులు కలిగియున్న కర్ణిక (దుద్దు) ను, తరువాత పత్రములను, సన్నని దోరములవంటి కేసరములను, బ్రహ్మవిష్ణురుద్రులను, ఆత్మను పూజించి, అంతరాత్మను విజ్ఞానాత్మ పరమాత్మలను చక్కగా పూజించి, తరువాత సారము అనబడే యోగపీఠమును పూజించవలెను. మూలాధారమునెరింగిన సాధకుడు ఈశ్వరుని మూర్తిని మూలాధారపీఠమునందు భావన చేయవలెను .

**నిరుద్ధ ప్రాణ ఆసీనో మూలేనైవ స్వమూలతః।**
**శక్తిముత్థాప్య తత్తేజఃప్రభావాత్పింగలాధ్వనా ॥**
**పుష్పాంజలౌ నిర్గమయ్య మండలస్థస్య భాస్వతః।**
**సిందూరారుణదేహస్య వామార్ధదయితస్య చ ॥**
**అక్ష స్రక్పాశఖట్వాంగకపాలాంకుశపంకజమ్।**
**శంఖం చక్రం దధానస్య చతుర్వక్త్ర స్య లోచనైః ॥**
**రాజితస్య ద్వాదశభిస్తస్య హృత్పంకజోదరే।**
**ప్రణవం పూర్వముద్ధృత్య హ్రాం హ్రీం సస్తదనంతరమ్ ॥**
**ప్రకాశశక్తిసహితం మార్తండం చ తతః పరమ్।**
**ఆవాహయామి నమ ఇత్యావాహ్యావాహనాఖ్య యా ॥**
**ముద్రయా స్థాపనాద్యాశ్చ ముద్రాస్సందర్శయేత్తతః।**
**విన్యస్యాంగాని హ్రాంహ్రీం హ్రూమంతేన మనునా తతః ॥**
**పంచోపచారాన్ సంకల్ప్య మూలేనాభ్యర్చయేత్త్రి ధా।**
**కేశరేషు చ పద్మస్య షడంగాని మహేశ్వరి ॥**
**వహ్నీశరక్షోవాయూనాం పరితః క్రమతస్సుధీః।**
**ద్వితీయావరణే పూజ్యాశ్చతస్రో మూర్తయః క్రమాత్ ॥**
**పూర్వాద్యుత్తరపర్యంతం దలమూలేషు పార్వతి।**
**ఆదిత్యో భాస్కరో భానూ రవిశ్చేత్యనుపూర్వశః ॥**

**అర్కో బ్రహ్మా తథా రుద్రో విష్ణుశ్చేతి పునః ప్రియే।**

**ఈశానాదిషు సంపూజ్యాస్తృతీయావరణే పునః ॥**

సాధకుడు ఆసనముపై కూర్చుండి ప్రాణాయామమును చేసి, మూలాధారశక్తిచేతనే ఆ శక్తిని మూలాధారమునుండి పైకి లేచునట్లు చేసి, ఆ తేజస్సుయొక్క ప్రభావమూ పింగళనాడీ మార్గముగుండా దానిని బయటకు తెచ్చి చేతియందు పుష్పములను ధరింపజేసి, మండలము. నందున్నవాడై సిందూరమువలె అరుణవర్ణము గల దేహముతో ప్రకాశించుచున్నవాడు; ఎడమ భాగమునందు భార్యను కలిగియున్నవాడు; జపమాల, పాశము, ఖట్వాంగము (ఒక ఆయుధము), కపాలము, అంకుశము, పద్మము, శంఖము మరియు చక్రము అను వాటిని ధరించియున్నవాడు; నాలుగు ముఖములయందు పన్నెండు నేత్రములతో ఒప్పారువాడు అగు శివునకు ఆ పుష్పములను అర్పించవలెను. తరువాత సాధకుడు తన హృదయపద్మముయొక్క మధ్య భాగమునుండి ముందుగా ఓంకారమును, తరువాత హ్రాం హ్రీం సః అను వర్ణములను భావన చేయవలెను . తరువాత ప్రకాశమును, వేడిని కలిగియున్న సూర్యుని 'ఆవాహయామి నమః (నేను నమస్కారపూర్వకముగా ఆహ్వానించుచున్నాను)' అను ఆవాహనమంత్రముతో మరియు ఆవాహనమనే ముద్రతో ఆవాహన చేయవలెను. తరువాత స్థాపనము మొదలగు ముద్రలను ప్రదర్శించి హ్రాం హ్రీం హ్రూం అను బీజాక్షరములతో అంతమయ్యే మంత్రముతో అంగన్యాసమును చేయవలెను. ఓ మహేశ్వరీ! తరువాత మూలమంత్రముతో అయిదు ఉపచారములను భావన చేసి పద్మముయొక్క కేసరములయందు ఆరు అంగములను పూజించవలెను. ఈ విధముగా మూడు పర్యాయములు చేయవలెను. ఓ పార్వతీ! విద్వాంసుడగు సాధకుడు రెండవ ఆవరణయందు ఆగ్నేయ, ఈశాన్య, నైరృతి, వాయవ్యమూలలయందు తూర్పుతో మొదలిడి ఉత్తరము వరకు గల పద్మపత్రములయందు క్రమముగా ఆదిత్య, భాస, భాను, రవి అనే నాలుగు మూర్తులను వరుసగా కొలువవలెను. ఓ ప్రియురాలా! మరల మూడవ ఆవరణయందు ఈశాన్యము మొదలగు దిక్కులయందు సూర్యుని, బ్రహ్మను, రుద్రుని, మరియు విష్ణువును చక్కగా పూజించవలేను.

**సోమం కుజం బుధం జీవం కవిం మందం తమస్తమః।**

**సమంతతో యజేదేతాన్ పూర్వాదిదలమధ్యతః ॥**

**అథవా ద్వాదశాదిత్యాన్ ద్వితీయావరణే యజేత్।**

**తృతీయావరణే చైవ రాశీన్ ద్వాదశ పూజయేత్ ॥**

**సప్తసాగరగంగాశ్చ బహిరస్య సమంతతః।**

**ఋషీన్ దేవాంశ్చ గంధర్వాన్ పన్నగానప్సరో గణాన్ ॥**

**గ్రామణ్యశ్చ తథా యక్షాన్ యాతుధానాంస్తథా హయాన్।**

**సప్త ఛందోమయాంశ్చైవ వాలఖిల్యాంశ్చ పూజయేత్ ॥**

**ఏవం త్ర్యావరణం దేవం సమభ్యర్చ్య దివాకరమ్।**

**విరచ్య మండలం పశ్చాచ్చతురస్రం సమాహితః ॥**

స్థాప్య సాధారకం తామ్రపాత్రం ప్రస్థోదవిస్తృతమ్।
పూరయిత్వా జలైశ్శుద్ధైర్వాసితైః కుసుమాదిభిః ॥
అభ్యర్చ్య గంధపుష్పాద్యైర్జానుభ్యామవనీం గతః।
అర్ఘ్యపాత్రం సమాదాయ భ్రూమధ్యాంతం సముద్ధరేత్ ॥
తతో బ్రూయాదిమం మంత్రం సావిత్రం సర్వసిద్ధిదమ్।
శృణు తచ్చ మహాదేవి భుక్తిముక్తిప్రదం సదా ॥
సిందూరవర్ణాయ సుమండలాయ నమోఽస్తు వజ్రాభరణాయ తుభ్యమ్।
పద్మాభనేత్రాయ సుపంకజాయ బ్రహ్మేంద్రనారాయణకారణాయ ॥
సరక్తచూర్ణం ససువర్ణతోయం స్రక్కుంకుమాఢ్యం సకుశం సపుష్పమ్।
ప్రదత్తమాదాయ సహేమపాత్రం ప్రశస్తమర్ఘ్యం భగవన్ ప్రసీద ॥

తూర్పు దిక్కుతో మొదలిడి చుట్టూ ఉండే దళముల మధ్యలో చంద్రుడు, కుజుడు, బుధుడు, బృహస్పతి, శుక్రుడు, శని, రాహువు మరియు కేతువు అను గ్రహములను ఆరాధించ వలెను. లేదా, రెండవ ఆవరణలో పన్నెండుగురు ఆదిత్యులను, మూడవ ఆవరణలో పన్నెండు రాశులను పూజించవలెను. దానికి బయట అన్నివైపులా ఏడు సముద్రములను, ఏడు గంగలను, ఏడ్గురు ఋషులను, దేవతలను, గంధర్వులను, నాగులను, అప్సరసల గణములను, గ్రామదేవతలను, యక్షరాక్షసులను, వేదముల రూపములోనున్న ఏడు గుర్రములను, వాలఖిల్యమహర్షులను పూజించవలెను, ఈ విధముగా మూడు ఆవరణలతో కూడి యున్న ప్రకాశస్వరూపుడగు ఆదిత్యుని చక్కగా పూజించి, తరువాత సాధకుడు ఏకాగ్రచిత్తముగలవాడై చతురస్రాకారమండలమును రచించవలెను. దానిపై ఆధారము (మట్టు) కలిగి శేరు నీరు పట్టే రాగి చెంబును ఉంచి, దానిని పుష్పములు మొదలగు వాటి పరిమళముతో కూడిన శుద్ధజలములతో నింపవలెను. దానిని గంధము, పుష్పములు మొదలగు వాటితో పూజించి, మోకాళ్లపై నేల మీద నిలబడి, ఆ జలపాత్రను కనుబొమల మధ్య వరకు పైకి ఎత్తవలెను. తరువాత సకలసిద్ధులను ఇచ్చే, సూర్యదేవతాకమైన ఈ మంత్రమును చెప్పవలెను. ఓ మహాదేవీ! ఈ మంత్రము సర్వకాలములలో భుక్తిని మరియు ముక్తిని ఇచ్చును. ఎర్రని రంగు గలవాడు, చక్కని మండలము గలవాడు, వజ్రమును ఆభరణముగా దాల్చువాడు, పద్మము వలె ప్రకాశించే కన్నులు గలవాడు, పద్మములను వికసింప జేయువాడు, బ్రహ్మ- ఇంద్ర- నారాయణులకు కారణమైనవాడు అగు నీకు నమస్కారమగుగాక! ఓ భగవాన్! మాల, దర్భలు మరియు పుష్పములతో రాజిల్లునది, కుంకుమతో కూడిన స్వచ్ఛమైన జలములు గలది అగు ఈ బంగరు పాత్రలోని శ్రేష్ఠమగు అర్ఘ్యమును స్వీకరించి ప్రసన్నుడవు కమ్ము.

**ఏవముక్త్వా తతో దత్త్వా తదర్ఘ్యం సూర్యమూర్తయే।**

**నమస్కుర్యాదిమం మంత్రం పఠిత్వా సుసమాహితః ॥**

**నమశ్శివాయ సాంబాయ సగణాయాదిహేతవే।**

**రుద్రాయ విష్ణవే తుభ్యం బ్రహ్మణే చ త్రిమూర్తయే ॥**

**ఏవముక్త్వా నమస్కృత్య స్వాసనే సమవస్థితః।**

**ఋష్యాదికం పునః కృత్వా కరం సంశోధ్య వారణా ॥**

**పునశ్చ భస్మ సంధార్య పూర్వోక్తేనైవ వర్త్మనా।**

**న్యాసజాతం ప్రకుర్వీత శివభావవివృద్ధయే ॥**

**పంచోపచారైస్సంపూజ్య శిరసా శ్రీగురుం బుధః।**

**ప్రణవం శ్రీచతుర్థ్యంతం నమోఽంతం ప్రణమేత్తతః।**

**పంచాత్మకం బిందుయుతం పంచమస్వరసంయుతమ్।**

**తదేవ బిందుసహితం పంచమస్వరవర్జితమ్ ॥**

**పంచమస్వరసంయుక్తం మంత్రేశం చ సబిందుకమ్।**

**ఉద్ధృత్య బిందుసహితం సంవర్తకమథోద్ధరేత్ ॥**

**ఏతైరేవం క్రమాద్బీజైరుద్ధృతైః ప్రణమేద్బుధః।**

**భుజయోరూరుయుగ్మే చ గురుం గణపతిం తథా ॥**

**దుర్గాం చ క్షేత్రపాలం చ బద్ధ్వాంజలిపుటః స్థితః।**

**ఓమస్త్రాయ ఫడిత్యుక్త్వా కరౌ సంశోధ్య షట్ క్రమాత్॥**

**అపసర్పంత్వితి ప్రోచ్య ప్రణవం తదనంతరమ్।**

**అస్త్రాయ ఫడితి ప్రోచ్య పార్ ష్ణి ఘాతత్రయేణ తు ॥**

ఇట్లు పలికి, తరువాత ఆ అర్ఘ్యమును సూర్యనారాయణమూర్తికి సమర్పించి, మి◌ిక్కిలి ఏకాగ్రమగు మనస్సు గలవాడై ఈ మంత్రమును పఠించి న వస్కరించవలెను. మంగళస్వరూపుడు, జగన్మాతతో మరియు గణములతో కూడి యున్నవాడు, ఆదికారణుడు, బ్రహ్మవిష్ణురుద్రులనే త్రిమూర్తుల రూపములో నున్నవాడు' అగు నీకు నమస్కారము. ఇట్లు పలికి నమస్కరించి తన ఆసనములో చక్కగా కూర్చుండి మరల ఋషి మొదలగు వాటిని చెప్పి చేతులను నీటితో కడుగుకొని, మరల భస్మను పూర్వములో చెప్పిన విధముగనే ధరించి, శివ భావము వర్ధిల్లుట కొరకై దేహమునందు న్యాసములనన్నింటిని చేయవలెను. అపుడు విద్వాంసుడగు సాధకుడు శ్రీగురువును అయిదు ఉపచారములతో చక్కగా పూజించి, 'ఓం శ్రీయై నమః (సర్వసంపత్స్వరూపుడగు పరమేశ్వరునకు నమస్కారము)' అని పలికి నమస్కరించవలెను. బిందునాదములతో కలిపి ఆయిదు అవయవములతో కూడియున్న ఓంకారమును, నాదము లేని ఓంకారమును ధ్యానించవలెను, అయిదు అంశలతో కూడిన మంత్రరాజమగు ఓంకారమునీ విధముగా ఉద్ధరించి, తరువాత సంవర్తక బీజమును ఉద్ధరించవలెను. ఈ విధముగా క్రమముగా బీజములను ఉచ్చరించి విద్వాంసుడగు సాధకుడు మండలము యొక్క భుజములయందు ఊరువులయందు ఉన్న గురువునకు

మరియు గణపతికి ప్రణమిల్లవలెను. నిలబడి చేతులను జోడించి దుర్గకు మరియు క్షేత్రపాలకునకు కూడ నమస్కరించి, "ఓం అస్త్రాయ ఫట్" అని ఆరు సార్లు పలికి చేతులను కలపవలెను. తరువాత 'అపసర్పంతు (పిశాచములు మొదలగునవి దూరముగా తొలగిపోవుగాక)' అనే మంత్రమును, ఓంకారమును, 'అస్త్రాయ ఫట్' అను మంత్రమును పఠించి మూడు సార్లు వెనుక భాగమునందు తట్టుకొనవలెను.

**ఉద్ధృత్య విఘ్నాన్ భూయిష్ఠాన్ కరతాలత్రయేణ తు।**
**అంతరిక్షగతాన్ దృష్ట్వా విలోక్య దివి సంస్థితామ్ ॥**
**నిరుద్ధప్రాణ ఆసీనో హంసమంత్రమనుస్మరన్।**
**హృదిస్థం జీవచైతన్యం బ్రహ్మనాడ్యా సమానయేత్ ॥**
**ద్వాదశాంతఃస్థవిశదే సహస్రారమహాంబుజే।**
**చిచ్చంద్రమండలాంతఃస్థం చిద్రూపం పరమేశ్వరమ్ ॥**
**శోషదాహప్లవాన్ కుర్యాద్రేచకాదిక్రమేణ తు।**
**సషోడశచతుష్షష్టిద్వాత్రింశద్గణనాయుతైః ॥**
**వాయ్వగ్నిసలిలాద్యైస్తైస్స్వవేదాద్యైరను క్రమాత్।**
**ప్రాణానాయమ్య మూలస్థాం కుండలీం బ్రహ్మరంధ్రగామ్ ॥**
**ఆనీయ ద్వాదశంతఃస్థసహస్రారాంబుజోదరే।**
**చిచ్చంద్రమండలో ద్భూతపరమామృతధారయా ॥**
**సంసిక్తాయాం తనౌ భూయశ్శుద్ధదేహస్సు భావనః।**
**సోఽహమిత్యవతీర్యాథ స్వాత్మానం హృదయాంబుజే ॥**
**ఆత్మన్యావేశ్య చాత్మానమమృతం స్రుతిధారయా।**
**ప్రాణప్రతిష్ఠాం విధివత్కుర్యాదత్ర సమాహితః ॥**
**ఏకాగ్రమానసో యోగీ విమృశ్యాత్తాం చ మాతృకామ్।**
**పుటితాం ప్రణవేనాథ న్యసేద్బాహ్యే చ మాతృకామ్ ॥**
**పునశ్చ సంయతప్రాణః కుర్యాదృష్యాదికం బుధః।**
**శంకరం సంస్మరేచ్ఛిత్తే సన్న్యసేచ్చ విమత్సరః ॥**

ఈ విధముగా మూడు సార్లు చప్పట్లను కొట్టి సకలవిఘ్నములను తరిమికొట్టి అంతరిక్షములో మరియు స్వర్గములో ఉండే ప్రాణులను ( భావనారూపముగా) దర్శించి, కూర్చుండి ప్రాణాయామమును చేసి, హంసమంత్రమును స్మరిస్తూ, హృదయమునందు ఉండే జీవచైతన్యమును బ్రహ్మనాడి గుండా పైకి తీసుకురావలెను. పన్నెండు దళముల హృదయపద్మములోపల స్వచ్ఛమగు ఆకాశములో, సహస్రారము అనే మహాపద్మములో, మరియు కనుబొమలపైన చిన్మయమగు చంద్రమండలములో నున్న చైతన్య స్వరూపుడగు పరమేశ్వరునియందు ఆ జీవచైతన్యమును విలీనము చేయవలెను. పదహారు, అరవై నాలుగు, ముప్పది రెండు పర్యాయములు లెక్క పెట్టుకొని వరుసగా రేచక-పూరక-కుంభకములనే వరుసలో శోష-దాహ-ప్లవములనే ప్రాణాయామములను చేయవలెను. ప్రాణాయామమును చేసిన

తరువాత తన వేదశాఖలో చెప్పబడిన విధముగా వాయువు, అగ్ని, జలము మొదలగు చక్రముల వరుసలో మూలాధారమునందుండే కుండలినీ శక్తిని బ్రహ్మరంధ్రము వరకు గొనివచ్చి పన్నెండు దళముల హృదయపద్మములో మరియు సహస్రారపద్మములోపల నుండి శివునియందు లీనము చేయవలెను. చైతన్యస్వరూపుడగు చంద్రుని మండలమునందు ఉద్భవించే అమృతధారతో తడుపబడినప్పుడు దేహము మరియు మనస్సు శుద్ధమగును. తరువాత సాధకుడు "సోऽహమ్ ( పరబ్రహ్మ నేనే)' అని భావన చేస్తూ తన ఆత్మను హృదయపద్మములోనికి తీసుకురావలెను. ఏకాగ్రమగు మనస్సు గల సాధకుడు అమృతము ప్రవహించే ధారయొక్క మార్గము గుండా ఆత్మను బుద్ధియందు ఆవేశింపజేసి హృదయమునందు యథావిధిగా ప్రాణప్రతిష్ఠను చేయవలెను. ఏకాగ్రమగు మనస్సు గల యోగి మాతృక (అక్షరముల మాలిక) ను భావన చేయవలెను. తరువాత, ఓంకారముచే కూర్చబడిన ఆ మాతృకను బాహ్యమునందు న్యాసము చేయవలెను. విద్వాంసుడగు సాధకుడు మరల ప్రాణాయామమును చేసి ఋషి మొదలగు వివరములను పఠించి మనస్సునందు శంకరుని స్మరిస్తూ మాత్సర్యమును విడనాడి ఏకాంతమునందు ఉండవలెను .

ప్రణవస్య ఋషిర్ బ్రహ్మా దేవి గాయత్రమీరతమ్।
ఛందోऽత్ర దేవతాహం వై పరమాత్మా సదాశివః ॥
అకారో బీజమాఖ్యాతముకారశ్శక్తిరుచ్యతే।
మకారః కీలకం ప్రోక్తం మోక్షార్థే వినియుజ్యతే ॥
అంగుష్ఠద్వయమారభ్య తలాంతం పరిమార్జయేత్।
ఓమిత్యుక్త్వాథ దేవేశి కరన్యాసం సమారభేత్ ॥
దక్షహస్తస్థితాంగుష్ఠం సమారభ్య యథా క్రమమ్।
వామహస్తకనిష్ఠాంతం విన్యసేత్పూర్వవత మాత్ ॥
అకారమప్యు కారం చ మకారం బిందుసంయుతమ్।
నమోऽంతం ప్రోచ్య సర్వత్ర హృదయాదౌ న్యసేదథ ॥
అకారం పూర్వముద్ధృత్య బ్రహ్మాత్మానమథాచరేత్।
జేంతం నమోంతం హృదయే వినియుజ్యాత్తథా పునః ॥
ఉకారం విష్ణుసహితం శిరో దేశే ప్రవిన్యసేత్।
మకారం రుద్రసహితం శిఖాయాం తు ప్రవిన్యసేత్ ॥
ఏపముక్త్వా మునిర్మంతీ కవచం నేత్రమస్తకే।
విన్యసేద్దేవదేవేశి సావధానేన చేతసా ॥
అంగవక్త్ర కలాభేదాత్పంచ బ్రహ్మాణి విన్యసేత్।
శిరోవదనహృద్గుహ్యపాదేష్వేతాని విన్యసేత్ ॥
ఈశానస్య కలాః పంచ పంచస్వేతేషు చ క్రమాత్।
తతశ్చతుర్ను వక్త్రే షు పురుషస్య కలా అపి ॥

చతస్రః ప్రణిధాతవ్యాః పూర్వాదిక్రమయోగతః।
హృత్కంఠాంసేషు నాభౌ చ కుక్షౌ పృష్ఠే చ వక్షసి ॥
అఘోరస్య కలాశ్చాష్టౌ పూజనీయా యథాక్రమమ్।
పశ్చాత్త్రయోదశ కలాః పాయుమేఢ్రోరుజానుషు ॥
జంఘాస్ఫిక్కటిపార్శ్వేషు వామదేవస్య భావయేత్।
సద్యస్యాపి కలాశ్చాష్టౌ నేత్రేషు చ యథాక్రమమ్ ॥
కీర్తితాస్తాః కలాశ్చైవం పాదయోరపి హస్తయోః ।
ఘ్రాణే శిరసి బాహ్వోశ్చ కల్పయేత్కల్పవిత్తమః ॥

ఓ దేవీ! ఓంకారమునకు ఋషి బ్రహ్మ, ఛందస్సు గాయత్రి, పరమాత్ముడను, సదాశివుడను అగు నేను దేవతను. అకారము బీజమనియు, ఉకారము శక్తి అనియు, మకారము కీలకమనియు చెప్పబడినది. ఈ మంత్రము మోక్షము కొరకై జపించబడును. ఓ దేవదేవీ ! కరన్యాసమును రెండు బొటనవ్రేళ్లతో మొదలిడి చేయవలెను. కరతలములను, వెనుక భాగములను పరస్పరము స్పృశించుటతో కరన్యాసము అంతమగును. ఓం కారపూర్వకముగా దీనిని చేయవలెను. కుడిచేతి బొటనవ్రేలితో మొదలిడి క్రమముగా ఎడమ చేతి చిటికెన వ్రేలి వరకు పూర్వమునందు చెప్పిన విధముగనే న్యాసమును చేయవలెను. తరువాత, అకార- ఉకారములను, బిందువుతో కూడిన మకారమును, అంతమునందు 'నమః' అనియు ఉచ్చరించి హృదయాదిన్యాసమును చేయవలెను. ముందుగా అకారమును ఉద్ధరించి (ఉచ్చరించి, లేదా భావనలో పైకి తీసి) బ్రహ్మను భావన చేయవలెను. తరువాత మరల చతుర్థివిభక్తితో కూడిన 'నమః' అను పదమును (నమశ్శివాయ) ఉచ్చరించి హృదయమునందు వినియోగించవలెను; అనగా, స్పృశించి భావన చేయవలెను. ఉకారమునుచ్చరించి విష్ణువును భావించి శిరస్సుపై స్పృశించవలెను. మకారమునుచ్చరించి శివుని స్మరించి శిఖ (పిలక) ను స్పృశించవలెను. ఓ దేవదేవీ! ఈశ్వరీ! మంత్రమును జపము చేసే ఆ సాధకుడు సావధానమనస్కుడై ఈ విధముగా ఉచ్చరిస్తూ కవచము, కళ్లు, శిరస్సు అను వాటియందు న్యాసము చేయవలెను . అంగము, ముఖము మరియు కళ అను వాటిలో గల భేదములను బట్టి అయిదుగురు బ్రహ్మలను (సద్యోజాత, వామదేవ, తత్పురుష, అఘోర, ఈశాన న్యాసము చేయవలెను. శిరస్సు, ముఖము, హృదయము, గుహ్యము, పాదములు అను అవయవములయందు ఈశానుని అయిదు కళలను క్రమముగా న్యాసము చేయవలెను. తరువాత నాలుగు ముఖములయందు పురుషుని కళలను కూడ తూర్పు దిక్కునందు మొదలిడి క్రమముగా న్యాసము చేయవలెను. అఘోరుని ఎనిమిది కళలను హృదయము, కంఠము, రెండు భుజములు, నాభి, ఉదరము, వీపు, వక్షఃస్థలము అను స్థానములయందు క్రమముగా పూజించవలెను. తరువాత, విసర్జన జననేంద్రియములు, తొడలు, మోకాళ్లు, పిక్కలు, పిరుదులు, నడుము, ప్రక్కటెముకలు అను పదమూడు స్థానములయందు వామదేవుని పదమూడు కళలను భావన చేయవలెను. సద్యోజాతుని ఎనిమిది కళలను నేత్రములయందు భౌ న చేయవలెను.

న్యాసవిధిలో నిష్ణాతుడైన సాధకుడు పైన చెప్పిన విధముగా కళలను పాదము◌ులు, చేతులు, ప్రాణము (ఊపిరి), శిరస్సు, రెండు బాహువులు అను స్థానములయందు భావన చేయవలెను.

**అష్టత్రింశత్కలాన్యాసమేవం కృత్వా తు సర్వశః।**

**పశ్చాత్ప్రణవవిద్ధిమాన్ ప్రణవన్యాసమాచరేత్ ॥**

**బాహుద్వయే కూర్పరయోస్తథా చ మణిబంధయోః।**

**పార్శ్వతో దరజంఘేషు పాదయోః పృష్ఠతస్తథా ॥**

**ఇత్థం ప్రణవవిన్యాసం కృత్వా న్యాసవిచక్షణః।**

**హంసన్యాసం ప్రకుర్వీత పరమాత్మవిబోధినీ ॥**

**ఇతి శ్రీశివమహాపురాణే కైలాససంహితాయాం న్యాసవర్ణనం నామ షష్ఠోఽధ్యాయః॥**

ఈ విధముగా అన్నిస్థానములయందు ముప్పది ఎనిమిది కళలను న్యాసమును చేసి, తరువాత ప్రణవస్వరూపమునెరింగిన సాధకుడు రెండు చేతులు, మోచేతులు, మణికట్టు స్థానములు, ప్రక్కటెముకలు, ఉదరము, పిక్కలు, పాదములు, వీపు అను స్థానములయందు ప్రణవన్యాసమును చేయవలెను. పరమాత్మస్వరూపమును ఎరింగిన ఓ దేవీ। న్యాసమునందు విద్వాంసుడగు సాధకుడు ఈ విధముగా ఓంకారన్యాసమును చేసిన తరువాత హంసన్యాసమును చేయవలెను .

శ్రీశివమహాపురాణములోని కైలాససంహితయందు న్యాసవర్ణనమనే ఆరవ అధ్యాయము ముగిసినది.

# 7 – శివధ్యానము – పూజా విధానము

**ఈశ్వర ఉవాచ :-**

**స్వవామే చతురస్రం తు మండలం పరికల్పయేత్।**
**ఓమిత్యభ్యర్చ్య తస్మింస్తు శంఖమస్త్రోపశోభితమ్ ॥**
**స్థాప్య సాధారకం తం తు ప్రణవేనార్చయేత్తతః।**
**ఆపూర్య శుద్ధతోయేన చందనాదిసుగంధినా ॥**
**అభ్యర్చ్య గంధపుష్పాద్యైః ప్రణవేన చ సప్తధా।**
**అభిమంత్ర్య తతస్తస్మింధేనుముద్రాం ప్రదర్శయేత్ ॥**
**శంఖముద్రాం చ పురతశ్చతురస్రం ప్రకల్పయేత్।**
**తదంతరే ఒ ర్ధచంద్రం చ త్రికోణం చ తదంతరే ॥**
**షట్కోణం వృత్తమేవేదం మండలం పరికల్పయేత్।**
**అభ్యర్చ్య గంధపుష్పాద్యైః ప్రణవేనాథ మధ్యతః ॥**
**సాధారమర్ఘ్యపాత్రం చ స్థాప్య గంధాదినార్చయేత్।**
**ఆపూర్య శుద్ధతో యేన తస్మిన్ పాత్రే వినిఃక్షిపేత్ ॥**
**కుశాగ్రాణ్య క్షతాశ్చైవ యవవ్రీహితిలానపి।**
**ఆజ్యసిద్ధార్థపుష్పాణి భసితం చ వరాననే ॥**
**సద్యోజాతాదిభిర్మంత్రైః షడంగైః ప్రణవేన చ।**
**అభ్యర్చ్య గంధపుష్పాద్యైరభిమంత్ర్య చ వర్మణా ॥**
**అవగుంఠ్యాస్త్ర మంత్రేణ సంరక్షార్థం ప్రదర్శయేత్।**
**ధేనుముద్రాం చ తేనైవ ప్రోక్షయేదస్త్ర మంత్రతః ॥**
**స్వాత్మానం గంధపుష్పాదిపూజోపకరణాన్యపి।**
**పద్మ స్యేశానదిక్పద్మం ప్రణవోచ్చారపూర్వకమ్ ॥**
**గుర్వాసనాయ నమ ఇత్యాసనం పరికల్పయేత్।**
**గురోర్మూర్తిం చ తత్రైవ కల్పయేదుపదేశతః ॥**

ఈశ్వరుడిట్లు పలికెను –

సాధకుడు తనకు ఎడమ భాగములో చతురస్రమండలమును ఏర్పాటు చేసుకొని, దానిని ఓంకా ారముతో పూజించి, దానియందు అస్త్ర మంత్రము (ఫట్) చే సంస్కరింప బడిన శంఖమును పీఠముతో సహా ఉంచి, దానిని తరువాత ఓంకారముతో పూజించి శుద్ధమగు నీటిని దానియందు నింపి, దానిని చందనము మొదలగు పరిమళద్రవ్యములతో, పుష్పములు మొదలగు వాటితో అర్చించి, తరువాత ఓంకారమును ఏడు సార్లు ఉచ్చరించి దానిని అభిమంత్రించి, తరువాత ధేనుముద్రను, శంఖముద్రను దానీ యెదుట చూపవలేను. చతురస్రమును, దానిలోపల అర్ధచంద్రాకారమును, దాని లోపల త్రికోణమును, షడ్భుజిని మరియు వృత్తమును గీసి, మండలమును సిద్ధము చేయవలెను. ఓంకారమునుచ్చరించి ఆ

మండలమును గంధము, పుష్పములు మొదలగు వాటితో చక్కగా అర్చించి, దాని మధ్యలో పీఠముతో కూడిన అర్ఘ్యపాత్రను ఉంచి దానిని గంధము మొదలగు వాటితో అర్చించి, దానిని శుద్ధమగు నీటితో నింపవలెను . ఓ సుందరీ! దర్భ కొనలు, అక్షతలు, ధాన్యము, గోధుమలు, నువ్వులు, నేతియందు తయారుచేసిన పదార్ధములు, పుష్పములు, భస్మ అను వాటిని దానియందు ఉంచవలెను . ఆరు అంగములతో (ఋషి, ఛందస్సు, దేవత, బీజము, శక్తి, కీలకము) కూడిన సద్యోజాతాది మంత్రములను మరియు ఓంకారమును ఉచ్చరించి దానిని గంధము, పుష్పములు మొదలగు వాటితో చక్కగా పూజించి కవచము (హుమ్) తో అభిమంత్రించి, అస్త్ర మంత్రము (ఫట్) తో దానిని కప్పి, రక్షణ కొరకై ధేనుముద్రను చూపి అదే నీటిని అస్త్ర మంత్రమును ఉచ్చరిస్తూ తనపై మరియు గంధము పుష్పములు మొదలగు పూజాద్రవ్యములపై చల్లవలెను. ఓంకారపూర్వకముగా ఓ గుర్వాసనాయ నమః (గురువుయొక్క ఆసనమునకు నమస్కారము)' అని పఠించి మండలమునకు ఈశాన్య దిక్కునందు ఉన్న పద్మమును ఆసనముగా నీయవలెను. ఈ శాస్త్రో పదేశమునునుసరించి గురువుయొక్క మూర్తిని కూడ అచటనే స్థాపించవలెను.

**ప్రణవం గుం గురుభ్యోఽ ంతే నమః ప్రోచ్యాపి దేశికమ్।**
**సమావాహ్య తతో ధ్యాయేద్దక్షిణాభిముఖం స్థితమ్ ॥**
**సుప్రసన్నముఖం సౌమ్యం శుద్ధస్ఫటికనిర్మలమ్।**
**వరదాభయహస్తం చ ద్వినేత్రం శివవిగ్రహమ్ ॥**
**ఏవం ధ్యాత్వా యజెద్గంధపుష్పాదిభిరను క్రమాత్।**
**పద్మస్య నైరృతే పద్మే గణపత్యాసనోపరి ॥**
**మూర్తిం ప్రకల్ప్య తత్రై వ గణానాం త్వేతీ మంత్రతః।**
**సమావాహ్య తతో దేవం ధ్యాయేదేకాగ్రమానసః ॥**
**రక్తవర్ణం మహాకాయం సర్వాభరణభూషితమ్।**
**పాశాంకుశేష్టదశనాన్ దధానం కరపంకజైః ॥**
**గజాననం ప్రభుం సర్వవిఘ్నౌఘఘ్నముపాసితుః।**
**ఏవం ధ్యాత్వా యజేద్గంధపుష్పాద్యైరుపచారకైః ॥**
**కదలీనారికేలామ్రఫలలడ్డుకపూర్వకమ్।**
**నైవేద్యం చ సమర్ప్యాథ నమస్కుర్యాన్గజాననమ్ ॥**
**పద్మస్య వాయుదిక్పద్మే సంకల్ప్య స్కాందమాసనమ్।**
**స్కందమూర్తిం ప్రకల్ప్యాథ స్కందమావాహయేద్బుధః ॥**
**ఉచ్చార్య స్కందగాయత్రీం ధ్యాయేదథ కుమారకమ్।**
**ఉద్య దాదిత్యసంకాశం మయూరవరవాహనమ్ ॥**
**చతుర్భుజముదారాంగం ముకుటాదివిభూషితమ్।**
**వరదాభయహస్తం చ శక్తికుక్కుటధారిణమ్ ॥**

ఓం గుం గురుభ్యో నమః (గురువులకు నమస్కారము) అను మంత్రమును చెప్పి గురువును ఆవాహన చేసి తరువాత దక్షిణముఖముగా కూర్చుని యున్నవాడు, మిక్కిలి ప్రసన్నమైన ముఖము గలవాడు, మంచివాడు, స్ఫటికమువలె స్వచ్ఛమైనవాడు, ఒక చేతితో వరదముద్రను మరియొక చేతితో అభయముద్రను పట్టియున్నవాడు, రెండు కన్నులవాడు, శివస్వరూపుడు అగు గురువును ధ్యానము చేయవలెను . ఈ విధముగా ధ్యానించి, గంధము పుష్పములు మొదలగు వాటితో క్రమముగా పూజించవలెను. మండలమునకు నైరృతిదిక్కునందలి పద్మమునందు గణపతియొక్క ఆసనమునందు గణపతిమూర్తిని నిలిపి దానియందు 'గణానాం త్వా' అను మంత్రముతో గణపతిని ఆవాహన చేసి ఏకాగ్రమగు మనస్సు గలవాడై, ప్రకాశస్వరూపుడు, ఎర్రని రంగు గలవాడు, పెద్ద శరీరము గలవాడు, సకలాభరణములతో అలంకరించుకున్నవాడు, పాశము అంకుశము వరదముద్ర మరియు దంతము అను వాటిని పద్మములవంటి చేతులతో ధరించి యున్నవాడు, సర్వసమర్థుడు, ఉపాసకుని విఘ్నముల సమూహములను అన్నింటినీ పోగొట్టువాడు అగు విఘ్నేశ్వరుని ధ్యానించవలెను. ఈ విధముగా ధ్యానించి, గంధము పుష్పములు మొదలగు ఉపచారములతో పూజించవలెను. తరువాత విఘ్నేశ్వరునకు అరటి పళ్లు, కొబ్బరి ముక్కలు, మామిడి పళ్లు, లడ్డులు మొదలగు వాటిని నైవేద్యమిడి నమస్కరించవలెను, విద్వాంసుడగు సాధకుడు మండలమునకు వాయవ్యదిక్కునందు గల పద్మమునందు కుమారస్వామికి ఈయదగిన ఆసనమునేర్పాటు చేసి, దానియందు కుమారస్వామియొక్క మూర్తిని నిలిపి కుమారస్వామిని ఆవాహన చేయవలెను. తరువాత స్కందగాయత్రిని పఠించి, ఉదయించే సూర్యుని ప్రకాశము గలవాడు, గొప్ప నెమలి వాహనముగా గలవాడు, నాలుగు చేతులు గలవాడు, గొప్ప అవయవములు గలవాడు, కిరీటము మొదలగువాటితో అలంకరింపబడి యున్నవాడు, వరద- అభయముద్రలను దాల్చినవాడు, శక్తిని కోడిని పట్టుకున్నవాడు అగు కుమారస్వామిని ధ్యానించవలేను.

**ఏవం ధ్యాత్వాఽర్ఘ గంధాద్యైరుపచారైరనుక్రమాత్।**
**సంపూజ్య పూర్వద్వారస్య దక్షశాఖాముపాశ్రితమ్ ॥**
**అంతఃపురాధిపం సాక్షాన్నందినం సమ్యగర్చయేత్।**
**చామీకరాచలప్రఖ్యం సర్వాభరణభూషితమ్ ॥**
**బాలేందుముకుటం సౌమ్యం త్రినేత్రం చ చతుర్భుజమ్।**
**దీప్త శూలమృగీటంకహేమవేత్రధరం విభుమ్ ॥**
**చంద్రబింబాభవదనం హరీవక్త్ర మథాపి వా।**
**ఉత్తరస్యాం తథా తస్య భార్యాం చ మరుతాం సుతామ్ ॥**
**సుయశాం సువ్రతామంబపాదమండనతత్పరామ్।**
**సంపూజ్య విధివద్గంధపుష్పాద్యైరుపచారకైః ॥**
**తతస్సంప్రోక్షయేత్పద్మం సాస్త్ర శంభోదబిందుభిః।**
**కల్పయేదాసనం పశ్చాదాధారాది యథాక్రమమ్ ॥**

ఆధారశక్తిం కల్యాణీం శ్యామాం ధ్యాయేదధో భువి।

తస్యాః పురస్తాదుత్కంఠమనంతం కుండలాకృతిమ్ ॥

ధవలం పంచఫణినం లేలిహానమివాంబరమ్।

తస్యోపర్యాసనం భద్రం కంఠీరవచతుష్పదమ్ ॥

ధర్మో జ్ఞానం చ వైరాగ్యమైశ్వర్యం చ పదాని వై।

ఆగ్నేయాదిశ్వేతపీతరక్తశ్యామానీ వర్ణతః ॥

ఈ విధముగా 'ధ్యానించి, తరువాత గంధము మొదలగు ఉపచారములతో క్రమముగా పూజించి, తూర్పు ద్వారమునకు కుడి భాగమునందున్నవాడు, సాక్షాత్తుగా అంతఃపురమునకు అధ్యక్షుడు, మేరు పర్వతమువలె ప్రకాశించువాడు, సకలాభరణములను అలంకరించుకున్నవాడు, బాలచంద్రుడు శిరస్సునందు గలవాడు, మంచివాడు, మూడు కళ్లు నాలుగు చేతులు గలవాడు, ప్రకాశించే శూలమును ఆడులేడిని గొడ్డలిని మరియు బంగరు బెత్తమును ధరించినవాడు, సమర్థుడు, చంద్రబింబమును పోలిన ముఖము గలవాడు, లేదా కోతి మోమువాడు అగు నందీశ్వరుని చక్కగా అర్చించవలెను. ఆయనకు ఉత్తరమునందు ఆయన భార్య, మరుద్దేవతల కుమార్తె, గొప్ప వ్రతము గలది, పార్వతీదేవియొక్క పాదములను అలంకరించుటలో నిమగ్నమై యుండునది అగు సుయశాదేవిని చక్కగా గంధము పుష్పములు మొదలగు ఉపచారములతో పూజించి, తరువాత మండలమును అస్త్ర ముతో కూడియున్న శంఖమునందలి నీటితో ప్రోక్షించవలెను. తరువాత ఆధారము, ఆసనము మొదలగు వాటిని సరియగు వరుసలో అమర్చవలేను. నేలకు క్రింద మంగళకరమైనది, నల్లని వర్ణము గలది అగు ఆధారశక్తిని ధ్యానము చేయవలెను. దానికి యెదుట ఎత్తిన పడగతో చుట్టుకొనియున్నవాడు, తెల్లని వాడు, అయిదు పడ గలతో ఆకాశమును ఆస్వాదించుచున్నాడా యున్నట్లు ఉన్నవాడు అగు అనంతుని భావన చేయవలెను. ఆయనకు పైన ధర్మజ్ఞానవైరాగ్యేశ్వర్యములే నాలుగు సింహాకారములోనుండే కోళ్లు గల భద్రాసనమును భావన చేయవలెను. ఆగ్నేయము మొదలగు నాలుగు మూలలయందు ఉండే ఆ కోళ్లు క్రమముగా తెలుపు, పసుపు, ఎరుపు, నలుపు రంగులను కలిగియుండును.

అధర్మాదీని పూర్వాదీన్యుత్తరాంతాన్యను క్రమాత్।

రాజావర్తమణి ప్రఖ్యాన్యస్య గాత్రాణి భావయేత్ ॥

అధోర్ధ్వచ్ఛదనం పశ్చాత్కందం నాలం చ కంటకాన్।

దలాదికం కర్ణికాం చ విభావ్య క్రమశోఽర్చయేత్ ॥

దలేషు సిద్ధయశ్చాష్టౌ కేసరేషు చ శక్తికాః।

రుద్రా వామాదయస్త్వష్టౌ పూర్వాదిపరతః క్రమాత్ ॥

కర్ణికాయాం చ వైరాగ్యం బీజేషు నవ శక్తయః।

వామాద్యా ఏవ పూర్వాది తదంతే చ మనోన్మనీ ॥

కందే శివాత్మకో ధర్మో నాలే జ్ఞానం శివాశ్రయమ్।

కర్ణికోపరి వాహ్నేయం మండలం సౌరమైందవమ్ ॥

**ఆత్మవిద్యా శివాఖ్యం చ తత్త్వత్రయమతః పరమ్।**

**సర్వాసనోపరి సుఖం విచిత్రకుసుమోజ్జ్వలమ్ ॥**

**పరవ్యోమావకాశాఖ్యవిద్యయా ఽతీవ భాస్వరమ్।**

**పరికల్ప్యాసనం మూర్తేః పుష్పవిన్యాసపూర్వకమ్ ॥**

**ఆధారశక్తిమారభ్య శుద్ధవిద్యోద్యాసనావధి।**

**ఓంకారాదిచతుర్థ్యంతం నామమంత్రం నమోంతకమ్ ॥**

**ఉచ్చార్య పూజయేద్విద్వాన్ సర్వత్రై వం విధిక్రమః।**

**అంగవక్త్ర కలాభేదాత్పంచ బ్రహ్మాణి పూర్వవత్ ॥**

**విన్యసేత్క మనో మూర్తౌ తత్తన్ముద్రావిచక్షణః।**

**ఆవాహయేత్తతో దేవం పుష్పాంజలిపుటః స్థితః ॥**

తూర్పు దిక్కుతో మొదలిడి ఉత్తరము వరకు క్రమముగా అధర్మము మొ◌ొదలగు వాటిని భావన చేయవలెను. ఈ ఆసనముయొక్క వివిధభాగములు రాజావర్తమనే మణియొక్క కాంతులను కలిగియున్నట్లుగా భావన చేయవలెను . క్రింది కప్పు, పై కప్పు, దుంప, నాళము, కంటకములు, దళములు, కర్ణిక మొదలగు వాటిని క్రమముగా భావన చేసి అర్చించవలెను . దళములయందు అణిమ మొదలైన ఎనిమిది సిద్ధులను, కేసరములయందు శక్తులను వామదేవుడు మొదలగు పదకొండు రుద్రులను తూర్పుతో మొదలిడి క్రమముగా భావన చేయవలెను . కర్ణికయందు వైరాగ్యమును, బీజములయందు తొమ్మిది శక్తులను, తూర్పుతో మొదలిడి వామదేవుడు మొదలగు రుద్రులను, వాటి అంతమునందు మనోన్మనీ (మనోవృత్తులను ప్రేరేపించే చైతన్యశక్తి) ని భావన చేయవలెను . దుంపయందు శివస్వరూపమగు ధర్మమును, సాళమునందు శివుని ఆశ్రయించి ఉండే జ్ఞానమును, కర్ణికకు పైన అగ్ని- సూర్య-చంద్రమండలములను, ఆ పైన ఆత్మ, విద్య, శివా అనే మూడు తత్త్వములను, శివమూర్తికి ఈ ఆసనములన్నింటి పైన సుఖకరమైనది, రంగు రంగుల పుష్పములతో ఉజ్జ్వలముగా నున్నది, పరవ్యోమావకాశము అను పేరు గల విద్యతో అతిశయించి ప్రకాశించునది అగు ఆసనమును భావన చేసి దానిపై పుష్పములనుంచవలెను . విద్వాంసుడగు సాధకుడు ఆధారశక్తితో మొదలిడి ఈ శుద్ధవిద్యాసనము వరకు 'ఓంనమశ్శివాయ', అనే మంత్రమును ఉచ్చరిస్తూ పూజించవలెను. సర్వత్రా ఇదే విధిని, క్రమమును పాటించవలేను. ఆయా ముద్రల జ్ఞానము గల సాధకుడు పూర్వమునందు వలెనే శివమూర్తియందు ఆవయవములు, ముఖములు, బీజములు అను వాటి భేదమును బట్టి అయిదు బ్రహ్మలను క్రమముగా న్యాసము చేయవలెను. తరువాత చేతులయందు పుష్పములను పట్టుకొని నిలబడి ఆ పరమేశ్వరుని ఆవాహన చేయవలెను.

సద్యోజాతం ప్రపద్యామీత్యా రభ్యోమంతముచ్చరన్।
ఆధారోత్థితనాదం తు ద్వాదశగ్రంథిభేదతః ॥
బ్రహ్మరంధ్రాంతముచ్చార్య ధ్యాయేదోంకారగోచరమ్।
శుద్ధస్ఫటికసంకాశం దేవం నిష్కలమక్షరమ్ ॥
కారణం సర్వలోకానాం సర్వలోకమయం పరమ్।
అంతర్బహిః స్థితం వ్యాప్య హ్యణోరల్పం మహత్తమమ్ ॥
భక్తానామ ప్రయత్నేన దృశ్యమీశ్వరమవ్యయమ్।
బ్రహ్మేంద్రవిష్ణురుద్రాద్యైరపి దేవైరగోచరమ్ ॥
వేదసారం చ విద్వద్భిరగోచరమితి శ్రుతమ్।
ఆదిమధ్యాంతరహితం భేషజం భవరోగిణామ్ ॥
సమాహితేన మనసా ధ్యాత్వైవం పరమేశ్వరమ్।
ఆవాహనం స్థాపనం చ సన్నిరోధం నిరీక్షణమ్ ॥
నమస్కారం చ కుర్వీత బద్ధ్వా ముద్రాః పృథక్ పృథక్।
ధ్యాయేత్సదాశివం సాక్షాద్దేవం సకలనిష్కలమ్ ॥
శుద్ధస్ఫటీకసంకాశం ప్రసన్నం శీతలద్యుతిమ్।
విద్యుద్వలయసంకాశం జటాముకుటభూషితమ్ ॥
శార్దూలచర్మవసనం కించిత్స్మితముఖాంబుజమ్।
రక్తపద్మదలప్రఖ్యపాణిపాదతలాధరమ్ ॥
సర్వలక్షణసంపన్నం సర్వాభరణభూషితమ్।
దివ్యాయుధకరైర్యుక్తం దివ్యగంధానులేపనమ్ ॥
పద్మవక్త్రం దశభుజం చంద్రఖండశిఖామణిమ్।
అస్య పూర్వముఖం సౌమ్యం బాలార్కసదృశప్రభమ్ ॥
త్రిలోచనారవిందాఢ్యం బాలేందుకృతశేఖరమ్।
దక్షిణం నీలజీమూతసమానరుచిరప్రభమ్ ॥
భ్రుకుటీకుటిలం ఘోరం రక్తవృత్తత్రిలోచనమ్।
దంష్ట్రా కరాలం దుష్ప్రే క్ష్యం స్ఫురితాధరపల్లవమ్ ॥

సద్యోజాతం ప్రపద్యామి అను మంత్రముతో ఆరంభించి ఓంకారముతో అంతము అగునట్లుగా ఉచ్చరించి, మూలాధారమునందు పుట్టే నాదమును గ్రంథులను భేదించుకొని బ్రహ్మరంధ్రమును చేరు విధముగా ఉచ్చరించి ఓంకారవాచ్యుడగు పరమేశ్వరుని ధ్యానించవలెను. స్వచ్ఛమగు స్ఫటికము వలె ప్రకాశించువాడు, ప్రకాశస్వరూపుడు, అవయవరహితుడు, వినాశము లేనివాడు, సర్వలోకములకు కారణమైన వాడు, సర్వలోకస్వరూపుడైన పరబ్రహ్మ, సర్వమును లోపల బయట వ్యాపించి యున్నవాడు, అణువుకంటే చిన్నవాడు, చాల పెద్దవాడు, భక్తులకు ప్రయత్నము లేకుండగనే దర్శనమిచ్చువాడు, పాలకుడు, వికారములు లేనివాడు, బ్రహ్మ ఇంద్రుడు విష్ణువు రుద్రుడు మొదలగు దేవతలకు కూడ

కానరానివాడు, వేదముల సారము అయినవాడు, వేదములకైననూ గోచరించని వాడని విద్వాంసులచే స్తుతించబడువాడు, ఆది మధ్యము మరియు అంతము లేనివాడు, సంసారము అనే రోగమునకు వైద్యుని వంటివాడు అగు పరమేశ్వరుని ఈ విధముగా ఏకాగ్రమగు మనస్సుతో ధ్యానించి, ఆవాహనము, స్థాపనము, సన్నిరోధము (మనస్సును ఈశ్వరునిపై చక్కగా నిలిపియుంచుట), స్థిరముగా చూచుట, నమస్కారము అను క్రియలను చేయవలెను. తరువాత వేర్వేరుగా ముద్రలను చూపించి, ప్రకాశస్వరూపుడు, సగుణుడు, నిర్గుణుడు, స్వచ్ఛమగు స్పటికము వలె ప్రకాశించువాడు, ప్రసన్నుడు, చల్లని కాంతులు గలవాడు, పెద్దపులి చర్మమును వస్త్రముగా ధరించిన వాడు, చిరునవ్వుతో కూడిన ముఖపద్మము గలవాడు, ఎర్రని పద్మముల వలె ప్రకాశించే అరచేతులు అరికాళ్లు మరియు క్రింది పెదవి గలవాడు, అన్ని లక్షణములు గలవాడు, ఆన్ని ఆభరణములను అలంకరించుకున్న వాడు, చేతులయందు దివ్యములగు ఆయుధములను దాల్చినవాడు, దివ్యమగు గంధమును అలుముకున్నవాడు, అయిదు మోముల వాడు, పది చేతుల వాడు, శిరస్సుపై చంద్రవంకను ధరించినవాడు అగు సదాశివుని సాక్షాత్తుగా ధ్యానించవలెను. ఆయన తూర్పువైపు ముఖము సౌమ్యముగా, ఉదయించే సూర్యుని వంటి కాంతులు గలదై, పద్మముల వంటి మూడు కన్నులతో రాజిల్లునదై, చంద్రవంకను శిరస్సుపై దాల్చినదై యుండును. దక్షిణముఖము నల్లని మేఘముల వలె అందమైన కాంతులు గలదై, ముడివడియున్న కనుబొమలు గలదై, భయంకరముగా, ఎర్రని గిరగిర తిరిగే కన్నులతో, కోరలతో క్రూరముగా, వణికే చిగురుటాకు వంటి క్రింది పెదవితో చూడ శక్యము కానిదిగా నుండును .

**ఉత్తరం విద్రుమప్రఖ్యం నీలాలకవిభూషితమ్।**
**సద్విలాసం త్రినయనం చంద్రార్ధకృతశేఖరమ్ ॥**
**పశ్చిమం పూర్ణచంద్రాభం లోచనత్రితయోజ్జ్వలమ్।**
**చంద్రలేఖాధరం సౌమ్యం మందస్మితమనోహరమ్ ॥**
**పంచమం స్పటికప్రఖ్యమిందురేఖాసముజ్జ్వలమ్।**
**అతీవ సౌమ్యముత్ఫుల్లలోచనత్రితయోజ్జ్వలమ్ ॥**
**దక్షిణే శూలపరశువజ్రఖడ్గానలోజ్జ్వలమ్ ॥**
**సవ్యే పినాకనారాచఘంటాపాశాంకుశోజ్జ్వలమ్।**
**నివృత్త్యా జానుపర్యంతమానాభి చ ప్రతిష్ఠయా ॥**
**ఆకంఠం విద్యయా తద్వదాలలాటం తు శాంతయా।**
**తదూర్ధ్వం శాంత్యతీతాఖ్యకలయా పరయా తథా ॥**
**పంచాధ్వవ్యాపినం తస్మాత్కలాపంచకవిగ్రహమ్।**
**ఈశానమకుటం దేవం పురుషాఖ్యం పురాతనమ్ ॥**
**అఘోరహృదయం తద్వద్వామగుహ్యం మహేశ్వరమ్।**
**సద్యోజాతం చ తన్మూర్తిమష్టత్రింశత్కలామయమ్ ॥**
**మాతృకామయమీశానం పంచబ్రహ్మమయం తథా।**

ఓంకారాఖ్యమయం చైవ హంసన్యాసమయం తథా ॥

పంచాక్షరమయం దేవం షడక్షరమయం తథా।

అగషట్కమయం చైవ జాతిషట్క సమన్వితమ్ ॥

ఏవం ధ్యాత్వాథ మద్వామభాగే త్వాం చ మనోన్మనీమ్।

గౌరీర్మిమాయ మంత్రేణ ప్రణవోద్యేన భక్తితః ॥

ఆవాహ్య పూర్వవత్కుర్యాన్నమస్కారాంతమీశ్వరి।

ధ్యాయేత్తత్స్వాం దేవేశి సమాహితమనా మునిః ॥

ఉత్తరముఖము పగడము వలె ప్రకాశించును; నల్లని ముంగురులతో శోభిల్లును; మూడు కన్నులతో మరియు శిరస్సుపై చంద్రవంకతో చక్కని విలాసము కలిగియుండును. పశ్చిమ ముఖము పూర్ణచంద్రుని వలె ప్రకాశించును; మూడు కన్నులతో వెలిగి పోవుచుండును; చంద్రవంకను దాల్చి సౌమ్యముగా నుండే ఆ ముఖము చిరునవ్వుతో మనోహరముగ నుండును . స్ఫటికము వలే స్వచ్ఛమైన కాంతులుగల అయిదవ ముఖము చంద్రవంకతో అతిశయించి ప్రకాశించును; మిక్కిలి సౌమ్యమగు ఆ ముఖము వికసించిన మూడు నేత్రములతో ఉజ్జ్వలముగా నుండును. శివుని కుడిచేయి శూలము, పరశువు, వజ్రము, ఖడ్గము మరియు అగ్ని అను వాటితో ఉజ్జ్వలముగా నుండును . ఎడమ చేయి పినాకమనే ధనస్సు, బాణములు, గంట, పాశము మరియు అంకుశము అను వాటితో ప్రకాశించుచుండును. నివృత్తి కళ మోకాళ్ల వరకు, ప్రతిష్ఠాకళ నాభీ వరకు, విద్యాకళ కంఠము వరకు, శాంతకళ లలాటము వరకు, ఈ పైన శాంత్యతీతమనే సర్వశ్రేష్ఠమగు కళ ఉండును . ఈ విధముగా అయిదు కళలతో కూడిన శివుని దేహము అయిదు మార్గములను వ్యాపించియుండును. ఆదిపురుషుడగు ఆ మహేశ్వరదేవునకు ఈశానుడు కిరీటము కాగా, అఘోరుడు హృదయము, వామదేవుడు గుహ్యము, సద్యోజాతుడు ముప్పది ఎనిమిది కళలతో కూడిన సకలదేహము అగుచున్నారు. ఓ ఈశ్వరీ! దేవదేవీ! మననశీలుడగు సాధకుడు మాతృకా (అక్షరమాలిక) స్వరూపుడు, ప్రకాశస్వరూపుడు, అయిదు బ్రహ్మల రూపములో నున్నవాడు, ఓంకారస్వరూపుడు, హంసన్యాసస్వరూపుడు, పంచాక్షరమంత్రస్వరూపుడు, ఆరు అక్షరముల మంత్రము స్వరూపముగా గలవాడు, ఆరు పర్వతములు స్వరూపముగా గలవాడు, ఆరు జాతులతో కూడియున్న వాడు, పరమేశ్వరుడు అగు నన్ను మరియు నా ఎడమ భాగమునందున్న మనోన్మనివగు నిన్ను గౌరీమిమాయ అను మంత్రముచేతను మరియు ఓంకారము మొదలగు మంత్రములతోను ఈ తీరున భక్తితో ధ్యానించి ఆవాహన చేసి పూర్వమునందు వలెనే నమస్కారము వరకు పూజించి, తరువాత ఏకాగ్రమగు మనస్సు గల వాడై నిన్ను ధ్యానించవలెను .

ప్రఫుల్లోత్పలపత్రాభాం విస్తీర్ణాయతలోచనామ్।
పూర్ణచంద్రాభవదనాం నీలకుంచితమూర్ధజామ్ ॥
నీలోత్పలదలప్రఖ్యాం చంద్రార్ధకృతశేఖరామ్।
అతివృత్తఘనోత్తుంగస్నిగ్ధపీనపయోధరామ్ ॥
తనుమధ్యాం పృథుశ్రోణీం పీతసూక్ష్మతరాంబరామ్।
సర్వాభరణసంపన్నాం లలాటతిలకోజ్జ్వలామ్ ॥
విచిత్రపుష్పసంకీర్ణకేశపాశోపశోభితామ్।
సర్వతోఽనుగుణాకారాం కించిల్లజ్జానతాననామ్ ॥
హేమారవిందం విలసద్ధధానాం దక్షిణే కరే।
దండవచ్చాపరం హస్తం న్యస్యాసీనాం సుఖాసనే ॥
ఏవం మాం త్వాం చ దేవేశి ధ్యాత్వా నియతమానసః।
స్నాపయేచ్ఛంఖతోయేన ప్రణవప్రోక్షణక్రమాత్ ॥
భవే భవే నాతిభవ ఇతి పాద్యం ప్రకల్పయేత్।
వామాయ నమ ఇత్యుక్త్వా దద్యాదాచమనీయకమ్ ॥
జ్యేష్ఠాయ నమ ఇత్యుక్త్వా శుభ్రవస్త్రం ప్రకల్పయేత్।
శ్రేష్ఠాయ నమ ఇత్యుక్త్వా దద్యాద్యజ్ఞోపవీతకమ్ ॥
రుద్రాయ నమ ఇత్యుక్త్వా పునరాచమనీయకమ్।
కాలాయ నమ ఇత్యుక్త్వా గంధం దద్యాత్సుసంస్కృతమ్ ॥
కలవికరణాయ నమోఽక్షతం చ పరికల్పయేత్।
బలవికరణాయ నమ ఇతి పుష్పాణి దాపయేత్ ॥
బలాయ నమ ఇత్యుక్త్వా ధూపం దద్యాత్ప్ర యత్నతః।
బలప్రమథనాయేతి సుదీపం చైవ దాపయేత్ ॥

చక్కగా వికసించిన కలువ రేకుల వలె ప్రకాశించే విశాలమైన నిడివి కన్నులు గలది, పూర్ణచంద్రుని వలె ప్రకాశించే ముఖము గలది, నల్లని గిరజాల జుట్టు గలది, నల్లని కలువ రేకు వంటి రంగు గలది, శిరస్సుపై చంద్రవంకను దాల్చినది, సుందరమైన స్తనములు గలది, సన్నని నడుము విశాలమైన శ్రోణి గలది, పచ్చని నాజూకు వస్త్ర మును దాల్చినది, సకలాభరణములతో నిండుగా నున్నది, లలాటమునందు తిలకముతో ఒప్పారునది, రంగు రంగుల పుష్పములతో నిండియున్న కేశపాశముతో ప్రకాశించునది, అన్ని విధములుగా అనురూపమైన ఆకారము గలది, సిగ్గుచే కొంచెము తల వంచుకున్నది, కుడి చేతియందు అందమైన బంగరు పద్మమును పట్టుకున్నది, సుఖకరమగు ఆసనమునందు ఎడమ చేతిని నిటారుగా పెట్టి కూర్చున్నది అగు నిన్ను మరియు నన్ను ఈ విధముగా సాధకుడు ఏకాగ్రమైన మనస్సు గలవాడై ధ్యానించవలెను. ఓ దేవదేవీ। తరువాత శంఖమునందలి నీటితో ప్రణవప్రోక్షణముయొక్క క్రమమును పాటిస్తూ అభిషేకమును చేయవలెను . 'భవే భవే నాతిభవే (నన్ను జన్మజన్మల సంసారమునందు గాక, జన్మరాహిత్యరూపమగు మోక్షమునందు ప్రేరేపించుము)'

అను మంత్రముచే పాద్యమును, "వామదేవాయ నమః (సుందరముగా ప్రకాశించే రూపము గల శివునకు నమస్కారము)' అను మంత్రముచే స్వచ్ఛమగు వస్త్రమును, 'శ్రేష్ఠాయ నమః (దేవతలలో సర్వశ్రేషుడగు శివునకు నమస్కారము)' అను మంత్రముచే ఆచమనమును, 'జ్యేష్ఠాయ నమః ( ఆదిపురుషుడగు శివునకు నమస్కారము)' అను మంత్రముచే స్వచ్ఛమగు వస్త్రమును, శ్రేష్ఠాయ నమః (దేవతలలో సర్వశ్రేషుడగు శివునకు నమస్కారము) అను మంత్రముచే యజ్ఞోపవీతమును, 'రుద్రాయ నమః (పాపాత్ములు ఏడ్చునట్లు చేయు శివునకు నమస్కారము)' అను మంత్రముచే మరల ఆచమనమును, 'కాలాయ నమ: (మృత్యుస్వరూపుడగు శివునకు నమస్కారము)' అను మంత్రముచే చక్కని పరిమళగంధమును, 'కలవికరణాయ నమః ( ప్రకృతియందు వివిధవికారములను తెచ్చి జగత్తును సృష్టించు శివునకు నమస్కారము)' అను మంత్రముచే అక్షతలను, 'బలవికరణాయ నమః (క్రియాశక్తిని సృష్టిలో వివిధరూపములలో ప్రసరింపజేయు శివునకు నమస్కారము)' అను మంత్రముచే పుష్పములను, 'బలాయ నమః (సకలశక్తిస్వరూపుడగు శివునకు నమస్కారము)' అను మంత్రముచే ధూపమును, 'బలప్రమథనాయ నమః (సంహారకాలమునందు సకలశక్తులను ఉపసంహరించు శివునకు నమస్కారము)' అను మంత్రముచే చక్కని దీపమును శ్రద్ధాపూర్వకముగా సమర్పించవలెను.

**బ్రహ్మభిశ్చ షడంగైశ్చ తతో మాతృకయా సహ।**
**ప్రణవేన శివేనైవ శక్తియుక్తేన చ క్రమాత్ ॥**
**ముద్రాః ప్రదర్శయేన్మహ్యం తుభ్యం చ వరవర్ణిని।**
**మయి ప్రకల్పయేత్పూర్వముపచారాంస్తతస్త్వయి ॥**
**యదా త్వయి ప్రకుర్వీత స్త్రీ లింగం యోజయేత్తదా।**
**ఇయానేవ హి భేదో స్తి నాన్యః పార్వతి కశ్చన ॥**
**ఏవం ధ్యానం పూజనం చ కృత్వా సమ్యగ్విధానతః।**
**మమావరణపూజాం చ ప్రారభేత విచక్షణః ॥**

ఓ సుందరీ। నీకు మరియు నాకు క్రమముగా సద్యోజాతాది పంచబ్రహ్మలు, ఋషి ఛందస్సు దేవత బీజము శక్తి కీలకము అనే ఆరు అంగములు మరియు అక్షరమాలిక అను వాటిని చెప్పి, వరుసగా ఓం నమశ్శివాయ, ఓం నమశ్శివాయై అను మంత్రములను చెప్పి ముద్రలను చూపించి ముందుగా నాకు ఉపచారములను చేసి, తరువాత నీకు ఉపచారములను చేయవలెను . నీకు ఉపచారములను సమర్పించే సమయములో శివశబ్దస్థానములో శివా అను స్త్రీ లింగశబ్దమును ప్రయోగించిన చాలును. ఓ పార్వతీ। ఇంతకు మించి అధికమగు భేదము ఏమియు లేదు . విద్వాంసుడగు సాధకుడు ఈ విధంగా ధ్యానమును పూజను యథావిధిగా చక్కగా చేసి నాయొక్క ఆవరణపూజను ఆరంభించవలెను.

శ్రీ శివమహాపురాణములోని కైలాససంహితయందు శివధ్యానము మరియు పూజా విధానమును వర్ణించే ఏడవ అధ్యాయము ముగిసినది.

# 8 – ఆవరణ పూజ

**ఈశ్వర ఉవాచ:-**

**అత్రాస్తి చ మహాదేవి ఖల్వావరణపంచకమ్।**
**పంచావరణపూజాం తు ప్రారభేత యథాక్రమమ్ ॥**
**ప్రథమం పూజితౌ యత్ర తత్రై వ క్రమశస్సుధీః।**
**గంధాద్యైరర్చయేత్పూర్వం దేవౌ హేరంబషణ్ముఖౌ ॥**
**పంచ బ్రహ్మాణి పరితో వృత్తే సంపూజయేత్క్ర మాత్।**
**ఈశానదేశే పూర్వే చ దక్షిణే చోత్తరే తథా ॥**
**పశ్చిమే చ తతస్తస్మిన్ షడంగానీ సమర్చయేత్।**
**ఆగ్నేయే చ తథైశాన్యే నైర్‌ృతే వాయుదేశకే ॥**
**మధ్యే నేత్రం తద్వదస్త్రం పూర్వాది పరితః క్రమాత్।**
**ప్రథమావరణం ప్రోక్తం ద్వితీయావరణం శృణు ॥**
**అనంతం పూర్వదిక్పత్రే సూక్ష్మం దక్షిణతస్తథా।**
**శివోత్తమం పశ్చిమత ఏకనేత్రం తథోత్తరే ॥**
**ఏకరుద్రం తథైశాన్యే త్రిమూర్తిం వహ్నిదిగ్దలే।**
**శ్రీకంఠం నైర్‌ృతే వాయౌ శిఖండీశం సమర్చయేత్ ॥**
**ద్వితీయావరణే చైవ పూజ్యాస్తే చక్రవర్తినః।**
**పూర్వద్వారస్య మధ్యే తు వృషేశానం ప్రపూజయేత్ ॥**
**తద్దక్షిణే నందినం చ మహాకాలం తదుత్తరే।**
**భృంగీశం దక్షిణద్వారపశ్చిమే సంప్రపూజయేత్ ॥**
**తత్పూర్వకోష్ఠే గంధాద్యైస్సంప్రపూజ్య వినాయకమ్।**
**పశ్చిమోత్తరకోష్ఠే చ వృషభం దక్షిణే గుహమ్ ॥**

ఈశ్వరుడిట్లు పలికెను :-

ఓ మహాదేవీ। ఈ పూజలో అయిదు ఆవరణములు కలవు. సాధకుడు క్రమముగా ఈ అయిదు ఆవరణల పూజను ఆరంభించవలెను . పూర్వములో ఏ స్థానమునందు విఘ్నేశ్వర కుమారస్వాములు పూజింపబడినారో, అదే స్థానములో బుద్ధిమంతుడగు సాధకుడు ముందుగా వారిద్దరిని క్రమముగా గంధము మొదలగు వాటితో అర్చించవలెను. చుట్టూ ఉన్న వృత్తములో ఈశాన్యము, తూర్పు, దక్షిణము, ఉత్తరము మరియు పశ్చిమము అను దిక్కులయందు క్రమముగా అయిదుగురు బ్రహ్మలను చక్కగా పూజించవలెను. తరువాత పశ్చిమ, ఆగ్నేయ, ఈశాన్య, నైర్‌ృతి, వాయవ్యములయందు మరియు మధ్య భాగములో ఆరు అంగములను పూజించవలెను. తూర్పుతో మొదలు పెట్టి చుట్టూ వరుసగా నేత్రమును కూడ పూజించవలెను. ఇది మొదటి ఆవరణము. ఇపుడు రెండవ ఆవరణమును గురించి వినుము. 'తూర్పు దిక్కునందలి దళములో అనంతుని,

దక్షిణదళమునందు సూక్ష్ముని, పశ్చిమదళమునందు శివోత్తముని, ఉత్తరమునందు ఏకనేత్రుని, ఈశాన్యమునందు ఏకరుద్రుని, ఆగ్నేయ దిక్కులోని దళమునందు త్రిమూర్తిని, నైరృతియందు శ్రీకంఠునీ, వాయవ్యమునందు శిఖండీశునీ చక్కగా ఆరాధించవలెను. ఆ చక్రవర్తులను కూడ రెండవ ఆవరణలో పూజించవలెను. తూర్పు ద్వారమునకు మధ్యలో వృషేశానుని పూజించవలెను. దానికి దక్షిణమునందు నందిని, ఉత్తరమునందు మహాకాలుని, దక్షిణద్వారమునకు పశ్చిమమునందు భృంగీశునీ శ్రద్ధగా పూజించవలెను. దానికి తూర్పు వైపున వినాయకుని గంధము మొదలగు వాటితో చక్కగా పూజించి, వాయవ్యమునందు వృషభమును, దక్షిణమునందు గుహుని పూజించవలెను.

**ఉత్తరద్వారపూర్వే తు ప్రదక్షిణవిధానతః।**
**నామాష్టకవిధానేన పూజయదుచ్యతే హి తత్ ॥**
**భవం శర్వం తథేశానం రుద్రం పశుపతిం పునః।**
**ఉగ్రం భీమం మహాదేవం తృతీయావరణం త్విదమ్ ॥**
**యో వేదాదౌ స్వర ఇతి సమావాహ్య మహేశ్వరమ్।**
**పూజయేత్పూర్వదిగ్భాగే కమలే కర్ణికోపరి ॥**
**ఈశ్వరం పూర్వదిక్పత్రే విశ్వేశం దక్షిణే తతః।**
**సౌమ్యే తు పరమేశానం సర్వేశం పశ్చిమే యజేత్ ॥**
**దక్షిణే తు యజేద్రుద్రమా వో రాజానమిత్యృచా।**
**ఆవాహ్య గంధపుష్పాద్యైః కర్ణికాయాం దలేషు చ ॥**
**శివః పూర్వే దక్షిణతో హర ఉత్తరతో మృడః।**
**భవః పశ్చిమదిక్పత్రే పూజ్యా ఏతే యథాక్రమమ్ ॥**
**ఉత్తరే విష్ణుమావాహ్య గంధపుష్పాదిభిర్యజేత్।**
**ప్రతద్విష్ణురితి ప్రోచ్య కర్ణికాయాం దలేషు చ ॥**
**వాసుదేవం పూర్వభాగే దక్షిణే చానిరుద్ధకమ్।**
**సౌమ్యే సంకర్షణం చైవ ప్రద్యుమ్నం పశ్చిమే యజేత్ ॥**
**బ్రహ్మాణం పశ్చిమే పద్మే సమావాహ్య సమర్చయేత్।**
**హిరణ్యగర్భస్సమవర్తత ఇతి మంత్రేణ మంత్రవిత్ ॥**
**హిరణ్యగర్భం పూర్వస్యాం విరాజం దక్షిణే తతః।**
**ఉత్తరే పుష్కరం చైవ కాలం పశ్చిమతో యజేత్ ॥**

ఉత్తరద్వారమునకు తూర్పునందు ప్రదక్షిణవిధానముగా మరియు ఎని◌ిమిది నామములతో కూడియున్న విధానముతో పూజించవలెను. ఆ విధానము చెప్పబడుచున్నది. భవ, శర్వ, ఈశాన, రుద్ర, పశుపతి, ఉగ్ర, భీమ, మహాదేవ అను నామములు మూడవ ఆవరణలో నుండును. 'యో వేదాదౌ స్వరః' అనే మంత్రముతో మహేశ్వరుని తూర్పు దిక్కునందలి పద్మములోని కర్ణికపైన చక్కగా ఆవాహన చేసి పూజించవలెను, తూర్పు దిక్కునందలి దళమునందు ఈశ్వరుని, దక్షిణమునందు విశ్వేశుని, ఉత్తరమునందు పరమేశానుని, పశ్చిమమునందు

సర్వేశుని పూజించవలెను. దక్షిణమునందు రుద్రుని 'ఆ వో రాజానమ్' అనే మంత్రముతో కర్ణికయందు మరియు దళములయందు కూడ ఆవాహన చేసి గంధము, పుష్పములు మొదలగు వాటితో పూజించవలెను. తూర్పునందు శివునీ, దక్షిణమునందు హరుని, ఉత్తరమునందు మృడుని, పశ్చిమదిక్కులోని దళమునందు భవుని వరుసగా పూజించవలెను. ఉత్తరమునందు విష్ణువును ఆవాహనచేసి "ప్రతద్విష్ణుః' అనే మంత్రమును పఠించి కర్ణికయందు మరియు దళములయందు కూడ గంధము పుష్పములు మొదలగు వాటితో పూజించవలెను. తూర్పు భాగమునందు వాసుదేవుని, దక్షిణమునందు అనిరుద్ధుని, ఉత్తరమునందు సంకర్షణుని, పశ్చిమమునందు ప్రద్యుమ్నుని ఆరాధించవలెను. మంత్రములనెరింగిన సాధకుడు పశ్చిమపద్మమునందు "హిరణ్య గర్భస్సమవర్తతాగ్రే అను మంత్రముతో బ్రహ్మను ఆవాహన చేసి పూజించవలెను. తూర్పు దిక్కునందు హిరణ్యగర్భుని, దక్షిణమునందు విరాట్పురుషుని, ఉత్తరమునందు పుష్కరుని, పశ్చిమమునందు కాలునీ పూజించవలెను.

సర్వోర్ధ్వపంక్తౌ పూర్వాది ప్రదక్షిణ విధానతః।
తత్తత్ స్థానేషు సంపూజ్య లోకపాలాననుక్రమాత్ ॥
రాంతం పాంతం తథా ఙ్గాంతం లాంతం లాంతమపూర్వకమ్।
షాంతం సాంతం చ వేదాద్యం శ్రీబీజం చ దశ క్రమాత్ ॥
బీజాని లోకపాలానామేతైరేతాన్ సమర్చయేత్।
నైరృతే చోత్తరే తద్వదీశానస్య చ దక్షిణే ॥
బ్రహ్మవిష్ణూ చ విధినా పూజయేదుపచారకైః।
బాహ్యరేఖాసు దేవేశం పంచమావరణే యజేత్ ॥
శ్రీమత్త్రిశూలమీశానే వజ్రం మహేంద్రదిఙ్ముఖే।
పరశుం వహ్నిదిగ్భాగే యామ్యే సాయకమర్చయేత్ ॥
నైరృతే తు యజేత్ఖడ్గం పాశం వరుణగోచరే।
అంకుశం మారుతే భాగే పినాకం చోత్తరే యజేత్ ॥
పశ్చిమాభిముఖం రౌద్రం క్షేత్రపాలం సమర్చయేత్।
యథావిధి విధానజ్ఞశ్శివప్రీత్యర్థమేవ చ ॥
కృతాంజలిపుటాస్సర్వే చింత్యాస్స్మితముఖాంబుజాః।
సాదరం ప్రేక్షమాణాశ్చ దేవం దేవీం చ సర్వదా ॥
ఇత్థమావరణాభ్యర్చాం కృత్వా విక్షేపశాంతయే।
పునరభ్యర్చ్య దేవేశం ప్రణవం చ శివం విదేత్ ॥
ఏవమభ్యర్చ్య విధివద్గంధాద్యైరుపచారకైః।
ఉపచర్య తతో దద్యాన్నైవేద్యం విధిసాధితమ్ ॥

అన్నింటి కంటే పైనుండే వరుసలో తూర్పు దిక్కుతో మొదలిడి ప్రదక్షిణపద్ధ్ధతిలో ( ఎడమనుండి కుడికి ) ఆయా స్థానములయందు క్రమముగా లోకపాలకులను చక్కగా పూజించవలెను. రాంతము (రకారముతో అంతమగునది), పాంతము, జ్ఞాంతము, లాంతములు, అకారముతో మొదలయ్యే లాంతము, షాంతము, సాంతము, వేదమంత్రములకు ఆదిలోనుండే ఓంకారము మరియు శ్రీ బీజము అను పది లో కపాలకుల బీజాక్షరములు. వీటితో వారిని పూజించవలెను. నైర్‌ృతి, ఉత్తరము, ఈశాన్యము మరియు దక్షిణము అను దిక్కులయందు బ్రహ్మవిష్ణువులను యథావిధిగా ఉపచారములతో పూజించవలెను. అయిదవ ఆవరణమునకు బయట ఉండే రేఖలయందు దేవదేవుడగు శివుని పూజించవలెను. శోభాయుతమగు త్రిశూలమును ఈశాన్యమునందు, వజ్రమును తూర్పునందు, పరశువును ఆగ్నేయమునందు, బాణమును దక్షిణమునందు పూజించవలెను. నైర్‌ృతియందు కత్తిని, పశ్చిమమునందు పాశమును, వాయవ్యమునందు అంకుశమును, ఉత్తరమునందు పినాకధనస్సును పూజించవలెను. పూజావిధానమునెరింగన సాధకుడు శివుని ప్రీతి కొరకే రుద్రునకు సంబంధించినవాడు, పశ్చిమదిక్కునకు అభిముఖముగా నుండువాడు అగు క్షేత్రపాలకునీ యథావిధిగా చక్కగా పూజించవలెను. వీరందరు చిరునవ్వులతో కూడియున్న పద్మములవంటి ముఖములు గల వారై సర్వకాలములలో సాదరముగా శివపార్వతులను చేతులను జోడించి చూచుచున్నట్లు భావన చేయవలెను. ఈ విధముగా ఆవరణములను పూజించి మనస్సులోని అలజడి తగ్గుట కొరకై మరల దేవదేవుడగు శివుని పూజించి, ఓంకారము శివుని స్వరూపమేనని తెలియవలెను. ఈ విధముగా యథావిధిగా గంధము మొదలగు ఉపచారములతో పూజించి, సేవలను చేసి, తరువాత యథావిధిగా తయారు చేసిన నైవేద్యమును సమర్పించవలెను.

పునరాచమనీయం చ దద్యాదర్ఘ్యం యథా పురా।
తతో నివేద్య పానీయం తాంబూలం చోపదేశతః ॥
నీరాజనాదికం కృత్వా పూజాశేషం సమాపయేత్।
ధ్యాత్వా దేవం చ దేవీశ్చ మనుమష్టోత్తరం జపేత్ ॥
తత ఉత్థాయ రచితపుష్పాంజలిపుటః స్థితః।
జపేద్ధ్యాత్వా మహాదేవం యో దేవానామితి క్రమాత్ ॥
యో వేదాదౌ స్వరః ప్రోక్త ఇత్యేవం పరమేశ్వరి।
పుష్పాంజలిం తతో దత్త్వా త్రిః ప్రదక్షిణమాచరేత్ ॥
సాష్టాంగం ప్రణమేత్తం చ భక్త్యా పరమయాన్వితః।
పునః ప్రదక్షిణాం కృత్వా ప్రణమేత్పునరేకధా ॥
స్థిత్వాసనే సమభ్యర్చ్య దేవం నామాష్టకేన చ।
సాధు వాఽసాధు వా కర్మ యద్యదాచరితం మయా ॥
తత్సర్వం భగవన్ శంభో భవదారాధనం పరమ్।
ఇతి శంఖోదకేనైవ సపుష్పేణ సమర్పయేత్ ॥
పూజ్యం పునస్సమభ్యర్చ్య సార్థం నామాష్టకం జపేత్।
తదేవ శృణు దేవేశి సంబ్రువే తవ భక్తితః ॥
ఇతి శ్రీ శివమహాపురాణే కైలాససంహితాయాం ఆవరణపూజావర్ణనం
నామ అష్టమోఽధ్యాయః॥

మరల ఆచమనీయమును, పూర్వమునందు వలెనే అర్ఘ్యమును ఈయవలెను. తరువాత నైవేద్యమునిడి నీటిని సమర్పించి శాస్త్రోపదేశానుసారముగా తాంబూలమును ఇచ్చి, నీరాజనము మొదలగు వాటిని సమర్పించి మిగిలిన పూజను పూర్తి చేయవలెను. తరువాత శివునీ, దేవీమూర్తులను ధ్యానించి సార్లు మంత్రమును జపించవలెను. తరువాత లేచి నిలబడి దోసిలియందు పుష్పములను పట్టుకొని, మహాదేవుని ధ్యానించి యో దేవానామ్ అను మంత్రముతో మొదలిడి, యో వేదాదౌ స్వరః ప్రోక్తః అను మంత్రము వరకు జపించవలెను. ఓ పరమేశ్వరీ! తరువాత పుష్పాంజలిని సమర్పించి మూడు సార్లు ప్రదక్షిణమును చేయవలెను. సాధకుడు గొప్ప భక్తితో కూడిన వాడై ఆ శివునకు సాష్టాంగప్రణామమును చేయవలెను. మరల ప్రదక్షిణమును చేసి మరల ఇంకోసారి నమస్కారమును చేయవలెను. తరువాత ఆసనము నందు కూర్చుండి, ఆ దేవుని ఎనిమిది నామములతో చక్కగా పూజించి, "ఓ భగవాన్ ! శంభో! నేను మంచి గానీ చెడు గాని దేనిని చేసియుంటినో, ఆ సర్వము శ్రేష్ఠమగు నీ ఆరాధనయే' అని పలికి పుష్పములతో మరియు శంఖమునందలి జలముతో సమర్పించవలెను. పూజ్యుడగు శివుని మరల చక్కగా పూజించి అర్థముతో సహా ఎనిమిది నామములను జపించవలెను. ఓ దేవదేవీ। ఆ వివరములను కూడ నేను నీకు చెప్పెదను. భక్తితో వినుము.

శ్రీశివమహాపురాణమునందలి కైలాససంహితయందు ఆవరణపూజను వర్ణించే ఎనిమిదవ అధ్యాయము ముగిసినది.

# 9 – శివుడు ప్రణవార్థమును వివరించుట

ఈశ్వర ఉవాచ :-

శివో మహేశ్వరశ్చైవ రుద్రో విష్ణుః పితామహః।
సంసారవైద్యస్సర్వజ్ఞః పరమాత్మేతి ముఖ్యతః ॥
నామాష్టకమిదం నిత్యం శివస్య ప్రతిపాదకమ్।
ఆద్యంతపంచకం తత్ర శాంత్యతీతాద్యను క్రమాత్ ॥
సంజ్ఞా సదాశివా దీనాం పంచోపాధిపరిగ్రహాత్।
ఉపాధి వినివృత్తౌ తు యథాస్వం వినివర్తతే ॥
పదమేవ హితం నిత్యమనిత్యాః పదినస్స్మృతాః।
పదానాం పరివృత్తిస్స్యాన్ముచ్యంతే పదినో యతః ॥
పరివృత్త్యంతరే త్వేవం భూయస్తస్యాప్యుపాధినా।
ఆత్మాంతరాభిధానం స్యాత్పదాద్యం నామపంచకమ్ ॥
అన్యత్తు త్రితయం నామ్నాముపాదానాదిభేదతః।
త్రివిధోపాధిరచనాచ్ఛివ ఏవ తు వర్తతే ॥
అనాదిమలసం శ్లేషప్రాగభావాత్స్వభావతః।
అత్యంతపరిశుద్ధాత్మేత్యతోఽయం శివ ఉచ్యతే ॥
అథవా ఽ శేషకల్యాణగుణైకఘన ఈశ్వరః।
శివ ఇత్యుచ్యతే సద్భిశ్శివతత్త్వార్థవేదిభిః ॥
త్రయోవింశతితత్త్వేభ్యః పరా ప్రకృతిరుచ్యతే।
ప్రకృతేస్తు పరం ప్రాహుః పురుషం పంచవింశకమ్ ॥
యద్వేదాదౌ స్వరం ప్రాహుర్వాచ్యవాచకభేదతః।
వేదైకవేద్యం యాథాత్మ్యాద్వేదాంతే చ ప్రతిష్ఠితమ్ ॥

ఈశ్వరుడిట్లు పలికెను –

శివుడు, మహేశ్వరుడు, రుద్రుడు, విష్ణువు, పితామహుడు, సంసారవైద్యుడు, సర్వజ్ఞుడు, పరమాత్మ అను ఎనిమిది నామములు నిత్యుడగు శివుని ముఖ్యముగా ప్రతిపాదించును. పరమాత్మయందు శాంత్యతీత కళ మొదలగు అయిదు కళలు గలవు. పరమాత్మ వాటి క్రమముననుసరించి సదాశివుడు మొదలగు అయిదు ఉపాధులను స్వీకరించును. వాటిని బట్టి ఆయనకు వీటిలో మొదటి ఐదు నామములు కలిగినవి. ఆ ఉపాధులు ఉపసంహరింపబడినప్పుడు ఆ నామములు కూడ ఉపసంహరింపబడును. పదము మాత్రమే నిత్యమనియు, పదముచే నిర్దేశింపబడే పదార్థము (పది) అనిత్యమనియు స్వీకరింపబడినది. పదనిర్దేశ్యములగు ఉపాధులు తొలగిపోవుచుండును. కావున, పదములు కూడ మారుచుండును. ఉపాధి మారుట తోడనే నామము కూడ ఈ విధముగా మారుచుండును. కావున, మొదటి ఐదు నామములు నిరుపాధికమగు ఆత్మను గాక, ఉపాధిసహితమగు ఆత్మను బోధించును. జగత్తు యొక్క

ఉపాదానకారణములోనుండే భేదములను బట్టి మిగిలిన మూడు నామములు కలిగినవి. మూడు రకముల ఉపాధులను రచించి వాటియందు ఉండువాడు శివుడు మాత్రమే. పరమాత్మ తన స్వరూపమునందు అనాదియగు అవిద్యతో సంశ్లేషము (లేపము) లేనివాడు గనుక, అత్యంతపరిశుద్ధుడుగనే యున్నాడు. కావుననే, ఆ పరమాత్మకు శివుడనే పేరు కలిగినది, లేదా, సకలకల్యాణగుణములకు ఏకైకనిధానమగుటచే ఈశ్వరునకు శివుడనీ పేరు కలిగినదని శైవతత్త్వమునెరింగిన సత్పురుషులు చెప్పుచున్నారు. ప్రకృతి ఇరవై మూడు తత్త్వములకు అతీతమైనదనియు, ఇరువది అయిదవ తత్త్వమగు పురుషుడు ప్రకృతికి అతీతుడనియు మహర్షులు చెప్పుచున్నారు. వేదముయొక్క ఆదిలోనుండే ఓంకారము వేదములచే మాత్రమే తెలియబడువాడు, ఉపనిషత్తులయందు దృఢముగా ప్రతిపాదింపబడువాడు అగు పరమేశ్వరుని నిర్దేశించే నామము అగుచున్నది.

స ఏవం ప్రకృతౌ లీనో భోక్తా యః ప్రకృతేర్యతః।
తస్య ప్రకృతిలీనస్య యః పరస్స మహేశ్వరః ॥
తదధీన ప్రవృత్తిత్వాత్ప్ర కృతేః పురుషస్య చ।
అథవా త్రిగుణం తత్త్వం మాయేయమిదమవ్యయమ్ ॥
మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరమ్।
మాయావిమోచకోఽనంతో మహేశ్వరసమన్వయాత్ ॥
రుద్దుఃఖం దుఃఖహేతుర్వా తద్ద్రావయతి యః ప్రభుః
రుద్ర ఇత్యుచ్యతే తస్మాచ్ఛివః పరమకారణమ్ ॥
శివతత్త్వాది భూమ్యంతం శరీరాది ఘటాది చ।
వ్యాప్యాధితిష్ఠతి శివస్తస్మాద్విష్ణురుదాహృతః ॥
జగతః పితృభూతానాం శివో మూర్త్యాత్మనామపి।
పితృభావేన సర్వేషాం పితామహ ఉదీరతః ॥
నిదానజ్ఞో యథా వైద్యో రోగస్య వినివర్తకః।
ఉపాయైర్భేషజైస్తద్వల్లయభోగాధికారకః ॥
సంసారస్యేశ్వరో నిత్యం స్థూలస్య వినివర్తకః।
సంసారవైద్య ఇత్యుక్తస్సర్వతత్త్వార్థవేదిభిః ॥
దశార్థజ్ఞానసిద్ధ్యర్థమింద్రియేషు చ సత్స్వపి।
త్రికాలభావినో భావాన్ స్థూలసూక్ష్మానశేషతః ॥
అణవో నైవ జానంతి మాయార్ణవమలావృతాః।
అసత్స్వపి చ సర్వేషు సిద్ధసర్వార్థవేదిషు ॥
యద్య థాఽ వస్థితం వస్తు తత్తథైవ సదాశివః।
అయత్నేనైవ జానాతి తస్మాత్సర్వజ్ఞ ఉచ్యతే ॥

ఆ ఓంకారము ప్రకృతిలో లీనమగును. ప్రకృతియందు తాదాత్మ్యమును పొందిన ఆత్మ భోక్త యగుచున్నది. ప్రకృతియందు లీనమైన ఆ ఓంకారమునకు అతీతుడగు పరమాత్మకు ప్రకృతిపురుషులు వశములో నుందురు గనుక, ఆయనకు మహేశ్వరుడను పేరు వచ్చినది. లేదా, సత్త్వరజస్తమోగుణాత్మకమగు ఈ జగత్తు మాయ. అది అవినాశి. అ మాయయే ప్రకృతి అనియు, మహేశ్వరుడు మాయను వశమునందు కలవాడనియు తెలియవలెను. అనంతుడగు ఆ పరమాత్మ మాయనుండి విముక్తిని ఇచ్చువాడు గనుకనే, ఆయనకు మహేశ్వరుడను పేరు సార్థకమగుచున్నది. రుత్ అనగా దుఃఖము, లేదా దుఃఖమునకు హేతువు. సర్వకారణకారణుడగు శివప్రభుడు దానిని పారద్రోలును గనుక రుద్రుడనబడును. శివతత్త్వముతో మొదలిడి భూమి వరకు, శరీరము మొదలగు వాటి వరకు, మరియు ఘటములు మొదలగు వాటి వరకు వ్యాపించి సర్వమునకు అధిష్టానమై ఉన్నాడు గనుకనే, శివునకు విష్ణువు అను పేరు వచ్చినది ( ). జగత్తునకు తండ్రులనదగిన త్రిమూర్తులకు అందరికీ తండ్రి యగుటచే శివునకు పితామహుడు అనే పేరు వచ్చినది. రోగనిదానము తెలిసిన వైద్యుడు వివిధములగు ఉపాయములచేత మరియు మందులతో రోగమును పోగొట్టగలును. అదే విధముగా, లయమునకు భోగమునకు అధికారి అయినవాడు, జగత్తును సర్వదా పాలించువాడు, స్థూలజగత్తును ప్రళయములో ఉపసంహరించువాడు అగు శివుడు సంసారవైద్యుడని తత్త్వములన్నింటి అర్థము తెలిసిన మహాత్ములు చెప్పుచున్నారు. శబ్దరూపరసస్పర్శగంధములనే అయిదు విషయములను తెలియుటకు మనకు అయిదు జ్ఞానేంద్రియముల సహకారము మరియు అయిదు విధముల కార్యములను చేసే అయిదు కర్మేంద్రియములు ఉన్ననూ, మాయ అనే సముద్రముయొక్క దోషముచే కప్పివేయబడియున్న అల్పులగు జీవులు భూత భవిష్యద్వర్తమానకాలములయందు ఉండే స్థూలసూక్ష్మపదార్థములను సంపూర్ణముగా తెలియజాలరు. కానీ, ఎదురుగానుండే పదార్థములనన్నింటిని తెలుపుడు జేసే జ్ఞానేంద్రియములు మరియు పనులనన్నింటినీ చేసిపెట్టే కర్మేంద్రియములు లేకున్ననూ, సదాశివుడు ప్రయత్నము లేకుండగనే వస్తువును ఉన్నది ఉన్నట్లుగా తెలియగల్గుచున్నాడు. కావుననే, ఆయనకు సర్వజ్ఞుడను పేరు తగియున్నది.

**సర్వాత్మా పరమైరేభిర్గుణైర్నిత్యసమన్వయాత్।**
**స్వస్మాత్పరాత్మవిరహాత్పరమాత్మా శివస్స్వయమ్ ॥**
**ఇతి స్తుత్వా మహాదేవం ప్రణవాత్మానమవ్యయమ్।**
**దత్త్వా పరాఙ్ముఖాద్యం చ పశ్చాదీశానమస్తకే ॥**
**పునరభ్యర్చ్య దేవేశం ప్రణవేన సమాహితః।**
**హస్తేన బద్ధాంజలినా పూజాపుష్పం ప్రగృహ్యా చ ॥**
**ఉన్మనాంతం శివం నీత్వా వామనాసాపుటాధ్వనా।**
**దైవీముప్వాస్య చ తతో దక్షనాసాపుటాధ్వనా ॥**

దైవీముప్వాస్య చ తతో దక్షనాసాపుటాధ్వనా ॥

శివ ఏవాహమస్మీతి తదైక్యమనుభూయ చ।

సర్వావరణదేవాంశ్చ పునరుద్వాసయేద్ధృది ॥

విద్యాపూజాం గురోః పూజాం కృత్వా పశ్చాద్య థాక్రమమ్।

శంఖార్ఘ్యపాత్రమంత్రాంశ్చ హృదయే విన్య సేత్క్ర మాత్ ॥

నిర్మాల్యం చ సమర్ప్యాథ చండేశాయేశ గోచరే।

పునశ్చ సంయతప్రాణ ఋష్యాదికమథోచ్చరేత్ ॥

కైలాసప్రస్తరో నామ మండలం పరిభాషితమ్।

అర్చయేన్నిత్యమేవైతత్పక్షే వా మాసీ మాసి వా ॥

షణ్మాసే వత్సరే వాపి చాతుర్మాస్యాదిపర్వణి।

అవశ్యం చ సమభ్యర్చేన్నిత్యం మల్లింగమాస్తికః ॥

సర్వమునకు ఆత్మ యగుట వలన, నిత్యము ఈ గుణములతో కూడి యుండుట వలన, తనకంటే మరియొక ఆత్మ లేనందువలన శివుడు స్వయముగా పరమాత్మ యగుచున్నాడు. ఓంకారస్వరూపుడు, వినాశము లేనివాడు అగు మహాదేవుని ఈ విధముగా స్తుతించి, తరువాత ఈశానుని శిరస్సునందు తాంబూలమును సమర్పించి, ఏకాగ్రమగు మనస్సు గలవాడై మరల దేవదేవుని ఓంకారముతో పూజించి, చేతులను జోడించి వాటిలో పూజాపుష్పమును పట్టుకొని, ఎడమ ముక్కుతో గాలిని పీలుస్తూ మనోన్మనాయ నమః అని అంతమయ్యే మంత్రముతో శివుని మనస్సులో భావన చేస్తూ దేహభావనతో గూడియున్న ఆ గాలిని కుడి ముక్కు గుండా బయటకు విడిచిపెట్టి, శివుడను నేనే అని పలికి శివునితో ఐక్యమును అనుభవించి, ఆవరణదేవతలనందరినీ మరల మనస్సులో భావన చేసి ఉద్వాసన చెప్పవలెను. తరువాత వరుసగా విద్యాపూజను, గురుపూజను చేసి, శంఖమంత్రములను మరియు అర్ఘ్యపాత్రమంత్రములను హృదయములో క్రమముగా న్యాసము చేసుకొనవలెను. తరువాత ఈశాన్యమునందుండే చండీశ్వరునకు నిర్మాల్యమును సమర్పించి, మరల ప్రాణాయామమును చేసి ఋషి మొదలగు వివరములను ఉచ్చరించవలెను. ఈ మండలమునకు కైలాసప్రస్తరము అని పేరు. ప్రతిదినము గాని, పదిహేను రోజులకు ఒకసారి గాని, ప్రతి నెలలో గాని, ఆరు మాసములకు ఒకసారి గాని, సంవత్సరమునకు ఒకసారి గానీ, చాతుర్మాస్యము మొదలగు పర్వదినములలో గాని ఆస్తికుడు ఈ మండలమునందు నా లింగమును తప్పని సరిగా శ్రద్ధతో పూజించవలెను.

తస్మిన్ క్రమే మహాదేవి విశేషః కోఽపి కథ్యతే।

ఉపదేశదినే లింగం పూజితం గురుణా సహ ॥

గృహీత్వాయాదర్చయిష్యామి శివమాప్రాణసంక్షయమ్।

ఏవం త్రివారముచ్చార్య శపథం గురుసన్నిధౌ ॥

తతస్సమర్చయేన్నిత్యం పూర్వోక్తవిధినా ప్రియే।

అర్ఘ్యం సమర్పయేల్లింగమూర్ధన్యర్ఘ్యోదకేన చ ॥

ప్రణవేన సమభ్యర్చ్య ధూపదీపౌ సమర్పయేత్।
ఐశాన్యాం చండమారాధ్య నిర్మాల్యం చ నివేదయేత్ ॥
ప్రక్షాల్య లింగం వేదీం చ వస్త్ర పూతైర్జలైస్తతః।
నిఃక్షిప్య పుష్పం శిరసి లింగస్య ప్రణవేన తు ॥
ఆధారశక్తిమారభ్య శుద్ధవిద్యాసనావధి।
విభావ్య సర్వం మనసా స్థాపయేత్పరమేశ్వరమ్ ॥
పంచగవ్యాదిభిర్ద్రవ్యైర్యథావిభవసంభృతైః।
కేవలైర్వా జలైశ్శుద్ధే సురభిద్రవ్యవాసితైః ॥
పావమానేన రుద్రేణ నీలేన త్వరితేన చ।
ఋగ్భిశ్చ సామభిర్వాపి బ్రహ్మభిశ్చైవ పంచభిః ॥
స్నాపయేద్దేవదేవేశం ప్రణవేన శివేన చ।
విశేషార్ఘోదకేనాపి ప్రణవేనాభిషేచయేత్ ॥
విశోధ్య వాససా పుష్పం లింగమూర్ధని విన్యసేత్।
పీఠే లింగం సమారోప్య సూర్యాద్యర్చాం సమాచరేత్ ॥

ఓ మహాదేవీ! ఆ క్రమములో గొప్ప విశేషము గలదు. దానిని చెప్పుచున్నాను. సాధకుడు ◌ు సన్న్యాసదీక్షను స్వీకరించిన నాడు గురువుతో కూడి లింగమును పూజించి, "నేను ప్రాణములు ఉన్నంత వరకు శివుని పూజించెదను' అను శపథమును గురువుయొక్క సన్నిధిలో మూడు సార్లు ఉచ్చరించవలెను. ఓ ప్రియురాలా! తరువాత ప్రతి దినము పూర్వమునందు చెప్పబడిన విధానములో పూజించవలెను. లింగముపైన అర్ఘపాత్రలోని జలముతో అభిషేకించ వలెను. ఓంకారముతో పూజించి ధూపదీపములను సమర్పించవలెను. ఈశాన్యమునందు చండీశ్వరుని ఆరాధించి నిర్మాల్యమును నివేదించవలెను. వస్త్రములో వడకట్టిన జలముతో లింగమును మరియు వేదికను కడిగి లింగముయొక్క శిరస్సుపై ఓంకారముతో పుష్పమునుంచి, మూలాధారశక్తితో మొదలిడి శుద్ధవిద్యాస్థానము (సహస్రారము) వరకు సర్వమును మనస్సుతో భావన చేసి పరమేశ్వరుని స్థాపించవలెను. సాధకుడు తన వైభవమునకు అనుగుణముగ పంచగవ్యములు మొదలగు ద్రవ్యములను సంపాదించి వాటితో గానీ, లేదా పరిమళద్రవ్యములను కలిపి శుద్ధజలములతో గాని, పవమానసూక్తమును, రుద్రాధ్యాయమును, నీలాసూక్తమును, త్వరితసూక్తమును, లేదా ఋగ్వేద సామవేదములలోని మంత్రములను, లేదా సద్యోజాతమ్ తో మొదలిడి అయిదు బ్రహ్మల మంత్రములను పఠించి, దేవదేవుడగు శివుని అభిషేకించవలేను. ప్రణవమును లేదా శివనామమును మంత్రముగా నుపయోగించదగును. అర్ఘ్యపాత్రలోని జలముతో ఓంకారమునుచ్చరిస్తూ అభిషేకించవలెను. లింగమును వస్త్రముతో తుడిచి దాని శిరస్సుపై పుష్పమునుంచవలెను. ఆ లింగమును పీఠముపై నిలబెట్టి సూర్యుడు మొదలగు దేవతలను పూజించవలెను.

ఆధారశక్త్యనంతౌ ద్వౌ పీఠాధస్తాత్సమర్చయేత్।

సింహాసనం తదూర్ధ్వం తు సమభ్యర్చ్య యథాక్రమమ్ ॥

అథోర్ధ్వచ్ఛదనం పీఠపాదే స్కందం సమర్చయేత్।

లింగే మూర్తిం సమాకల్ప్య మాం త్వయా సహ పూజయేత్ ॥

సమ్యగ్ భక్త్యా విధానేన యతిర్మద్ధ్యానతత్పరః।

ఏవం మయా తే కథితమతిగుహ్యమిదం ప్రియే ॥

గోపనీయం ప్రయత్నేన న దేయం యస్య కస్యచిత్।

మమ భక్తాయ దాతవ్యం యతయే వీతరాగిణే ॥

గురుభక్తాయ శాంతాయ మదర్థే యోగభాగినే।

మమాజ్ఞామతిలంఘ్యైతద్యో దదాతి విమూఢధీః।

స నారకీ మమ ద్రోహీ భవిష్యతి న సంశయః ॥

మద్భక్తదానాద్దేవేశి మత్ప్రియశ్చ భవేద్ధ్రువమ్।

ఇహ భుక్త్వాఖిలాన్ భోగాన్ మత్సాన్నిధ్యమవాప్నుయాత్ ॥

పీఠమునకు క్రిందిభాగములో ఆధారశక్తి, అనంతము అను రెండింటినీ ముందుగా పూజించవలెను. తరువాత, దానికి పైన సింహాసనమును పూజించవలెను. తరువాత పై కప్పును, పీఠముయొక్క పాదమునందు కుమారస్వామిని పూజించవలెను. ధ్యానమునందు నిష్ఠగల సన్న్యాసి లింగము నందు నీతో కూడియున్న నా మూర్తిని చక్కగా భావన చేసి చక్కని భక్తితో యథావిధిగా పూజించవలెను. ఓ ప్రియురాలా। ఈ విధముగా నేను నీకు మిక్కిలి రహస్యమైన ఈ పూజావిధానమును చెప్పియుంటిని (, }. దీనిని ప్రయత్నపూర్వకముగా రహస్యముగా నుంచవలెను. ఎవరికి పడితే వారికీ ఈయరాదు, వైరాగ్యము గలవాడు, నాయందు మరియు గురువునందు భక్తి గలవాడు, శాంతస్వభావము గలవాడు, నన్ను పొందుటకై యోగమును చేపట్టినవాడు అగు సన్న్యాసికి ఈయవలెను. నా ఆజ్ఞను ఉల్లంఘించి ఏ మూర్ఖుడైతే దీనిని అయోగ్యునకు ఇచ్చునో, అట్టి వాడు నాకు ద్రోహమును చేసినవాడగుటచే నరకమును పొందుననుటలో సందేహము లేదు. ఓ దేవదేవీ। నా భక్తునకు దీనిని ఇచ్చువాడు నిశ్చయముగా నాకు ప్రియమైనవాడగును. అట్టివాడు ఇహలోకములో సకలభోగములను అనుభవించి నా సాన్నిధ్యమును పొందును.

వ్యాస ఉవాచ :-

ఏతచ్ఛ్రుత్వా మహాదేవీ మహాదేవేన భాషితమ్।

స్తుత్వా తు వివిధైః స్తోత్రై ర్దేవం వేదార్థగర్భితైః॥

శ్రీమత్పాదాబ్జయోః పత్యుః ప్రణామం పరమేశ్వరీ।

అతిప్రహృష్టహృదయా ముమోద మునిసత్తమాః ॥

అతిగుహ్యమిదం విప్రాః ప్రణవార్థప్రకాశకమ్।

శివజ్ఞానపరం హ్యేతద్భవతామార్తినాశనమ్ ॥

వ్యాసుడు ఇట్లు పలికెను –

సూత ఉవాచ :-

ఇత్యుక్త్వా మునిశార్దూలః పారాశర్యో మహాతపాః।
పూజితః పరయా భక్త్యా మునిభిర్వేదవాదిభిః ॥
కైలాసాద్రిమనుస్మృత్య యయౌ తస్మాత్తపోవనాత్।
తేఽపి ప్రహృష్టహృదయాస్సత్రాంతే పరమేశ్వరమ్ ॥
సంపూజ్య పరయా భక్త్యా సోమం సోమార్ధశేఖరమ్।
యమాదియోగనిరతాశ్శివధ్యానపరాఽభవన్ ॥
గుహాయ కథితం హ్యేతద్దేవ్యా తేనాపి నందినే।
సనత్కుమారమునయే ప్రోవాచ భగవాన్ హి సః ॥
తస్మాల్లఖం మద్గురుణా వ్యాసేనామితతేజసా।
తస్మాల్లబ్ధమిదం పుణ్యం మయాపీ మునిపుంగవాః ॥
మయా వః శ్రావీతం హ్యేతద్గుహ్యాద్గుహ్యతరం పరమ్।
జ్ఞాత్వా శివ ప్రియాన్ భక్త్యా భవతో గిరిశం ప్రియమ్ ॥
భవద్భిరపి దాతవ్యమేతద్గుహ్యం శివప్రియమ్।
యతిభ్యశ్శాంతచిత్తేభ్యో భక్తేభ్యశ్శివపాదయోః ॥
ఏతదుక్త్వా మహాభాగస్సూతః పౌరాణికోత్తమః।
తీర్థయాత్రా ప్రసంగేన చచార పృథివీమిమామ్ ॥
ఏతద్రహస్యం పరమం లబ్ధ్వా సూతామునీశ్వరాః।
కాశ్యామేవ సమాసీనా ముక్తాశివపదం యయుః ॥

ఇతి శ్రీశివమహాపురాణే కైలాససంహితాయాం ప్రణవార్థప్రకాశనం నామ నవమోఽ ధ్యాయః॥

సూతుడిట్లు పలికెను -

పరాశరపుత్రుడు, మహాతపశ్శాలి యగు వ్యాసమహర్షి ఇట్లు పలికి, వేదవేత్తలగు మునులచే గొప్ప భక్తితో పూజింపబడినవాడై, ఆ తపోవనమునుండి కైలాసపర్వతమును స్మరిస్తూ వెళ్లాను. ఆ మహరులు కూడ మిక్కిలి ఆనందముతో నిండిన హృదయములు గలవారై సత్రయాగము పూర్తి అయిన పిదప పార్వతీదేవితో కూడియున్నవాడు, చంద్రుని శిరముపై దాల్చినవాడు అగు పరమేశ్వరుని పరమభక్తితో చక్కగా కొలిచి యమనియమాది యోగపద్ధతులలో నిష్ఠ గలవారై శివధ్యానమునందు నిమగ్నులైరి (, ). ఈ వృత్తాంతమును పార్వతీదేవి కుమారస్వామికి చెప్పగా, ఆయన నందికి చెప్పెను. పూజ్యుడగు ఆ నందీశ్వరుడు సనత్కుమారమహర్షికి చెప్పెను. మహాతేజశ్శాలి, నాకు గురువు అగు వ్యాసుడు దీనిని ఆయననుండి పొందెను. ఓ మహర్షులారా। నేను కూడ ఈ పుణ్యవృత్తాంతమును వ్యాసుని వద్దనుండి పొందితిని ( ). మీరు శివునకు ప్రియులైన భక్తులనియు, మీకు ఆ కైలాసవాసి ప్రియుడనియు తెలిసిన నేను మిక్కిలి రహస్యమైనదీ, గొప్పది అగు ఈ విషయమును మీకు వినిపించితిని. శివునకు ప్రియమైన ఈ విషయమును మీరు కూడ శాంతమగు చిత్తము గలవారు, శివుని పాదములయందు భక్తిగలవారు అగు సన్న్యాసులకు ఈయదగును. మహాత్ముడు, పౌరాణికులలో శ్రేష్ఠుడు అగు సూతుడు ఇట్లు పలికి, తీర్థయాత్ర అనే కారణముచే ఈ భూలోకమునందు సంచరించెను. ఈ పరమరహస్యమగు విషయమును సూతునినుండి పొంది - ఆ మహర్షులు కాశీయందు మాత్రమే నివసించి ముక్తులై శివధామమును పొందిరి.

శ్రీ శివమహాపురాణములోని కైలాససంహితయందు ఓంకారముయొక్క అర్థమును వివరించే తొమ్మిదవ అధ్యాయము ముగిసినది.

# 10 – సూతుని తీర్థయాత్ర

వ్యాస ఉవాచ:-

గతేఽ థ సూతే మునయస్సువిస్మితా విచింత్య చాన్యోన్యమిదం తు విస్మృతమ్। యద్వామదేవస్య మతం మునీశ్వరః ప్రత్యూచి తం తత్ఖలు కష్టమద్య ॥

కదా ను భూయాన్ మునివర్య దర్శనం భవాబ్ధిదుఃఖౌఘహరం పరం హి తత్। మహేశ్వరారాధనపుణ్య తోఽధునా మునీశ్వరస్సత్వరమావిరస్తు నః ॥

ఇతి చింతాసమావిష్టా మునయో మునిపుంగవమ్।
వ్యాసం సంపూజ్య హృత్పద్మే తస్థుస్తద్దర్శనోత్సుకాః ॥
సంవత్సరాంతే స పునః కాశీం ప్రాప మహామునిః।
శివ భక్తిరతో జ్ఞానీ పురాణార్థప్రకాశకః ॥
తం దృష్ట్వా సూతమాయాంతం మునయో హృష్టచేతసః।
అభ్యుత్థానాసనార్ఘ్యాదిపూజయా సమపూజయన్ ॥
సోఽపి తాన్మునిశార్దూలానభినంద్య స్మితో దరమ్।
ప్రీత్యా స్నాత్వా జాహ్నవీయే జలే పరమపావనే ॥
ఋషీన్ సంతర్ప్య చ సురాన్ పితౄంశ్చ తిలతండులైః।
తీరమాగత్య సంప్రోక్ష్య వాససీ పరిధాయ చ ॥
ద్విరాచమ్య సమాదాయ భస్మ సద్యాదిమంత్రతః।
ఉద్ధూలనాదిక్రమతో విధార్యాథ మునీశ్వరః ॥
రుద్రాక్షమాలాభరణః కృతనిత్య క్రియస్సుధీః।
యథోక్తాంగేషు విధినా త్రిపుండ్రం రచతి స్మ హ ॥
విశ్వేశ్వరముమాకాంతం ససుతం సగణాధిపమ్।
పూజయామాస సద్భక్త్యా హ్యస్తౌన్నత్వా ముహుర్ముహుః ॥

వ్యాసుడు ఇట్లు పలికెను –

అపుడు సూతుడు వెళ్లిన తరువాత మిక్కిలి విస్మయమును పొందియున్న మునులు ఆలోచించి ఒకరితో నొకరు ఇట్లు పలికిరి : సూతమహర్షి వామదేవుని ఉపదేశమును గురించి సూచించినాడు. మనము ఆ సంగతిని మరచితిమి. అయ్యో। ఇప్పుడు మనకు కష్టము వచ్చినది, మరల ఆ మహర్షి యొక్క దర్శనము ఎప్పుడు కలుగునో। శ్రేష్ఠమగు ఆయన దర్శనము సంసారమనే సముద్రములోని దు:ఖముల సముదాయమును పోగొట్టును, మనము ఇప్పుడు మహేశ్వరుని ఆరాధించి యుంటిమి. ఆ పుణ్య ప్రభావముచే ఆ మహర్షి ఇచటకు తొందరలో వచ్చును గాక। ఈ విధమగు చింతతో కూడియున్న ఆ మునులు వ్యాసమహర్షిని తమ హృదయపద్మములో పూజించి సూతుని దర్శించవలెననే

ఉత్కంఠతో నుండిరి. సంవత్సరము తరువాత శివభక్తియందు నిష్ఠ గలవాడు, జ్ఞాని మరియు పురాణముల తాత్పర్యమును ప్రకాశింప జేసినవాడు అగు ఆ మహర్షి మరల కాశీకి విచ్చేసెను. సూతుడు వచ్చుచుండగా గాంచిన మునులు ఆనందముతో నిండిన మనస్సులు గలవారై ఆయనకు ఎదురేగి ఆసనము, అర్ఘ్యము మొదలగు వాటిని సమర్పించి శ్రద్ధగా పూజించిరి. ఆ సూతుడు కూడ చిరునవ్వుతో ఆ మహర్షులను అభినందించి పరమపవిత్రమగు గంగాజలములలో ప్రీతితో స్నానమును చేసి, నువ్వులతో మరియు బియ్యముతో ఋషి-దేవ-పితృతర్పణములను చేసి ఒడ్డు మీదకు వచ్చి బట్టలపై నీటిని చల్లి వాటిని ధరించెను. ఆ మహర్షి రెండు సార్లు ఆచమనమును చేసి భస్మను తీసుకొని సద్యోజాతాది మంత్రములతో యథావిధిగా దానిని శరీరమునకు పూసుకొనేను, గొప్ప విద్వాంసుడగు ఆ సూతుడు రుద్రాక్షమాలయే ఆభరణముగా గలవాడై నిత్యకర్మలను పూర్తి చేసుకొని అవయవములయందు యథావిధిగా త్రిపుండ్రమును ధరించెను. ఆయన కుమారులతో మరియు గణాధ్యక్షులతో కూడియున్న పార్వతీపతియగు విశ్వేశ్వరుని చక్కని భక్తితో పూజించి పలుమార్లు ప్రణమిల్లి స్తుతించెను.

కాలభైరవనాథం చ సంపూజ్యాథ విధానతః।
ప్రదక్షిణీకృత్య పునస్త్రే ధా నత్వా చ పంచధా ॥
పునః ప్రదక్షిణీకృత్య ప్రణమ్య భువి దండవత్।
తుష్టావ పరయా స్తుత్యా సంస్మరంస్తత్పదాంబుజమ్ ॥
శ్రీమత్పంచాక్షరీం విద్యామష్టోత్తరసహస్రకమ్।
సంజప్య పురతః స్థిత్వా క్షమాపయ్య మహేశ్వరమ్ ॥
చండేశం సంప్రపూజ్యాథ ముక్తిమండపమధ్యతః।
నిర్దిష్టమాసనం భేజే మునిభిర్వేదపారగైః ।
ఏవం స్థితేషు సర్వేషు నమస్కృత్య సమంత్రకమ్।
అథ ప్రాహ మునీంద్రాణాం భావవృద్ధికరం వచః ॥

తరువాత యథావిధిగా కాలభైరవనాథుని పూజించి, మరల మూడుసార్లు ప్రదక్షిణమును చేసి, అయిదు సార్లు ప్రణమిల్లి, మరల ప్రదక్షిణమును చేసి సాష్టాంగనమస్కారమును చేసి ఆ శివుని పాదపద్మములను స్మరిస్తూ గొప్ప స్తోత్రముతో స్తుతించెను, మహేశ్వరుని యెదుట నిలబడి శ్రీమత్పంచాక్షరీమంత్రమును 1008 సార్లు జపించి ఆయనకు క్షమాపణలను చెప్పి, తరువాత చండీశ్వరుని పూజించి ముక్తిమండపమునకు మధ్యలో తనకు నిర్దిష్టమైన ఆసనమునందు కూర్చుండెను. వేదవేత్తలగు మునులు ఆయన చుట్టూ కూర్చుండిరి. ఈ విధముగా అందరు సమావేశము కాగా, ఆయన మంత్రపూర్వకముగా నమస్కరించి ఆ మహర్షుల భక్తిని పెంపొందించే వచనమును పలికెను.

సూత ఉవాచ :-

ధన్యా యూయం మహా ప్రాజ్ఞా మునయశ్శంసితవ్రతాః।
భవదర్థమిహ ప్రాఽప్తోఽహం తద్వృత్తమిదం శృణు ॥
యదాఽహముపదిశ్యాథ భవతః ప్రణవార్థకమ్।
గతస్తీర్థాటనార్థాయ తద్వృత్తాంతం బ్రవీమి వః ॥
ఇతో నిర్గత్య సంప్రాప్య తీరం దక్షపయోనిధేః।
స్నాత్వా సంపూజ్య విధివద్దేవీం కన్యామయీం శివామ్।
పునరాగత్య విప్రేంద్రస్సువర్ణముఖరీతటమ్ ॥
శ్రీకాలహస్తిశైలాఖ్యనగరే పరమాద్భుతే।
సువర్ణముఖరీతోయే స్నాత్వా దేవానృషీనపి ॥
సంతర్ప్య విధివద్భక్త్యా సముద్రం గిరిశం స్మరన్।
సమర్చ్య కాలహస్తీశం చంద్రకాంతసమ ప్రభమ్ ॥
పశ్చిమాభిముఖం పంచశిరసం పరమాద్భుతమ్।
సకృద్దర్శనమాత్రేణ సర్వాఘక్షయకారణమ్ ॥
సర్వసిద్ధిప్రదం భుక్తిముక్తిదం త్రిగుణేశ్వరమ్।
తతశ్చ పరయా భక్త్యా తస్య దక్షిణగాం శివామ్ ॥
జ్ఞానప్రసూనకలికాం సమర్చ్య హి జగత్ప్ర సూమ్।
శ్రీమత్పంచాక్షరీం విద్యామష్టోత్తరసహస్రకమ్ ॥
జప్త్వా ప్రదక్షిణీకృత్య స్తుత్వా నత్వా ముహుర్ముహుః ॥
తతః ప్రదక్షిణీ కృత్య గిరిం ప్రత్యహమాదరాత్।
ఆమోదతీవ మనసి ప్రత్యహం నియమస్థితః ॥

సూతుడు ఇట్లు పలికెను -

గొప్ప బుద్ధిశాలురు, కొనియాడబడే వ్రతనిష్ఠ గలవారు, మహర్షులు అగు మీ౦రు ధన్యులు. నేను మీ కొరకై ఇచటకు వచ్చియుంటిని. ఆ వృత్తాంతమును వినుడు. నేను మీకు ఓంకారముయొక్క అర్థమును ఉపదేశించి తీర్థాటన కొరకై వెళ్లియుంటిని గదా। అప్పుడు జరిగిన వృత్తాంతమును మీకు చెప్పెదను. ఓ బ్రాహ్మణశ్రేష్ఠులారా। నేను ఇక్కడనుండి బయలు దేరి దక్షిణసముద్రతీరమును చేరి, స్నానమును చేసి కన్యాకుమారి రూపములో నున్న పార్వతిని యథావిధిగా పూజించి మరల బయలుదేరి సువర్ణముఖీ నదీతీరమును చేరి, మహాద్భుతమగు శ్రీకాళహస్తినగరములో సువర్ణముఖీనదిలో స్నానమును చేసి దేవ ఋషితర్పణములను యథావిధిగా చేసి, భక్తితో ముద్రలను ప్రదర్శించి కైలాసవాసియగు శివుని స్మరిస్తూ, చంద్రుని వెన్నెలవంటి శోభ గలవాడు, పశ్చిమముఖముగా నున్నవాడు, అయిదు శిరస్సులతో గొప్ప ఆశ్చర్యమును గొల్పువాడు, ఒక్కసారి దర్శించినంత మాత్రముచే సకలపాపములను పోగొట్టువాడు, సకలసిద్ధులను ఇచ్చువాడు, భుక్తిని ముక్తిని ఇచ్చువాడు, మూడు

గుణముల ప్రకృతిపై ఆధిపత్యము గలవాడు అగు కాళహస్తీశ్వరుని చక్కగా పూజించి, తరువాత పరమభక్తితో ఆయనకు కుడివైపున ఉన్న, జ్ఞానమనే పుష్పముయొక్క మొగ్గవంటిది, జగన్మాత ( జ్ఞాన ప్రసూనాంబిక) అగు పార్వతిని పూజించి శ్రీమత్పంచాక్షరీమంత్రమును 1008 సార్లు జపించి ప్రదక్షిణమును చేసి స్తుతించి పలుమార్లు నమస్కరించి, తరువాత ప్రతిదినము శ్రద్ధతో ఆ పర్వతమును ప్రదక్షిణము చేస్తూ ప్రతిదినము నియమములు పాటిస్తూ మనస్సులో గొప్ప ఆనందమును పొందితిని.

**అనయం చతురో మాసానేవం తత్ర మునీశ్వరా:।**
**జ్ఞాన ప్రసూనకలికామహాదేవ్యాః ప్రసాదతః ॥**
**ఏకదా తు సమస్తీర్య చేలాజినకుశోత్తరమ్।**
**ఆసనం పరమం తస్మిన్ స్థిత్వా రుద్ధేంద్రియో మునిః ॥**
**సమాధిమాస్థాయ సదా పరమానందచిద్ఘనః।**
**పరిపూర్ణశ్శివోఽస్మీతి నిర్వ్యగ్రహృదయోఽ భవమ్ ॥**
**ఏతస్మిన్నేవ సమయే మద్గురుః కరుణానిధి:।**
**నీలజీమూతసంకాశో విద్యుత్పింగజటాధరః ॥**
**ప్రాంశుః కమండలూద్దండకృష్ణాజినధరస్స్వయమ్।**
**భస్మావదాతసర్వాంగస్సర్వలక్షణలక్షితః ॥**
**త్రిపుండ్రవిలసద్భాలో రుద్రాక్షాలంకృతాకృతిః।**
**పద్మపత్రారుణాయామవిస్తీర్ణనయనద్వయః ॥**
**ప్రాదుర్భూయ హృదంభోజే తదానీమేవ సత్వరమ్।**
**విమోహితస్తద్దైవాసమేతదద్భుతమాస్తికాః ॥**
**తత ఉన్మీల్య నయనే విలాపం కృతవానహమ్।**
**ఆసీన్మమాశ్రుపాతశ్చ గిరినిర్ఘరసన్నిభః ॥**
**ఏతస్మిన్నేవ సమయే శ్రుతా వాగశరీరిణీ।**
**వ్యోమ్నో మహాద్భుతా విప్రాస్తమేవ శృణుతాదరాత్ ॥**

ఓ మహర్షులారా। నేను జ్ఞానప్రసూనాంబికా మహాదేవియొక్క అనుగ్రహముచే ఈ విధముగా అచట నాలుగు మాసములు గడిపితిని. ఒకవాడు వస్త్రము, మృగచర్మ మరియు దర్భలతో ఒకదానిపై ఒకటి వేసి తయారుచేసిన గొప్ప ఆసనమును పరచి దానిపై కూర్చుండి ఇంద్రియములను ఉపసంహరించి మననము చేసి, సమాధిని పొంది, "సర్వకాలములలో పరమానందచైతన్యస్వరూపుడు మరియు పరిపూర్ణుడు అగు శివుడను నేనే' అని దర్శిస్తూ అలజడి లేని హృదయము గలవాడనై యుంటిని. ఇదే సమయములో దయాసముద్రుడు, నల్లని మేఘము వలె ప్రకాశించువాడు, మెరుపు వలే పచ్చనైన జటలను ధరించినవాడు, పొడవైన వాడు, కమండలము దండము కృష్ణాజినము అనువాటిని స్వయముగా పట్టుకొని యున్నవాడు, భస్మముచే పూయబడిన సకలావయవములు గలవాడు, సకలసల్లక్షణములతో నొప్పారువాడు,

త్రిపుండ్రముతో ప్రకాశించు ఫాలభాగము గలవాడు, రుద్రాక్షలతో విరాజిల్లే ఆకారము గలవాడు, పద్మపు రేకుల వలె ఎర్రనైన రెండు నిడివి కన్నులు గలవాడు అగు నా గురువు నా హృదయపద్మములో ఆవిర్భవించెను. ఓ శ్రద్ధాళువులారా! ఇది ఆశ్చర్యము! అదే క్షణములో నేను వెంటనే స్పృహను గోల్పోతిని. తరువాత నేను కళ్లను తెరిచి దుఃఖించితిని. నా కన్నుల వెంబడి కొండ కాలువ వలె నీరు స్రవించినది. ఓ బ్రాహ్మణులారా !అదే సమయములో ఆకాశమునుండి మహాద్భుతమగు ఆకాశవాణి వినబడినది. ఆ వివరములను ఆదరముతో వినుడు.

సూతపుత్ర మహాభాగ గచ్ఛ వారాణసీం పురీమ్।
తత్రసన్మునయః పూర్వముపదిష్టాస్త్వయాఽ ధునా ॥
త్వదుపాగమకల్యాణం కాంక్షంతే వివశా భృశమ్।
తిష్ఠంతి తే నిరాహారా ఇత్యుక్త్వా విరరామ సా ॥
తత ఉత్థాయ తరసా దేవం దేవీం చ భక్తితః।
ప్రదక్షిణీకృత్య పునః ప్రణమ్య భువి దండవత్ ॥
ద్విషడ్వారం గురో రాజ్ఞాం విజ్ఞాయ శివయోరథ।
క్షేత్రాన్నిర్గత్య తరసా చత్వారింశద్దినాంతరే ॥
ఆగతోఽ స్మి మునిశ్రేష్ఠా అనుగృహ్ణాంతు మామిహ।
మయా కిమద్య వక్తవ్యం భవంతస్తద్బ్రు వంతు మే ॥
ఇతి సూతవచః శ్రుత్వా ఋషయో హృష్టమానసాః।
అవోచన్మునిశార్దూలం వ్యాసం నత్వా ముహుర్ముహుః ॥
ఇతి శ్రీ శివమహాపురాణే కైలాససంహితాయాం సూతయాత్రావర్ణనం
నామ దశమోఽ ధ్యాయః ॥

ఓ సూతపుత్రా। మహాత్మా। వారాణసీనగరమునకు వెళ్లుము. పూర్వము నీవు ఉపదేశమును చేసిన మునులు ఇప్పుడు అచ్చటనే యున్నారు. వారు నీ రాక అనే మంగళమును కోరుతూ మిక్కిలి వివశులై ఆహారమును విడిచి పెట్టి యున్నారు. ఇట్లు పలికి ఆ ఆకాశవాణి విరమించెను. తరువాత నేను వెంటనే లేచి పార్వతీపరమేశ్వరులకు భక్తితో ప్రదక్షిణమును చేసి మరల పన్నెండు సార్లు సాష్టాంగనమస్కారమును చేసి, ఆ వచనము గురువుయొక్క మరియు పార్వతీపరమేశ్వరుల ఆజ్ఞయేయని గ్రహించి వెంటనే ఆ క్షేత్రమునుండి బయలుదేరి నలుబదీ దినముల లోపులో వచ్చియుంటిని. ఓ ఋషులారా। మీరు ఇప్పుడు నన్ను అనుగ్రహించెదరు గాక। నేను ఇప్పుడు మీకు ఏమి చెప్పవలెను? నాకా విషయమును చెప్పుడు. సూతుని ఈ మాటను విని ఋషులు ఆనందముతో నిండిన మనస్సులు గలవారై వ్యాసునకు పలుమార్లు నమస్కరించి ఆ మహర్షితో నిట్లనిరి.

శ్రీ శివమహాపురాణములో కైలాససంహితయందు సూతుని తీర్థయాత్రను వర్ణించే పదవ అధ్యాయము ముగిసినది.

# 11 – వామదేవ మహర్షి కుమారస్వామిని ప్రార్థించుట

**ఋషయ ఊచుః –**

**సూత సూత మహాభాగ త్వమస్మద్గురురుత్తమః।**
**అతస్త్వాం పరిపృచ్ఛామో భవతోఽనుగ్రహో యది ॥**
**శ్రద్ధాలుషు చ శిష్యేషు త్వదృశా గురవస్సదా।**
**స్నిగ్ధభావా ఇతీదం నో దర్శితం భవతాఽ ధునా ॥**
**విరజాహో మసమయే వామదేవమతం పురా।**
**సూచితం భవతాఽస్మాభిర్న శ్రుతం విస్తరాన్మునే ॥**
**తదిదానీం శ్రోతుకామాః శ్రద్ధయా పరమాదరాత్।**
**వయం సర్వే కృపాసింధో ప్రీత్యా తద్వక్తుమర్హసి ॥**
**ఇతి తేషాం వచః శ్రుత్వా సూతో హృష్టతనూరుహః।**
**నమస్కృత్య మహాదేవం గురోః పరతరం గురుమ్ ॥**
**మహాదేవీం త్రిజననీం గురుం వ్యాసం చ భక్తితః।**
**ప్రాహ గంభీరయా వాచా మునీనాహ్లాదయన్నిదమ్ ॥**

ఋషులు ఇట్లు పలికిరి –

ఓ సూతా। సూతా। మహాత్మా। నీవు మాకు ఉత్తమమగు గురుడవు. కావుననే, నీ అనుగ్రహము ఉన్నచో, నిన్ను ప్రశ్నించెదము. నీ వంటి గురువులు శ్రద్ధావంతులగు శిష్యుల విషయములో సర్వకాలములలో ప్రేమభావమును కలిగియుందురనీ నీవు ఇప్పుడు మాకు నీరూపించితివి. పూర్వము విరజాహోమసమయములో నీవు వామదేవమతమును సూచించితివి. ఓ మునీ। మేము దానిని విస్తరముగా వినలేదు. మేము అందరము ఇపుడు దానినీ పరమాదరముతో శ్రద్ధతో వినగోరుచున్నాము. ఓ దయానిధీ। నీవు దానిని ప్రీతితో చెప్పదగుదువు. వారి ఈ మాటలను విని సూతుడు ఆనందముతో గగుర్పాటు గలవాడై గురువులకు అందరికీ గురువైన మహాదేవుని, ముల్లోకములకు తల్లియగు మహాదేవీని, గురువగు వ్యాసుని భక్తితో నమస్కరించి, మునులకు ఆహ్లాదమును కలిగిస్తూ గంభీరమగు వాక్కుతో నిట్లు పలికెను.

సూత ఉవాచ:-

స్వస్త్యస్తు మునయస్సర్వే సుఖినస్సంతు సర్వదా।
శివభక్తాః స్థిరాత్మానశ్శివభక్తి ప్రవర్తకాః ॥
తదతీవ విచిత్రం హి శ్రుతం గురుముఖాంబుజాత్।
ఇతః పూర్వం మయా నోక్తం గుహ్య ప్రాకట్యశంకయా ॥
యూయం ఖలు మహాభాగాశ్శివభక్తా దృఢవ్రతాః।
ఇతి నిశ్చిత్య యుష్మాకం వక్ష్యామి శ్రూయతాం ముదా ॥
పురా రథంతరే కల్పే వామదేవో మహామునిః।
గర్భయుక్తశ్శివజ్ఞానవిదాం గురుతమస్స్వయమ్ ॥
వేదాగమపురాణా సర్వశాస్త్రా ర్థతత్త్వవిత్।
దేవాసురమనుష్యాదిజీవానాం జన్మకర్మవిత్ ॥
భస్మావదాతసర్వాంగో జటామండలమండితః।
నిరాశ్రమో నిస్పృహశ్చ నిర్ద్వందో నిరహంకృతిః ॥
దిగంబరో మహాజ్ఞానీ మహేశ్వర ఇవాపరః।
శిష్య భూతైర్మునీంద్రైశ్చ తాదృశైః పరివారితః ॥
పర్యటన్ పృథివీమేతాం స్వపాదస్పర్శపుణ్యతః।
పవిత్రయన్ పరే ధామ్ని నిమగ్నహృదయోఽ న్వహమ్ ॥
కుమారశిఖ రం మేరోర్దక్షిణం ప్రావిశన్ముదా।
యత్రాస్తే భగవానీశతనయశ్శిఖివాహనః ॥
జ్ఞానశక్తిధరో వీరస్సర్వాసురవిమర్దనః।
గజవల్లీసమాయుక్తస్సర్వైర్దేవైర్నమస్కృతః ॥

సూతుడు ఇట్లు పలికెను -

ఓ మునులారా। మీకు మంగళమగుగాక। శివభక్తులు, స్థిరచిత్తులు, శివభక్తిని ప్రవర్తిల్లజేయువారు అగు మీరందరు సర్వదా సుఖముగా నుండెదరు గాక। అది చాల విచిత్రమైన గాథ. దానిని నేను గురువుయొక్క ముఖపద్మమునుండి వినియుంటిని. రహస్యమును ప్రకటించుటయందు గల సంశయముచే నేను ఇంతకు ముందు దానిని చెప్పలేదు. మీరు శివభక్తులు, దృఢమగు వ్రతము గలవారు అగు మహాత్ములని నిశ్చయించి, మీకు చెప్పెదను. ఆనందముతో వినుడు. పూర్వము రథంతర కల్పములో వామదేవ మహర్షి తల్లి గర్భమునందుండగనే, స్వయముగా శివజ్ఞానమునెరింగిన వారిలో శ్రేషుడగు గురువుగా నుండెడి వాడు. వేదములు ఆగమములు పురాణములు మొదలగు సకలశాస్త్ర ముల సారమగు అర్థమునెరింగినవాడు, దేవతలు రాక్షసులు మానవులు మొదలగు జీవుల జన్మలను మరియు కర్మలను ఎరిగినవాడు, సకలావయవములయందు భస్మను ధరించినవాడు, జటామండలమే అలంకారముగా గలవాడు, ఆశ్రమములకు అతీతుడు, కామనలు లేనివాడు, సుఖదుఃఖాదీ ద్వంద్వములు లేనివాడు, అహంకారము లేనివాడు, దిగంబరుడు, మహాజ్ఞాని, రెండవ మహేశ్వరుడా

యన్నట్లు ఉన్నవాడు, శిష్యులుగా మారియున్న అటువంటి మహర్షులచే చుట్టువారబడి యున్నవాడు అగు ఆ వామదేవుడు ఈ భూమండలమును పర్యటించుచూ, తన పాదస్పర్శయొక్క పుణ్యముచే భూమిని పవిత్రము చేయుచూ, నిత్యము పరంబ్రహ్మయందు నిమగ్నమై యున్న హృదయము గలవాడై, మేరువునకు దక్షిణమునందున్న కుమారశిఖరమును ఆనందముతో ప్రవేశించెను. శివుని పుత్రుడు, నెమలి వాహనముగా గలవాడు, జ్ఞానశక్తిని ధరించినవాడు, వీరుడు, రాక్షసులనందరినీ సంహరించినవాడు, సర్వదేవతలచే నమస్కరింపబడువాడు అగు భగవాన్ కుమారస్వామి గజవల్లితో కూడి అచటనే నివసించును.

**తత్ర స్కందసరో నామ సరసాగరసన్నిభమ్।**
**శిశిరస్వాదుపానీయం స్వచ్ఛాగాధబహూదకమ్ ॥**
**సర్వాశ్చర్యగుణోపేతం విద్యతే స్వామీసన్నిధౌ।**
**తత్ర స్నాత్వా వామదేవస్సహ శిష్యైర్మహామునిః ॥**
**కుమారం శిఖరాసీనం మునిబృందనిషేవితమ్।**
**ఉద్యదాదిత్యసంకాశం మయూరవరవాహనమ్ ॥**
**చతుర్భుజముదారాంగం ముకుటాదివిభూషితమ్।**
**శక్తిరత్నద్వయోపాస్యం శక్తికుక్కుటధారిణమ్ ॥**
**వరదాభయహస్తం చ దృష్ట్వా స్కందం మునీశ్వరః।**
**సంపూజ్య పరయా భక్త్యా స్తోతుం సముపచక్రమే ॥**

అచట కుమారస్వామి నివాసమునకు సమీపములో సముద్రముతో పోల్చదగినది, చల్లలని తియ్యని స్వచ్ఛమైన లోతైన అధికమైన నీరు గలది, అనేకములైన ఆశ్చర్యమును కలిగించే లక్షణములు కలది అగు స్కందసరస్సు అనే సరస్సు గలదు. వామదేవమహర్షి శిష్యులతో గూడి దానియందు స్నానము చేసి, యువకుడు, మేరుశిఖరమునందు కూర్చున్నవాడు, మహర్షుల బృందములచే సేవించబడుచున్నవాడు, ఉదయించే సూర్యుని పోలిన కాంతి గలవాడు, గొప్ప నెమలి వాహనముగా గలవాడు, నాలుగు చేతులు గలవాడు, పెద్ద అవయవములు గలవాడు, కిరీటము మొదలగు వాటిచే అలంకరింపబడినవాడు, రెండు గొప్ప శక్తులచే సేవింపబడువాడు, శక్తిని కుక్కుటమును ధరించినవాడు, చేతులయందు వరద- అభయ ముద్రలను దాల్చినవాడు అగు కుమారస్వామిని చూచి, ఆ మహర్షి ఆయనను పరమభక్తితో కొలిచి స్తుతించుటకు ఉపక్రమించెను.

వామదేవ ఉవాచ :-

ఓం నమః ప్రణవార్థాయ ప్రణవార్థవిధాయినే।
ప్రణవాక్షరబీజాయ ప్రణవాయ నమో నమః ॥
వేదాంతార్థస్వరూపాయ వేదాంతార్థవిధాయినే।
వేదాంతార్థవిదే నిత్యం విదితాయ నమో నమః ॥
నమో గుహాయ భూతానాం గుహాసు నిహితాయ చ।
గుహ్యాయ గుహ్యరూపాయ గుహ్యాగమవిదే నమః ॥
అణోరణీయసే తుభ్యం మహతోఽ పి మహీయసే।
నమః పరావరజ్ఞాయ పరమాత్మస్వరూపిణే ॥
స్కందాయ సందరూపాయ మిహిరారుణతేజసే।
నమో మందారమాలో ద్యన్ముకుటాదిభృతే సదా ॥
శివశిష్యాయ పుత్రాయ శివస్య శివదాయినే।
శివ ప్రియాయ శివయోరానందనిధయే నమః ॥
గాంగేయాయ నమస్తుభ్యం కార్తికేయాయ ధీమతే।
ఉమాపుత్రాయ మహతే శరకాననశాయినే ॥
షడక్షరశరీరాయ షడ్విధార్థవిధాయినే।
షడధ్వాతీతరూపాయ షణ్ముఖాయ నమో నమః ॥
ద్వాదశాయతనేత్రాయ ద్వాదశోద్యతబాహవే।
ద్వాదశాయుధధారాయ ద్వాదశాత్మన్నమో ఽ స్తు తే ॥
చతుర్భుజాయ శాంతాయ శక్తీకుక్కుటధారిణే।
వరదాయ విహస్తాయ నమో ఽ సురవిదారిణే ॥
గజవల్లీకుచాలిప్తకుంకుమాంకితవక్షసే।
నమో గజాననానందమహిమానందితాత్మనే ॥

వామదేవుడు ఇట్లు పలికెను -

ఓం, ఓంకారముయొక్క అర్థము అయినవాడు, ఓంకారముయొక్క అర్థమును బోధించువాడు, ఓంకారములోని బీజాక్షరస్వరూపుడు, ఓంకారస్వరూపుడు అగు స్కందునకు అనేక నమస్కారములు. వేదాంతముచే తాత్పర్య భూతముగా ప్రతిపాదింపబడే స్వరూపము గల వాడు, వేదాంతతాత్పర్యమును బోధించువాడు, వేదాంతతాత్పర్యమును తెలిసినవాడు, నిత్యము మహాత్ములచే తెలియబడువాడు అగు స్కందునకు అనేకనమస్కారములు. ప్రాణుల బుద్ధియందు చైతన్యరూపముగా విలసిల్లువాడు, సర్వులచే తెలియబడని వాడు, రహస్యమగు స్వరూపము గలవాడు, రహస్యమగు శాస్త్ర ములనెరింగనవాడు అగు గుహునకు నమస్కారము. అతిసూక్ష్మమైన దానికంటే సూక్ష్మమైనవాడు, మిక్కిలి పెద్ద దానికంటే పెద్దవాడు, కార్యకారణములనెరింగినవాడు, పరమాత్మస్వరూపుడు అగు నీకు నమస్కారము. సూర్యుని వలె ఎర్రని కాంతి

గలవాడు, సర్వదా మందారమాలతో ప్రకాశించే కిరీటము మొదలగు వాటిని ధరించినవాడు అగు స్కందుని రూపములోనున్న శివునకు నమస్కారము. శివునకు శిష్యుడు, శివుని పుత్రుడు, మంగళములనిచ్చువాడు, శివునకు ప్రియమైనవాడు, పార్వతీపరమేశ్వరులకు ఆనందనిధానమైనవాడు అగు కుమారస్వామికి నమస్కారము. గంగాపుత్రుడు, కృత్తికల పుత్రుడు, బుద్ధిశాలి, పార్వతీపుత్రుడు, గొప్పవాడు, రెల్లు గడ్డియందు జన్మించినవాడు అగు నీకు నమస్కారము. ఆరు అక్షరముల మంత్రమే శరీరముగా గలవాడు, ఆరు విధముల జ్ఞానమును బోధించువాడు, ఆరు మార్గములకు అతీతమైన రూపము గలవాడు, ఆరు ముఖములు గలవాడు అగు కుమారస్వామికి నమస్కారము. ద్వాదశాదిత్యుల రూపములో వెలుగొందు వాడా। పన్నెండు నిడివి కన్నులు గలవాడు, పైకి ఎత్తి పెట్టిన పన్నెండు బాహువులలో పన్నెండు ఆయుధములను దాల్చిన వాడు అగు నీకు నమస్కారము అగుగాక। నాలుగు భుజములు గలవాడు, శాంతస్వరూపుడు, రాక్షసులను సంహరించినవాడు అగు కుమారస్వామికి నమస్కారము. గజవల్లియొక్క కుచములయందలి కుంకుమచే ఎర్రనైన వక్షఃస్థలము గలవాడు, విఘ్నేశ్వరుని మహిమలను మరియు ఆనందమును చూచి ఉప్పొంగే మనస్సు గలవాడు అగు కుమారస్వామికి నమస్కారము.

**బ్రహ్మాదిదేవమునికిన్నరగీయమానగాథావిశేషశుచిచింతితకీర్తిధామ్నే।**
**బృందారకామలకిరీటవిభూషణ స్రక్పూజ్యాభిరామపదపంకజ తే నమోఽస్తు ॥**

**ఇతీ స్కందస్తవం దివ్యం వామదేవేన భాషితమ్।**
**యః పఠేచ్ఛృణుయాద్వాపి స యాతి పరమాం గతిమ్ ॥**
**మహా ప్రజ్ఞాకరం హ్యేతచ్ఛివభక్తివివర్ధనమ్।**
**ఆయురారోగ్య ధనకృత్సర్వకామప్రదం సదా ॥**
**ఇతి స్తుత్వా వామదేవో దేవం సేనాపతిం ప్రభుమ్।**
**ప్రదక్షిణాత్రయం కృత్వా ప్రణమ్య భువి దండవత్ ॥**
**సాష్టాంగం చ పునః కృత్వా ప్రదక్షిణనమస్కృతమ్।**
**అభవత్పార్శ్వతస్తస్య వినయావనతో ద్విజః ॥**
**వామదేవకృతం స్తోత్రం పరమార్థవిజృంభితమ్।**
**శ్రుత్వాఽ భవత్ప్ర సన్నో హి మహేశ్వరసుతః ప్రభుః ॥**
**తమువాచ మహాసేనః ప్రీతోఽస్మి తవ పూజయా।**
**భక్త్యా స్తుత్యా చ భద్రం తే కిమద్య కరవాణ్యహమ్ ॥**
**మునే త్వం యోగినాం ముఖ్యః పరిపూర్ణశ్చ నిస్పృహః।**
**భవాదృశాం హి లోకేఽ స్మిన్ ప్రార్థనీయం న విద్యతే ॥**
**తథాపి ధర్మరక్షాయై లోకానుగ్రహకాంక్షయా।**
**త్వాదృశాస్సాధవసంతో విచరంతి మహీతలే ॥**
**శ్రోతవ్యమస్తి చేద్బ్ర హ్మన్ వక్తుమర్హసి సాంప్రతమ్।**
**తదిదీమహం వక్ష్యే లోకానుగ్రహహేతవే ॥**

**ఇతి స్కందవచః శ్రుత్వా వామదేవో మహామునిః।**

**ప్రశ్రయావనతః ప్రాహ మేఘగంభీరయా గిరా ॥**

బ్రహ్మ మొదలగు దేవతలు మునులు కిన్నరులు అను వారిచే గానము చేయబడే గాథలయందు విశేషముగా కీర్తింపబడిన పవిత్రత మరియు కీర్తి అను వాటికి నివాసస్థానమైన వాడవు, దేవతల స్వచ్ఛమైన కిరీటములయందలి అలంకారమాలలచే పూజింపబడే సుందరమైన పద్మములవంటి పాదములు గలవాడవు అగు నీకు నమస్కారమగుగాక। వామదేవునిచే పఠింపబడిన ఈ దివ్యమైన స్కందస్తుతినీ ఎవడైతే పఠించునో, లేదా వినునో వాడు ఉత్తమగతిని పొందును. ఈ స్తోత్రము గొప్ప బుద్ధిని ఒసంగును; శివునియందు భక్తిని వర్ధిల్లజేయును; ఆయుర్దాయమును, ఆరో గ్యమును మరియు ధనమును కలుగజేయును; సర్వకాలములలో కోరికలనన్నింటినీ ఈడేర్చును. ఓ బ్రాహ్మణులారా। వామదేవుడు ఈ విధముగా సేనాపతి, సర్వసమర్థుడు అగు కుమారస్వామిని స్తుతించి, మూడు సార్లు ప్రదక్షిణమును, రెండు సార్లు సాష్టాంగనమస్కారమును, మరల ప్రదక్షిణమును మరియు నమస్కారమును చేసి, వినయముతో వంగినవాడై ఆయన ప్రక్కనే నిలబడెను. వామదేవునిచే చేయబడిన గంభీరమగు అర్థముతో ప్రకాశించే స్తుతిని విని సర్వసమర్థుడు, మహేశ్వరుని పుత్రుడు అగు కుమారస్వామి ప్రసన్నుడాయెను. మహాసేనుడగు కుమారస్వామి ఆయనతో నిట్లనెను: నీవు చేసిన పూజచే, నీ భక్తిచే మరియు నీ స్తోత్రముచే నేను సంతసించితిని. నీకు మంగళమగుగాక। నేను నీకు ఏమి చేయవలెను? ఓ మునీ। నీవు యోగులలో శ్రేష్ఠుడవు, పరిపూర్ణుడవు, కోరికలు లేనివాడవు. నీవంటి వారలకు ఈ లోకములో కోరదగినది ఏదీ లేదు. అయిననూ, నీవంటి సాధుసంతులు ధర్మమును రక్షించి ప్రజలను అనుగ్రహించు కోరికతో భూమండలము నందు సంచరించెదరు. ఓ బ్రాహ్మణా। నీవు నానుండి వినదగినది ఉన్నచో, ఇప్పుడు చెప్పుము. నేను లోకములను అనుగ్రహించుట కొరకై దానిని ఇప్పుడు చెప్పగలను. స్కందుని ఈ మాటను విని, వామదేవమహర్షి వినయముతో వంగిన దేహము గలవాడై, మేఘగర్జన వలె గంభీరమగు స్వరముతో నిట్లనెను.

వామదేవ ఉవాచ :-

భగవన్ పరమేశస్త్వం పరావరవిభూతిదః।
సర్వజ్ఞస్సర్వకర్తా చ సర్వశక్తిధరః ప్రభుః ॥
జీవా వయం తు తే వక్తుం సన్నిధౌ పరమేశితుః।
తథాప్యనుగ్రహోఽస్యం తే యత్త్వం వదసి మాం ప్రతి ॥
కృతార్థోఽ హం మహాప్రాజ్ఞ విజ్ఞానకణమాత్రతః।
ప్రేరితః పరిపృచ్ఛామి క్షంతవ్యోఽతిక్రమో మమ ॥
ప్రణవో ఏ పరస్సాక్షాత్పరమేశ్వరవాచకః।
వాచ్యః పశుపతిర్దేవః పశూనాం పాశమోచకః ॥
వాచకేన సమాహూతః పశూనోచయతే క్షణాత్।
తస్మాద్వాచకతాసిద్ధిః ప్రణవేన శివం ప్రతి ॥
ఓమితీదం సర్వమితి శ్రుతిరాహ సనాతనీ।
ఓమితి బ్రహ్మ సర్వం హి బ్రహ్మేతి చ సమబ్రవీత్ ॥
దేవసేనాపతే తుభ్యం దేవానాం పతయే నమః।
నమో యతీనాం పతయే పరిపూర్ణాయ తే నమః ॥
ఏవం స్థితే జగత్యస్మిన్ శివాదన్యన్న విద్యతే।
సర్వరూపధరస్స్వామీ శివో వ్యాపీ మహేశ్వరః ॥
సమష్టివ్యష్టిభావేన ప్రణవార్థః శ్రుతో మయా।
న జాతుచిన్మహాసేన సంప్రాప్తస్స్యాదృశో గురుః ॥
అతః కృత్వా ఽ  నుకంపాం వై తమర్థం వక్తుమర్హసి।
ఉపదేశవిధానేన సదాచారక్రమేణ చ ॥
స్వామ్యేకస్సర్వజంతూనాం పాశచ్ఛేదకరో గురుః।
అతస్త్వత్కృపయా సోఽర్థః శ్రోతవ్యో హి మయా గురో ॥

ఇతి స మునినా పృష్టస్స్కందః ప్రణమ్య సదాశివం ప్రణవవపుషం సాష్టత్రింశత్కలావరలక్షితమ్।
సహితముమయా శశ్వత్పార్శ్వే ముని ప్రవరాన్వితం గదితముపచక్రామ శ్రేయః శ్రుతిష్వపి గోపితమ్ ॥

ఇతి శ్రీ శివమహాపురాణే కైలాససంహితాయాం వామదేవస్య మేరుగమనం నామ ఏకాదశోఽధ్యాయః॥

వామదేవుడు ఇట్లు పలికెను -

ఓ భగవాన్। నీవు గొప్ప వారికి అల్పులకు కూడ గొప్ప మరియు అల్పమైన సంపదలను ఇచ్చే పరమేశ్వరుడవు; స్వర్గాది పుణ్యలోకములను మాత్రమే గాక, నీవు మోక్షమును కూడ ఇచ్చేదవు. సర్వమును తెలిసి సర్వమును సృష్టించి సర్వశక్తులను ధరించియున్న ప్రభుడవు నీవే. జీవులగు మేము పరమేశ్వరుడవగు నీ సన్నిధియందు పలుకజాలము. కాని, నీవు నాతో ఈ విధముగా పలుకుట నీ అనుగ్రహమే. ఓ మహాబుద్ధిశాలీ। నేను నీనుండి విజ్ఞానముయొక్క లేశమునైననూ పొందినచో కృతార్థుడనగుదును. ఈ విధమగు ప్రేరణ గలవాడనై నిన్ను ప్రశ్నించుచున్నాను. నేను హద్దు మీరినచో, క్షమించవలెను. సాక్షాత్తుగా పరమేశ్వరుని బోధించే (వాచక) ఓంకారము చాల గొప్పది. జీవుల సంసారబంధమును తొలగించే పశుపతిదేవుడు ఓంకారముచే బోధింపబడుచున్నాడు (వాచ్య). వాచకమగు ఓంకారముతో పరమేశ్వరుని పిలిచి కోరినచో, క్షణములో ఆయన జీవులకు మోక్షమునిచ్చుచున్నాడు. కావున, ఓంకారము శివునకు వాచకము అను మాట యుక్తియుక్తముగ నున్నదీ. ఓమితీదం సర్వమ్ (ఈ సర్వము ఓంకారవాచ్యమైన పరబ్రహ్మమే) అనియు, ఓమితి బ్రహ్మ సర్వం హి బ్రహ్మ (ఈ సర్వము ఓంకారముచే బోధించబడే బ్రహ్మమే) అనియు సనాతనమగు వేదము చెప్పుచున్నది. ఓ దేవసేనాపతీ। దేవతలకు మరియు యతులకు ప్రభుడవు, పరిపూర్ణుడవు అగు నీకు నమస్కారములు. వస్తుస్థితి ఇట్లుండగా, ఈ జగత్తులో శివుని కంటే భిన్నమైనది మరియొకటి లేదు. ప్రభువు, మంగళకరుడు, సర్వవ్యాపకుడు అగు మహేశ్వరుడే సర్వరూపములను దాల్చి యున్నాడు. సమష్టి (సర్వజగత్కారణమగు బ్రహ్మ) మరియు వ్యష్టి ( ప్రత్యగాత్మ అను రెండు స్థాయిలలో ఓంకారముయొక్క అర్థమును నేను వినియుంటిని. ఓ మహాసేనా। కాని, నాకు నీ వంటి గురువు ఒక్కనాడైననూ లభించలేదు. కావున, నీవు నాయందు దయను చూపి సదాచారముయొక్క క్రమమును మరియు ఉపదేశవిధిని పాటిస్తూ దాని అర్థమును చెప్ప వలెను. సర్వప్రాణుల సంసారబంధమును తొలగించువాడు, గురువు అగు స్వామీ ఒక్కడే. ఓ గురూ। కావున, నీ కృపచే నేను ఆ ప్రణవార్థమును వినవలెను. ఆ మహర్షి ఈ విధముగా ప్రశ్నించగా, ఓంకారస్వరూపుడు, ముప్పది ఎనిమిది గొప్ప కళలతో కూడియున్నవాడు, పార్వతీసనాథుడు, సర్వదా సమీపమునందు ఉండే మహర్షులచే సేవింపబడువాడు అగు సదాశివునకు నమస్కరించి, స్కందుడు వేదములయందు కూడ రహస్యముగా నుంచబడిన మోక్షపాతువగు తత్త్వమును చెప్పుటకు ఉపక్రమించెను.

శ్రీ శివమహాపురాణములోని కైలాససంహితయందు వామదేవుడు మేరుపర్వతమునకు వెళ్లుటను వర్ణించే పదునొకండవ అధ్యాయము ముగిసినది.

# 12 – సన్న్యాస వీధి

**శ్రీసుబ్రహ్మణ్య ఉవాచ :-**

**సాధు సాధు మహాభాగ వామదేవ మునీశ్వర।**
**త్వమతీవ శివే భక్తశ్శివజ్ఞానవతాం వరః ॥**
**త్వయా త్వవిదితం కించిన్నాస్తి లోకేషు కుత్రచిత్।**
**తథాపి తవ వక్ష్యామి లోకానుగ్రహకారిణః ॥**
**లోకేస్మిన్ పశవస్సర్వే నానాశాస్త్ర విమోహితాః।**
**వంచితాః పరమేశస్య మాయయాఽతివిచిత్రయా ॥**
**న జానంతి పరం సాక్షాత్ప్రణవార్థం మహేశ్వరమ్।**
**సగుణం నిర్గుణం బ్రహ్మ త్రిదేవజనకం పరమ్ ॥**
**దక్షిణం బాహుముద్ధృత్య శపథం ప్రబ్రవీమి తే।**
**సత్యం సత్యం పునస్సత్యం సత్యం సత్యం పునః పునః ॥**
**ప్రణవార్థశ్శివస్సాక్షాత్ప్రాధాన్యేన ప్రకీర్తితః।**
**శ్రుతిషు స్మృతిశాస్త్రేషు పురాణేష్వాగమేషు చ ॥**
**యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ।**
**ఆనందం యస్య వై విద్వాన్న బిభేతి కుతశ్చన ॥**
**యస్మాజ్జగదిదం సర్వం విధివిష్ణ్వింద్రపూర్వకమ్।**
**సహ భూతేంద్రియ గ్రామైః ప్రథమం సంప్రసూయతే ॥**
**న సంప్రసూయతే యో వై కుతశ్చన కదాచన।**
**యస్మిన్న భాసతే విద్యున్న చ సూర్యో న చంద్రమాః ॥**
**యస్య భాసా విభాతీదం జగత్సర్వం సమంతతః।**
**సర్వైశ్వర్యేణ సంపన్నో నామ్నా సర్వేశ్వరస్స్వయమ్ ॥**

శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఇట్లు చెప్పెను –

బాగు. బాగు. ఓ మహాత్మా! వామదేవమహర్షీ! నీవు గొప్ప శివభక్తుడవు; శివజ్ఞానులలో శ్రేష్ఠుడవు. లోకములలో ఎక్కడైననూ నీకు తెలియనిది ఏదియు లేదు. అయిననూ, లోకముల ననుగ్రహించగోరే నీకు చెప్పెదను, పరమేశ్వరుని అతివిచిత్రమగు మాయచే ఈ లోకములో జీవులందరు అనేకశాస్త్రములచే మోహితులై మోసగింప బడుచున్నారు. సాక్షాత్తుగా పరబ్రహ్మ, ఓంకారవాచ్యుడు, సగుణుడు, నిర్గుణుడు, త్రిమూర్తులకు తండ్రి, వారికి అతీతుడు అగు మహేశ్వరుని జనులు తెలియకున్నారు. నేను నీ యెదుట కుడి చేతిని పైకెత్తి శపథమును చేయుచున్నాను. ఇదియే ముప్పూటికీ సత్యము. మరల చెప్పుచున్నాను. ఇదియే ముమ్మారు సత్యము. శ్రుతి–స్మృతి–పురాణ– ఆగమములయందు ప్రధానముగా

కీర్తింపబడిన శివుడే సాక్షాత్తుగా ఓంకారవాచ్యుడు, వాక్కులు మనస్సుతో సహా ఆ శివుని వర్ణించగోరి విఫలమై వెనుకకు మరలినవి. ఆయనయొక్క ఆనందస్వరూపమును ప్రత్యగభిన్నముగా నెరింగిన విద్వాంసుడు దేనివలనైననూ భయపడడు బ్రహ్మ-విష్ణు- ఇంద్రాది దేవతలు, ప్రాణులు, వాటి ఇంద్రియముల సమూహములు అను వాటితో సహా ఈ జగత్తు అంతయు ఆదిలో ఆయన నుండియే ఉదయించుచున్నది. కానీ, ఆయన ఏ నాడైననూ దేనినుండియైననూ పుట్టుట లేదు. ఆయనను మెరుపులు గాని, సూర్యుడు గాని, చంద్రుడు గాని ప్రకాశింపజేయలేరు, ఈ జగత్తు అంతయు అన్ని విధములుగా ఆయనయొక్క ప్రకాశము చేతనే ప్రకాశించుచున్నది. సర్వైశ్వర్యసంపన్నుడగు ఆయనయే స్వయముగా సర్వేశ్వరుడు అను నామమునకు తగియున్నాడు.

యో వై ముముక్షుభిర్ధ్యే యశ్శంభురాకాశమధ్యగః।
సర్వవ్యాపీ ప్రకాశాత్మా భాసరూపో హి చిన్మయః ॥
యస్య పుంసాం పరా శక్తిర్భావగమ్యా మనోహరా।
నిర్గుణా స్వగుణైరేవ నిగూఢ నిష్కలా శివా ॥
తదీయం త్రివిధం రూపం స్థూలం సూక్ష్మం పరం తతః।
ధ్యేయం ముముక్షుభిర్నిత్యం క్రమతో యోగిభిర్మునే ॥
నిష్కలస్సర్వదేవానామాదిదేవస్సనాతనః।
జ్ఞాన క్రియాస్వభావో యః పరమాత్మేతి గీయతే ॥
తస్య దేవాధిదేవస్య మూర్తిస్సాక్షాత్సదాశివః।
పంచమంత్రతనుర్దేవః కలాపంచకవిగ్రహః ॥
శుద్ధస్ఫటికసంకాశః ప్రసన్నశ్శీతలద్యుతిః।
పంచవ క్త్రో దశభుజస్త్రీ పంచనయనః ప్రభుః ॥
ఈశానముకుటో పేతః పురుషాస్యః పురాతనః।
అఘోరహృదయో వామదేవగుహ్య ప్రదేశవాన్ ॥
సద్యపాదశ్చ తన్మూర్తిస్సాక్షాత్సకలనిష్కలః।
సర్వజ్ఞత్వాదిషట్ శక్తిషడంగీకృతవిగ్రహః ॥
శబ్దాదిశక్తిస్ఫురితహృత్పంకజవిరాజితః।
స్వశక్త్యా వామభాగే తు మనోమన్యా విభూషితః ॥
మంత్రాదిషడ్విధార్థానామర్థోపన్యాసమార్గతః।
సమష్టివ్యష్టిభావార్థం వక్ష్యామి ప్రణవాత్మకమ్ ॥

ముముక్షువులు హృదయాకాశమధ్యమునందు సర్వవ్యాపకుడు, ప్రకాశస్వరూపుడు, జ్ఞానస్వరూపుడు, చైతన్య స్వరూపుడు అగు శంభుని ధ్యానింతురు. మనోహరము, నిర్గుణము, కాని సగుణము, నిగూఢమైనది, నిరవయవము, మంగళకరము అగు ఆయనయొక్క పరాశక్తి మానవులకు కేవలము ధ్యానమునందు మాత్రమే దర్శింపదగును. ఓ మునీ। ముముక్షువులగు యోగులు స్థూలము, సూక్ష్మము మరియు పరము అనే ఆయనయొక్క మూడు

రకములైన రూపములను ప్రతిదినము క్రమముగా ధ్యానించెదరు. అవయవములు -లేనివాడు, దేవతలందరికీ ఆదిదేవుడు, సనాతనుడు, జ్ఞానము మరియు కర్మ స్వభావముగా గల వాడు అగు ఆ శివుడు పరమాత్మయనీ గానము చేయబడుచున్నాడు. దేవాధిదేవుడగు ఆ పరమాత్మయొక్క మూర్తియే సాక్షాత్తుగా సదాశివుడు. ఆ ప్రకాశస్వరూపునకు అయిదు మంత్రములు సూక్ష్మశరీరము మరియు అయిదు కళలు స్థూలదేహము అగుచున్నవి. స్వచ్ఛమగు స్ఫటికము వలె ప్రకాశించువాడు, ప్రసన్నుడు, చల్లని కాంతులు గలవాడు, అయిదు ముఖములు పది భుజములు పదిహేను కళ్లు గలవాడు, సర్వసమర్థుడు, ఆదిపురుషుడు అగు ఆ పరమాత్మయొక్క మూర్తికి ఈశానుడే శిరస్సు, తత్పురుషుడే ముఖము, అఘోరుడే హృదయము, వామదేవుడే గుహ్యము, సద్యోజాతుడే పాదములు అగుచున్నారు. ఆయనయే సాక్షాత్తుగా సగుణుడు మరియు నిర్గుణుడు అగుచున్నాడు. సర్వజ్ఞత్వము మొదలగు ఆరు శక్తులు ఆయన దేహమునకు ఆరు అంగములగుచున్నవి. శబ్దము అనే ఆదిశక్తిచే ప్రకాశింప చేయబడిన హృదయపద్మములో విరాజిల్లే ఆ పరమాత్మ తన ఎడమ భాగమునందు మనోవృత్తులను ప్రేరేపించే చైతన్యస్వరూపమగు శక్తి (పార్వతి) చే అలంకరింప బడియున్నాడు. ఓంకారస్వరూపుడగు పరమేశ్వరుని సమష్టి-వ్యష్టిరూపముల తాత్పర్యమును నేను మంత్రము మొదలగు ఆరు విధముల తత్త్వములను వివరిస్తూ చెప్పగలను.

ఉపదేశ క్రమో హ్యాదౌ వక్తవ్యః శ్రూయతామయమ్।
చాతుర్వర్ణ్యం హి లోకేఽ స్మిన్ ప్రసిద్ధం మానుషే మునే ॥
త్రై వర్ణికానామేవాత్ర శ్రుత్యాచారసమన్వయః।
శుశ్రూషామాత్రసారా హి శూద్రాః శ్రుతిబహిష్కృతాః ॥
త్రై వర్ణికానాం సర్వేషాం స్వస్వా శ్రమరతాత్మనామ్।
శ్రుతిస్మృత్యుదితో ధర్మోఽ నుష్ఠేయో నాపరః క్వచిత్ ॥
శ్రుతిస్మృత్యుదితం కర్మ కుర్వన్ సిద్ధిమవాప్స్యతి।
ఇత్యుక్తం పరమేశేన వేదమార్గప్రదర్శినా ॥
వర్ణాశ్రమాచారపుణ్యేనభ్యర్చ్య పరమేశ్వరమ్।
తత్సాయుజ్యం గతాస్సర్వే బహవో మునిసత్తమాః ॥
బ్రహ్మచర్యేణ మునయో దేవా యజ్ఞక్రియా ఽ ధ్వనా।
పితర: ప్రజయా తృప్తా ఇతి హి శ్రుతిరబ్రవీత్ ॥
ఏవం ఋణత్రయాన్ముక్తో వానప్రస్థాశ్రమం గతః।
శీతోష్ణసుఖదుఃఖాదిసహిష్ణుర్విజితేంద్రియః ॥
తపస్వీ విజితాహారో యమాద్యం యోగమభ్య సేత్।
తథా దృఢతరా బుద్ధిరవిచాల్యా భవేత్తథా ॥
ఏవం క్రమేణ శుద్ధాత్మా సర్వకర్మాణి విన్యసేత్।
సన్న్యస్య సర్వకర్మాణి జ్ఞానపూజాపరో భవేత్ ॥

**సా హి సాక్షాచ్ఛివైక్యేన జీవన్ముక్తిఫలప్రదా।**

**సర్వోత్తమా హి విజ్ఞేయా నిర్వికారా యతాత్మనామ్ ॥**

ముందుగా ఉపదేశముయొక్క క్రమమును చెప్పవలసియున్నది. దీనిని వినుడు. ఓ మునీ! ఈ మానవలోకములో నాలుగు వర్ణములు ప్రసిద్ధములుగా నున్నవి. వేదాచారములు మూడు వర్ణముల వారికి మాత్రమే అన్వయించుచున్నవి. వేదకర్మలయందు అధికారము లేని వారు కేవలము శుశ్రూషను మాత్రమే చేయువారు శూద్రులనబడుచున్నారు, తమ తమ ఆశ్రమములయందు లగ్నమైన మనస్సులు గల మూడు వర్ణముల వారికి అందరికి శ్రుతిస్మృతులచే చెప్పబడిన ధర్మమును అనుష్ఠించుట తప్పని సరి యగుచున్నది. శ్రుతిస్మృతులచే చెప్పబడిన కర్మను చేయు మానవుడు సిద్ధిని పొందునని వేదమార్గమును ప్రదర్శించే పరమేశ్వరుడు చెప్పియున్నాడు, వర్ణాశ్రమాచారములను పాటించుట చేత వచ్చే పుణ్యములచే పరమేశ్వరుని ఆరాధించి ఎందరో మహర్షులు ఆయన సాయుజ్యమును పొందియున్నారు. వేదాధ్యయనముచే మునులు, యజ్ఞములను చేయుటచే దేవతలు, సంతానమును కనుటచే పితృదేవతలు సంతోషించెదరని వేదము చెప్పుచున్నది. మానవుడు ఈ తీరున మూడు ఋణముల నుండి విముక్తుడై వానప్రస్థాశ్రమమును చేరుకొని, చలి-వేడి సుఖము-దుఃఖము మొదలైన ద్వంద్వములను సహిస్తూ, ఇంద్రియములను జయించి, తపస్సును చేయుచూ, ఆహారనియమము గలవాడై యమనియమాది యోగసాధనలను అభ్యసించవలెను. అట్లు చేయుట వలన మనస్సు చాంచల్యమును విడనాడి మిక్కిలి దృఢమగును ఈ విధముగా కాలక్రమములో పరిశుద్ధమైన అంతఃకరణము గల వ్యక్తి సర్వకర్మలను విడిచిపెట్టి, జ్ఞానమునందు మరియు పూజయందు నిష్ఠను కలిగియుండవలెను. మనో జయము గల మహాత్ములకు సర్వ శ్రేష్ఠము మరియు వికారములు లేనిది అగు ఈ జ్ఞాననిష్ఠ సాక్షాత్తుగా శివునితో ఐక్యమును కలిగించి జీవన్ముక్తి అనే ఫలమును ఇచ్చునని తెలియవలెను.

**తత్ప్ర కారమహం వక్ష్యే లోకానుగ్రహకామ్యయా।**

**తవ స్నేహాన్మహాప్రాజ్ఞ సావధానతయా శృణు ॥**

**సర్వశాస్త్రా ర్థతత్త్వజ్ఞం వేదాంతజ్ఞానపారగమ్।**

**ఆచార్యముపగచ్ఛేత్స యతిర్మతిమతాం వరమ్ ॥**

**తత్సమీపముపవ్రజ్య యథావిధి విచక్షణః।**

**దీర్ఘదండ ప్రణామాద్యైస్తోషయేద్యత్నతస్సుధీః ॥**

**యో గురుస్స శివః ప్రోక్తో యశ్శివస్స గురుస్మృతః।**

**ఇతి నిశ్చిత్య మనసా స్వవిచారం నివేదయేత్ ॥**

**లబ్ధానుజ్ఞస్తు గురుణా ద్వాదశాహం పయోవ్రతీ।**

**శుక్లపక్షే చతుర్థ్యాం వా దశమ్యాం వా విధానతః ॥**

**ప్రాతస్స్నాత్వా విశుద్ధాత్మా కృతనిత్య క్రియస్సుధీః।**

**గురుమహూయ విధినా నాందీశ్రాద్ధం సమారభేత్ ॥**

విశ్వేదేవాస్సత్యవసుసంజ్ఞావంతః ప్రకీర్తితాః।

దేవశ్రాద్ధే బ్రహ్మవిష్ణుమహేశా: కథితా స్త్రయః ॥

ఋషిశ్రాద్ధే తు సంప్రోక్తా దేవక్షేత్రమనుష్యజాః।

దేవశ్రాద్ధే తు వసురు ద్రాదిత్యస్సంప్రకీర్తితాః ॥

చత్వారో మానుషశ్రాద్ధే సనకాద్యా మునీశ్వరాః।

భూతశ్రాద్ధే పంచ మహాభూతాని చ తతః పరమ్ ॥

చక్షురాదీంద్రియగ్రామో భూతగ్రామశ్చతుర్విధః।

పితృశ్రాద్ధే పితా తస్య పితా తస్య పితా త్రయః ॥

ఓ మహాబుద్ధిశాలీ! లోకములను అనుగ్రహించవలెననే కోరికతో మరియు నీయందలి ప్రేమ వలన నేను ఆ విధానమును చెప్పగలను. సావధానముగా వినుము. ఆ యతి సర్వశాస్త్ర ముల సారతత్త్వమునెరింగినవాడు, వేదాంతజ్ఞానమునందు నిష్ణాతుడు, బుద్ధిమంతులలో శ్రేష్ఠుడు అగు ఆచార్యుని వద్దకు వెళ్లవలెను. విద్వాంసుడు, బుద్ధిమంతుడు అగు ఆ సాధకుడు ఆ గురువును యథావిధిగా సమీపించి, సాష్టాంగనమస్కారము మొదలగు వాటిచే ఆయనను ప్రసన్నుని చేసుకొనవలెను. గురువే శివుడు, శివుడే గురువని మహరులు చెప్పుచున్నారు. ఈ విషయమును మనస్సులో నిశ్చయించుకొని, తన అభిప్రాయమును గురువునకు తెలుపవలెను. గురువుయొక్క అనుమతిని పొంది పన్నెండు రోజులు పాలను మాత్రమే ఆహారముగా తీసుకొనవలెను. శుక్లపక్షచతుర్థి నాడు గాని, దశమి నాడు గానీ, యథావిధిగా ఉదయమే స్నానము చేసి, బుద్ధిశాలియగు ఆ సాధకుడు పరిశుద్ధమగు అంతఃకరణము గలవాడై నిత్యకర్మలను ఆచరించి, గురువును ఆహ్వానించి, యథావిధిగా నాందీశ్రాద్ధము నారంభించవలెను, దేవశ్రాద్ధమునందు సత్యవస్తువులు అనే పేరు గల విశ్వేదేవతలు, బ్రహ్మవిష్ణురుద్రులనే త్రిమూర్తులు ఆరాధింపబడెదరు. ఋషీశ్రాద్ధమునందు దేవర్షులను, మానవులైన ఋషులను, దేవశ్రాద్ధమునందు వసువులను, రుద్రులను, ఆదిత్యులను ఆరాధించవలెను. మానుషశ్రాద్ధమునందు సనకుడు మొదలగు నలుగురు ఋషులను, భూతశ్రాద్ధమునందు పంచ మహాభూతములను, తరువాత కన్ను మొదలగు ఇంద్రియాధిష్ఠానదేవతలను, నాలుగు రకముల ప్రాణులను, పితృశ్రాద్ధమునందు తండ్రి, తాత, ముత్తాత అను మూడు తరముల వారిని ఆరాధించవలెను.

మాతృశ్రాద్ధే మాతృపితామహ్యౌ చ ప్రపితామహీ।

ఆత్మశ్రాద్ధే తు చత్వార ఆత్మా పితృపితామహౌ ॥

ప్రపితామహనామా చ సపత్నీకాః ప్రకీర్తితాః।

మాతామహాత్మకశ్రాద్ధే త్రయో మాతామహాదయః ॥

ప్రతి శ్రాద్ధం బ్రాహ్మణానాం యుగ్మం కృత్వోపకల్పితాన్।

ఆహూయ పాదౌ ప్రక్షాల్య స్వయమాచమ్య యత్నతః ॥

సమస్తసంపత్సమవాప్తి హేతవస్సముత్థితాపత్కులధూమకేతవః।

అపారసంసారసముద్రసేతవః పునంతు మాం బ్రాహ్మణపాదరేణవః ॥

అసద్ఘనధ్వాంత సహస్ర భానవస్సమీహితార్థార్పణ కామధేనవః।
సమస్త తీర్థాంబు పవిత్ర మూర్తయో రక్షంతు మాం
బ్రాహ్మణపాదపాంసవః ॥
ఇతి జప్త్వా నమస్కృత్య సాష్టాంగం భువి దండవత్।
స్థిత్వా తు ప్రాఙ్ముఖశ్శంభోః పాదాబ్జయుగలం స్మరన్ ॥
సపవిత్రకరశ్శుద్ధ ఉపవీతీ దృఢాసనః।
ప్రాణాయామత్రయం కుర్యాచ్ఛ్రుత్వా తిథ్యాదికం పునః ॥
మత్సన్న్యాసాంగభూతం యద్విశ్వే దేవాదికం తథా।
శ్రాద్ధమష్టవిధం మాతామహాంతం పార్వణేన వై ॥
విధానేన కరిష్యామి యుష్మదాజ్ఞాపురస్సరమ్।
ఏవం విధాయ సంకల్పం దర్భానుత్తరతస్త్యజేత్ ॥
ఉపస్పృశ్యాప ఉత్థాయ వరణక్రమమారభేత్।
పవిత్రపాణిస్సంస్పృశ్య వాణీం బ్రాహ్మణయోర్వదేత్ ॥

మాతృశ్రాద్ధమునందు తల్లి, తండ్రియొక్క తల్లి మరియు ముత్తాతయొక్క భార్యలను, ఆత్మ శ్రాద్ధమునందు భార్యలతో గూడియున్న " తాను, తండ్రి, తాత, ముత్తాత అను నలుగురిని, మాతామహశ్రాద్ధమునందు తల్లియొక్క తండ్రి మొదలగు ముగ్గురిని ఆరాధించవలెను. ప్రతి శ్రాద్ధమునందు ఇద్దరు బ్రాహ్మణులను నిర్ణయించి వారిని ఆహ్వానించి వారి పాదములను శ్రద్ధతో కడిగి తాను ఆచమనమును చేయవలెను. సకలసంపదలను పొందుటకు కారణమైనవి, దెబ్బ తీయుటకు సిద్ధముగా నున్న ఆపదల సమూహమునకు తోకచుక్క వంటివి, అంతము లేని సంసారమనే సముద్రమునకు సేతువు వంటివి అగు బ్రాహ్మణపాదముల ధూళికణములు నన్ను పవిత్రము చేయుగాక। : ఆపత్తులనే దట్టమైన చీకటికి సూర్యుని వంటివి, కోరిన కోరికలను తీర్చుటలో కామధేనువు వంటివి, సమస్తపుణ్యతీర్థముల జలములతో సమానమైన పవిత్రత మూర్తీభవించినట్లున్నవి అగు బ్రాహ్మణపాదముల ధూళికణములు నన్ను రక్షించును గాక। ఈ విధముగా జపించి, సాష్టాంగనమస్కారమును చేసి, తూర్పు వైపు తిరిగి నిలబడి, శంభుని పాదపద్మయుగళమును స్మరించవలెను. చేతిలో దర్భముడిని పట్టుకొని శుచిగా నున్నవాడై యజ్ఞోపవీతమును సవ్యముగా నుంచుకొని, స్థిరముగా కూర్చుండి మూడు సార్లు ప్రాణాయామమును చేసి, తిథి మొదలగు వాటిని ఉచ్చరించవలెను. 'నా సన్న్యాసమునకు అంగముగా విశ్వేదేవతలతో మొదలిడి మాతామహ శ్రాద్ధము వరకు గల ఎనిమిది శ్రాద్ధములను ప్రసిద్ధమగు పార్వణ విధానముతో చేయుటకై మీ అనుమతిని కోరుచున్నాను' అని సంకల్పమును చేసి దర్భలను ఉత్తరదిక్కునందు విడువవలెను. నీటిని స్పృశించి లేచి నిలబడి వరుసగా బ్రాహ్మణులను ఆహ్వానించవలెను. చేతియందు దర్భముడి గలవాడై బ్రాహ్మణుల పాదములను స్పృశించి ఇట్లు చెప్పవలెను.

విశ్వేదేవార్థ ఇత్యాది భవద్భ్యాం క్షణ ఇత్యపి।
ప్రసాదనీయ ఇత్యంతం సర్వత్రైవం విధిక్రమః।
ఏవం సమాప్య వరణం మండలాని ప్రకల్పయేత్ ॥
ఉదగారభ్య దశ చ కృత్వాఽభ్యర్చనమక్షతైః।
తేషు క్రమేణ సంస్థాప్య బ్రాహ్మణాన్ పాదయోః పునః।
విశ్వేదేవాదినామాని ససంబోధనముచ్చరేత్।
ఇదం వః పాద్యమితి సకుశపుష్పాక్షతోదకైః।
పాద్యం దత్త్వా స్వయమపి క్షాలితాంఘ్రిరుదఙ్ముఖః।
ఆచమ్య యుగ్మక్లుప్తాంస్తాసనేషూపవిశ్య చ॥
విశ్వేదేవస్వరూపస్య బ్రాహ్మణస్యేదమాసనమ్।
ఇతి దర్భాసనం దత్త్వా దర్భపాణిస్స్వయం స్థితః ॥
అస్మిన్నాందీముఖశ్రాద్ధే విశ్వేదేవార్థ ఇత్యపి।
భవద్భ్యాం క్షణ ఇత్యుక్త్వా క్రియతామితి సంవదేత్ ॥
ప్రాప్నుతామితి సంప్రోచ్య భవంతావితి సంవదేత్।
వదేతాం ప్రాప్నుయవేతీ తౌ చ బ్రాహ్మణపుంగవౌ ॥
సంపూర్ణమస్తు సంకల్పసిద్ధిరస్త్వితి తాంప్రతి।
భవంతోఽ నుగృహ్ణంత్వితి ప్రార్థయేద్ద్విజపుంగవాన్ ॥
తతశ్శుద్ధకదల్యాదిపాత్రేషు క్షాలితేషు చ।
అన్నాదిభోజ్యద్రవ్యాణి దత్త్వా దర్భైః పృథక్ పృథక్ ॥
పరిస్తీర్య స్వయం తత్ర పరిషిచ్యోదకేన చ।
హస్తాభ్యామవలంబ్యాథ పాత్రం ప్రత్యేకమాదరాత్ ॥
పృథివీ తే పాత్రమిత్యాది కృత్వా తత్ర వ్యవస్థితాన్।
దేవాదీంశ్చ చతుర్థ్యంతానన్వాధ్యాక్షతసంయుతాన్ ॥

'విశ్వేదేవార్థం భవంతో వృణే, భవద్భ్యాం క్షణః ప్రసాదనీయః (విశ్వేదేవతల కొరకు మిమ్ములనిద్దరినీ ఎన్నుకొంటిని. మీరిద్దరు కొద్ది సమయమును నాకు ఇచ్చి నన్ను అనుగ్రహించుడు)' అని పలుకవలెను. త్వత్రా ఇదే పద్ధతిని పాటించవలెను. ఈ విధముగా ఆహ్వానించుటను పూర్తి చేసి, ఉత్తరముతో మొదలిడి పది మండలములను కల్పించవలెను. వాటిని అక్షతలతో పూజించి, వాటియందు వరుసగా బ్రాహ్మణులను నిలబెట్టి, వారి పాదములను మరల పూజించవలెను. విశ్వేదేవాది దేవతలను వారి వారి నామములతో సంబోధించి, 'ఇదం వః పాద్యమ్ ( ఇదిగో, మీకు పాద్యము)' అని పలికి దర్భలు, పుష్పములు మరియు అక్షతలతో కూడిన నీటితో పాద్యమును ఇచ్చి, స్వయముగా వారి పాదములను కడిగి, ఉత్తరము వైపునకు తిరిగి ఆచమనమును చేసి, వారిని జంటలుగా ఆసనములయందు కూర్చుండబెట్టవలెను.'విశ్వేదేవస్వరూపస్య బ్రాహ్మణస్యేదమాసనమ్ (విశ్వేదేవతల స్వరూపుడగు బ్రాహ్మణునకు ఇది ఆసనము)' అని పలికి, దర్భాసనమునిచ్చి, స్వయముగా దర్భలను చేతబట్టుకొని నిలబడవలెను :

'అస్మిన్నాందీముఖశ్రాద్ధే విశ్వేదేవార్థే (ఈ నాందీముఖశ్రాద్ధములో విశ్వేదేవతల కొరకు), భవద్భ్యాం క్షణః (మీరిద్దరు సమయమును) క్రియతామ్ (కేటాయించేదరు గాక।)" అని పలుకవలెను, 'ప్రాప్నుతాం భవంతౌ ( మీరిద్దరు స్వీకరించుడు)' అని యజమాని పలుకగా, 'ప్రాప్నుయావ (స్వీకరించేదము}' అని ఆ బ్రాహ్మణశ్రేష్ఠులు ఇద్దరు పలికెదరు. "సంపూర్ణమస్తు, సంకల్పసిద్ధిరస్తు, భవంతోనుగృహ్ణంతు ( ఇది సంపూర్ణమగుగాక। సంకల్పము సిద్ధించుగాక। మీరు అనుగ్రహించెదరు గాక।)' అని ఆ బ్రాహ్మణ శ్రేష్ఠులను ప్రార్థించవలెను.తరువాత స్వచ్ఛమైన అరటి ఆకులు మొదలగు పాత్రలలో అన్నము మొదలగు ఆహారపదార్థములను ఇచ్చి, వాటిని వేరు వేరుగా దర్భలతో కప్పి, స్వయముగా వాటియందు నీటితో పరిషేచనమును చేసి, రెండు చేతులతో ఒక్కొక్క పాత్రను పట్టుకొని, "పృథివీ తే పాత్రమ్ ( భూమియే నీకు పాత్ర)' మొదలైన మంత్రములను సాదరముగా చెప్పి, అచట ఉపస్థితులై యున్న దేవతలు మొదలగు వారిని చతుర్థ్యంతశబ్దములతో నిర్దేశించి అక్షతలతో పూజించవలెను.

ఉదగ్గృహీత్వా స్వాహేతి దేవార్థేఽ న్నం యజేత్సునః।
న మమేతి వదేదంతే సర్వత్రాయం విధిక్రమః ॥
యత్పాదపద్మస్మరణాద్యస్య నామజపాదపి।
న్యూనం కర్మ భవేత్పూర్ణం తం వందే సాంబమీశ్వరమ్ ॥
ఇతి జప్త్వా తతో బ్రూయాన్మయా కృతమిదం పునః।
నాందీముఖశ్రాద్ధమతీ యథోక్తం చ వదేత్తతః ॥
అస్త్వితి బ్రూతేతి చ తాన్ ప్రసాద్య ద్విజపుంగవాన్।
విసృజ్య స్వకరస్థోదం ప్రణమ్య భువి దండవత్ ॥
ఉత్థాయ చ తతో బ్రూయాదమృతం భవతు ద్విజాన్'
ప్రార్థయేచ్చ పరం ప్రీత్యా కృతాంజలిరుదారధీః ॥
శ్రీరుద్రచమకం సూక్తం పౌరుషం చ యథావిధి।
చిత్తే సదాశివం ధ్యాత్వా జపేద్బ్ర హ్మాణి పంచ చ ॥
భోజనాంతే రుద్రసూక్తం క్షమాపయ్య ద్విజాన్ పునః।
తన్మంత్రేణ తతో దద్యాదుత్తరాపోశనం పురః ॥
ప్రక్షాలితాంఘ్రిరాచమ్య పిండస్థానం వ్రజేత్తతః।
ఆసీనః ప్రాఙ్ముఖో మౌనీ ప్రాణాయామత్రయం చరేత్ ॥
నాందీముఖోక్తశ్రాద్ధాంగం కరిష్యే పిండదానకమ్।
ఇతి సంకల్ప్య దక్షాది సమారభ్యోదకాంతికమ్ ॥
నవ రేఖాస్సమాలిఖ్య ప్రాగగ్రాన్ ద్వాదశ క్రమాత్।
సంస్తీర్య దర్భాన్ దక్షాదిదేవాదిస్థానపంచకమ్ ॥

నీటిని తీసుకొని స్వాహా, అని పలికి దేవతల కొరకు అన్నమును హోమము చేయవలెను. హోమద్రవ్యమును సమర్పించిన తరువాత న మమ (ఇది నాది కాదు)' అని త్యాగము జేయవలెను. సర్వత్రా ఇదే పద్ధతిని అవలంబించవలెను. ఎవని పాదపద్మములను స్మరించి ఎవని నామమును జపించినచో కర్మలోపములన్నియు తొలగిపోయి కర్మ పూర్ణమగునో, అట్టి పార్వతీసమేతుడగు ఈశ్వరునకు నమస్కారము. ఇట్లు ప్రార్థించి, తరువాత ఇట్లు పలుకవలెను : నేనీ నాందీముఖశ్రాద్ధమును యథావిధిగా పూర్తి చేసితిననియు, అది పూర్ణమగుననియు మీరు ఆశీర్వదించుడు. ఈ విధముగా ఆ బ్రాహ్మణశ్రేష్ఠులతో పలికి, వారి అనుగ్రహమును పొంది, చేతిలో నీటిని పోసుకొని విడిచిపెట్టి, సాష్టాంగనమస్కారమును చేయవలెను విశాలమగు మనసు గల ఆ సాధకుడు లేచి నిలబడి, ఆ బ్రాహ్మణులతో 'ఈ కర్మ అక్షయమగు గాక అని పలికి చేతులను జోడించి వారిని పరమ ప్రీతితో ప్రార్థించవలెను. ఆతడు మనస్సులో సదాశివుని ధ్యానిస్తూ నమక, చమక, పురుషసూక్తములను మరియు సద్యోజాతాది మంత్రములను అయిదింటిని జపించవలెను. భోజనము అయిన తరువాత నమకమును పారాయణ చేసి ఆ బ్రాహ్మణులకు మరల క్షమాపణలను చెప్పి, మంత్రపురస్సరముగా ఉత్తరాపోశనమును ఈయవలెను. తరువాత కాళ్లు కడుగుకొని, ఆచమనమును చేసి పిండములు ఉన్నచోటికి వెళ్లి తూర్పు ముఖముగా కూర్చుండి స్థిరమగు చిత్తముతో మూడు ప్రాణాయామములను చేయవలెను. నాందీముఖశ్రాద్ధాంగం పిండదానం కరిష్యే (నాంధీముఖశ్రాద్ధమునకు అంగమైన పిండదానమును చేసెదను) అని సంకల్పించి, దక్షిణమునుండి మొదలిడి ఉత్తరము వరకు తొమ్మిది రేఖలను గీసి, వాటిపై తూర్పు వైపు అగ్రభాగము ఉండునట్లుగా పన్నెండు దర్భలను వేయవలెను. దక్షిణము వైపునుండి దేవత, ఋషి మొదలగు అయిదు స్థానములను గ్రహించవలెను.

**తూష్ణీం దద్యాత్సాక్షతోదం త్రిషు స్థానేషు చ క్రమాత్।**
**స్థానేష్వన్యేషు మాతృషు మార్జయంస్తాంస్తతః పరమ్ ॥**
**అత్రేతి పితరః పశ్చాత్సాక్షతోదం సమర్ప్య చ।**
**దద్యాత్తతః క్రమేణైవ దేవాదిస్థానపంచకే ॥**
**తత్తద్దేవాదినామాని చతుర్థ్యంతాన్యుదీర్య చ।**
**పిండ త్రయం తతో దద్యాత్ప్ర త్యేకం స్థానపంచకే ॥**
**స్వగృహ్యోక్తేన మార్గేణ దద్యాత్పిండాన్ పృథక్ పృథక్।**
**దద్యాదిదం సాక్షతం చ పితృసాద్గుణ్యా హేతవే ॥**
**ధ్యాయేత్సదాశివం దేవం హృదయాంభో జమధ్యతః।**
**యత్పాదపద్మస్మరణాదితి శ్లోకం పఠన్ పునః ॥**

నమస్కృత్య బ్రాహ్మణేభ్యో దక్షిణాం చ స్వశక్తితః।
ఉక్త్వా క్షమాపయ్య చ తాన్ విసృజ్య చ తతః క్రమాత్ ॥
పిండానుత్సృజ్య గోగ్రాసం దద్యాన్నో దేజ్జలే క్షిపేత్।
పుణ్యాహవాచనం కృత్వా భుంజీత స్వజనైస్సహ ॥
అన్యేద్యుః ప్రాతరుత్థాయ కృతనిత్య క్రియస్సుధీః।
ఉపోష్య క్షౌరకర్మాది కక్షోపస్థవివర్జితమ్ ॥
కేశశ్మశ్రునఖానేవ కర్మావధి, విసృజ్య చ।
సమాప్త కేశాన్విధివత్కారయిత్వా విధానతః ॥
స్నాత్వా ధౌతపటశ్శుద్ధో ద్విరాచమ్యాథ వాగతః।
భస్మ సంధార్య విధినా కృత్వా పుణ్యాహవాచనమ్ ॥

ఆ స్థానములలో క్రమముగా అక్షతలతో కూడిన జలమును మంత్రము లేకుండగనే సమర్పించి, పితృమాతృవంశముల మూడు స్థానములలో అత్ర వీతరః (పితృదేవతలు ఇక్కడ) అనీ ఉచ్చరించి తడి చేతితో తుడిచి, అక్షతలతో కూడిన నీటితో అర్చించవలెను. తరువాత దేవత మొదలగు అయిదు స్థానములలో క్రమముగా ఆయా దేవతల నామములను చతుర్థి విభక్తితో అంతమగునట్లు ఉచ్చరించి ఒక్కొక్క దేవతకు మూడేసి పిండముల నీయవలెను, సాధకుడు తన గృహ్యసూత్రములో చెప్పిన విధముగా పితరుల సద్గతిప్రాప్తి కొరకై అక్షతలతో క్రూడిన పిండములను వేర్వేరుగా సమర్పించవలెను. సాధకుడు యత్పాదపద్మస్మరణాత్ అనే శ్లోకమును మరల పఠించి తన హృదయపద్మమునకు మధ్యలో ప్రకాశస్వరూపుడగు సదాశివుని ధ్యానించవలెను. బ్రాహ్మణులకు నమస్కరించి తన శక్తికి అను రూపముగా దక్షిణనిచ్చి వారికి క్షమాపణలను చెప్పి వారిని పంపించి వేసి, తరువాత పిండములను వరుసగా ఆవునకు తినిపించవలెను; లేదా, నీటిలో విడిచిపెట్టవలెను. తరువాత పుణ్యాహవాచనమును చేసి బంధువులతో కలిసి భుజించవలెను. విద్వాంసుడగు ఆ సాధకుడు మరునాడు ఉదయమే లేచి, నిత్యకృత్యములను తీర్చుకొని, కక్షలను, గుహ్యమును విడిచిపెట్టి క్షౌరకర్మను చేయించుకొనవలెను. అనగా, ముండనము చేయించుకొనవలెను. మీసములను, గెడ్డమును తీసివేయవలెను. గోళ్లను తీసివేయుటతో క్షౌరకర్మ పూర్తి యగును, యథావిధిగా పిలక స్థానములో కొద్ది జుట్టును ఉంచుకొన వలెను. ఆతడు ఆ నాడు ఉపవాసమును చేయవలెను. ఆతడు స్నానమును చేసి ఉతికి ఆరవేసిన వస్త్రమును దాల్చి, పరిశుద్ధమగు మనస్సు గలవాడై, రెండు సార్లు ఆచమనమును చేసి, వాజీయమము గలవాడై, భస్మను ధరించి, యథావిధిగా పుణ్యాహవాచనమును చేయవలెను.

తేన సంప్రోక్ష్య సంప్రాప్య శుద్ధదేహస్స్వభావతః।
హోమద్రవ్యర్థమాచార్యదక్షిణార్థం విహాయ చ ॥
ద్రవ్యజాతం మహేశాయ ద్విజేభ్యశ్చ విశేషతః।
భక్తేభ్యశ్చ ప్రదాయాథ శివాయ గురురూపిణే ॥
వస్త్రాదిదక్షిణాం దత్త్వా ప్రణమ్య భువి దండవత్।
దోరకౌపీనవసనం దండాద్యం క్షాలితం భువి।
ఆదాయ హోమద్రవ్యాణి సమిధాదీని చ క్రమాత్।
సముద్రతీరే నద్యాం వా పర్వతే వా శివాలయే ॥
అరణ్యే చాపి గోష్ఠే వా విచార్య స్థానముత్తమమ్।
స్థిత్వాచమ్య తతః పూర్వం కృత్వా మానసమంజరీమ్ ॥
బ్రాహ్మమోంకారసహితం నమో బ్రహ్మణ ఇత్యపి।
జపిత్వ త్రిస్తతో బ్రూయాదగ్నిమీడే పురోహితమ్ ॥
అథ మహావ్రతమితి అగ్నిర్వై దేవనామతః।
తథైతస్య సమామ్నాయమిషే త్వోర్జేత్వా వేతి తత్ ॥
అగ్న ఆయాహి వీతయే శన్నో దేవీరభిష్టయే।
పశ్చాత్రోప్ చ్య మయరసతజభనలగైస్సహ ॥
సంమితం చ తతః పంచసంవత్సరమయం తతః।
సమామ్నాయస్సమామ్నాత అథ శిక్షాం వదేత్పునః ॥
అథాతో ధర్మజిజ్ఞాసేత్యుచ్చార్య పునరంజసా।
అథాతో బ్రహ్మజిజ్ఞాసా దేవాదీనపి సంజపేత్ ॥
బ్రహ్మాణమింద్రం సూర్యం చ సోమం చైవ ప్రజాపతిమ్।
ఆత్మానమంతరాత్మానం జ్ఞానాత్మానమతః పరమ్ ॥
పరమాత్మానమపి చ ప్రణవాద్యం నమోంతకమ్।
చతుర్థ్యంతం జపిత్వాఽథ సక్తుముష్టిం ప్రగృహ్య చ ॥
ప్రాశ్యాథ ప్రణవేనైవ ద్వారాచమ్యాథ సంస్పృశేత్।
నాభిం మంత్రాన్ వక్ష్యమాణాన్ ప్రణవాద్యాన్నమోంతకాన్।

ఆ నీటితో సర్వమును సంప్రోక్షించి తద్వారా దేహమునందు పరిశుద్ధ స్వభావమును సంపాదించు కొనవలెను. హోమద్రవ్యముల కొరకు మరియు ఆచార్యునకు ఇచ్చే దక్షిణ కొరకు కావలసిన ధనమును మినహాయించుకొనీ, ధనమును మహేశ్వరునకు, ప్రత్యేకించి బ్రాహ్మణులకు మరియు భక్తులకు పంచిపెట్టి, తరువాత గురురూపములోనున్న శివునకు వస్త్రములు, దక్షిణ మొదలగు వాటిని సమర్పించి, సాష్టాంగప్రణామమును చేసి, లంగోటీ, వస్త్రములు మరియు దండము అను వాటిని నేలపై మోది ఉతుకుకొని శుభ్రము చేసుకొన వలెను. సమిధలు మొదలగు హోమద్రవ్యములను, ఇతరసామగ్రిని తీసుకొని, వాటిని ఒక క్రమములో అమర్చుకొనవలెను. ఆలోచన చేసి ఉత్తమమగు స్థానమును, సముద్రతీరమును గాని, నదీతీరమును గాని, పర్వతమును గాని, శివాలయమును గాని, అరణ్యమును గానీ, గోశాలను గానీ ఎన్నుకోని, అచటకు వెళ్లి, నిలబడి ఆచమనమును చేసి, తరువాత ముందుగా మానసికజపమును చేసుకొనవలెను. ఓంకారసహితముగ వేదమంత్రములను పఠించి, 'నమో బ్రహ్మణే (పరబ్రహ్మకొరకు నమస్కారము}' అనే మంత్రమును మూడు సార్లు జపించి, తరువాత 'అగ్నిమీడే పురోహితమ్ ( అందరికంటే ముందుగా హితమును చేయు అగ్నిని, అనగా పరమేశ్వరుని స్తుతించుచున్నాను)' అను మంత్రమును పఠించవలెను. తరువాత అథ మహావ్రతమ్, 'అగ్నిర్వై దేవానామ్'; ఏతస్య సమామ్నాయమ్, "ఇషే త్వోర్జే త్వా (అన్నము కొరకు శక్తి కొరకు నిన్ను ప్రార్థించుచున్నాను) అను మంత్రములను పఠించవలెను. తరువాత 'అగ్న ఆయాహి వీతయే, శన్నో దేవీరభిష్టయే' అను మంత్రములను, "మయరసతజభనలగ అను అక్షరములను పఠించవలెను. పంచ సంవత్సరమయమ్ అని చెప్పి, తరువాత, "సమామ్నాయస్సమామ్నాతః (వేదము అధ్యయనము చేయబడినది)' అని చెప్పి, తరువాత అథ శిక్షాం ప్రవక్ష్యామి అని చెప్పవలెను. తరువాత వెంటనే ఓ అథాతో ధర్మజిజ్ఞాసా (వేదాధ్యయనము తరువాత ధర్మవిచారమును చేయవలెను)' అనియు, ఓ అథాతో బ్రహ్మజిజ్ఞాసా (సాధనచతుష్టయమును సంపాదించుకున్న తరువాత కర్మ మోక్ష హేతువు కాదు గనుక బ్రహ్మవిచారమును చేయవలెను)' అని చెప్పవలెను. తరువాత బ్రహ్మ, ఇంద్రుడు, సూర్యుడు, చంద్రుడు, ప్రజాపతి మొదలగు దేవతల నామములను, ఆత్మ, అంతరాత్మ జ్ఞానాత్మ, పరమాత్మలను చతుర్థీవిభక్త్యంతముగా ఓంకారపూర్వకముగా చెప్పి 'నమః' తో ముగించవలెను. తరువాత గుప్పెడు పిండిని తీసుకొని ఓంకారమునుచ్చరించి దానిని తిని, రెండు సార్లు ఆచమనమును చేసి, చేతులను కడుగుకొని, చెప్పబోయే మంత్రములను ఓంకారముతో మొదలిడి 'నమః' తో అంతమగు విధముగా చెప్పవలెను.

ఆత్మానమంతరాత్మానం జ్ఞానాత్మానం పరం పునః।
ఆత్మానం చ సముచ్చార్య ప్రజాపతిమతః పరమ్ ॥
స్వాహాంతాన్ ప్రజపేత్పశ్చాత్పయోదధిఘృతం పృథక్।
త్రివారం ప్రణవేనైవ ప్రాశ్యాచమ్య ద్విధా పునః ॥
సన్న్యాసమును స్వీకరించే పద్ధతి।
ప్రాగాస్య ఉపవిశ్యాథ దృఢచిత్తః స్థిరాసనః।
యథోక్తవిధినా సమ్యక్ ప్రాణాయామత్రయం చరేత్ ॥
ఇతి శ్రీశివమహాపురాణే కైలాససంహితాయాం సన్న్యాసవిధి వర్ణనం
నామ ద్వాదశోఽ ధ్యాయః ॥

ఆత్మ అంతరాత్మ జ్ఞానాత్మ, పరమాత్మ ప్రజాపతి అను పేర్లను చెప్పి, తరువాత స్వాహాకారముతో అంతమగు విధముగా జపమును చేసి, తరువాత పాలను, పెరుగును, నేతిని మూడు సార్లు ఓంకారముతో భక్షించి, రెండు సార్లు మరల ఆచమనమును చేసి, తరువాత తూర్పు ముఖముగ స్థిరమగు ఆసనమునందు కూర్చుండి, దృఢమగు మనస్సు గలవాడై, యథావిధిగా మూడు సార్లు చక్కగా ప్రాణాయామమును చేయవలెను.

శ్రీ శివమహాపురాణములోని కైలాససంహితయందు సన్న్యాసవిధిని వర్ణించే పన్నెండవ అధ్యాయము ముగిసినది.

# 13 – సన్న్యాసమును స్వీకరించే పద్ధతి

**సుబ్రహ్మణ్య ఉవాచ :-**

**అథ మధ్యాహ్నసమయే స్నాత్వా నియతమానసః।**
**గంధపుష్పాక్షతాదీని పూజాద్రవ్యాణ్యుపాహరేత్ ॥**
**నైరృత్యే పూజయేద్దేవం విఘ్నేశం దేవపూజితమ్।**
**గణానాం త్వేతి మంత్రేణావాహయేత్సువిధానతః ॥**
**రక్తవర్ణం మహాకాయం సర్వాభరణభూషితమ్।**
**పాశాంకుశాక్షాభీష్టం చ దధానం కరపంకజైః ॥**
**ఏవమావాహ్య సంధ్యాయాం శంభుపుత్రం గజాననమ్।**
**అభ్యర్చ్య పాయసాపూపనారికేలగుడాదిభిః ॥**
**నైవేద్యముత్తమం దద్యాత్తాంబూలాదిమథాపరమ్।**
**పరితోష్య నమస్కృత్య నిర్విఘ్నం ప్రార్థయేత్తతః ॥**
**ఔపాసనాగ్నౌ కర్తవ్యం స్వగృహ్యోక్తవిధానతః।**
**ఆజ్యభాగాంతమాగ్నేయం మఖతంత్రమతః పరమ్ ॥**
**భూస్స్వాహేతి త్యృచా పూర్ణాహుతిం హుత్వా సమాప్య చ।**
**గాయత్రీం ప్రజపేద్యావదపరాహ్ణమతంద్రితః ॥**
**అథ సాయంతనీం సంధ్యాముపాస్య స్నానపూర్వకమ్।**
**సాయమౌపాసనం హుత్వా మౌనీ విజ్ఞాపమేదురుమ్ ॥**
**శ్రపయిత్వా చరుం తస్మిన్ సమిదన్నాజ్య భేదతః।**
**జుహుయాదౌ ద్రసూక్తేన సద్యోజాతాదిపంచభిః ॥**
**బ్రహ్మభిశ్చ మహాదేవం సాంబం వహ్నౌ విభావయేత్।**
**గౌరీమిమాయ మంత్రేణ హుత్వా గౌరీమనుస్మరన్ ॥**

సుబ్రహ్మణ్యస్వామి ఇట్లు పలికెను –

తరువాత మధ్యాహ్నసమయమునందు స్నానమును చేసి, ఏకాగ్రమగు మనస్సు గలవాడై, గంధము పుష్పములు అక్షతలు మొదలగు పూజాసామగ్రిని తెచ్చుకొనవలెను. సంధ్యాకాలములో నైరృతి దిక్కునందు ప్రకాశస్వరూపుడు, దేవతలచే పూజింపబడువాడు, ఎర్రని వర్ణము గలవాడు, పెద్ద శరీరము గలవాడు, సకలాభరణములచే అలంకరింపబడినవాడు, పాశము అంకుశము జపమాల మరియు వరదముద్రలను పద్మములవంటి చేతులయందు దాల్చినవాడు, శివపుత్రుడు, ఏనుగు ముఖము కలవాడు అగు విఘ్నేశ్వరుని "గణానాం త్వా (గణములకు ప్రభువు అగు నిన్ను ----}' అను మంత్రముతో యథావిధిగా ఆవాహన చేసి, చక్కగా పూజించి, పాయసము అప్పములు కొబ్బరి మరియు బెల్లము మొదలగు ఉత్తమ ద్రవ్యములను నైవేద్యమిడి, తాంబూలము మొదలగు ఇతరములగు ఉపచారములను సమర్పించి, సంతోషపెట్టి, నమస్కరించి విఘ్నములు లేకుండగా చేయుమని ప్రార్థించవలెను. తరువాత, తన

'గృహ్యాసూత్రములో చెప్పబడిన విధముగా ఔపాసనాగ్నియందు ఆజ్య భాగాంతము ( ప్రతిదినము ప్రాతసాయంకాలములయందు ఆహితాగ్ని ఇచ్చే రెండు ఆహుతుల వరకు) ఆగ్నేయయాగతంత్రమును పూర్తి చేసి, ఆ తరువాత, 'భూస్వాహా' అను మంత్రముతో పూర్ణాహుతిని హోమము చేసి, హోమాదికమును పూర్తి చేసి, మరునాడు మధ్యాహ్నము వరకు సోమరితనము లేనివాడై గాయత్రీజపమును చేయవలెను. తరువాత, సాయంకాలము స్నానమును చేసి, సంధ్యావందనమును పూర్తి చేసుకొని, సాయంకాలమునకు సంబంధించిన ఔపాసనకర్మను మౌనముగా పూర్తిచేసి, గురువునకు విన్నవించవలెను. అగ్నియందు హోమము కొరకై అన్నము (చరువు) ను వండి, సమిధలు అన్నము మరియు నేయి అను హోమద్రవ్యములతో రుద్రసూక్తముతో మరియు సద్యోజాతాది అయిదు బ్రహ్మమంత్రములతో హోమము చేయవలెను. అగ్నియందు పార్వతీసమేతుడగు మహాదేవుని భావన చేయవలెను. గౌరీ దేవిని స్మరిస్తూ, గౌరీమీమాయ అను మంత్రముతో హోమమును చేయవలెను.

తతోఽగ్నయే స్విష్టకృతే స్వాహేతి జుహుయాత్స కృత్।
హుత్వోపరిష్టాత్తంత్రం తు తతోఽ గ్నేరుత్తరే బుధః ॥
స్థిత్వాసనే జపేన్మౌనీ చైలాజినకుశోత్తరే।
ఆబ్రాహ్మం చ ముహూర్తం తు గాయత్రీం దృఢమానసః ॥
తతస్స్నాత్వా త్వశక్తశ్చేదృస్మనా వా విధానతః।
శ్రపయిత్వా చరుం తస్మిన్నగ్నావేవాభిఘారీతమ్ ॥
ఉదగుద్వాస్య బర్హిష్యాసాద్య జ్యేన చదుం తతః।
అభిఘార్య వ్యాహృతీశ్చ రౌద్రసూక్తం చ పంచ చ ॥
జపేత్ బ్రహ్మాణి సంధార్య చిత్తం శివపదాంబుజే।
ప్రజాపతిమథేంద్రం చ విశ్వేదేవాస్తతః పరమ్ ॥
బ్రహ్మాణం సచతుర్థ్యంతం స్వాహాంతాన్ ప్రణవాదికాన్।
సంజప్య వాచయిత్వాఽథ పుణ్యాహం చ తతః పరమ్ ॥
పరస్తాత్తంత్రసమయే స్వాహేత్యగ్నిముఖావధి।
నిర్వర్త్య పశ్చాత్ప్రా ణాయ స్వాహేత్యారభ్య పంచభిః ॥
సాజ్యేన చరుణా పశ్చాదగ్నిం స్విష్టకృతం హువేత్।
పునశ్చ ప్రజపేత్సూక్తం రౌద్రం బ్రహ్మాణి పంచ చ ॥
మహేశాది చతుర్వ్యూహమంత్రాంశ్చ ప్రజపేత్పునః।
హుత్వోపరిష్టాత్తంత్రం తు స్వశాఖోక్తేన వర్త్మనా ॥
తత్తద్దేవాన్ సముద్దిశ్య సాంగం కుర్యాద్విచక్షణః।
ఏవమగ్నిముఖాద్యం యత్కర్మతంత్రం ప్రవర్తితమ్ ॥

తరువాత 'అగ్నయే స్విష్టకృతే స్వాహా (హితమును కలిగించు అగ్నికి సమర్పితమగు గాక)' అను మంత్రముతో ఒకేసారి హోమమును చేయవలెను. విద్వాంసుడగు సాధకుడు ఆ హోమము తరువాత మిగిలిన తంత్రమును అగ్నికి ఉత్తరములో చేయవలెను. ఆతడు దృఢమగు మనస్సు గలవాడై, వస్త్రము మృగచర్మము మరియు దర్భలు అను వాటితో చేసిన ఆసనమునందు మౌనముగా కూర్చుండి, తెల్లవారు జాము సమయము వరకు గాయత్రిని జపించవలెను. తరువాత యథావిధిగా స్నానమును చేసి, శక్తి లేనిచో, విభూతి స్నానమును. మాత్రమే చేసి, హోమము కొరకై అన్నము (చరువు) ను అదే అగ్నియందు వండి, దానిపై నేతిని చిలికించి, ఉత్తరదిక్కునందు దర్భలపై నుంచి, అన్నముపై నేతిని మరల అభిఘరమును చేయవలెను. మనస్సును శివుని పాదపద్మములపై నిలిపి, భూః మొదలైన వ్యాహృతులను, రుద్రసూక్తమును, పంచబ్రహ్మ మంత్రములను జపించవలెను. ప్రజాపతి, ఇంద్రుడు, విశ్వే దేవతలు, బ్రహ్మ అను దేవతల నామములను ఓంకారముతో మొదలిడి చతుర్థీవిభక్తితో అంతము చేసి, దానికి స్వాహాకారమును జతచేసి, జపించవలెను. తరువాత పుణ్యాహవాచనమును చేయించవలెను. తరువాత 'అగ్నయే స్వాహా' అను ఆహుతితో మొదలయ్యే అయిదు మంత్రములతో నేతితో కలిసియున్న అన్నమును హోమము చేసి, తరువాత 'అగ్నయే స్విష్టకృతే స్వాహా' అను మంత్రముతో హోమమును చేయవలెను. తరువాత మరల రుద్రసూక్తమును, పంచబ్రహ్మ మంత్రములను జపించవలెను. తరువాత మహేశాది నాలుగు వ్యూహమంత్రములను జపించి, తరువాత మరల స్వశాఖాగృహ్యసూత్రములో చెప్పబడిన విధముగా మిగిలిన తంత్రమును పూర్తి చేయవలెను. విద్వాంసుడగు సాధకులకు ఈ విధముగా ఆయా దేవతలను ఉద్దేశించి సాంగముగా అగ్నిముఖము మొదలైన కర్మవిధిని నిర్వర్తించవలెను.

**తతః పరం ప్రజుహుయాద్విరజాహోమమాత్మనః।**
**షడ్వింశత్తత్త్వరూపేఽస్మిన్ దేహే లీనస్య శుద్ధయే ॥**
**తత్త్వాన్యేతాని మద్దేహే శుధ్యంతామిత్యనుస్మరన్।**
**తత్రాత్మతత్త్వశుద్ధ్యర్థం మంత్రై రారుణకేతుకైః ॥**
**పఠ్యమానైః పృథివ్యాదిపురుషాంతం క్రమాన్మునే।**
**సాజ్యేన తరుణా మౌనీ శివపాదాంబుజం స్మరన్ ॥**
**పృథివ్యాది చ శబ్దాది వాగాద్యం పంచకం పునః।**
**శ్రోత్రాద్యం చ శిరఃపార్శ్వపృష్ఠోదరచతుష్టయమ్ ॥**
**జంఘాం చ యోజయేత్పశ్చాత్త్వగాద్యం ధాతుసప్తకమ్।**
**ప్రాణాద్యం పంచకం పశ్చాదన్నాద్యం కోశపంచకమ్ ॥**
**మనశ్చిత్తం చ బుద్ధిశ్చాహంకృతిః ఖ్యాతిరేవ చ।**
**సంకల్పం తు గణాః పశ్చాత్త్వ కృతి: పురుషస్తతః ॥**
**పురుషస్య తు భోక్తృత్వం ప్రతిపన్నస్య భోజనే।**
**అంతరంగతయా తత్త్వపంచకం పరికీర్తితమ్ ॥**

నియతిః కాలరాగశ్చ విద్యా చ తదనంతరమ్।
కలా చ పంచకమిదం మాయోత్పన్నం మునీశ్వర ॥
మాయాం తు ప్రకృతిం విద్యాదితి మాయాశ్రుతీరితా।
తజ్జ్వాన్యేతాని తత్త్వాని శ్రుత్యుక్తాని న సంశయః ॥
కాలస్వభావో నియతిరితి చ శ్రుతీరబ్రవీత్।
ఏతత్పంచకమేవాస్య పంచకంచుకముచ్యతే ॥

ఆ తరువాత ఇరువది యారు తత్త్వముల రూపములో ఉన్న ఈ దేహమునందు తాదాత్మ్యమును చెందియున్న ఆత్మయొక్క శుద్ధి కొరకై విరజాహోమమును చేయవలెను. ఓ మునీ। నా దేహమునందలి ఈ తత్త్వములు పరిశుద్ధమగును గాక। అని స్మరిస్తూ, మౌనముగా శివుని పాదపద్మములను స్మరిస్తూ, పృథివితో మొదలిడి పురుషుడు వరకు గల ఆత్మతత్త్వముల శుద్ధి కొరకై, ఆరుణకేతుకమంత్రములను వరుసగా పఠిస్తూ, నేతితో కూడిన చరువును హోమము చేయవలెను. పృథివి మొదలగు అయిదు భూతములు, శబ్దము మొదలగు అయిదు విషయములు, వాక్కు మొదలగు అయిదు కర్మేంద్రియములు, చెవి మొదలగు అయిదు జ్ఞానేంద్రియములు, తల ప్రక్క భాగము వీపు పొట్ట ఆనే నాలుగు భాగములు దేహమునందు గలవు. వీటికి తరువాత పిక్కలను, చర్మము మొదలగు ఏడు ధాతువులను, ప్రాణము మొదలగు అయిదు వాయువృత్తులను, అన్నమయ మొదలగు అయిదు కోశములను జతచేయవలెను. మనస్సు (సంకల్ప వికల్పాత్మకము), చిత్తము (స్మరణాత్మకము), బుద్ధి (నిర్ణయాత్మకము), అహంకారము, ఖ్యాతి ( జ్ఞానము), సంకల్పము, మూడు గుణములు, వీటి తరువాత ప్రకృతి మరియు పురుషుడు అనునవి తత్త్వములు. భోక్తృత్వమును పొందియున్న పురుషునకు భోగములో అయిదు తత్త్వములు అంతరంగ సాధనములగుననీ చెప్పబడినది. ఓ మహర్షీ। నియతి ( కర్మఫలము అవశ్యము లభించుట), కాలము, రాగము, విద్య, కళ అనే ఈ ఐదు మాయనుండి పుట్టినవి. జగత్తుయొక్క ఉపాదానకారణము మాయయేననియు, వేదములలో చెప్పబడిన ఈ తత్త్వములు మాయనుండి పుట్టినవనియు మాయను బోధించే వేదవాక్యములు చెప్పుచున్నవి. దీనిలో సందేహము లేదు. నియతి కాలముయొక్క స్వభావమని వేదము చెప్పుచున్నది. ఈ అయిదింటికి పంచకంచుకమని కూడ పేరు గలదు.

అజానన్పంచ తత్త్వాని విద్యానపీ చ మూఢధీః।
నియత్య ధస్తాత్ప్ర కృతేరుపరిష్టాత్పుమానయమ్ ॥
కాకాక్షిన్యాయమాశ్రిత్య వర్తతే పార్శ్వతోఽన్వహమ్।
విద్యాతత్త్వమిదం ప్రోక్తం శుద్ధవిద్యామహేశ్వరౌ ॥
సదాశివశ్చ శక్తీశ్చ శివశ్చేదం తు పంచకమ్।
శివతత్త్వమిదం బ్రహ్మన్ ప్రజ్ఞాన బ్రహ్మవాగ్యతః ॥
పృథివ్యాది శివాంతం యత్తత్త్వజాతం మునీశ్వర।
స్వకారణలయద్వారా శుద్ధిరస్య విధీయతామ్ ॥

ఏకాదశానాం మంత్రాణాం పరస్మైపదపూర్వకమ్।
శివజ్యోతిశ్చతుర్థ్యంతమిదం పదమథోచ్చరేత్ ॥
న మమేతి వదేత్పశ్చాదుద్దేశత్యాగ ఈరితః।
అతః పరం వివిట్త్యేతి కషోత్కాయేతి మంత్రయోః ॥
వ్యాపకాయ పదస్యాంతే పరమాత్మన ఇత్యపి।
శివజ్యోతిశ్చతుర్థ్యంతం విశ్వభూతపదం పునః ॥
ఘసనోత్సుకశబ్దశ్చ చతుర్థ్యంతమథో వదేత్।
పరస్మైపదముచ్చార్య దేవాయ పదముచ్చరేత్ ॥
ఉత్తిష్ఠస్వేతి మంత్రస్య విశ్వరూపాయ శబ్దతః।
పురుషాయ పదం బ్రూయాదోం స్వాహేత్యస్య సంవదేత్ ॥
లోకత్రయపదస్యాంతే వ్యాపినే పరమాత్మనే।
శివాయేదం న మమ పదం బ్రూయాదతః పరమ్ ॥

ఈ అయిదు తత్త్వములను తెలియని వాడు పండితుడైనా మూఢబుద్ధియే. పురుషుడు ప్రకృతికి అతీతుడై యుండగా, నియతి ప్రకృతికి లోబడి యుండును. అట్టి వ్యక్తి సంసారములో పడి కాకి కన్ను వలే ఆటు చైతన్యముతో మరియు ఇటు జడప్రకృతితో ముడిపడినవాడై ప్రతిదినము సంసారముననుభవించుచున్నాడు. పురుషుడు కాకి కన్నువలె ప్రకృతిని, నియతిని రెండువైపులా కలిగియున్నాడు. ఇంతవరకు విద్యాతత్త్వమును చెప్పితిని. ఓ బ్రాహ్మణా। శుద్ధజ్ఞానము, మహేశ్వరుడు, సదాశివుడు, శక్తి మరియు శివుడు అనే అయిదు కలిసి శివతత్త్వమని చెప్పబడుచున్నవి. 'ప్రజ్ఞానం బ్రహ్మ' అనే ఉపనిషద్వాక్యము దీనినే బోధించుచున్నది. ఓ మహర్షీ। పృథివితో మొదలిడి శివుని వరకు గల తత్త్వముల సమూహమును తమ తమ కారణములయందు లయము చేయుట ద్వారా ఈ తత్త్వసముదాయమునకు శుద్ధిని కలిగించవలెను. పదకొండు విరజా మంత్రములను 'పరస్మై (పరబ్రహ్మస్వరూపుని కొరకు)' అని పదముతో కలిపి చెప్పి, శివజ్యోతిషే (జ్యోతిస్స్వరూపుడగు శివుని కొరకు)' అని జోడించి, తరువాత 'ఇదమ్ ( ఇది}' అని ఉచ్చరించి, తరువాత 'న మమ' అని పలికి త్యాగమును చేయవలెను. తరువాత 'వివిట్యై స్వాహా, కషోత్కాయ స్వాహా' అనే రెండు మంత్రములతో హోమము చేయవలెను. 'వ్యాపకాయ (వ్యాపించి యున్న వాని కొరకు)' అను పదమునకు అంతములో పరమాత్మనే శివజ్యోతిషే' అనియు, 'విశ్వభూత (జగద్రూపముగా ప్రకటమగుచున్నవాడు)' అనియు, 'ఘసనోత్సుకాయ (జగత్తును లయము చేయుటయందు ఉత్సాహము గలవానీ కొరకు)' అనియు, "పరస్మై దేవాయ (దేవోత్తముని కొరకు) ఇదం న మమ' అనియు పలుకవలెను. 'ఉత్తిష్ఠస్వ' అనే మంత్రమునకు " ఓం విశ్వరూపాయ పురుషాయ స్వాహా (జగత్స్వరూపుడగు చైతన్యపరబ్రహ్మ కొరకు సమర్పించుచున్నాను)' అని జోడించవలెను. 'లోకత్రయ' అను పదమునకు తరువాత 'వ్యాపినే పరమాత్మనే శివాయేదం న మమ (ఇది సర్వవ్యాపకపరమాత్మయగు శివునికొరకు సమర్పించబడినది; ఇది నాది కాదు)' అని పలుకవలెను.

స్వశాఖోక్తప్రకారేణ పురస్తాత్తంత్ర కర్మ చ।
నిర్వర్త్య సర్పిషా మిశ్రం చరుం ప్రాశ్య పురోధసే ॥
ప్రదద్యాద్దక్షిణాం తస్మై హేమాదీపరిబృంహితమ్।
బ్రహ్మాణముద్వాస్య తతః ప్రాతరౌపాసనం హువేత్ ॥
సం మా సించంతు మరుత ఇతి మంత్రం జపేన్నరః।
యా తే అగ్న ఇత్యనేన మంత్రేణా గ్నౌ ప్రతాప్య చ ॥
హస్తమగ్నౌ సమారోప్య స్వాత్మన్యద్వైతధామని।
ప్రాభాతికీం తతస్సంధ్యాముపాస్యాదిత్యమప్యథ ॥
ఉపస్థాయ ప్రవిశ్యాప్సు నాభిదఘ్నం ప్రవేశయన్।
తన్మంత్రాన్ ప్రజపేత్ప్రీ త్యా నిశ్చలాత్మా సముత్సుకః ॥
ఆహితాగ్నిస్తు యః కుర్యాత్ప్రా జాపత్యేష్టిమాహితే।
శ్రౌతే వైశ్వానరే సమ్యక్ సర్వవేదసదక్షిణామ్ ॥
అథాగ్నిమాత్మన్యారోప్య బ్రాహ్మణః ప్రవ్రజేద్గృహాత్।
సావిత్రీ ప్రథమం పాదం సావిత్రీమిత్యుదీర్య చ ॥
ప్రవేశయామి శబ్దాంతే భూరోమితి చ సంవదేత్।
ద్వితీయం పాదముచ్చార్య సావిత్రీమితి పూర్వవత్ ॥
ప్రవేశయామి శబ్దాంతే భువరోమితి సంవదేత్।
తృతీయం పాదముచ్చార్య సావిత్రీమిత్యతః పరమ్ ॥
ప్రవేశయామి శబ్దాంతే సువరోమిత్యుదీరయేత్।
త్రిపాదముచ్చరేత్పూర్వం సావిత్రీమిత్యతః పరమ్ ॥
ప్రవేశయామి శబ్దాంతే భూర్భువస్సువరోమితి।
ఉదీరయేత్పరం ప్రీత్యా నిశ్చలాత్మా మునీశ్వర ॥

ముందుగా తన గృహ్యసూత్రములో చెప్పబడిన విధముగా అగ్నిహోత్రాది కర్మమను ముగించుకొని, నేతితో కలిపిన అన్నమును తిని, పురోహితునకు బంగారము మొదలగువాటితో కూడియున్న అధికమగు దక్షిణనీయవలెను. తరువాత, బ్రహ్మకు ఉద్వాసన చెప్పి, ప్రాతరౌపాసనమును చేయవలెను (, ). ఆ సాధకుడు 'సం మా సించంతు మరుతః' అను మంత్రమును చెప్పి, 'యా తే అగ్నే' అను మంత్రముతో అగ్నిపై చేతులను ఉంచి, అద్వైతపరబ్రహ్మకు అభిన్నమైన ఆత్మయందు అగ్నిని ఆరోపించుకొనవలెను. తరువాత ప్రాతస్సంధ్యావందనమును చేసి, సూర్యోపస్థానమును చెప్పి, నీటిలో బొడ్డు లోతు వరకు ప్రవేశించి, ఉత్సాహము గలవాడై నిశ్చలమగు మనస్సుతో అగ్నిమంత్రములను జపించవలెను. ఆహితాగ్నియగు సాధకుడు వైశ్వానరస్వరూపమగు శ్రేతాగ్నియందు ప్రాజాపత్యేష్టిని చేసి, తన సర్వస్వమును దక్షిణగా నీయవలెను. తరువాత ఆ బ్రాహ్మణుడు అగ్నిని తనయందు ఆరోపించుకొని, ఇంటిని విడిచిపెట్టి సన్న్యసించవలెను. సావిత్రీ (గాయత్రీ మంత్రముయొక్క మొదటి పాదమును చెప్పి, "సావిత్రం ప్రవేశయామి భూరోమ్ (సావిత్రిని భూః అను వ్యాహృతియందు ప్రవేశపెట్టుచున్నాను;

పరమేశ్వరునకు నమస్కారము)' అని పలుకవలెను. రెండవ పాదమును చెప్పి, పూర్వమునందు వలెనే 'సావిత్రీం ప్రవేశయామి భువరోమ్ (సావిత్రిని భువః యందు ప్రవేశపెట్టుచున్నాను' అని పలికి, మూడవ పాదమును చెప్పి, "సావిత్రీం ప్రవేశయామి సువరోమ్' అని పలుకవలెను. ఓ మహర్షీ! తరువాత సాధకుడు నిశ్చలమగు మనస్సు గలవాడై ప్రీతితో మూడు పాదములను కలిపి చెప్పి, 'సావిత్రీం ప్రవేశయామి భూర్భువస్సువరోమ్' అని చెప్పవలెను.

**ఇయం భగవతీ సాక్షాచ్ఛంకరార్ధశరీరిణీ।**
**పంచవక్త్రా దశభుజా త్రిపంచనయనోజ్జ్వలా ॥**
**నవరత్నకిరీటో ద్యచ్చంద్రలేఖావతంసినీ।**
**శుద్ధస్ఫటికసంకాశా దశాయుధధరా శుభా ॥**
**హారకేయూరకటకకింకిణీనూపురాదిభిః।**
**భూషితావయవా దివ్యవసనా రత్నభూషణా ॥**
**విష్ణునా విధినా దేవఋషిగంధర్వనాయకైః।**
**మానవైశ్చ సదా సేవ్యా సర్వాత్మవ్యాపినీ శివా ॥**
**సదాశివస్య దేవస్య ధర్మపత్నీ మనోహరా।**
**జగదంబా త్రిజననీ త్రిగుణా నిర్గుణాప్యజా ॥**
**ఇత్యేవం సంవిచార్యాథ గాయత్రీం ప్రజపేత్సుధీః।**
**ఆదిదేవీం చ త్రిపదాం బ్రాహ్మణత్వాదిదామజామ్ ॥**
**యోఽప్యన్యథా జపేత్పాపో గాయత్రీం శివరూపిణీమ్।**
**స పచ్యతే మహాఘోరే నరకే కల్పసంఖ్యయా ॥**
**సా వ్యాహృతిభ్యస్సంజాతా తాస్వేవ విలయం గతా।**
**తాశ్చ ప్రణవసంభూతాః ప్రణవే విలయం గతాః ॥**
**ప్రణవస్సర్వవేదాదిః ప్రణవశ్శివవాచకః।**
**మంత్రాధిరాజరాజశ్చ మహాబీజం మనుః పరః ॥**
**శివో వా ప్రణవో హ్యేష ప్రణవో వా శివస్స్మృతః।**
**వాచ్యవాచకయోర్భేదో నాత్యంతం విద్యతే యతః ॥**
**ఏనమేవ మహామంత్రం జీవానాం చ తనుత్య జామ్।**
**కాశ్యాం సంశ్రావ్య మరణే దత్తే ముక్తిం పరాం శివః ॥**

సాక్షాత్తుగా శంకరుని అర్ధాంగి, అయిదు ముఖములు పది భుజములు పదిహేను కన్నులు గలది, నూతనమైన రత్నములతో పొదగబడిన కిరీటముతో మరియు ప్రకాశించే చంద్రరేఖతో అలంకరింపబడిన శిరస్సు గలది, స్వచ్ఛమైన స్ఫటికమువలె ప్రకాశించునది, పది ఆయుధములను ధరించియున్నది, మంగళకరమైనది, హారము అంగదములు హస్తాభరణములు చిరుగంటలు గల నూపురములు మొదలగు వాటిచే అలంకరింపబడిన అవయవములు గలది, దివ్యమగు వస్త్రములను దాల్చినది, రత్నాభరణములు గలది, అందరిలో ఆత్మరూపముగా వ్యాపించియున్నది, మంగళస్వరూపురాలు, పరమేశ్వరుడగు

సదాశివుని ధర్మపత్ని, సుందరి, జగన్మాత, త్రిమూర్తులకు తల్లి, త్రిగుణాత్మిక ప్రకృతి, గుణరహిత, పుట్టుక లేనిది అగు ఈ భగవతిని విష్ణువు, బ్రహ్మ, దేవతలు, ఋషులు, గంధర్వులు, వీరి నాయకులు మరియు మానవులు సర్వకాలములలో సేవించుచున్నారు (– ). విద్వాంసుడగు సాధకుడు ఈ విధముగా భావన చేసి, ఆదిదేవి, బ్రాహ్మణత్వము మొదలగు వాటిని ఇచ్చునది, పుట్టుక లేనిది అగు గాయత్రీదేవియొక్క మూడు పాదముల మంత్రమును జపించవలెను. ఏ పాపాత్ముడైతే శివస్వరూపురాలగు గాయత్రిని మరియొక విధమును జపించునో, వాడు ఒక కల్పముయొక్క కాలము మహాభయంకరమగు నరకములో వేయించబడును. ఆ గాయత్రి వ్యాహృతుల (భూర్భువస్సువః) నుండి పుట్టి, వాటియందు విలీనమగును. వ్యాహృతులు ఓంకారమునుండి పుట్టి ఓంకారములో విలీనమగును. వేదములన్నింటికీ ఆదిలో ఉన్నది ఓంకారమే. మంత్రములలో సర్వశ్రేష్టమైనది, గొప్ప బీజాక్షరము అగు ఓంకారము శివుని బోధించును. వాచ్యుడగు శివునకు వాచకమగు ఓంకారమునకు భేదము లేశమైననూ లేదు. కావుననే, శివుడే ఓంకారమనియు, ఓంకారమే శివుడనియు చెప్పబడినది. కాశీలో మరణించే జీవులకు మరణసమయములో శివుడు చెవిలో ఈ గొప్ప మంత్రమును మాత్రమే బోధించి ముక్తిని ఇచ్చును.

**తస్మాదేకాక్షరం దేవం శివం పరమకారణమ్।**
**ఉపాసతే యతిశ్రేష్ఠా హృదయాంభోజమధ్యగమ్ ॥**
**ముముక్షవో ఉపరే ధీరా విరక్తా లౌకికా నరాః।**
**విషయాన్మనసా జ్ఞాత్వోపాసతే పరమం శివమ్ ॥**
**ఏవం విలాప్య గాయత్రీం ప్రణవే శివవాచకే।**
**అహం వృక్షస్య రేరివేత్యనువాకం జపేత్పునః ॥**
**యశ్చందసామృషభ ఇత్యనువాకముపక్రమాత్।**
**గోపాయాంతం జపన్ పశ్చాదుత్థితోఽహమితీరయేత్ ॥**
**వదేజ్జపేత్రి ధా మందమధ్యో చ్చా యక్రమాన్మునే।**
**ప్రణవం పూర్వముద్ధృత్య సృష్టిస్థితిలయక్రమాత్ ॥**
**తేషామథ క్రమాద్ధ్యాయాద్భూస్సన్న్యస్తం భువస్తథా।**
**సన్న్యస్తం సువరిత్యుక్త్వా సన్న్యస్తం పదముచ్చరన్ ॥**
**సర్వమంత్రోద్యః ప్రదేశే మయేతి చ పదం వదేత్।**
**ప్రణవం పూర్వముద్ధృత్య సమష్టివ్యాహృతీర్వదేత్ ॥**
**సమస్తమిత్యతో బ్రూయాన్మయేతి చ సమబ్రవీత్।**
**సదాశివం హృది ధ్యాత్వా మందాదీతి తతో మునే ॥**
**ప్రై షమంత్రాంస్తు జప్త్వైవం సావధానేన చేతసా।**
**అభయం సర్వభూతేభ్యో మత్తస్స్వాహేతి సంజపన్ ॥**
**ప్రాచ్యాం దిశ్యప ఉద్ధృత్య ప్రక్షి పేదంజలిం తతః।**
**శిఖాం యజ్ఞోపవీతం చ యత్రోత్పాట్య చ పాణినా ॥**

**గృహీత్వా ప్రణవం భూశ్చ సముద్రం గచ్ఛ సంవదేత్।**

**వహ్నిజాయాం సముచ్చార్య సోదకాంజలినా తతః ॥**

**అప్సు హూయాదథ ప్రేషైరభిమంత్ర్య త్రిధా త్వపః।**

**ప్రాశ్య తీరే సమాగత్య భూమౌ వస్త్రా దికం త్యజేత్ ॥**

కావుననే, ఓంకారముచే బోధింపబడువాడు, సర్వజగత్కారణుడు, ప్రకాశస్వరూపుఁడు, హృదయమనే పద్మము లోపలనుండువాడు అగు శివుని గొప్ప యతులు ఉపాసన చేయుచున్నారు. ఇంతే గాక, మోక్షమును కోరువారు, జ్ఞానులు, వైరాగ్యము గల లౌకికజనులు కూడ ఇంద్రియసుఖముల సంగతిని తెలుసుకొని పరమశివుని ఉపాసన చేయుచున్నారు. ఈ విధముగా శివుని బోధించే ఓంకారమునందు గాయత్రిని విలీనము చేసి, "అహం వృక్షస్య రేరివా (సంసారము అనే వృక్షమనకు శక్తిని ఇచ్చువాడను నేనే)' అనే అనువాకమును, తరువాత 'యశ్ఛందసామృషభో ---- శ్రుతం మే గోపాయ ( ఓంకారము వేదములలో ప్రముఖమైనది, --- నేను విన్నదానిని రక్షించుము)' అనే అను వాక్యమును జపించి, తరువాత 'ఏషణేభ్యః వ్యుత్తితోకహమ్ (నేను కామనలను విడిచి పెట్టినాను)' అని చెప్పవలెను. ఈ వాక్యమును మంద, మధ్యమ స్వరములతో మరియు బిగ్గరగా చెప్పవలెను. ఓ మునీ। సృష్టి స్థితి లయముల క్రమములో ప్రణవ మంత్రమునుద్ధరించ వలెను. ఓ మునీ। తరువాత క్రమముగా ఆ సాధకుడు "బూస్సన్న్యస్తం మయా (భూః, నేను సన్న్యసించుచున్నాను), భువస్సన్న్యస్తం మయా, సువస్సన్న్యస్తం మయా' అని చెప్పి, "ఓం భూర్భువస్సువః సన్న్యస్తం మయా (నేను భూః భువః సువః అనే మూడు లోకములను సన్న్యసించితిని)' అని చెప్పవలెను. సదాశివుని మనస్సులో ధ్యానిస్తూ ఈ వాక్యములను మెల్లగా, మధ్యస్వరములో మరియు బిగ్గరగా చెప్పవలెను. ఈ విధముగా ఏకాగ్రమగు మనస్సుతో పై మంత్రములను చెప్పి, 'అభయం సర్వభూతే భ్యో మత్తస్వాహా (నా వలన సర్వప్రాణులకు అభయము లభించు గాకఅని జపించవలెను. దోసిలితో నీళ్లను తీసుకొని తూర్పు వైపునకు పైకి విడిచిపెట్టవలెను. తరువాత చేతితో పిలకను, యజ్ఞోపవీతమును తొలగించి, చేతితో పట్టుకొని, 'ఓం భూసముద్రం గచ్ఛ స్వాహా (సముద్రమును పొందుముఅని జపించి చేతిలో నీళ్లను తీసుకొని పై మంత్రములనుచ్చరిస్తూ వాటిని నీళ్లలో సమర్పించవలెను. ఆ తరువాత నీటిని త్రాగి ఒడ్డు మీదకు వచ్చి, నేలపై వస్త్రము మొదలగు వాటిని విడిచిట్టవలెను.

**ఉదఙ్ముఖః ప్రాఙ్ముఖో వా గచ్ఛేత్సప్తపదాధికమ్।**

**కించిద్దూరమథాచార్యస్తిష్ఠ తిష్ఠేతి సంవదేత్ ॥**

**లోకస్య వ్యవహారార్థం కౌపీనం దండమేవ చ।**

**భగవన్ స్వీకురుష్వేతి దద్యాత్స్వేనైవ పాణినా ॥**

**దత్వా సుదోరం కౌపీనం కాషాయవసనం తతః।**

**ఆచ్ఛాద్యాచమ్య చ ద్వేధా తం శిష్యమితి సంవదేత్ ॥**

**ఇంద్రస్య వజ్రోఽసి తత ఇతి మంత్రముదాహరేత్।**

**సంప్రార్థ్య దండం గృహ్ణీయాత్సఖాయ ఇతి సంజపన్ ॥**

అథ గత్వా గురోః పార్శ్వం శివపాదాంబుజం స్మరన్।
ప్రణమేద్దండవద్భూమౌ త్రివారం సంయతాత్మవాన్ ॥
పునరుత్థాయ చ శనైః ప్రేమ్ణా పశ్యన్ గురుం నిజమ్।
కృతాంజలిపుటస్తిష్ఠేద్గురుపాదసమీపతః ॥
కర్మారంభాత్పూర్వమేవ గృహీత్వా గోమయం శుభమ్।
స్థూలామలకమాత్రేణ కృత్వా పిండాన్ విశోషయేత్ ॥
సౌరైస్తు కిరణైరేవ హోమారంభాగ్నిమధ్య గాన్।
నిక్షిప్య హోమసంపూర్తౌ భస్మ సంగృహ్య గోపయేత్ ॥
తతో గురుస్సమాదాయ విరజానలజం సితమ్।
భస్మ తేనైవ తం శిష్యమగ్నిరిత్యాదిభిః క్రమాత్ ॥
మంత్రై రంగాని సంస్పృశ్య మూర్ధాదిచరణాంతతః।
ఈశానాద్యైః పంచమంత్రై శ్శిర ఆరభ్య సర్వతః ॥
సముద్ధృత్య విధానేన త్రిపుండ్రం ధారయేత్తతః।
త్రియాయుషైస్త్ర్యంబకైశ్చ మూర్ధ్న ఆరభ్య చ క్రమాత్ ॥

ఉత్తరము వైపునకు గాని, తూర్పువైపునకు గాని ఏడు అడుగులకంటె అధికముగా కొంచెము దూరము వెళ్లవలెను. అపుడు ఆచార్యుడు ★ ఆగుము, ఆగుము' అని పలుకవలెను. 'ఓ పూజ్యా ! లోకవ్యవహారము కొరకై దండమును, కౌపీనమును స్వీకరించుము' అని పలికి, ఆచార్యుడు తన చేతితో మంచి లంగోటాను ఇచ్చి, కాషాయవస్త్ర మును కప్పి, రెండు సార్లు ఆచమనమును చేసి, ఆ శిష్యుని ఉద్దేశించి ఓ ఇంద్రస్య వజ్రాసి (ఇంద్రుని వజ్రము అగుచున్నావు)' అను మంత్రమును పలుకవలెను. శిష్యుడు గురువును 'సఖాయః (యోగ్యమగు మిత్రుడు)' అను పదముతో ఆరంభమయ్యే మంత్రముతో ప్రార్థించి దండమును స్వీకరించవలెను. అపుడాతడు గురువు సమీపమునకు వెళ్లి, శివుని పాదపద్మములను స్మరిస్తూ, ఏకాగ్రమగు మనస్సు గలవాడై, మూడు సార్లు సాష్టాంగనమస్కారమును చేయవలెను. నెమ్మదిగా లేచి నిలబడి, తన గురువును ప్రేమతో చూస్తూ, చేతులను జోడించి, గురువుయొక్క పాదముల సమీపమునందు నిలబడవలెను. కర్మ ఆరంభమగుటకు పూర్వమునందే చక్కని గోమయమును తీసుకొని పెద్ద ఉసిరికాయ పరిమాణములో పిండములను చేసి ఎండబెట్టవలెను. వాటిని హోమమునకు ఆరంభములో అగ్ని మధ్యలో నుంచి, హోమము అయిన తరువాత ఆ భస్మను తీసి జాగ్రత్త పెట్టవలెను (,). అపుడు గురువు వీరజాహోమము చేసిన అగ్నిస్థానమునుండి తెల్లని భస్మను తీసి, అగ్నిరితి భస్మ ఇత్యాది మంత్రములను పఠిస్తూ, తలనుండి కాలి వరకు శిష్యుని అవయవములకు భస్మను పూయవలెను. ఈశానః, త్రియాయుషమ్, త్ర్యంబకం యజామహే (ముక్కంటి దేవుని ఆరాధించుచున్నాము) అనే మంత్రములను పఠించి, శిష్యుని శిరస్సునుండి ఆరంభించి అంతటా యథావిధిగా త్రిపుండ్రములను ధరింపజేయ వలెను.

తతస్సద్భక్తియుక్తేన చేతసా శిష్యసత్తమః।
హృత్పంకజే సమాసీనం ధ్యాయేచ్ఛివముమాసఖమ్ ॥
హస్తం నిధాయ శిరసి శిష్యస్య చ గురుర్వరేత్।
త్రివారం ప్రణవం దక్షకర్ణే ఋష్యాదిసంయుతమ్ ॥
తతః కృత్వా చ కరుణాం ప్రణవస్యార్థమాదిశేత్।
షడ్విధార్థపరిజ్ఞానసహితం గురుసత్తమః ॥
ద్విషట్చ కారం స గురుం ప్రణమేద్భువి దండవత్।
తదధీనో భవేన్నిత్యం నాన్యత్కర్మ సమాచరేత్ ॥
తదాజ్ఞయా తతశ్శిష్యో వేదాంతార్థానుసారతః।
శివజ్ఞానరతో భూయాత్సగుణగుణభేదతః ॥
తతస్తేనైవ శిష్యేణ శ్రవణాద్యంగపూర్వకమ్।
ప్రాభాతికాద్యనుష్టానం జపాంతం కారయేద్గురుః ॥
పూజాం చ మండలే తస్మిన్ కైలాసప్రస్తరాహ్వయే।
శివోదితేన మార్గేణ శిష్యస్తత్రై వ పూజయేత్ ॥
దేవం నిత్యమశక్తశ్చేత్పూజితుం గురుణా శుభమ్।
స్ఫాటికం పీఠికోపేతం గృహ్ణీయాల్లింగమైశ్వరమ్ ॥
వరం ప్రాణపరిత్యాగశ్ఛేదనం శిరసో ఽ పి మే।
న త్వనభ్యర్చ్య భుంజీయాం భగవంతం త్రిలోచనమ్ ॥
ఏవం త్రివారముచ్చార్య శపథం గురుసన్నిధౌ।
కుర్యాద్దృఢమనాశ్శిష్యశ్శివభక్తిం సముద్వహన్।
త్రత ఏవం మహాదేవం నిత్యముద్యుక్తమానసః।
పూజయేత్పరయా భక్త్యా పంచావరణమార్గతః ॥
ఇతి శ్రీ శివమహాపురాణే కైలాససంహితాయాం
సన్న్యాససంస్వీకారపద్ధతినిరూపణం నామ త్రయోదశోఽధ్యాయః ॥

శ్రేష్ఠుడగు ఆ శిష్యుడు తరువాత చక్కని భక్తితో నిండిన మనస్సుతో హృదయపద్మములో కూర్చుండియున్న పార్వతీ సమేతుడగు శివుని ధ్యానించవలెను. ఆ గురువు శిష్యుని శిరస్సుపై చేతిని ఉంచి, కుడి చెవిలో ఋషి మొదలగు వివరములతో సహా ఓంకారమును మూడు సార్లు చెప్పవలెను. తరువాత ఆ గురు శ్రేష్ఠుడు ఓంకారముయొక్క ఆరు రకముల అర్థమును దయతో బోధించవలెను. ఆ శిష్యుడు గురువునకు పన్నెండు సార్లు సాష్టాంగ ప్రణామమును చేసి. నిత్యము ఆయనకు అధీనములో నుండవలెనే గానీ, ఇతరకార్యములయందు నిమగ్నుడు కారాదు. తరువాత శిష్యుడు గురువుయొక్క ఆజ్ఞను గైకొనీ ఉపనిషత్తుల అర్థమునకనుగుణముగా సగుణనిర్గుణరూపములతో కూడియున్న శివుని జ్ఞానమునందు నిమగ్నుడు కావలెను. తరువాత గురువు ఆ శిష్యునిచే శ్రవణము మొదలగు అంగములతో మొదలై జపముతో అంతమయ్యే ప్రాతఃకాలీనానుష్టానమును చేయించవలేను. కైలాసప్రస్తరము అనే పేరు గల ఆ మండలములో శివుడు బోధించియున్న మార్గములో శిష్యుడు అచటనే పూజను చేయవలెను. గురువుచే పూజింపబడిన ఈశ్వరుని నిత్యము పూజించే శక్తి లేనిచో ఆ సాధకుడు పీఠముతో కూడియున్న స్పటికశివలింగమును గురువు వద్దనుండి స్వీకరించవలెను. ముక్కంటి భగవానుని పూజించకుండగా భుజించుటకంటే నాకు ప్రాణములను వీడుట మరియు శిరశ్ఛేదము మేలు. ఈ విధముగా ఆ శిష్యుడు మనస్సులో దృఢముగా శివభక్తిని నిలబెట్టుకొని గురువుయొక్క సన్నిధిలో మూడు సార్లు శపథమును చేయవలెను. తరువాత ఆతడు ఈ విధముగా నిత్యము ఉత్సాహముతో కూడిన మనస్సు గలవాడై పరమభక్తితో పరిణావరణపూజావిధానము ననుసరించి మహాదేవుని పూజించవలెను

శ్రీశివమహాపురాణములోని కైలాససంహితయందు సన్యాసస్వీకారపద్ధతిని నిరూపించే పదమూడవ అధ్యాయము ముగిసినది.

# 14 – పంచబ్రహ్మ వర్ణనము

వామదేవ ఉవాచ:-

భగవన్ షణ్ముఖాశేషవిజ్ఞానామృతవారిధే।
విశ్వామరేశ్వరసుత ప్రణతార్తిప్రభంజన ॥
షడ్విధార్థపరిజ్ఞానమిష్టదం కిముదాహృతమ్।
కే తత్ర షడ్విధా అర్థాః పరిజ్ఞానం చ కిం ప్రభో ॥
ప్రతిపాద్యశ్చ కస్తస్య పరిజ్ఞానే చ కిం ఫలమ్।
ఏతత్సర్వం సమాచక్ష్వ యద్యత్పృష్టం మహాగుహ ॥
ఏతమర్థమవిజ్ఞాయ పశుశాస్త్ర విమోహితః।
అద్యాప్యహం మహాసేన భ్రాంతశ్చ శివమాయయా ॥
అహం శివపదద్వంద్వజ్ఞానామృతరసాయనమ్।
పీత్వా విగతసమ్మోహో భవిష్యామి యథా తథా ॥
కృపామృతార్ద్ర యా దృష్ట్యా విలోక్య సుచిరం మయి।
కర్తవ్యోఽను గ్రహః శ్రీమత్పాదాబ్జశరణాగతే ॥
ఇతి శ్రుత్వా మునీంద్రోక్తం జ్ఞానశక్తిధరో విభుః।
ప్రాహాన్యదర్శనమహాసంత్రాసజనకం వచః ॥

వామదేవుడు ఇట్లు పలికెను –

ఓ పూజ్యా! షణ్ముఖా! నీవు అమృతమువంటి సమస్తవిజ్ఞానమునకు నిధివి. సకలదేవతలకు ప్రభువగు శివుని పుత్రుడవగు నీవు నమస్కరించిన వారి కష్టములను ఎగురగొట్టెదవు. కోరికలను తీర్చే ఆరు విధముల అర్థముయొక్క పరిజ్ఞానమునునీవు ఉదహరించితివి. అది యెట్టిది? ఆ ఆరు విధముల అర్థములు ఎయ్యవి? ఓ ప్రభూ! ఆ పరిజ్ఞానము ఎయ్యది? ఆ పరిజ్ఞానములో ప్రతిపాదింపబడే వస్తువు ఏది? దాని ఫలమేమీ? ఓ మహాగుహా! నేను అడిగిన ఈ సర్వమును చక్కగా చెప్పుము. ఓ మహాసేనాపతీ! అజ్ఞానప్రాయములగు శాస్త్ర ములచే మోహితుడనై యున్న నేను ఈ విషయమును తెలుసుకొనలేక ఈ నాటికీ శివమాయచే భ్రాంతిని పొందియున్నాను. నేను శివుని రెండు పాదముల జ్ఞానమనే అమృతము అనే మందును త్రాగి తొలగి పోయిన మోహము గలవాడను అయ్యే విధముగా, నీవు సుందరమైన నీ అమృతదయాదృష్టిని చిరకాలము ప్రసరింపజేసి, శోభాయుక్తములగు నీ పాదపద్మములను శరణు పొందియున్న నన్ను అనుగ్రహించుము. జ్ఞానశక్తిని ధరించియుండు ఆ ప్రభుడు ఆ మహర్షియొక్క ఈ వచనములను విని ఇతరదర్శనములకు మహాభయమును గొల్పే వచనమును ఇట్లు పలికెను.

సుబ్రహ్మణ్య ఉవాచ :-

శ్రూయతాం మునిశార్దూల త్వయా యత్పృష్టమాదరాత్।
సమష్టివ్యష్టిభావేన పరిజ్ఞానం మహేశితుః ॥
ప్రణవార్థపరిజ్ఞానరూపం తద్విస్తరాదహమ్।
వదామి షడ్విధార్థైక్యపరిజ్ఞానేన సువ్రత ॥
ప్రథమో మంత్రరూపస్స్యాద్ద్వితీయో మంత్రభావితః।
దేవతార్థస్తృతీయోఽర్థః ప్రపంచార్థస్తతః పరమ్ ॥
చతుర్థః పంచమార్థస్స్యాద్గురురూపప్రదర్శకః।
షష్ఠశ్శిష్యాత్మరూపోఽర్థష్షడ్విధార్థాః ప్రకీర్తితాః ॥
తత్ర మంత్రస్వరూపం తే వదామి మునిసత్తమ।
యేన విజ్ఞానమాత్రేణ మహాజ్ఞానీ భవేన్నరః ॥
ఆద్యస్స్వరః పంచమశ్చ పంచమాంతస్తతః పరః।
బిందునాదౌ చ పంచార్ణాః ప్రోక్తా వేదైర్న చాన్యథా ॥
ఏతత్సమష్టిరూపో హి వేదాదిస్సముదాహృతః।
నాదస్సర్వసమష్టిస్స్యాద్బింద్వాఢ్యం యచ్చతుష్టయమ్ ॥
వ్యష్టిరూపేణ సంసిద్ధం ప్రణవే శివవాచకే।
యంత్రరూపం శృణు ప్రాజ్ఞ శివలింగం తదేవ హి ॥
సర్వాధస్తాల్లిఖేత్పీఠం తదూర్ధ్వం ప్రథమం స్వరమ్।
ఉవర్ణం చ తదూర్ధ్వస్థం పవర్గాంతం తదూర్ధ్వగమ్ ॥
తన్మస్తకస్థం బిందుం చ తదూర్ధ్వం నాదమాలిఖేత్।
యంత్రే సంపూర్ణతాం యాతే సర్వకామః ప్రసిధ్యతి ॥

సుబ్రహ్మణ్యస్వామి ఇట్లు పలికెను –

ఓ మహర్షీ! మహేశ్వరుని సమష్టివ్యష్టిరూపముగా తెలుసుకొనుట అను విషయమును గురించి నీవు అడిగిన ప్రశ్నకు నేను చెప్పే సమాధానమును నీవు సాదరముగా వినుము. ఓ గొప్ప వ్రతము గలవాడా! నీవు అడిగిన విషయము, ఓంకారముయొక్క అర్థమును తెలియుట అను విషయము ఒక్కటియే. నేను ఆరు విధముల ఐక్యజ్ఞానముతో దానిని విస్తరముగా చెప్పుచున్నాను. వీటిలో మొదటి అర్థము మంత్రము, రెండవది యంత్రము, మూడవది దేవత, నాల్గవది ప్రపంచము, అయిదవది జ్ఞానమునిచ్చే గురువు, ఆరవది ఆత్మరూపుడగు శిష్యుడు అని ఈ ఆరు విషయములు చెప్పబడినవి. ఓ మహర్షీ। వాటిలో మంత్రస్వరూపమును గురించి నీకు చెప్పెదను. దీనిని తెలుసుకున్నంత మాత్రాన మానవుడు గొప్ప జ్ఞాని యగును. మొదటి అచ్చు (అ), అయిదవ అచ్చు (ఉ), అయిదవ వర్గయొక్క ఆఖరి అక్షరము (మకారము), బిందువు మరియు నాదము కలిసి ఓంకారము అగును. వేదములు ఓంకారమును ఈ విధముగా మాత్రమే వర్ణించుచున్నవి. దీనిలో మరియొక వికల్పము లేదు. వేదమునకు ఆదిలో నుండే ఈ ఓంకారము ఈ అయిదింటి

కలయికయే. ఓంకారములోని నాదము సర్వము యొక్క సమష్టిస్వరూపము కాగా, బిందువుతో కలిసి ఉండే నాలుగు అంశములు శివుని బోధించే ఓంకారముయొక్క వ్యష్టిస్వరూపము అగుచున్నది. ఓ గొప్ప బుద్ధిశాలీ! ఇప్పుడు యంత్రముయొక్క స్వరూపమును వినుము. అదియే శివలింగము. అనగా శివునకు ప్రతీక (, ). అన్నింటికంటే క్రిందుగా పీఠమును వ్రాయవలెను. దానిపైన మొదటి అచ్చు అగు అకారమును, దానిపైన ఉకారమును, దానిపైన పవర్గలోని ఆఖరి అక్షరమగు మకారమును, దాని శిరస్సుపై బిందువును, దానిపై నాదమును వ్రాయవలెను. ఈ విధముగా సంపూర్ణమగు యంత్రమును లిఖించినచో, కోరికలన్నియు ఈడేరును.

ఏవం యంత్రం సమాలిఖ్య ప్రణవేనైవ వేష్టయేత్।
తదుత్థైనైవ నాదేన విద్యాన్నాదావసానకమ్ ॥
దేవతార్థం ప్రవక్ష్యామి గూఢం సర్వత్ర యన్మునే।
తవ స్నేహాద్వామదేవ యథా శంకరభావితమ్ ॥
సద్యోజాతం ప్రపద్యామీత్యుపక్రమ్య సదాశివమ్।
ఇతి ప్రాహ శ్రుతిస్తారం బ్రహ్మపంచకవాచకమ్।
విజ్ఞేయా బ్రహ్మరూపిణ్యస్సూక్ష్మాః పంచైవ దేవతాః।
ఏతా ఏవ శివస్యాపీ మూర్తిత్వేనోపబృంహితాః ॥
శివస్య వాచకో మంత్రశ్శివమూర్తేశ్చ వాచకః।
మూర్తిమూర్తిమతోర్భేదో నాత్యంతం విద్యతే యతః ॥
ఈశానముకుటో పేత ఇత్యారభ్య పురోదితాః।
శివస్య విగ్రహః పంచవక్త్రా ణి శృణు సాంప్రతమ్ ॥
పంచమాది సమారభ్య సద్యోజాతాద్యనుక్రమాత్।
ఊర్ధ్వాంతమీశానాంతం చ ముఖపంచకమీరితమ్ ॥
ఈశానస్యైవ దేవస్య చతుర్వ్యూహపదే స్థితమ్।
పురుషాద్యం చ సద్యాంతం బ్రహ్మరూపం చతుష్టయమ్ ॥
పంచబ్రహ్మసమష్టిస్స్యాదీశానం బ్రహ్మ విశ్రుతమ్।
పురుషాద్యం తు తద్వ్యష్టిస్సద్యోజాతాంతికం మునే ॥
అనుగ్రహమయం చక్రమిదం పంచార్థకారణమ్।
పరబ్రహ్మాత్మకం సూక్ష్మం నిర్వికారమనామయమ్ ॥

ఈ విధముగా యంత్రమును వ్రాసి దాని చుట్టూ ఓంకారమును మాత్రమే వ్రాయవలెను. ఓంకారమునుండి పుట్టే నాదముతోనే ఓంకారనాదము సమాప్తమగుననీ తెలియవలెను. ఓ మునీ! అన్నివిధములుగా రహస్యమైన దేవతాస్వరూపమును శంకరుడు బోధించియున్నాడు. ఓ వామదేవా! నీ యందలి ప్రేమచే దానిని నీకు చెప్పెదను. "సద్యోజాతమ్ ---' తో మొదలిడి 'సదాశివోమ్' వరకు వేదము అయిదు మంత్రములను స్పష్టముగా బోధించియున్నది. పరబ్రహ్మయొక్క సూక్ష్మస్వరూపములగు ఈ అయిదు దేవతలు శివుని సగుణమూర్తివిస్తారమేనని తెలియవలెను. మూర్తికి, ఆ మూర్తిని కలిగియున్న

నిరాకార తత్త్వమునకు భేదము లేశమైననూ లేదు. కావున, నిరాకారుడగు శివుని బోధించు మంత్రము శివుని మూర్తివిస్తారమును కూడ బోధించును. శివుని శిరస్సు ఈశానుడు అనీ మొదలిడీ పూర్వము శివుని స్వరూపమును నేను బోధించియున్నాను. ఇపుడు శివుని అయిదు ముఖములను గురించి వినుము. సద్యోజాతమ్ తో మొదలిడి ఈశానః వరకు అయిదు మంత్రములు. గలవు. అయిదవ ముఖము అగు సద్యోజాతునితో మొదలిడీ ఈ క్రమము అన్నింటి కంటే పైన ఈశానునితో పూర్తి యగును. ఈ విధముగా అయిదు ముఖములు వర్ణించబడినవి. తత్పురుషునితో మొదలై సద్యోజాతునితో అంతమయ్యే నాలుగు బ్రహ్మరూపములు ఈశానదేవుని చతుర్వ్యూహములో మాత్రమే భాగములగుచున్నవి, ఓ మునీ! ఈ ఆయిదు బ్రహ్మలు కలిసి సమష్టి యగును. తత్పురుషునితో మొదలై సద్యోజాతునితో అంతమయ్యే ఈశానబ్రహ్మ వ్యష్టి యనబడును. ఈ అయిదు తత్త్వముల చక్రము జగత్కారణము, సూక్ష్మము, వికారములు లేనిది మరియు వినాశము లేనిది యగు పరబ్రహ్మయొక్క అనుగ్రహరూపమే.

**అనుగ్రహోఽపి ద్వివిధస్తిరోభావాదిగోచరః।**
**ప్రభుశ్చాన్యస్తు జీవానాం పరావర విముక్తిదః ॥**
**ఏతత్సదా శివస్యైవ కృత్యద్వయముదాహృతమ్।**
**అనుగ్రహేఽపి సృష్ట్యాదికృత్యానాం పంచకం విభోః ॥**
**మునే తత్రాపి సద్యాద్యా దేవతాః పరికీర్తితాః।**
**పరబ్రహ్మస్వరూపాస్తాః పంచ కల్యాణదాస్సదా ॥**
**అనుగ్రహమయం చక్రం శాంత్యతీతకలామయమ్।**
**సదాశివాధిష్ఠితం చ పరమం పదముచ్యతే ॥**
**ఏతదేవ పదం ప్రాప్యం యతీనాం భావితాత్మనామ్।**
**సదాశివోపాసకానాం ప్రణవాసక్తచేతసామ్ ॥**
**ఏతదేవ పదం ప్రాప్య తేన సాకం మునీశ్వరాః।**
**భుక్త్వా సువిపులాన్ భోగాన్ దేవేన బ్రహ్మరూపిణా ॥**
**మహాప్రలయసంభూతౌ శివసామ్యం భజంతి హి।**
**న పతంతి పునః క్వాపి సంసారాబ్ధౌ జనాశ్చ తే ॥**
**తే బ్రహ్మలోక ఇతి చ శ్రుతిరాహ సనాతనీ।**
**ఐశ్వర్యం తు శివస్యాపి సమష్టిరోదమేవ హి ॥**
**సర్వైశ్వర్యేణ సంపన్న ఇత్యాహాథర్వణీ శిఖా।**
**సర్వైశ్వర్య ప్రదాతృత్వమస్యైవ ప్రవదంతి హి ॥**
**చమకస్య పదాన్నాన్యదధికం విద్యతే పదమ్।**
**బ్రహ్మపంచకవిస్తారప్రపంచః ఖలు దృశ్యతే ॥**
**బ్రహ్మభ్య ఏవం సంజాతో నివృత్త్యాద్యాః కలా మతాః।**
**సూక్ష్మభూతస్వరూపిణ్యః కారణత్వేన విశ్రుతిః ॥**

స్థూలరూపస్వరూపస్య ప్రపంచస్యాస్య సువ్రత।
పంచధాఽవస్థితం యత్త ద్బ్రహ్మపంచకమిష్యతే ॥

అనుగ్రహము కూడ ఆవిర్భావము ( ప్రకటమగుట) మరియు తిరోభావము (కారణములో విలీనమగుట) అని ద్వివిధముగా నున్నది. జీవులకు పరమముక్తిని మరియు దానికంటే తక్కువ స్థాయికి చెందిన ముక్తిని ఇచ్చే అ ప్రభుడు జీవులకంటే భిన్నముగా నున్నాడు. ఆ ప్రభుని సృష్టి-స్థితి- లయ-తిరోధాన-అనుగ్రహములనే అయిదు కార్యములలో ఈ రెండు కార్యములను సర్వదా శివుడు మాత్రమే చేయునని చెప్పబడినది. ఓ మునీ! సద్యోజాతుడు మొదలగు అయిదుగురు దేవతలు సర్వకాలములలో కల్యాణములనొసంగే పరబ్రహ్మయొక్క స్వరూపములేనని చెప్పబడినది. శాంతికి అతీతమైన కళతో గూడియున్నది, సదాశివునిచే అధిష్టించబడియున్నది ఆగు అనుగ్రహమయమగు చక్రమునకు పరమపదము అని పేరు. శుద్ధమగు అంతఃకరణము గలవారు, సదాశివుని ఉపాసించువారు, ఓంకారమునందు లగ్నమైన మనస్సు గలవారు అగు యతులు పొందే ధామము ఇదియే. మహర్షులు ఈ ధామమును మాత్రమే పొంది, బ్రహ్మరూపములోనున్న ఆ పరమేశ్వరునితో కూడి చాల గొప్ప భోగములను అనుభవించి, మహాప్రళయము సంభవించినప్పుడు శివునితో సమానమగు స్థాయిని పొందెదరు. అట్టి జనులు మరల సంసారసముద్రములో ఎక్కడైనానూ పడే ప్రసక్తి లేదు. ఈ విషయమునే "తే బ్రహ్మలోకే తు ---' అనే వేదవాక్యము చెప్పుచున్నది. ఈ సమష్టియే శివుని ఐశ్వర్యమని కూడ చెప్పబడును. 'సర్వైశ్వర్యేణ సంపన్నః (సమస్తమైన ఐశ్వర్యముతో కూడియున్నవాడు)' అని అథర్వవేదములోని ఉపనిషత్తు చెప్పుచున్నది. సకలైశ్వర్యములనిచ్చువాడు శివుడేనని మహర్షులు చెప్పుచున్నారు. శివుని ధామముకంటే ఉత్కృష్టమైన ధామము మరియొకటి లేదని చమకాధ్యాయము బోధించుచున్నది. ఈ కంటికి కనబడే ప్రపంచము అయిదు బ్రహ్మల విస్తారమే. సూక్ష్మభూతముల రూపములో జగత్కారణములగు నివృత్తి మొదలగు కళలు ఈ అయిదు బ్రహ్మలనుండి మాత్రమే పుట్టినవని చెప్పెదరు. ఓ గొప్ప వ్రతము గలవాడా! ఈ అయిదు బ్రహ్మలు ఈ ప్రపంచములో అయిదు స్థూలభూతముల రూపములో వ్యాపించి యున్నారు.

పురుషః శ్రోత్రవణ్యౌ చ శబ్దాకాశౌ చ పంచమమ్।
వ్యాప్తమీశానరూపేణ బ్రహ్మణా మునిసత్తమ ॥
ప్రకృతిస్త్వక పాణిశ్చ స్పర్శో వాయుశ్చ పంచకమ్।
వ్యాప్తం పురుషరూపేణ బ్రహ్మణేవ మునీశ్వర ॥
అహంకారస్తథా చక్షుః పాదౌ రూపం చ పంచకః।
అఘోరబ్రహ్మణా వ్యాప్తమేతత్పంచకమంచితమ్ ॥
బుద్ధిశ్చ రసనా పాయూ రస ఆపశ్చ పంచకమ్।
బ్రహ్మణా వామదేవేన వ్యాప్తం భవతి నిత్యశః ॥
మనో నాసా తథోపస్థో గంధో భూమిశ్చ పంచకమ్।
సద్యేన బ్రహ్మణా వ్యాప్తం పంచబ్రహ్మమయం జగత్ ॥
యంత్రరూపేణోపదిష్టః ప్రణవశ్శివవాచకః।
సమష్టిః పంచవర్ణానాం బింద్వాద్యం యచ్చతుష్టయమ్ ॥
శివోపదిష్టమార్గేణ యంత్రరూపం విభావయేత్।
ప్రణవం పరమం మంత్రాధిరాజం శివరూపిణమ్ ॥
ఇతి శ్రీశివమహాపురాణే కైలాససంహితాయాం పంచబ్రహ్మవర్ణనం నామ చతుర్దశోఽధ్యాయః ॥

ఓ మహర్షీ! పురుషుడు, చెవి, వాక్కు, శబ్దము, ఆకాశము అనే అయిదు ఈశానుని రూపములో నున్న పర బ్రహ్మచే వ్యాపించబడియున్నవి, ఓ మహర్షీ! ప్రకృతి, చర్మము, చేతులు, స్పర్శేంద్రియము, వాయువు అనే అయిదు తత్పురుషరూపములోనున్న బ్రహ్మచే వ్యాపించబడి యున్నవి. అహంకారము, కన్ను, పాదములు, రూపము, అగ్ని అనే సుందరమగు ఐదు అఘోరబ్రహ్మచే వ్యాప్తమై యున్నవి. బుద్ధి, జిహ్వ, విసర్జనేంద్రియము, రసము, నీరు అనే ఐదు వామదేవబ్రహ్మచే నిత్యము వ్యాప్తమై యున్నవి. మనస్సు, నాసిక, జననేంద్రియము, గంధము, భూమి అనే ఐదు సద్యోజాత బ్రహ్మచే వ్యాప్తమై యున్నవి. ఈ విధముగా జగత్తు అంతయు ఈ ఐదు బ్రహ్మల స్వరూపమై యున్నది. శివుని బోధించే ఓంకారము యంత్రరూపములో బోధించబడినది. దానిలోని అయిదు వర్ణములు కలిసి సమష్టి యగును. బిందువుతో మొదలయ్యే నాలుగు వర్ణములు యంత్రముయొక్క రూపము అగునని శివుడు ఉపదేశించిన విధానములో నున్నది. మంత్రములలో సర్వోత్తమమైన ఓంకారము శివుని స్వరూపమే.

శ్రీ శివమహాపురాణములో కైలాససంహితయందు పంచబ్రహ్మవర్ణనమనే పదునాల్గవ అధ్యాయము ముగిసినది.

# 15 – శివుని ఉపాసనామూర్తుల నిరూపణము

**ఈశ్వర ఉవాచ:–**

అతః పరం ప్రవక్ష్యామి సృష్టిపద్ధతిముత్తమామ్।
సదాశివాన్మహేశాదిచతుష్కస్య వరాననే ॥
సదాశివస్సమష్టిస్స్యాదాకాశాధిపతిః ప్రభుః।
అస్యైవ వ్యష్టితాపన్నం మహేశాదిచతుష్టయమ్ ॥
సదాశివసహస్రాంశాన్మహేశస్య సముద్భవః।
పురుషాననరూపత్వాద్వయోరధిపతిశ్చ సః ॥
మాయాశక్తియుతో వామే సకలశ్చ క్రియాధికః।
అస్యైవ వ్యష్టిరూపం స్యాదీశ్వరాదిచతుష్టయమ్ ॥
ఈశో విశ్వేశ్వరః పశ్చాత్పరమేశస్తతః పరమ్।
సర్వేశ్వర ఇతీదం తు తిరోధాచక్రముత్తమమ్ ॥
తిరో భావో ద్విధా భిన్న ఏకో రుద్రాదిగోచరః।
అన్యశ్చ దేహభావేన పశువర్గస్య సంతతేః ॥
భోగానురంజనపరః కర్మసామ్యక్షణావధి।
కర్మసామ్యే స ఏకస్స్యాదనుగ్రహమయో విభుః ॥
తత్ర సర్వేశ్వరా యాస్తే దేవతాః పరికీర్తితాః।
పరబ్రహ్మాత్మకాస్సాక్షాన్నిర్వికల్పా నిరామయాః ॥
తిరో భావాత్మకం చక్రం భవేచ్ఛాంతికలామయమ్।
మహేశ్వరాధిష్ఠితం చ పదమేతదనుత్తమమ్ ॥
ఏతదేవ పదం ప్రాప్యం మహేశపదసేవితామ్।
మాహేశ్వరాణాం సాలోక్య క్రమాదేవ విముక్తిదమ్ ॥

ఈశ్వరుడిట్లు పలికెను –

ఓ సుందరీ! ఈ పైన సదాశివుని నుండి మహేశ్వరుడు మొదలగు నలుగురు బ్రహ్మలు పు:ట్టిన ఉత్తమమగు పద్ధతిని చెప్పెదను. సర్వసమర్థుడు, ఆకాశమునకు అధిపతి యగు సదాశివుడు సమష్టి యగుచున్నాడు. మహేశ్వరుడు (ఈశానుడు) మొదలైన నలుగురు ఆయన యొక్క వ్యష్టిరూపములు మాత్రమే. సదాశివునీ వెయ్యవ అంశమునుండి మహేశుడు పుట్టినాడు. ఆయన ముఖము పురుషుని ముఖమును పోలియుండుటచే ఆయన వాయువునకు అధిపతి అయినాడు. సగుణస్వరూపుడు, క్రియాశక్తి ప్రధానుడు అగు ఆయనకు. ఎడమ భాగమునందు మాయాశక్తి గలదు. ఈశ్వరుడు మొదలగు నలుగురు ఆయనయొక్క వ్యష్టిస్వరూపులే. ఈశుడు, విశ్వేశ్వరుడు, పరమేశ్వరుడు,

సర్వేశ్వరుడు అను నలుగురు కలిసి ఉత్తమమగు తిరోధాన (జగత్తు తన కారణములో విలీనమగుట) చక్రము అగును,

ఈ తిరో ధానము రెండు రకములుగా నున్నది. ఒకటి రుద్రుడు మొదలగు వారియందు, రెండవది సదాశివుని సంతానము అగు ప్రాణి సమూహముయొక్క దేహభావమునందు గోచరించును. కర్మసామ్యము ( కర్మకు కారణములగు సత్త్వరజస్తమోగుణముల సమానత్వము) కలిగే క్షణము ( ప్రళయము) వరకు ప్రాణులచే భోగములను అనుభవింపజేయుటయందు ఆసక్తి కలిగియున్న మహేశుడు ఆ కర్మసామ్యకాలము రాగానే ఒక్కడు మాత్రమే మిగిలియుండును. సర్వవ్యాపకుడుగు ఆయన అనుగ్రహస్వరూపుడు. పైన పేర్కొనబడిన సద్యోజాతాది దేవతలు అయిదుగురు సర్వేశ్వరులు, సాక్షాత్తుగా పరబ్రహ్మస్వరూపులు, భేదము లేనివారు, మరియు వినాశము లేనివారు. శాంతి కళతో నిండియున్న తిరో భావచక్రము మహేశ్వరునిచే అధిష్ఠింపబడి యుండుటచే, సర్వశ్రేష్ఠమైన ధామము అగుచున్నది. మహేశ్వరుని పాదములను సేవించువారు పొందదగిన ధామము ఇదియే. ఇదియే మహేశ్వరభక్తులకు సాలోక్యము (శివునితో సమానమైన ఆకారము కలిగియుండుట) ఇత్యాది క్రమములో ముక్తిని ఇచ్చును

**మహేశ్వరసహస్రాంశాద్రుద్రమూర్తిరజాయత।**
**అఘోరవదనా కారస్తేజస్తత్త్వాధిపశ్చ సః ॥**
**గౌరీశక్తియుతో వామే సర్వసంహారకృత్ప్ర భుః।**
**అస్యైవ వ్యష్టిరూపం స్యాఛ్ఛివాద్యథ చతుష్టయమ్ ॥**
**శివో హరో మృఢభవౌ విదితం చక్రమద్భుతమ్।**
**సంహారాఖ్యం మహాదివ్యం పరమం హి మునీశ్వర ॥**
**స సంహారస్త్రీ ధా ప్రోక్తో బుధైర్నిత్యాదిభేదతః।**
**నిత్యో జీవసుషుప్త్యాఖ్యో విధైర్నైమిత్తికస్స్మృతః ॥**
**విలయస్తస్య తు మహానితి వేదనిదర్శితః।**
**జీవానాం జన్మదుఃఖాదిశాంతానాముషితాత్మనామ్ ॥**
**విశ్రాంత్యర్థం మునిశ్రేష్ట కర్మణాం పాకహేతవే।**
**సంహారః కల్పితస్త్రే ధా రుద్రేణామితతేజసా ॥**
**రుద్రస్యైవ తు కృత్యానాం త్రయమేతదుదాహృతమ్।**
**సంహృతావపి సృష్ట్యాదికృత్యానాం పంచకం విభోః ॥**
**మునే తత్ర భవాద్యాస్తే దేవతాః పరికీర్తితాః।**
**పరబ్రహ్మస్వరూపాశ్చ లోకానుగ్రహకారకాః ॥**
**సంహారాఖ్యమిదం చక్రం విద్యారూపకలామయమ్।**
**అధిష్ఠితం చ రుద్రేణ పదమేతన్నిరామయమ్ ॥**
**ఏతదేవ పదం ప్రాప్య రుద్రారాధనకాంక్షిణామ్।**
**రుద్రాణాం తద్ధి సాలోక్య క్రమాత్సాయుజ్యదం మునే ॥**

మహేశ్వరుని వెయ్యవ అంశమునుండి అఘోర (శాంతమైన) ముఖము మరియు ఆకారము కలిగి అగ్నితత్త్వమునకు అధిపతియైన రుద్రస్వరూపము జన్మించెను. సర్వమును సంహరించే రుద్రప్రభునీ ఎడమ భాగమునందు గౌరీశక్తి గలదు. శివుడు, హరుడు, భవుడు, మృడుడు అను నలుగురు వ్యష్టిరూపమగుచున్నారు. ఓ మహర్షీ! అద్భుతము, మహాప్రకాశము గలది, సర్వశ్రేష్ఠమైనది అగు ఈ చక్రమునకు సంహారచక్రము అని పేరు. నిత్యము ఇత్యాది భేదములచే ఆ సంహారము మూడు విధములుగా నున్నదని పండితులు చెప్పుచున్నారు. జీవులు పొందే నిద్రావస్థ నిత్యసంహారము. బ్రహ్మగారు నిద్రించినప్పుడు అది నైమిత్తికసంహారము అని చెప్పబడును. బ్రహ్మయొక్క లయము మహాసంహారమగునని వేదములు వర్ణించుచున్నవి. ఓ మహర్షీ! తాపమును పొందియున్న అంతఃకరణములు గల జీవులు జన్మ, దుఃఖము మొదలైన వాటినుండి ఉపశమమును పొంది విశ్రమించుట కొరకై మరియు వారి కర్మలు పరిపక్వముఅగుట కొరకై మహాతేజశ్శాలియగు రుద్రుడు మూడు విధముల సంహారమును కల్పించినాడు (, ). రుద్రుడు మాత్రమే చేసే ఈ మూడు కార్యములను, మరియు పరమేశ్వరుడు చేసే సృష్టి మొదలైన ఐదు కార్యములను నేను చెప్పితినీ. ఓ మునీ! పైన పేర్కొనబడిన భవుడు మొదలైన దేవతలు పరబ్రహ్మస్వరూపులు మరియు లోకానుగ్రహమును చేయువారు. విద్యా కళతో నిండియున్నదై రుద్రునిచే అధిష్ఠింపబడియుండే ఈ సంహారచక్రము దు:ఖసంపర్కము లేనిది. ఓ మునీ! రుద్రుని ఆరాధనయందు ఆసక్తి గలవారు ఈ రుద్రపదమును పొంది సాలోక్యము ఇత్యాది క్రమములో సాయుజ్యము (రుద్రునితో కలిసియుండుట) ను పొందెదరు.

రుద్రమూర్తేస్సహస్రాంశాద్విష్ణో శ్శైవాభవజ్జనిః।
స వామదేవచక్రాత్మా వారితత్త్వైకనాయకః ॥
రమాశక్తియుతో వామే సర్వరక్షాకరో మహాన్।
చతుర్భుజోఽరవిందాక్షశ్శ్యామశ్శంఖాదిచిహ్నభృత్ ॥
అస్యైవ వాసుదేవాదిచతుష్కం వ్యష్టితాం గతమ్।
ఉపాసనారతానాం వై వైష్ణవానాం విముక్తిదమ్ ॥
వాసుదేవోఽనిరుద్ధశ్చ తతస్సంకర్షణః పరః।
ప్రద్యుమ్నశ్చేతి విఖ్యాతం స్థితిచక్రమనుత్తమమ్ ॥
స్థితిస్సృష్టస్య జగతస్తత్కర్త్రా సహ పాలనమ్।
ఆరబ్ధకర్మభోగాంతం జీవానాం ఫలభోగినామ్ ॥
విష్ణో రేవేదమాఖ్యాతం కృత్యం రక్షావిధాయినః।
స్థితావపి తు సృష్ట్యాదికృత్యానాం పంచకం విభోః ॥
తత్ర ప్రద్యుమ్నముఖ్యాస్తే దేవతాః పరికీర్తితాః।
నిర్వికల్పా నిరాతంకా ముక్తానందకరాస్సదా ॥
స్థితిచక్రమిదం బ్రహ్మన్ ప్రతిష్ఠారూపముత్తమమ్।
జనార్ధనాధిష్ఠితం చ పరమం పదముచ్యతే ॥

**జనార్ధనాధిష్ఠితం చ పరమం పదముచ్యతే ॥**

**ఏతదేవ పదం ప్రాప్యం విష్ణుపాదాబ్జసేవినామ్।**

**వైష్ణవానాం చక్రమిదం సాలోక్యాదిపదప్రదమ్ ॥**

**విష్ణోరేవ సహస్రాంశాత్సంబభూవ పితామహః।**

**సద్యోజాతముఖాత్మా యః పృథివీతత్త్వనాయకః ॥**

రుద్రస్వరూపముయొక్క వెయ్యవ అంశమునుండి వామదేవచక్రస్వరూపుడు, జలతత్త్వమునకు అధినాయకుడు అగు విష్ణువు పుట్టెను. సర్వులను రక్షించువాడు, గొప్పవాడు, నాలుగు చేతులు గలవాడు, పద్మమువంటి కన్నులు గలవాడు, నల్లని వాడు, శంఖము మొదలగు చిహ్నములను ధరించువాడు అగు విష్ణువునకు ఎడమభాగములో లక్ష్మీశక్తి గలదు. వాసుదేవుడు, అనిరుద్ధుడు, సంకర్షణుడు, మరియు ప్రద్యుమ్నుడు అను నలుగురు విష్ణువు యొక్క వ్యష్టిస్వరూపము అగుచున్నారు. వీరు విష్ణువును ఉపాసించుటయందు శ్రద్ధ గల భక్తులకు మోక్షమునిచ్చెదరు. ఈ సర్వోత్తమమగు సమూహమునకు స్థితచక్రమనీ ప్రసిద్ధి (, ). సృష్టించబడిన జగత్తునకు స్థితిని కల్పించుట, ఫలమును భోగించే జీవులు తమ ప్రారబ్ధకర్మను అనుభవించుట పూర్తి యగునంత వరకు జగత్కర్తయగు బ్రహ్మతో సహా జగత్తును పాలించుట అనునవి జగద్రక్షణ అనే పనిని చేసే విష్ణువుయొక్క కార్యములు అగుచున్నవి. పరమేశ్వరుడు చేసే సృష్టి మొదలైన అయిదు కార్యములలో స్థితిలోని వ్యవస్థను కూడ నీకు ఈ విధముగా చెప్పితిని. దానిలో చెప్పబడిన ప్రద్యుమ్నుడు మొదలైన దేవతలు కూడ భేదములు, మరియు దుఃఖ దోషములు లేనివారనియు, ముక్త పురుషులకు సర్వదా ఆనందమునిచ్చువారనియు కీర్తించబడినది. ఓ బ్రాహ్మణా! జగత్తుయొక్క ప్రతిష్ఠ అనే రూపములోనున్న ఈ స్థితిచక్రము ఉత్తమమైనది. జనార్దనునిచే అధిష్ఠింపబడియున్న ఈ చక్రమును వేదము పరమపదమనీ వర్ణించుచున్నది. విష్ణువుయొక్క పాదపద్మములను సేవించువారలు పొందే ధామము ఇదియే. ఇది వారికి సాలోక్యము మొదలైన గమ్యములనిచ్చును. విష్ణువుయొక్క వెయ్యవ అంశమునుండి సద్యోజాతముఖస్వరూపుడు, పృథివీతత్త్వమునకు అధినాయకుడు అగు బ్రహ్మపుట్టినాడు.

**వాగ్దేవీసహితో వామే సృష్టికర్తా జగత్ప్రభుః।**

**చతుర్ముఖో రక్తవర్ణో రజోరూపస్వరూపవాన్ ॥**

**హిరణ్య గర్భాద్యస్యైవ వ్యష్టిరూపం చతుష్టయమ్।**

**హిరణ్య గర్భోఽథ విరాట్ పురుషః కాల ఏవ చ ॥**

**సృష్టిచక్రమిదం బ్రహ్మపుత్రాదీఋషి సేవితమ్।**

**సర్వకామార్థదం బ్రహ్మన్ పరివారసుఖ ప్రదమ్ ॥**

**సృష్టిస్తు సంహృతస్యాస్య జీవస్య ప్రకృతో బహిః।**

**ఆనీయ క్రమ భోగార్థం సాధనాంగఫలైస్సహ ॥**

**సంయోజనమితీదం తు కృత్యం పైతామహం విదుః।**

**జగత్సృష్టిక్రియావిజ్ఞా యావద్వ్యూహం సుఖావహమ్ ॥**

జగత్సృష్టావకి మునే కృత్యానాం పంచకం విభోః।
అస్తికాలోదయస్తత్ర దేవతాః పరికీర్తితాః ॥
నివృత్తిరూపమాఖ్యాతం సృష్టిచక్రమిదం బుధైః।
పితామహాధిష్ఠితం చ పదమేతద్ధి శోభనమ్ ॥
ఏతదేవ పదం ప్రాప్య బ్రహ్మార్పితధియాం నృణామ్।
పైతామహానామేతద్ధి సాలోక్యాదివిముక్తిదమ్ ॥
అస్మిన్నపి చతుష్కే తు చక్రాణాం ప్రణవో భవేత్।
మహేశాదిక్రమాదేవ గౌణ్యా వృత్త్యా స వాచకః ॥
ఇదం ఖలు జగచ్చక్రం శ్రుతివిశ్రుతవైభవమ్।
పంచారం చక్రమితి హ స్తౌతి శ్రుతిరిదం మునే ॥
ఏకమేవ జగచ్చక్రం శంభోశ్శక్తివిజృంభితమ్।
సృష్ట్యాదిపంచావయవం పంచారమితి కథ్యతే ॥

జగత్తునకు ప్రభువు, నాలుగు ముఖములు గలవాడు, ఎర్రని దేహవర్ణము గలవాడు ు, రజోగుణస్వరూపుడు అగు సృష్టికర్తకు ఎడమభాగములో సరస్వతీదేవి ఉండును. హిరణ్యగర్భుడు, విరాట్, పురుషుడు, కొలుడు అను నలుగురు ఈ బ్రహ్మయొక్క వ్యష్టిరూపులు. ఓ బ్రాహ్మణా! బ్రహ్మయొక్క మానసపుత్రులగు ఋషులచే మరియు ఇతరులచే సేవింపబడు ఈ సృష్టిచక్రము కోరబడే సకలవస్తువులను మరియు కుటుంబసౌఖ్యమును ఇచ్చును. ప్రకృతియందు ఉపసంహరింపబడియున్న జీవుని క్రమముగా భోగములననుభవించుట కొరకై బయటకు తెచ్చి కర్మలు ఆమే సాధనములతో, వాటి అంగములతో మరియు ఫలములతో సంబంధమును కలిగించే ప్రక్రియకు సృష్టియని పేరు. ఈ సృష్టి పితామహుని కర్తవ్యమని జగత్తు యొక్క సృష్టి ప్రక్రియను యెరింగిన మహర్షులు చెప్పుచున్నారు. ఈ జగత్తు వ్యవస్థితముగానున్నంత వరకు సుఖమును కలిగించును. ఓ మునీ! జగత్తు యొక్క సృష్టిలో పరమేశ్వరుని కృత్యములు అయిదు గలవు. ఆ సృష్టిలో వర్తమానకాల దేవత మొదలగు దేవతలు కీర్తించబడినారు. ఈ సృష్టి చక్రము నివృత్తి (చుట్టూ తిరుగుట రూపమని పండితులు చెప్పుచున్నారు. పీతామహునిచే అధిష్టించబడియున్న ఈ ధామము సుందరమైనది. బ్రహ్మయందు భక్తిగల మానవులు పొందదగిన ధామము ఇదియే. ఈ ధామము పితామహభక్తులకు సాలోక్యము మొదలైన ముక్తులను ఇచ్చును, మహేశ్వరునితో ఆరంభమైన ఈ నాలుగు చక్రములను కూడ గౌణీవృత్తి (ముఖ్యార్థము కానిది) చే ఓంకారము నిర్దేశించును. ఓ మునీ! వేదములలో కీర్తింపబడిన వైభవము గల ఈ జగచ్చ క్రమును వేదము పంచారచక్రమని స్తుతించుచున్నది. శంభుని శక్తియొక్క విజృంభణ మాత్రమే అనదగిన ఈ జగత్తు అనే ఒకే ఒక చక్రమునకు సృష్టి మొదలైన అయిదు అవయవములు ఉండుటచే, ఇది పంచార (ఐదు ఆకులు గల) చక్రమని చెప్పబడుచున్నది.

అలాతచక్రభ్రమివదవిచ్ఛిన్నలయోదయమ్।
పరతో వర్తతే యస్మాత్తస్మాచ్చ క్రమితీరితమ్ ॥
సృష్ట్యాదిపృథుసృష్టిత్వాత్పృథుత్వేనోపదృశ్యతే।
హిరణ్మయస్య దేవస్య శంభోరమితతేజసః ॥
శక్తికార్యమిదం చక్రం హిరణ్య జ్యోతిరాశ్రితమ్।
సలిలేనావృతమిదం సలిలం వహ్నినాఽవృతమ్ ॥
ఆవృతో వాయునా వహ్నిరాకాశేనావృతం మహత్।
భూతాదినా తథాకాశో భూతాదిర్మహతాఽవృతః ॥
అవ్యక్తేనావృతస్తద్వన్మహానిత్యేవమాస్తికైః।
బ్రహ్మాండమితి సంప్రోక్తమాచార్యైర్మునిసత్తమ ॥
ఉక్తాని సప్తావరణాన్యస్య విశ్వస్య గుప్తయే।
చక్రాద్దశగుణాధిక్యం సలీలస్య విధీయతే ॥
ఉపర్యుపరి చాన్యోన్యమేవం దశగుణాధికమ్।
బ్రహ్మాండమితి విజ్ఞేయం తద్విజైర్మునినాయక ॥
ఇమమర్థమురీకృత్య చక్రసామీప్యవర్తనాత్।
సలిలస్య చ తన్మధ్యే ఇతి ప్రాహ శ్రుతిస్స్వయమ్ ॥
అనుగ్రహతిరోభావసంహృతిస్థితిసృష్టిభిః।
కరోత్యవిరతం లీలామేకశ్శక్తియుతశ్శివః।
బహునేహ కిముక్తేన మునే సారం వదామి తే।
శివ ఏవేదమఖిలం శక్తిమానితి నిశ్చితమ్ ॥
ఇతి శ్రీ శివమహాపురాణే కైలాససంహితాయాం ఉపాసనామూర్తివర్ణనం
నామ పంచదశోఽధ్యాయః॥

ఈ సంసారము నిప్పు కొరివిని గిర గిర త్రిప్పినప్పుడు కొనవచ్చే చక్రము వలె సృష్టిలయముల మధ్యలో నిరంతరముగా తిరుగుచుండుటచే దీనికి చక్రమను పేరు వచ్చినది. ఈ సృష్టి అతిశయించిన విస్తారము కలదగుటచే ఆ విధముగనే పృథివీరూపములో దర్శనమిచ్చుచున్నది. ఇందు వలననే పృథు ( అధిక ప్రయోజనము నిచ్చునది) అను పేరు దానికి కలిగినది. ప్రకాశస్వరూపుడు, మహాతేజశ్శాలి అగు శంభుని శక్తినుండి ఈ జగత్తు అనే చక్రము పుట్టినది. జ్యోతిస్వరూపుడగు హిరణ్యగర్భునియందు ఆశ్రయమును పొందియున్న ఈ జగత్తు నీటిచే చుట్టువారబడియున్నది. ఆ నీరు అగ్నిచే చుట్టువారబడి యున్నది {, ). అగ్ని వాయువుచే, విస్తారమగు ఆ వాయువు ఆకాశముచే, ఆకాశము అహంకారముచే, అహంకారము మహత్తత్త్వముచే ఆవరింపబడియున్నవి. ఓ మహర్షీ! అదే విధముగా మహత్తత్త్వము అవ్యక్తము (ప్రకృతి) చే ఆవరింపబడియున్నదని ఆస్తికులగు ఆచార్యులు ఈ విధముగా విశాలమగు బ్రహ్మాండమును వర్ణించియున్నారు. ఈ జగత్తుయొక్క రక్షణ కొరకై ఏడు ఆవరణలు ఉన్నవని చెప్పబడినది. ఈ జగచ్చ క్రము కంటే నీరు పది రెట్లు అధికముగా నున్నది. ఓ మహర్షీ! ఇదే విధముగా పైకిపోయే కొలదీ తత్త్వములన్నియు ఒకదానికంటే మరియొకటి పది రెట్లు ఆధిక్యమును కలిగియున్నవనీ విద్వాంసులు తెలియవలెను. బ్రహ్మాండము ఈ విధముగా చక్రము వలె తిరుగుచున్నది. ఈ విషయమునంతనూ మనసులోనిడుకొనియే బ్రహ్మాండచక్రము నీటికి సమీపములో, అనగా నీటియందు ఉండుటచే(?) వేదము స్వయముగా "సలీలస్య చ తన్మధ్యే ( బ్రహ్మాండము నీటికి మధ్యలో గలదు)' అని వర్ణించి యున్నది. సృష్టి, స్థితి, లయము (కార్యము కారణములో లయమగుట), తిరో భావము (కారణ రూపము కూడ లయమగుట), అనుగ్రహము (మరల సృష్టిని సదాశివుడు అనుగ్రహించుట) అనే కార్యములను శక్తితో కూడియున్న శివుడు ఒక్కడే నిరంతరముగా చేయుచూ, లీలను నెరపుచున్నాడు. ఓ మునీ! ఇన్ని మాటలేల? నీకు సారమును చెప్పెదను. ఈ సర్వజగత్తు శక్తితో కూడియున్న శివుడు మాత్రమే అని నిశ్చయించ బడినది.

శ్రీశివమహాపురాణములోని కైలాససంహితయందు శివుని ఉపాసనామూర్తులను నిరూపించే పదునైదవ అధ్యాయము ముగిసినది.

## 16 – శివతత్త్వముల వర్ణనము

**సూత ఉవాచ:-**

శ్రుత్వోపదిష్టం గురుణా వేదార్థం మునిపుంగవః।
పరమాత్మని సందిగ్ధం పరిపప్రచ్ఛ సాదరమ్ ॥

సూతుడు ఇట్లు పలికెను –

శివునిచే ఉపదేశింపబడిన వేదార్థమును విని ఆ మహర్షి పరమాత్మ విషయములో తనకు గల సందేహమును సాదరముగా ఇట్లు ప్రశ్నించెను.

**వామదేవ ఉవాచ :-**

జ్ఞానశక్తిధర స్వామిన్ పరమానందవిగ్రహ।
ప్రణవార్థామృతం పీతం శ్రీముఖాబ్జాత్పరిస్రుతమ్ ॥
దృఢప్రజ్ఞశ్చ జాతోఽస్మి సందేహో విగతో మమ।
కించిదన్యన్మహాసేన పృచ్ఛామి త్వాం శృణు ప్రభో ॥
సదాశివాదికీటాంతరూపస్య జగతః స్థితిః।
స్త్రీ పుంరూపేణ సర్వత్ర దృశ్యతే న హి సంశయః ॥
ఏవం రూపస్య జగతః కారణం యత్సనాతనమ్।
స్త్రీ రూపం తత్కిమాహోస్విత్పురుషో వా నపుంసకమ్ ॥
ఉత మిశ్రం కిమన్యద్వా న జాతస్తత్ర నిర్ణయః।
బహుధా వదంతీహ విద్వాంసశ్శాస్త్ర మోహితాః ॥
జగత్సృష్టివిధాయిన్యః శ్రుతయో జగతా సహ।
విష్ణుబ్రహ్మాదయో దేవాస్సిద్ధాశ్చ న విదంతి హి ॥
యథైక్యభావం గచ్ఛేయురేతదన్యచ్చ వేదయ।
జానామీతి కరోమీతి వ్యవహారః ప్రదృశ్యతే ॥
స హి సర్వాత్మసంసిద్ధో వివాదో నాత్ర కస్యచిత్।
సర్వదేహేంద్రియమనో బుద్ధ్యహంకారసంభవః ॥
ఆహోస్విదాత్మనో రూపం మహానత్రాపి సంశయః।
ద్వయమేతద్ధి సర్వేషాం వివాదాస్పదమద్భుతమ్ ॥
ఉత్పాట్యాజ్ఞానసంభూతం సంశయాఖ్యం విషద్రుమమ్।
శివాద్వైతమహాకల్పవృక్షభూమిర్యథా భవేత్ ॥
చిత్తం మమ యథా దేవ బోధ్యో ఽ స్మి కృపయా తవ।
కృపాతస్తవ దేవేశ దృఢజ్ఞానీ భవామ్యహమ్ ॥

వామదేవుడు ఇట్లు పలికెను –

జ్ఞానశక్తిని ధరించియున్న ఓ కుమారస్వామీ! నీవు ఆనందస్వరూపుడవు. శోభాయుతమగు నీ ముఖపద్మమునుండి జాలువారిన ఓంకారార్థము అనే అమృతమును నేను పానము చేసితిని. నాకు దృడమైన జ్ఞానము కలిగినది. నో సందేహము తొలగి పోయినది. ఓ మహాసేనాపతీ! నేను నిన్ను మరియొక ప్రశ్నను అడిగెదను. ప్రభూ! వినుము. సదాశివునితో మొదలిడి కీటమువరకు గల జగత్తులోని సర్వప్రాణులు స్త్రీ పురుషరూపములలో కనబడుచున్నవనుటలో సందేహము లేదు, ఈ రూపములలో కానవచ్చే జగత్తునకు కారణమైన సనాతనతత్త్వము స్త్రీయా? పురుషుడా? లేక నపుంసకుడా? లేక, వీటి కలయికయగు మరియొకటీయా? ఈ విషయములో నాకు నిర్ణయము కలుగకున్నది. శాస్త్ర ములచే మోహితులై యున్న పండితులు ఈ విషయములో పలురకముల వాదవివాదములను చేయుచున్నారు. జగత్తులోని జనులు, జగత్తుయొక్క సృష్టిని బోధించే శ్రుతులు, విష్ణువు బ్రహ్మ మొదలగు దేవతలు మరియు సిద్ధులు కూడ దీనిని తెలియకున్నారు. ఈ వాదములన్నియు ఏ సత్యమునందు విలీనమగునో, ఆ సత్యమును తెలుపుడు చేయుము. "నేను తెలుసుకొనుచున్నాను, నేను చేయుచున్నాను' అనే లోకవ్యవహారము కానవచ్చుచున్నది. ఈ అనుభవము అందరికీ సమముగనే యున్నది. దీని విషయములో ఎవరికైననూ వివాదము లేదు. ఆత్మ యనగా సర్వ ప్రాణులయొక్క దేహము, ఇంద్రియములు, మనస్సు, బుద్ధి, అహంకారము అనునవియేనా? లేక, ఆత్మయొక్క గొప్ప స్వరూపము ఒకటి గలదా? అను విషయములో కూడ నాకు సంశయము గలదు. ఈ రెండు అంశములు సర్వులకు వివాదాంశములుగా నుండుట చాల అద్భుతము, ], ఓ దేవా! అజ్ఞానమునుండి పుట్టే సంశయము అనే విషపు చెట్టును పీకివేసి, నా మనస్సు శివాద్వైతమనే గొప్ప కల్పవృక్షముయొక్క నివాసస్థానము అగునట్లుగా నీవు దయచేసి నాకు బోధించుము. ఓ దేవదేవా! నీ దయ వలన నేను దృఢమగు జ్ఞానము గలవాడను అగుదును.

**సూత ఉవాచ :-**

**శ్రుత్వైవం మునినా పృష్టం వచో వేదాంతనిర్వృతమ్।**
**రహస్యం ప్రభురాహేదం కించిత్స్మితాననః ॥**

ఈ విధముగా వేదాంతవిషయములతో నిండియున్న మహర్షియొక్క ప్రశ్నను విని ఆ ప్రభువు చిరునవ్వుతో వికసించిన మోము గలవాడై ఆ వేదాంతరహస్యములనీ విధముగా చెప్పెను.

**బ్రహ్మణ్య ఉవాచ :-**

**ఏతదేవ మునే గుహ్యం శివేన పరిభాషితమ్।**
**అంబాయాః శృణ్వతో దేవ్యా వామదేవ మయాపి హి ॥**
**తస్యాః స్తన్యం తదా పీత్వా సంతృప్తోఽస్మి ముహుర్ముహుః।**
**శ్రుతవాన్నిశ్చలం తద్వై నిశ్చితం మే విచారితమ్ ॥**
**తత్తే వదామి దయయా వామదేవ మహామునే।**
**మహద్గుహ్యం చ పరమం సుత త్వం శృణు సాంప్రతమ్ ॥**

కర్మాస్తి తత్త్వాదారభ్య శాస్త్ర వాదస్సువిస్తరః।
యథావివేకం శ్రోతవ్యో జ్ఞానినా జ్ఞానదో మునే ॥
త్వయోపదిష్టా యే శిష్యాస్తత్ర కో వా భవత్సమః।
కాపిలాదిషు శాస్త్రేషు భ్రమంత్యద్యాపి తేఽ ధమాః ॥
తే శప్తా మునిభిష్షడ్భిశ్శివనిందాపరాః పురా।
న శ్రోతవ్యా హి తద్వార్తా తే ఽన్యథావాదినో యతః ॥
అనుమాన ప్రయోగస్యాప్యవకాశో న విద్యతే।
పంచావయవయుక్తస్య స తుధూమస్య దర్శనాత్ ॥
పర్వతస్యాగ్నిమద్భావం వదంత్య త్రాపి సువ్రత।
ప్రత్యక్షస్య ప్రపంచస్య దర్శనాలంబనం త్వతః ॥
జ్ఞాతవ్యః పరమేశానః పరమాత్మా న సంశయః।
స్త్రీ పుంరూపమయం విశ్వం ప్రత్యక్షేణైవ దృశ్యతే ॥
షట్ కోశరూపః పిండో హి తత్ర చాద్యత్రయం భవేత్।
మాత్రంశజం పునశ్చాన్యత్పిత్రంశజమితి శ్రుతిః ॥

సుబ్రహ్మణ్యస్వామి ఇట్లు పలికెను -

ఓ మునీ! ఇదే రహస్యమును శివుడు పార్వతీమాత వినుచుండగా చెప్పెను. ఓ వామదేవా! ఆ సమయములో ఆమెయొక్క స్తన్యమును పలుమార్లు త్రాగి సంతృప్తిని చెందియున్న నేను కూడా నిశ్చలముగానుండి ఉపదేశమును వినియుంటిని. దాని వలన నాకు జ్ఞాననిష్ఠ కలిగినది. ఓ వామదేవ మహర్షీ! నేను ఆ విషయమును మాత్రమే దయతో నీకు చెప్పెదను. ఓ కుమారా! ఆ పరమతత్త్వము గొప్ప రహస్యము. దానిని ఇప్పుడు నీవు వినుము. ఓ మునీ! ఫలమునిచ్చే కర్మ గలదు అనే తత్త్వముతో నారంభించి శాస్త్రములలో విస్తారమగు చర్చలు గలవు. జ్ఞానదాయకమగు మీమాంసను జ్ఞాని వివేకపూర్వకముగా శ్రవణము చేయవలెను. నీవు ఉపదేశించిన శిష్యులలో నీతో సమమైన వాడు ఎవడు గలడు? ఆ అధములు ఈ నాటికీ కాపిలసాంఖ్యము మొదలగు శాస్త్ర ములయందు భ్రమించుచున్నారు. శివనిందయందు ఆసక్తి గల ఆ శిష్యులను పూర్వము ఆరుగురు మహర్షులు శపించినారు. వారు అసత్యవాదులు గనుక, వారి ప్రసంగమును వినరాదు. ఈ విషయములో అనుమాన, ప్రమాణము (ఒక వస్తువును చూచి దానితో సంబధమై యుండే మరియొక వస్తువుయొక్క ఉనికిని నిశ్చయించుట) ను వినియోగించి నిశ్చయించే అవకాశము లేదు. కొండపై పొగను చూచి నిప్పు ఉన్నదని నిశ్చయించుట అనుమానమనబడును. ఓ గొప్ప వ్రతము గలవాడా! ఈ అనుమానమునందు ప్రతిజ్ఞ, హేతువు, ఉదాహరణము, ఉపనయనము మరియు నిగమనము అనే అయిదు అంశములు ఉండును. మనమీ ప్రపంచమును- కంటితో చూచి తెలియగలుచున్నాము గనుక, అది ప్రత్యక్ష ప్రమాణగమ్యము ఆగుచునే యున్నది. సర్వమునకు ఆత్మయగు పరమేశ్వరుని తెలియవలసిన ఆవశ్యకత నిశ్చయముగా గలదు. ఈ జగత్తులోని ప్రాణులు స్త్రీ మరియు పురుషరూపములో గలరని మనకు ప్రత్యక్షముగా తెలియుచునే యున్నది.

పిండమునందు ఆరు కోశములు గలవనియు, వాటిలో మూడు తల్లియొక్క అంశనుండి పుట్టినవనియు, మిగిలిన మూడు తండ్రియొక్క అంశనుండి పుట్టుననియు శ్రుతి చెప్పుచున్నది.

**ఏవం సర్వశరీరేషు స్త్రీ పుంభావవిదో జనాః।**
**పరమాత్మన్యపి మునే స్త్రీ పుంభావం విదుర్బుధాః ॥**
**సచ్చిదానందరూపత్వం వదతి బ్రహ్మణః శ్రుతిః।**
**అసన్నివర్తకశ్శబ్దస్సదాత్మేతి నిగద్యతే ॥**
**నివర్తనం జడత్వస్య చిచ్ఛబ్దేన విధీయ।**
**త్రిలింగవల్త్ సచ్ఛబ్దః పురుషో ఽ త్ర విధీయతామ్ ॥**
**ప్రకాశవాచీ స భవేత్స్వప్రకాశ ఇతి స్ఫుటమ్।**
**జ్ఞానశబ్దస్య పర్యాయశ్చిచ్ఛబ్దః స్త్రీ త్వమాగతః ॥**
**ప్రకాశశ్చిచ్చ మిథునం జగత్కారణతాం గతే।**
**సచ్చిదాత్మన్యపి తథా జగత్కారణతాం గతే ॥**
**ఏకత్రై వ శివశ్శక్తిరితి భావో విధీయతే।**
**తైలవర్త్యాదిమాలిన్యాత్ప్రకాశస్యాపి వర్తతే ॥**
**మాలిన్యమశివత్వం చ చితాగ్న్యాదిషు దృశ్యతే।**
**ఏవం నివర్తకత్వేన శివత్వం శ్రుతిచోదితమ్॥**
**జీవాశ్రితాయాశ్చిచ్ఛక్తేర్దౌర్బల్యం విద్యతే సదా।**
**తన్నివృత్త్యర్థమేవాత్ర శక్తిత్వం సార్వకాలికమ్ ॥**
**బలవాన్ శక్తిమాంశ్చేతి వ్యవహారః ప్రదృశ్యతే।**
**లోకేవేదే చ సతతం వామదేవ మహామునే ॥**
**ఏవం శివత్వం శక్తిత్వం పరమాత్మని దర్శితమ్।**
**శివశక్త్యోస్తు సంయోగాదానందస్సతతోదితః ॥**

ఓ మునీ! ఈ విధముగా శరీరములన్నింటియందు స్త్రీ పురుషలక్షణములను చూచి విద్వాంసులగు జనులు పరమాత్మయందు కూడా స్త్రీ పురుషభేదమును భావన చేయుచున్నారు. బ్రహ్మ సచ్చిదానందరూపమని వేదము చెప్పుచున్నది. సత్ అను పదము ఆత్మయందు అభావము (లేకుండుట) ను త్రోసిపుచ్చును. కావుననే, ఉనికి ఆత్మయే (ఆత్మా సత్) అని చెప్పబడుచున్నది. ఆత్మయందు జడత్వమును చిత్ అను శబ్దము త్రోసిపుచ్చుచున్నది. సత్ అను శబ్దము మూడు లింగములయందు గలదు. కాని ఈ సందర్భములో అది పురుషుని బోధించును (26). చిత్ అనగా ప్రకాశము అను అర్థము గలదు. కావున, ఆత్మ స్వయంప్రకాశమని స్పష్టమగుచున్నది. జ్ఞానము అనే అర్థము గల చిత్ స్త్రీ లింగశబ్దము (27). ప్రకాశము, చైతన్యము అనే జంట జగత్తునకు కారణమగుచున్నది. కావున, సచ్చిదాత్మా ఈ విధముగా జగత్కారణమగు చున్నది (28). ఒకే ఆత్మతత్త్వమునందు శివుడు మరియు శక్తి అనే రెండు భావములను శ్రుతి బోధించుచున్నది. నూనె, వత్తి మొదలగు వాటి మాలిన్యము వలన

ప్రకాశమునకు కూడ మాలిన్యము గలదు. శ్మశానాగ్ని మొదలగు వాటియందు ప్రకాశమునకు అమంగళకరత్వము మనకు తెలియుచునే యున్నది. ఈ లక్షణములను త్రోసిపుచ్చి వేదము భగవానునియందు మంగళకరత్వమును బోధించుచున్నది. (29,30). జీవునకు ఆశ్రయమైన చైతన్యశక్తి సర్వదా దుర్బలముగానిండును. మోక్షమనగా ఆ దౌర్బల్యమునకు అతీతముగా సర్వకాలములయందు శక్తిని కలిగియుండుటయే గదా! (31) ఓ వామదేవ మహర్షీ! లోకమునందు మరియు వేదమునందు బలవంతుడు మరియు శక్తిమంతుడు అను వ్యవహారము సర్వకాలములలో గలదు (32). అదే విధముగా, పరమాత్మయందు శివశక్తితత్త్వములు రెండు గలవని వేదమునందు నిరూపించబడినది. సర్వదా శివశక్తుల సమ్మేళనముచే ఆనందము పుట్టును.

**అతో మునే తముద్దిశ్య మునయః క్షీణకల్మషాః।**
**శివే మనస్సమాధాయ ప్రాప్తాశ్శివమనామయమ్ ॥**
**సర్వాత్మత్వం తయోరేవం బ్రహ్మేత్యుపనిషత్సు చ।**
**గీయతే బ్రహ్మశబ్దేన బృంహిధాత్వర్థగోచరమ్ ॥**
**బృంహణత్వం బృహత్త్వం చ సదా శంఖ్యాఖ్యవిగ్రహే।**
**పంచబ్రహ్మమయే విశ్వప్రతీతిర్బ్రహ్మశబ్దితా ॥**
**ప్రతిలోమాత్మకం హంసే వక్ష్యామి ప్రణవోద్భవమ్।**
**తవ స్నేహాద్వామదేవ సావధానతయా శృణు ॥**
**వ్యంజనస్య సకారస్య హకారస్య చ వర్జనాత్।**
**ఓమిత్యేవ భవేత్ స్థూలో వాచకః పరమాత్మనః ॥**
**మహామంత్రస్స విజ్ఞేయో మునిభిస్తత్త్వదర్శిభిః।**
**తత్ర సూక్ష్మో మహామంత్రస్తదుద్ధారం వదామి తే ॥**
**ఆద్యే త్రిపంచరూపే చ స్వరే షోడశకే త్రిషు।**
**మహామంత్రో భవేదాదౌ ససకారో భవేద్యదా ॥**
**హంసస్య ప్రతిలోమస్స్యాత్సకారార్థశ్శివస్స్మృతః।**
**శక్త్యాత్మకో మహామంత్రవాచ్యస్స్యాదితి నిర్ణయః ॥**
**గురూపదేశకాలే తు సోహం శక్త్యాత్మకశ్శివః।**
**ఇతి జీవపరో భూయాన్మహామంత్రస్తదా పశుః ॥**
**శక్త్యాత్మకశ్శివాంశశ్చ శివైక్యాచ్ఛివసామ్యభాక్।**
**ప్రజ్ఞానం బ్రహ్మవాక్యే తు ప్రజ్ఞానార్థః ప్రదర్శితః ॥**
**ప్రజ్ఞానశబ్దశ్చైతన్యపర్యాయస్స్యాన్న సంశయః।**
**చైతన్యమాత్మేతి మునే శివసూత్రం ప్రవర్తితమ్ ॥**

ఓ మునీ! కావుననే, తొలగిపోయిన పాపములు గల మహర్షులు శివునియందు మనస్సును ఏకాగ్రము చేసి, ఆయనను ఉద్దేశించి తపస్సును చేసి, దోషరహితమైన శివస్థానమును పొందిరి (34). ఈ విధముగా శివపార్వతుల

సర్వాత్మభావము (సర్వమునకు ఆత్మయై ఉండుట) ను ఉపనిషత్తులు బ్రహ్మశబ్దముచే ప్రతిపాదించుచున్నవి. ఈ బ్రహ్మశబ్దము బృంధాతువునుండి పుట్టినది. ఆ ధాతువునకు వ్యాపకత్వము, విశాలత్వము అను అర్థములు గలవు. కావున ఆ ధాతువునుండి పుట్టిన బ్రహ్మ శబ్దము ఆ రెండు అర్థములను నిత్యము కలిగియున్న శంభుని బోధించును. సద్యోజాతాది పంచబ్రహ్మలతో కూడియున్న శంభుని మూర్తిని సర్వదా బ్రహ్మశబ్దము బోధించును. అట్టి శంభునియందు మాత్రమే ఈ జగత్తు భాసించుచున్నది (35,36). ఓ వామదేవా! హంస శబ్దమును తల్లక్రిందులుగా ఉచ్చరించినప్పుడు ఓంకారము పుట్టిన విధమును గురించి నీయందు నాకు గల ప్రేమచే చెప్పుచున్నాను. సావధానముగా వినుము (37). సోహమ్ నుండి సకారహకారములనే హల్లులను తీసివేసినచో ఓమ్ మిగలును. ఈ స్థూలమగు ఓంకారము పరమాత్మను బోధించును (38). ఇది మహామంత్రమని తత్త్వవేత్తలగు మునులు తెలియదగును. ఇంతేగాక, హంసయందు సూక్ష్మమగు మహామంత్రము కూడ గలదు. దాని స్వరూపమును నీకు నేను చెప్పుచున్నాను (39). సకారము, విసర్గ (పదునారవ అచ్చు), అకారము (మొదటి అచ్చు), హకారము మరియు అనుస్వారము (పదునైదవ అచ్చు) కలిసి సో 5 హమ్ (సః అహమ్) అనే మహామంత్రము ఏర్పడినది (40). ఇది హంసః అను శబ్దమునకు తల్లక్రిందులుగా నున్నది. దీనిలో సకారము శివుని బోధించును. ఈ మహామంత్రము శక్తిస్వరూపుడగు పరమాత్మను బోధించునని నిర్ణయము చేయబడినది (41). గురువు ఉపదేశించిన కాలములో సోऽహమ్ అను మహామంత్రము జీవరూపములోనున్న శక్తిస్వరూపుడగు శివుని బోధించును. అపుడు జీవుడు శక్తిస్వరూపుడు మరియు శివాంశ గలవాడై శివునితో ఐక్యమును పొంది, ఆ కారణముగా శివునితో సమానుడగును. ప్రజ్ఞానం బ్రహ్మ అను మహావాక్యములో ప్రజ్ఞానశబ్దమునకు చైతన్యము అని యర్థము అనుటలో సందేహము లేదు. ఓ మునీ! చైతన్యము ఆత్మయేనను శివసూత్రము దీనినుండియే ప్రవర్తిల్లినది.

చైతన్యమితి విశ్వస్య సర్వజ్ఞానక్రియాత్మకమ్।
స్వాతంత్ర్యం తత్స్వభావో యస్స ఆత్మా పరికీర్తితః ॥
ఇత్యాది శివసూత్రాణాం వార్తికం కథితం మయా।
జ్ఞానం బంధ ఇతీదం తు ద్వితీయం సూత్రమీశితుః ॥
జ్ఞానమిత్యాత్మనస్తస్య కించిత్ జ్ఞానక్రియాత్మకమ్।
ఇత్యాహాద్యపదేశేశః పశువర్గస్య లక్షణమ్ ॥
ఏతద్ద్వయం పరాశక్తేః ప్రథమం స్పందతాం గతమ్।
ఏతామేవ పరాం శక్తిం శ్వేతాశ్వతరశాఖినః ॥
స్వాభావికీ జ్ఞానబలక్రియా చేత్యస్తువన్ముదా।
జ్ఞానక్రియేచ్ఛారూపం హి శంభోర్దృష్టిత్రయం విదుః ॥
ఏతన్మనోమధ్యగం సదింద్రియజ్ఞానగోచరమ్।
అనుప్రవిశ్య జానాతి కరోతి చ పశుస్సదా ॥

తస్మాదాత్మన ఏవేదం రూపమిత్యేవ నిశ్చితమ్।
ప్రపంచార్థం ప్రవక్ష్యామీ ప్రణవైక్యప్రదర్శనమ్ ॥
ఓమితీదం సర్వమితి శ్రుతిరాహ సనాతనీ।
తస్మాద్వేతీత్యుపక్రమ్య జగత్సృష్టిః ప్రకీర్తితా ॥
తస్యాః శ్రుతేస్తు తాత్పర్యం వక్ష్యామి శ్రూయతామిదమ్।
తవ స్నేహాద్వామదేవ వివేకార్థవిజృంభితమ్ ॥

ఈ జగత్తులోని క్రియాశక్తి జ్ఞానశక్తులు అన్నియు చైతన్యమే. స్వాతంత్ర్యము (మోక్షము) దాని స్వరూపము. అదియే ఆత్మయని కీర్తించబడుచున్నది (45). ఈ విధముగా నేను శివసూత్రమునకు వార్తికమును చెప్పియున్నాను. జ్ఞానం బంధః (జ్ఞానమే బంధము) అనునది రెండవ శివసూత్రము (46). జీవులకు గల జ్ఞానక్రియాశక్తులు అల్పములు మాత్రమేనను జీవలక్షణమును ఈ సూత్రములోని మొదటి పదము ( జ్ఞానము) లో శివుడు నిర్దేశించినాడు (47). ఈ జ్ఞానక్రియాశక్తులు రెండు పరాశక్తి యొక్క మొట్టమొదటి చలనము మాత్రమే. స్వాభావికీ జ్ఞానబలక్రియా చ (జ్ఞానక్రియాశక్తులు ఆ పరాశక్తియొక్క స్వరూపములు) అను మంత్రములో శ్వేతాశ్వతరశాఖాధ్యాయులగు ఋషులు ఈ పరాశక్తిని మాత్రమే ఆనందముతో స్తుతించినారు. జ్ఞానశక్తి, క్రియాశక్తి, ఇచ్ఛాశక్తి అనునవి శంభుని మూడు కన్నులు అని మహర్షులు చెప్పుచున్నారు (48,49), ఈ మూడు శక్తులు మనస్సులో మరియు తద్ద్వారా ఇంద్రియములలో ప్రవేశించి ఉద్దీపింపజేయుట చేతనే వాటికి జ్ఞానక్రియాశక్తులు ఏర్పడినవి. అందువలననే, జీవుడు సర్వకాలములలో జ్ఞానేంద్రియముల ద్వారా తెలుసుకొని, కర్మేంద్రియముల ద్వారా పనులను చేయుచున్నాడు (50). కావున, ఈ రెండు శక్తులు ఆత్మయొక్క స్వరూపము మాత్రమేనని నిశ్చయించబడినది. నేను ఇప్పుడు ప్రపంచస్వరూపమును, అది ఓంకారములో విలీనమయ్యే విధానమును వివరించెదను (51). ఓమితీదం సర్వమ్ (ఈ సర్వజగత్తు ఓంకారమే) అని సనాతనమగు వేదవాక్కు బోధించుచున్నది. తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశసంభూతః (ఆ ఈ ఆత్మనుండి ఆకాశము పుట్టినది) అని వేదము జగత్తు సృష్టించబడిన విధమును చెప్పుచున్నది (52), ఓ వామదేవా! నీయందలి ప్రేమచే నిత్యానిత్యవస్తువివేకముయొక్క సారముతో నిండియున్న ఆ వేదవాక్యముయొక్క తాత్పర్యమును బోధించెదను. దీనిని వినుము.

శివశక్తిసమాయోగః పరమాత్మేతి నిశ్చితమ్।
పరాశక్తేస్తు సంజాతా చిచ్ఛక్తిస్తు తదుద్భవా ॥
ఆనందశక్తిస్తజ్జా స్యాదిచ్ఛాశక్తిస్తదుద్భవా।
జ్ఞానశక్తిస్తతో జాతా క్రియాశక్తిస్తు పంచమీ।
ఏతాభ్య ఏవ సంజాతా నివృత్త్యాద్యాః కలా మునే ॥
చిదానందసముత్పన్నౌ నాదబిందూ ప్రకీర్తితౌ।
ఇచ్ఛాశక్తేర్మకారస్తు జ్ఞానశక్తేస్తు పంచమః ॥
స్వరః క్రియాశక్తిజాతో హ్యకారస్తు మునీశ్వర।
ఇత్యుక్తా ప్రణవోత్పత్తిః పంచబ్రహ్మోద్భవం శృణు ॥
శివాదీశాన ఉత్పన్నస్తతస్తత్పురుషోద్భవః।
తతో ఘోరస్తతో వామస్సద్యోజాతోద్భవస్తతః ॥
ఏతస్మాన్మాతృకాదష్టత్రింశన్మాతృసముద్భవః।
ఈశానాచ్ఛాంత్యతీతాఖ్యా కలా జాతాఽథ పూరుషాత్।
ఉత్పద్యతే శాంతికలా విద్యాఽఘోరసముద్భవా ॥
ప్రతిష్ఠా చ నివృత్తిశ్చ వామసద్యోద్భవే మతే।
ఈశాచ్చిచ్ఛక్తిముఖతో విభోర్మిథునపంచకమ్ ॥
అనుగ్రహాదికృత్యానాం హేతుః పంచకమిష్యతే।
తద్విద్భిర్మునిభిః ప్రజ్ఞైర్వరతత్త్వ ప్రదర్శిభిః ॥
వాచ్యవాచకసంబంధాన్మిథునత్వముపేయుషి।
కలావర్ణస్వరూపేఽస్మిన్ పంచకే భూతపంచకమ్ ॥
వియదాదిక్రమాదాసీదుత్పన్నం మునిపుంగవ।
ఆద్యం మిథునమారభ్య పంచమం యన్మయం విదుః ॥

పరమాత్మయందు శివశక్తుల సమావేశము గలదను విషయము సునిశ్చితము. పరాశక్తి నుండి చైతన్యశక్తి, దానినుండి ఆనందశక్తి, దానినుండి ఇచ్ఛాశక్తి, దానినుండి జ్ఞానశక్తి, దానినుండి అయిదవది యగు క్రియాశక్తి పుట్టినవి. ఓ మునీ! ఈ శక్తులనుండియే నివృత్తి మొదలగు కళలు పుట్టినవి ( 54,55). ఓ మహర్షీ! చైతన్యమునుండి నాదము, ఆనందమునుండి బిందువు, ఇచ్ఛాశక్తినుండి మకారము, జ్ఞానశక్తినుండి అయిదవ అచ్చు అగు ఉకారము, క్రియాశక్తినుండి అకారము పుట్టినవి. ఈ విధముగా ఓంకారముయొక్క ఉత్పత్తిని చెప్పితిని. ఇప్పుడు అయిదుగురు బ్రహ్మల ఉత్పత్తిని గురించి వినుము (56,57). శివునినుండి ఈశానుడు, ఈశానునినుండి తత్పురుషుడు, ఆయననుండి అఘోరుడు, ఆయననుండీ వామదేవుడు, ఆయననుండి సద్యోజాతుడు పుట్టినారు (58). ఈ ఓంకారమనే అక్షరమునుండీ ముప్పది ఎనిమిది మాతృకాక్షరములు, అనగా అయిదు అచ్చులు, ముప్పది మూడు హల్లులు పుట్టినవి. ఈశానునినుండి శాంత్యతీత అనే కళ, తత్పురుషునినుండి శాంతి అనే కళ, అఘోరునినుండి విద్యాకళ, వామదేవునినుండి ప్రతిషా అనే కళ, సద్యోజాతునినుండి నివృత్తి అనే

కళ పుట్టినవని వర్ణించబడినది. ఈశానవిభుని నుండి చిచ్ఛక్తి ద్వారా మిథునపంచకము పుట్టినది (59, 60). అనుగ్రహము మొదలగు జగత్కార్యములకు ఈ అయిదు మిథునములు కారణమగుచున్నారని శివతత్త్వము తెలిసినవారు, గొప్ప బుద్ధిశాలురు, పరతత్త్వమును బోధించుటలో నిపుణులు అగు మునులు చెప్పుచున్నారు (61). వాచ్యవాచకసంబంధముచే వీటికి మిథునత్వము (జంటగా నుండుట) కలిగినది. కళలు, వర్ణములు వీటి రూపములే. అయిదు మహాభూతములు వీటియందే అంతర్గతమగును. ఓ మహర్షీ ! ఆకాశము, వాయువు, అగ్ని, జలము, పృథివి అను క్రమములో ఆ అయిదు భూతములు పుట్టినవి.

**శబ్దైకగుణ ఆకాశశ్శబ్దస్పర్శగుణో మరుత్।**
**శబ్దస్పర్శరూపగుణ ప్రధానో వహ్నిరుచ్యతే ॥**
**శబ్దస్పర్శరూపరసగుణకం సలిలం స్మృతమ్।**
**శబ్దస్పర్శరూపరసగంధాఢ్య పృథివీ స్మృతా ॥**
**వ్యాపకత్వం చ భూతానామిదమేవ ప్రకీర్తితమ్।**
**వ్యాప్యత్వం వైపరీత్యేన గంధాదిక్రమతో భవేత్ ॥**
**భూతపంచకరూపోఽయం ప్రపంచః పరికీర్త్యతే।**
**విరాట్ సర్వసమష్ట్యాత్మా బ్రహ్మాండమితి చ స్ఫుటమ్ ॥**
**పృథివీతత్త్వమారభ్య శివతత్త్వావధి క్రమాత్।**
**నిలీయ తత్త్వసందోహే జీవ ఏవ విలీయతే ॥**
**సంశక్తికః పునస్సృష్టౌ శక్తి ద్వారా వినిర్గతః।**
**స్థూలప్రపంచరూపేణ తిష్ఠత్యాప్రలయం సుఖమ్ ॥**
**నిజేచ్ఛయా జగత్సృష్టముద్యుక్తస్య మహేశితుః।**
**ప్రథమో యః పరిస్పందశ్శివతత్త్వం తదుచ్యతే ॥**
**ఏషైవేచ్ఛాశక్తితత్త్వం సర్వకృత్యానువర్తనాత్।**
**జ్ఞానక్రియాశక్తియుగ్మే జ్ఞానాధిక్యే సదాశివః ॥**
**మహేశ్వరం క్రియోద్రేకే తత్త్వం విద్ధి మునీశ్వర।**
**జ్ఞానక్రియాశక్తిసామ్యం శుద్ధవిద్యాత్మకం మతమ్॥**
**స్వాంగరూపేషు భావేషు మాయాతత్త్వవిభేదధీః।**
**శివో యదా నిజం రూపం పరమైశ్వర్యపూర్వకమ్ ॥**
**నిగృహ్య మాయయా శేషపదార్థగ్రాహకో భవేత్।**
**తదా పురుష ఇత్యాఖ్యా తత్సృష్ట్వేత్య భవచ్ఛ్రు తిః ॥**

ఆకాశమునకు శబ్దము అనే ఒక గుణము, వాయువునకు శబ్దము మరియు స్పర్శ అను రెండు గుణములు, అగ్నికి శబ్దస్పర్శరూపములనే మూడు గుణములు కలవని చెప్పబడినది (64). నీరు శబ్దస్పర్శరూపరసములనే నాలుగు గుణములు కలది అనియు, పృథివి శబ్దస్పర్శరూపరసగంధములనే అయిదు గుణములు కలదియని చెప్పబడినది (65). ఈ విధముగా ఈ క్రమములో

భూతములు వ్యాపకములగుచున్నవి. అనగా, వరుసలో పై భూతముయొక్క గుణము క్రింది భూతములోనికి ప్రసరించును. కావున, పై భూతము వ్యాపకము కాగా, క్రిందిది వ్యాప్యము అగుచుండును (66). ఈ ప్రపంచముయొక్క స్వరూపము ఈ అయిదు భూతములేననీ చెప్పబడినది. సకలబ్రహ్మాండము అనే స్థూలదేహముయొక్క అభిమాని విరాట్ అనబడును (67). పృథివీతత్త్వముతో మొదలిడి శివతత్త్వము వరకు గల తత్త్వసముదాయము బ్రహ్మాండమని స్పష్టమే. వాటిలో క్రిందిది పై దానిలో విలీనము కాగా, అంతమునందు ప్రాణరూపుడగు ఈశ్వరునియందు విలీనమగును (68). మరల ఈ సర్వము మాయాశక్తి నుండి జగద్రూపముగా సకలశక్తులతో ప్రకటమై స్థూలప్రపంచరూపముతో ప్రలయము వరకు నిరాటంకముగా కొనసాగును (69). తన సంకల్పముచే జగత్తును సృష్టించుటకు ఉద్యుక్తుడైన మహేశ్వరుని మొట్టమొదటి చలనమునకు శివతత్త్వము అని పేరు (70). సృష్టికార్యములన్నింటియందు అనువృత్తమయ్యే ఈ ఈశ్వరసంకల్పమే ఇచ్ఛాశక్తి అనే తత్త్వము అగును. జ్ఞానశక్తి, క్రియాశక్తి అనే జంటలో జ్ఞానప్రధానుడు సదాశివుడు (71). ఓ మహర్షీ! క్రియాశక్తి ప్రధానమగు తత్త్వము మహేశ్వరుడని యెరుంగుము. జ్ఞానశక్తి, క్రియాశక్తుల సమానావస్థకు శుద్ధమగు విద్యాతత్త్వము అని పేరు (72). శివుని అంగ భూతములైన సర్వపదార్థములయందు గల భేదబుద్ధికి మాయాతత్త్వమని పేరు. సర్వజగత్తుయొక్క సృష్టిస్థితిలయసమర్థుడగు ఆయన మాయచే తన స్వరూపమునుపసంహరించి సకలపదార్థములను తనలోనికి గ్రహించి యున్న సమయములో పురుషుడనబడును. తత్సృష్ట్వా, తదేవానుప్రావిశత్ (పరమేశ్వరుడు జగత్తును సృష్టించి దానిలోనికి ప్రవేశించెను) అనీ శ్రుతి చెప్పుచున్నది.

**అయమేవ హి సంసారీ మాయయా మోహితః పశుః।**
**శివజ్ఞానవిహీనో హి నానాకర్మవిమూఢధీః ॥**
**శివాదభిన్నం న జగదాత్మానం భిన్నమిత్యపి।**
**జానతోఽస్య పశోరేవ మోహో భవతి న ప్రభోః ॥**
**యథైంద్రజాలికస్యాపి యోగినో న భవేద్భ్రమః।**
**గురుణా జ్ఞాపితైశ్వర్యశ్శివో భవతి చిద్ఘనః ॥**
**సర్వకర్తృత్వరూపా చ సర్వజ్ఞత్వస్వరూపిణీ।**
**పూర్ణత్వరూపా నిత్యత్వవ్యాపకత్వస్వరూపిణీ ॥**
**శివస్య శక్తయః పంచ సంకుచద్రూపభాస్వరాః।**
**అపి సంకోచరూపేణ విభాంత్య ఇతి నిత్యశః ॥**
**పశోః కలాఖ్య విద్యేతి రాగకాలౌ నియ్యత్యపి।**
**తత్త్వపంచకరూపేణ భవత్యత్ర కల్తి సా ॥**
**కించిత్కర్తృత్వహేతుస్స్యాత్కించిత్తత్త్వైకసాధనమ్।**
**సాఽవిద్యా తు భవేద్రాగో విషయేష్వనురంజకః ॥**
**కాలో హి భావాభావానాం భాసానాం భాసనాత్మకః।**
**క్రమావచ్ఛేదకో భూత్వా భూతాదిరితి కథ్యతే ॥**

ఇదం తు మమ కర్తవ్యమిదం నేతి నియామికా।

నియతిస్స్యాద్విభోశ్శక్తిస్తదాక్షేపాత్పతేత్పశుః ॥

ఏతత్పంచకమేవాస్య స్వరూపావరకత్వతః।

పంచకంచుకమాఖ్యాతమంతరంగం చ సాధనమ్ ॥

ఇతి శ్రీశివమహాపురాణే కైలాససంహితాయాం శివతత్త్వవర్ణనం నామ షోడశోఽధ్యాయః ॥

మాయచే మోహితుడై శివజ్ఞానము లేక వివిధకర్మలయందు తగుల్కొనియున్నన మనస్సు గలవాడై ఉండే ఈ జీవుడే సంసారి యనబడును (75). జగత్తు శివునికంటే భిన్నముగా లేదు. తాను శివునికంటే వేరుగా నున్నానని తలపోయు జీవునకు మాత్రమే మోహము గలదు. శివప్రభునకు మోహము లేదు (76). ఐంద్రజాలికునకు గానీ, యోగికి గాని భ్రమ ఉండదు. అదే విధముగా, తాను స్వరూపమునందు ఈశ్వరుడేనని గురువుచే బోధింపబడిన జీవుడు చైతన్యఘనుడగు శివుడు అగును (77). సర్వకర్తృత్వము (సర్వజగత్తునకు కర్తయగుట), సర్వజ్ఞత్వము (సర్వమును తెలిసియుండుట), పూర్ణత్వము (పరిచ్ఛేదములు లేకుండుట), నిత్యత్వము (వినాశము లేకుండుట) మరియు వ్యాపకత్వము (సర్వమునకు అధిష్ఠానమై యుండుట) అను (78) ఐదు శక్తులు శివునకు గలవు. గొప్ప ప్రకాశముగల ఈ శక్తులు ఆయనయందు అణగి మణగి యుండును. అట్లు ఉన్ననూ, అవి సర్వకాలములలో విశేషముగా ప్రకాశించును (79). కళ, విద్య, రాగము, కాలము, నియతి అనే ఐదు తత్త్వములు జీవునియందు ఉండును. ఈ అయిదు తత్త్వములకు 'కలా' అనే పేరు గలదు. అల్పములగు కార్యములను చేయుటకు హేతువు అగు తత్త్వము విద్య యనబడును. అల్పమగు పరిజ్ఞానము కలుగుటకు హేతువు విద్య. రాగము ఇంద్రియసుఖములయందు ఆసక్తిని కలిగించును (80,81), కాలము వస్తువుల ఉనికికి మరియు అభావము (లేకుండుట) నకు క్రమముగా విశేషణమే వాటిని ప్రకాశింపజేస్తూ, భూతాది (సర్వప్రాణులకు ఆదిలో నున్నది) అను పేరును పొందినది (82). ఇది నాకు కర్తవ్యము, ఇది నాకు కర్తవ్యము కాదు అనే విషయమును నియంత్రించునది నియతి. అది శివప్రభుని శక్తి. దానిని ఉల్లంఘించు జీవుడు పతితుడగును (83). ఈ ఐదు జీవుని స్వరూపమును ఆవరించి యుండుటచే, వాటికి పంచకంచుకములు అను పేరు వచ్చెను. జీవునకు అంతరంగసాధనము ఆవశ్యకము.

శ్రీ శివమహాపురాణములోని కైలాససంహితయందు శివతత్త్వములను వర్ణించే పదునారవ అధ్యాయము ముగిసినది.

# 17 – శివాద్వైత జ్ఞానము

**వామదేవ ఉవాచ।**

**నియత్యధస్తాత్ప్రకృతేరుపరిస్థః పుమానితి।**
**పూర్వత్ర భవితా ప్రోక్తమిదానీం కథమన్యథా ॥**
**మాయయా సంకుచద్రూపస్తదాధస్తాదితి ప్రభో।**
**ఇతి మే సంశయం నాథ ఛేత్తుమర్హసి తత్త్వతః ॥**

వామదేవుడు ఇట్లు పలికెను -

ఓ ప్రభూ! ప్రకృతికి క్రింద నియతి, పైన పురుషుడు ఉందురని తమరు ముందుగా నా◌ాకు చెప్పియుంటిరి. కాని, ఇప్పుడు దానికి భిన్నముగా, పురుషుడు మాయచే సంకోచమును పొందిన స్వరూపముగలవాడై ప్రకృతికి క్రింద (వశములో) ఉండునని చెప్పుచున్నారేల? ఓ తండ్రీ! నా ఈ సందేహమును యథార్థముగా నివారించ దగును.

**శ్రీసుబ్రహ్మణ్య ఉవాచ।**

**అద్వైతశైవవాదోఽయం ద్వైతం న సహతే క్వచిత్।**
**ద్వైతం చ నశ్వరం బ్రహ్మాద్వైతం పరమనశ్వరమ్ ॥**
**సర్వజ్ఞస్సర్వకర్తా చ శివస్సర్వేశ్వరోఽగుణః।**
**త్రిదేవజనకో బ్రహ్మా సచ్చిదానందవిగ్రహః ॥**
**స ఏవ శంకరో దేవస్స్వేచ్ఛయా చ స్వమాయయా।**
**సంకుచద్రూప ఇవ సన్ పురుషస్సంబభూవ హ ॥**
**కలాదిపంచకేనైవ భోక్తృత్వేన ప్రకల్పితః।**
**ప్రకృతిస్థః పుమానేష భుంక్తే ప్రకృతిజాన్ గుణాన్ ॥**
**ఇతి స్థానద్వయాంతఃస్థః పురుషో న విరోధకః।**
**సంకుచన్నిజరూపాణాం జ్ఞానాదీనాం సమష్టిమాన్ ॥**
**సత్త్వాదిగుణసాధ్యం చ బుద్ధ్యాదీత్రితయాత్మకమ్।**
**చిత్త ప్రకృతితత్త్వం తదాసీత్సత్త్వాదికారణమ్ ॥**
**సాత్త్వికాదివిభేదేన గుణాః ప్రకృతిసంభవాః।**
**గుణేభ్యో బుద్ధిరుత్పన్నా వస్తునిశ్చయకారిణీ ॥**
**తతో మహానహంకారస్తతో బుద్ధీంద్రియాని చ।**
**జాతాని మనసో రూపం స్యాత్సంకల్పవికల్పకమ్ ॥**
**బుద్ధీంద్రియాణి శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వా చ నాసికా।**
**శబ్దస్స్పర్శశ్చ రూపం చ రసో గంధశ్చ గోచరః ॥**
**బుద్ధీంద్రియాణాం కథితః శ్రోత్రాదిక్రమతస్తతః।**
**వైకారికాదహంకారాత్తన్మాత్రాణ్యబ్రువన్ క్రమాత్ ॥**

శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఇట్లు పలికెను -

ఈ శివాద్వైతసిద్ధాంతము ద్వైతమును లేశమైననూ దరికి చేరనీయదు, ద్వైతము నశించును. అద్వైతపరబ్రహ్మకు వినాశము లేదు (3), శివుడు సర్వము తెలిసినవాడు, సర్వమును సృష్టించువాడు, సర్వమునకు ప్రభువు, నిర్గుణుడు, త్రిమూర్తులకు తండ్రి, పరంబ్రహ్మ స్వరూపుడు మరియు సచ్చిదానందస్వరూపుడు (4) ఆ శంకరదేవుడు తన ఇచ్ఛచే మరియు తన మాయచే తన స్వరూపమును సంకోచము చేసి పురుషుడు అయినాడు (5). ఈ పురుషుడు కళ మొదలగు ఐదు తత్త్వములతో కూడినవాడై, ప్రకృతితో తాదాత్మ్యమును పొంది, ఆ కారణముచే తనయందు భోక్తృత్వమును కల్పించుకొని ప్రకృతియందలి గుణములను అనుభవించుచున్నాడు (6). ఈ విధముగా ఒకే పురుషుడు రెండు ఉపాధులయందు ఉపలభ్యమగుటలో విరో ధమేమియు లేదు. సంకోచమును పొందియున్న జ్ఞానము మొదలైన తన స్వరూపముల సమష్టియే పరమేశ్వరుడు (7). సత్త్వము మొదలగు గుణములనుండి బుద్ధి మొదలైన మూడు తత్త్వములు పుట్టినవి, ప్రకృతినుండి సమష్టిబుద్ధి పుట్టినది. ఆదీ సత్త్వగుణ ప్రధానమైనది. సత్త్వరజస్తమోగుణములు ప్రకృతినుండి పుట్టినవి. ఈ గుణములనుండి నిశ్చయాత్మకమగు బుద్ధి పుట్టినది (8,9). ఆ మహత్తత్త్వమునుండి అహంకారము పుట్టినది. దానినుండి జ్ఞానేంద్రియములు పుట్టినవి. మనస్సు సంకల్పవికల్పాత్మకమైనది (10). చెవి, చర్మము, కన్నులు, నాలుక మరియు ముక్కు అనునవి జ్ఞానేంద్రియములు. శబ్దము, స్పర్శ, రూపము, రసము మరియు గంధము అనునవి క్రమముగా వాటికి గోచరమగు విషయములు (11). పైన పేర్కొనబడిన చెవి మొదలగు జ్ఞానేంద్రియములు క్రమముగా పంచభూతముల తన్మాత్ర (సూక్ష్మవస్థ) లనుండి పుట్టినవి. ఆ తన్మాత్రలు అహంకారమునుండి పుట్టినవి. ఆ అహంకారము కూడ మహత్తత్త్వమునుండి పుట్టియుండుటచే ఒకానొక వికారము (కార్యము) మాత్రమే అగుచున్నది.

**తాని ప్రోక్తాని సూక్ష్మణి మునిభిస్తత్త్వదర్శిభిః।**
**కర్మేంద్రియాణి జ్ఞేయాని స్వకార్యసహితాని చ ॥**
**విప్రర్షే వాక్కరౌ పాదౌ పాయూపస్థౌ చ తత్రియాః।**
**వచనాదానగమనవిసర్గానందసంజ్ఞితాః ॥**
**భూతాదికాదహంకారాత్తన్మాత్రాణ్య భవన్ క్రమాత్।**
**తాని సూక్ష్మణి రూపాణి శబ్దాదీనామితి స్థితిః ॥**
**తేభ్యశ్చాకాశవాయ్వగ్నిజలభూమిజనిః క్రమాత్।**
**విజ్ఞేయా మునిశార్దూల పంచభూతమితీష్యతే ॥**
**అవకాశప్రదానం ఛ వాహకత్వం చ పావనమ్।**
**సంరంభో దారణం తేషాం వ్యాపారాః పరికీర్తితాః ॥**

అవియే సూక్ష్మపంచభూతములని తత్త్వవేత్తలగు మునులు నిర్దేశించుచున్నారు. ఇపుడు కర్మేంద్రియములను మరియు వాటి వాటి కార్యములను తెలియవలసి యున్నది (13). ఓ మహర్షీ! వాక్కు, చేతులు, కాళ్లు, విసర్జనేంద్రియము, జననేంద్రియము అనునవి కర్మేంద్రియములు. మాటలాడుట, పట్టుకొనుట, నడచుట, విసర్జించుట మరియు ఆనందించుట అనునవి క్రమముగా వాటి కార్యములు (14). మహత్తత్త్వమునుండి అహంకారము, దానినుండి పంచతన్మాత్రలు పుట్టినవి. ఈ తన్మాత్రలే శబ్దము మొదలగు అయిదు విషయములయొక్క సూక్ష్మరూపములు. ఈ విధముగా సృష్టి వ్యవస్థ చెప్పబడినది (15). ఓ మహర్షీ! ఆ పంచతన్మాత్రలనుండి క్రమముగా ఆకాశము, వాయువు, అగ్ని, నీరు, పృథివి ఆనే పంచభూతములు పుట్టినవని తెలుసుకొనుము (16). అవకాశమునిచ్చుట, గంధమును ఒకచోటినుండి మరియొక చోటికి మోసుకొని పోవుట, పవిత్రము చేయుట, ప్రవహించుట, మోయుచుండుట అనునవి క్రమముగా వాటి కార్యములని చెప్పబడినవి.

**వామదేవ ఉవాచ।**

**భూతసృష్టిః పురా ప్రోక్తా కలాదిభ్యః కథం పునః।**
**అన్యథా ప్రోచ్యతే స్కంద సందేహోఽత్ర మహాన్మమ ॥**
**ఆత్మతత్త్వమకారస్స్యాద్విద్యా స్యాదుస్తతః పరమ్।**
**శివతత్త్వం మకారస్స్యాద్వామదేవేతి చింత్యతామ్ ॥**
**బిందునాదౌ చ విజ్ఞేయౌ సర్వతత్త్వార్థకావుభౌ।**
**తత్రత్యా దేవతా యాశ్చ తా మునే శృణు సాంప్రతమ్ ॥**
**బ్రహ్మా విష్ణుశ్చ రుద్రశ్చ మహేశ్వరసదాశివౌ।**
**తే హి సాక్షాచ్ఛివస్యైవ మూర్తయః శ్రుతివిశ్రుతాః ॥**
**ఇత్యుక్తం భవతా పూర్వమిదానీముచ్యతే ఽన్యథా।**
**తన్మాత్రేభ్యో భవంతీతి సందేహోఽత్ర మహాన్మమ ॥**
**కృత్వా తత్కరుణాం స్కంద సంశయం ఛేత్తుమర్హసి।**
**ఇత్యాకర్ణ్య మునేర్వాక్యం కుమారః ప్రత్యభాషత ॥**

వామదేవుడు ఇట్లు పలికెను -

ఓ స్కందా! పూర్వము నీవు కళలు మొదలగు వాటినుండి పంచభూతముల ఉత్పత్తిని చెప్పియుంటివి. కానీ, ఇప్పుడు దానికి భిన్నముగా చెప్పుచున్నావు. ఈ విషయములో నాకు పెద్ద సందేహము కలుగుచున్నది (18). ఓ వామదేవా! ఆత్మతత్త్వము అకారమనియు, దాని తరువాత ఉండే ఉకారము విద్యాతత్త్వమనియు, మకరము శివతత్త్వమనియు భావన చేయుము (19). బిందునాదములు అను రెండింటియందు తత్త్వములన్నియు అంతర్గతమగుచున్నవి. ఓ మునీ! దానియందలి దేవతలను గురించి ఇపుడు వినుము (20). వారే బ్రహ్మవిష్ణురుద్రమహేశ్వరసదాశివులు. వారు సాక్షాత్తుగా శివుని స్వరూపములేనని వేదములు ఉద్ఘోషించుచున్నవి (21). పూర్వము నీవు ఈ

విధముగా చెప్పియుంటివి. కాని, దానికి భిన్నముగా పంచభూతములు తన్మాత్రలనుండి పుట్టునని చెప్పటచే నాకు ఈ విషయములో పెద్ద సందేహము కలుగుచున్నది (22). ఓ స్కందా! నీవు నాపై దయచూపి ఈ సంశయమును పోగొట్ట తగుదువు. ఆ మహర్షియొక్క ఈ వచనములను విని కుమారస్వామి ఇట్లు బదులిడెను.

**శ్రీసుబ్రహ్మణ్య ఉవాచ।**

**తస్మాద్వేతి సమారభ్య భూతసృష్టిక్రమో మునే।**
**తచ్ఛృణుష్వ మహాప్రాజ్ఞ సావధానతయాఽఽదరాత్ ॥**
**జాతాని పంచభూతాని కలాభ్య ఇతి నిశ్చితమ్।**
**స్థూలప్రపంచరూపాణి తాని భూతపతేర్వపుః ॥**
**శివతత్త్వాదిపృథ్వ్యంతం తత్త్వానాముదయక్రమే।**
**తన్మాత్రేభ్యో భవంతీతి వక్తవ్యాని క్రమాన్మునే ॥**
**తన్మాత్రాణాం కలానామప్యైక్యం స్యాద్భూతకారణమ్।**
**అవిరుద్ధత్వమేవాత్ర విద్ధి బ్రహ్మవిదాం వర ॥**
**స్థూలసూక్ష్మాత్మకే విశ్వే చంద్రసూర్యాదయో గ్రహాః।**
**సనక్షత్రాశ్చ సంజాతాస్తథాన్యే జ్యోతిషాం గణాః ॥**
**బ్రహ్మవిష్ణుమహేశాదిదేవతా భూతజాతయః।**
**ఇంద్రాదయోఽపి దిక్పాలా దేవాశ్చ పితరోఽసురాః ॥**
**రాక్షసా మానుషాశ్చాన్యే జంగమత్వవిభాగినః।**
**పశవః పక్షిణః కీటా: పన్నగాది ప్రభేదినః ॥**
**తరుగుల్మలతౌషధ్య: పర్వతాశ్చాష్ట విశ్రుతాః।**
**గంగాద్యాస్సరితస్సప్త సాగరాశ్చ మహర్ధయః ॥**
**యత్కించిద్వస్తు జాతం తత్సర్వమత్ర ప్రతిష్ఠితమ్।**
**విచారణీయం సద్బుద్ధ్యా న బహిర్మునిసత్తమ ॥**
**స్త్రీ పుంరూపమిదం విశ్వం శివశక్త్యాత్మకం బుధైః।**
**భవాదృశైరుపాస్యం స్యాచ్ఛివజ్ఞానవిశారదైః ॥**
**సర్వం బ్రహ్మేత్యుపాసీత సర్వం వై రుద్ర ఇత్యపి।**
**శ్రుతిరాహ మునే తస్మాత్స పంచాత్మా సదాశివః ॥**

శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఇట్లు పలికెను -

గొప్ప బుద్ధిశాలి వగు ఓ మునీ! తస్మాద్వా ఏతస్మాదాత్మనః --- అను వాక్యముతో మొదలిడి శ్రుతి పంచభూతముల సృష్టి క్రమమును చెప్పియున్నది. ఆ వివరములను సావధానముగా శ్రద్ధగా వినుము (24). పంచభూతములు కళలనుండి పుట్టినవని నిశ్చయించబడి యున్నది. ఆ పంచభూతములే జగన్నాథుని శరీరమనదగిన ప్రపంచముయొక్క రూపములోనున్నవి (25). ఓ మునీ! శివతత్త్వమునుండీ మొదలిడి పృథివి వరకు తత్త్వములు పుట్టిన

క్రమమునందు ఈ పంచభూతములు తన్మాత్రలనుండి పుట్టినవనియే చెప్పవలయును (26). బ్రహ్మవేత్తలలో శ్రేష్ఠుడవగు ఓ మునీ! తన్మాత్రలే కళలు గనుక, అవి పంచస్థూలభూతములకు కారణము అనుటలో విరోధము లేదని గ్రహించుము (27). ఈ విధముగా స్థూలసూక్ష్మభూతములతో నిండియున్న విశ్వములో చంద్రుడు, సూర్యుడు మొదలగు గ్రహములు, నక్షత్రములు, మరియు ఇతరములగు జ్యోతిర్మండలసమూహములు పుట్టినవి (28). బ్రహ్మవిష్ణుమహేశ్వరాది దేవతలు, ప్రాణిజాతులు, ఇంద్రుడు మొదలగు దిక్పాలకులు, దేవతలు, పితృదేవతలు, అసురులు (29), రాక్షసులు, మనుష్యులు, కదిలే ప్రాణులలోని ఇతరరకములు, పశువులు, పక్షులు, పాము మొదలగు వివిధరకముల కీటకములు (30), చెట్లు, పొదలు, లతలు, పంటధాన్యముల మొక్కలు, ఎనిమిది ప్రసిద్ధపర్వతములు, గంగ మొదలగు నదులు, ఏడు సముద్రములు, వివిధసంపదలు (31) ఇత్యాదిగా పుట్టుక గల వస్తువులు అన్నియు దీనియందు ప్రతిష్ఠను కలిగియున్నవి. ఓ మహర్షీ! బహిర్ముఖము కానీ మంచి బుద్ధితో విచారమును చేయవలెను (32). శివజ్ఞానమునందు దిట్టలు, పండితులు అగు నీవంటి వారు స్త్రీ పురుషరూపములోనున్న ఈ జగత్తును శివశక్తిస్వరూపముగా ఉపాసన చేయవలెను (33). ఈ సర్వము బ్రహ్మయే అనియు, ఈ సర్వము రుద్రుడే అనియు కూడ ఉపాసన చేయవలెనని వేదము బోధించుచున్నది.. ఓ మునీ! కావున, సదాశివుడు ప్రపంచరూపములో నున్నాడు.

**అష్టత్రింశత్కలాన్యాససామర్థ్యాద్వైతభావనా।**
**సదాశివోఽహమేవేతి భవితాత్మా గురుశ్శివః ॥**
**ఏవంవిచారీ సచ్ఛిష్యో గురుస్స్యాత్స శివస్స్వయమ్।**
**ప్రపంచదేవతాయంత్రమంత్రాత్మా న హి సంశయః ॥**
**ఆచార్యరూపయా విప్ర సంఛిన్నాఖిలబంధనః।**
**శిశుశ్శివపదాసక్తి గుర్వాత్మా భవతి ధ్రువమ్ ॥**
**యదస్తి వస్తు తత్సర్వం గుణప్రాధాన్యయోగతః।**
**సమస్తం వ్యస్తమపి చ ప్రణవార్థం ప్రచక్షతే ॥**
**రాగాదిదోషరహితం వేదసారశ్శివో దీశః।**
**తుభ్యం మే కథితం ప్రీత్యాద్వైతజ్ఞానం శివప్రియమ్ ॥**
**యో హ్యన్యథైతన్మనుతే మద్వచో మదగర్వితః।**
**దేవో వా మానవస్సిద్ధో గంధర్వోఽవా ॥**
**దురాత్మనస్తస్య శిరశ్ఛింద్యాం సమతయాత్ ధ్రువమ్।**
**సచ్ఛక్త్యా రిపుకాలాగ్నికల్పయా న హి సంశయః ॥**
**భవానేవ మునే సాక్షాచ్ఛివాద్వైతవిదాం వరః।**
**శివజ్ఞానోపదేశే హి శివాచారప్రదర్శకః ॥**
**యద్దేహభస్మసంపర్కాత్సంఛిన్నాఘవ్రజోఽ శుచిః।**
**మహాపిశాచస్సంప్రాప త్వత్కృపాతస్సతాం గతిమ్ ॥**

జగత్తు ముప్పది యెనిమీది కళల ( అంశముల) సమాహారమగుటచే ద్వైతభావన ఉన్న్ననూ, సదాశివుడను నేనే యను విచారముచే ఆత్మస్వరూపమును తెలుసుకున్న గురువు శివుడే యగును (35). ఈ జ్ఞానము గల శిష్యుడు యోగ్యమైన శిష్యుడు. అట్టి గురువు సాక్షాత్తుగా ప్రపంచము, దేవత, మంత్రము మరియు యంత్రము అను రూపములలో నుండే శివుడే యని చెప్పుటలో సందేహము లేదు (36). ఓ బ్రాహ్మణా! ఆచార్య రూపములోనున్న శివునిచే తొలగించబడిన సకలసందేహములు గలవాడై, శివుని పాదములయందు ఆసక్తి గల వ్యక్తి బాలుడే అయిననూ, నిశ్చయముగా గురువుతో సమానమగును (37). సత్త్వరజస్తమోగుణములు వేర్వేరు పాళ్లలో ఒకటి ప్రముఖము మరియొకటి అప్రధానము అను రీతిలో కలియుటచే ఈ జగత్తులోని సమస్తవస్తువులు ఉద్భవించినవి. అట్టి ఈ సమష్టి వ్యష్టిరూపమగు జగత్తు అంతయు ఓంకారముయొక్క అర్థములో విలీనమగునని మహరులు చెప్పుచున్నారు (38). రాగము మొదలగు దోషములు లేనిది, వేదముల సారము, శివునిచే ఉపదేశించబడినది? శివునకు ప్రియమైనది అగు అద్వైతజ్ఞానమును నేను నీయందలి ప్రీతి నీకు చెప్పియుంటిని (39). మానవుడు గాని, దేవత గాని, సిద్ధుడు గాని, గంధర్వుడు గాని ఎవడైతే అహంకారముచే గర్వించి నా ఉపదేశమును మరియొక విధముగా స్వీకరించునో (40), అట్టి దురాత్ముని తలను సమానమగు వేగముగల, శత్రువులకు ప్రలయకాలాగ్నివంటి మంచి శక్తితో నిశ్చయముగా నరికెదననుటలో సందేహము లేదు (41). ఓ మునీ! శివజ్ఞానమును ఉపదేశించే సమయములో శివాచారమును నిరూపించే నీవే సాక్షాత్తుగా శివాద్వైతము తెలిసిన వారిలో ప్రముఖుడవు (42). శౌచమునెరుంగని ఒక మహాపిశాచి నీ అనుగ్రహముచే నీ దేహమునందలి భస్మతో సంపర్కమును పొందుట వలన నశించిన పాపసమూహములు గలదై సద్గతిని పొందినది.

శివయోగీతి సంఖ్యాతస్త్రిలోకవిభవో భవాన్
భవత్కటాక్షసంపరాత్పశుః పశుపతిర్భవేత్ ॥
తవ తస్య మయి ప్రేక్షా లోకశిక్షార్థమాదరాత్।
లోకోపకారకరణే విచరంతీహ సాధవః ॥
ఇదం రహస్యం పరమం ప్రతిష్ఠితమతస్త్వయి।
త్వమపి శ్రద్ధయా భక్త్యా ప్రణవేష్వేవ సాదరమ్ ॥
ఉపవేశ్య చ తాన్ సర్వాన్ సంయోజ్య పరమేశ్వరే।
శివాచారం గ్రాహయస్వ భూతిరుద్రాక్షమాశ్రితమ్ ॥
త్వం శివో హి శివాచారీ సంప్రాప్తాద్వైతభావతః।
వీచరంల్లో కరక్షాయైసుఖమక్షయమాప్నువా ॥

మూడు లోకములకు సంపదవంటివాడవగు నీవు శివయోగి యని ప్రసిద్ధిని బడసినావు. నీ దయాదృష్టి పడినచో జీవుడు శివుడు అగును (44). అట్టి నీవు నన్ను దర్శించి ఆదరముతో నావద్ద జ్ఞానమును పొందుట జనుల శిక్షణ కొరకు మాత్రమే. సాధువులు జనులకు ఉపకారమును చేయుటకై లోకములో సంచరించుచుందురు (45). కావున, ఈ పరమరహస్యమగు జ్ఞానము నీయందు స్థిరముగా నున్నది. నీవు కూడ శ్రద్ధతో మరియు భక్తితో ఓంకారజపమునందు మాత్రమే నిష్ఠ గలవాడవు అగుము (46). నీవు జనులనందరినీ కూర్చుండబెట్టి పరమేశ్వరుని యందు వారి మనస్సులను లగ్నము చేసి భస్మను మరియు రుద్రాక్షలను ధరించే శివాచారమును వారికి నేర్పుము (47). శివాచారమును పాటించే నీవు అద్వైతజ్ఞానము కలవాడవగుటచే సాక్షాత్తుగా శివుడవే. నీవు జనుల రక్షణ కొరకై సంచరించుచూ వినాశము లేని సుఖమును పొందుము.

సూత ఉవాచ।

శ్రుత్వేదమద్భుతమతం ఏ షడాననోక్తం వేదాంతనిశ్చితమృషీస్తు
వినమ్రమూర్తిః।
భూత్వా ప్రణమ్య బహుశో భువి
దండవత్తత్పదారవిందవిహరన్మధుపత్వమాప ॥
ఇతి శ్రీశివమహాపురాణే కైలాససంహితాయాం
శివాద్వైతజ్ఞానకథనవర్ణనం నామ సప్తదశోఽధ్యాయః ॥

సూతుడు ఇట్లు పలికేను —

కుమారస్వామిచే ఉపదేశించబడిన ఈ అద్భుతమగు, ఉపనిషత్తులలో ప్రతిపాదించబడే జ్ఞానమును విని ఆ మహర్షి వినయముతో వంగిన దేహము గలవాడై, పలుమార్లు సాష్టాంగముగా ప్రణమిల్లీ, ఆ కుమారస్వామియొక్క పాదపద్మములయందు విహరించే తుమ్మెదక్క స్థితిని పొందెను.

శ్రీ శివమహాపురాణములోని కైలాససంహీతయందు శివాద్వైతజ్ఞానమును వర్ణించే పదునేడవ అధ్యాయము ముగిసినది.

# 18 – గురువు యోగపట్టమునకు శిష్యుని తయారు చేయుట

**శౌనక ఉవాచ।**

**శ్రుత్వా వేదాంతసారం తద్రహస్యం పరమాద్భుతమ్।**
**కిం పృష్టవాన్వామదేవో మహేశ్వరసుతం తదా ॥**
**ధన్యో యోగీ వామదేవశ్శివజ్ఞానరతస్సదా।**
**యత్సంబంధాత్కథోత్పన్నా దివ్యా పరమపావనీ ॥**
**ఇతి శ్రుత్వా మునీనాం తద్వచనం ప్రేమగర్భితమ్।**
**సూతః ప్రాహ ప్రసన్నస్తాన్ శివాసక్తమనా బుధః ॥**

శౌనకుడు ఇట్లు పలికెను -

ఉపనిషత్తుల సారము, రహస్యము మరియు గొప్ప అద్భుతము అగు ఆ ఉపదేశమును విని వామదేవమహర్షి అపుడు మహేశ్వరుని పుత్రుడగు కుమారస్వామిని ఏమి ప్రశ్నించెను? (1) సర్వకాలములలో శివజ్ఞానమునందు ప్రీతి గల వామదేవమహర్షి ధన్యుడగు యోగి. ఆయనను గురించి దివ్యము మరియు మిక్కిలి పావనము అగు ఈ కథ ప్రవర్తిల్లినది (2). మునుల ఈ ప్రేమతో నిండియున్న వచనమును విని శివునియందు లగ్నమైన మనస్సు గలవాడు, విద్వాంసుడు అగు సూతుడు ప్రసన్నుడై వారితో నిట్లనెను.

**సూత ఉవాచ।**

**ధన్యా యూయం మహాదేవభక్తా లోకోపకారకాః।**
**శృణుధ్వం మునయస్సర్వే సంవాదం చ తయోః పునః ॥**
**శ్రుత్వా మహేశతనయవచనం ద్వైతనాశకమ్।**
**అద్వైతజ్ఞానజనకం సంతుష్టోఽభూన్మహామునిః ॥**
**నత్వా స్తుత్వా చ వివిధం కార్తికేయం శివాత్మజమ్।**
**పునః పప్రచ్ఛ తత్త్వం హి వినయేన మహామునిః ॥**

సూతుడు ఇట్లు పలికెను ---

మహాదేవుని భక్తులు, జనులకు ఉపకారమును చేయువారు అగు మీరు ధన్యులు. ఓ మునులారా! మీరందరు వారిద్దరి సంవాదమును మరల వినుడు (4). ద్వైతభావనను పోనాడి అద్వైతజ్ఞానమును కలిగించే కుమారస్వామియొక్క వచనములను విని ఆ మహర్షి సంతసించెను (5): ఆ మహర్షి శివపుత్రుడగు ఆ కార్తికేయునకు నమస్కరించి అనేకవిధములుగా స్తుతించి మరల వినయముతో తత్త్వమును గురించి ప్రశ్నించెను.

వామదేవ ఉవాచ।

భగవన్ సర్వతత్త్వజ్ఞ షణ్ముఖామృతవారిదే।
గురుత్వం కథమేతేషాం యతీనాం భావితాత్మనామ్ ॥
జీవానాం భోగమోక్షాదిసిద్ధిస్సిధ్యతి యద్వశాత్।
పారంపర్యం వినా నైషాముపదేశాధికారితా ॥
ఏవం చ క్షౌరకర్మాంగం స్నానం చ కథమీదృశమ్।
ఇతి విజ్ఞాపయ స్వామిన్ సంశయం ఛేత్తుమర్హసి ॥
ఇతి శ్రుత్వా కార్తికేయో వామదేవవచస్స్మరన్।
శివం శివాం చ మనసా వ్యాచష్టుముపచక్రమే ॥

వామదేవుడు ఇట్లు పలికెను -

ఓ భగవాన్! నీవు తత్త్వములన్నియు తెలిసినవాడవు. ఓ షణ్ముఖా! నీవు అమృతసముద్రమవు. పవిత్రమగు అంతఃకరణము గల ఈ యతులకు గురుస్థానము లభించు విధమెట్టిది? (7) ఈ జ్ఞానముయొక్క ప్రభావముచే జీవులకు భోగమోక్షములు సిద్ధించును. కాని, పరంపరలో భాగము కానిదే, వీరికి ఉపదేశించే అధికారము లేదు గదా! (8) ఇంతేగాక, క్షౌరకర్మలో అంగమైన స్నానముయొక్క స్వరూపమెట్టిది? ఓ స్వామీ! ఈ వివరములను చెప్పి, నా సందేహములను తొలగించుటకు నీవే తగుదువు (9). వామదేవుని ఈ వచనములను విని కార్తికేయుడు పార్వతీపరమేశ్వరులను మనస్సులో స్మరించి వ్యాఖ్యానించుటకు ఉపక్రమించెను.

శ్రీసుబ్రహ్మణ్య ఉవాచ।

యోగపట్టం ప్రవక్ష్యామి గురుత్వం యేన జాయతే।
తవ స్నేహాద్వామదేవ మహద్గోప్యం విముక్తిదమ్ ॥
వైశాఖే శ్రావణే మాసి తథాశ్వయుజి కార్తికే।
మార్గశీర్షే చ మాఘే వా శుక్లపక్షే శుభే దినే ॥
పంచమ్యాం పౌర్ణమాస్యాం వా కృతప్రాభాతికక్రియః।
లబ్ధానుజ్ఞస్తు గురుణా స్నాత్వా నియతమానసః ॥
పర్యంకశౌచం కృత్వా తద్వాససంగం ప్రమృజ్య చ।
ద్విగుణం దోరమాబధ్య వాససీ పరిధాయ చ ॥
క్షాలితాంఘ్రిర్ద్విరాచమ్య భస్మ సద్యాదిమంత్రతః।
ధారయేద్ధి సమాదాయ సముద్ధూలనమార్గతః ॥
గృహీతహస్తో గురుణా సానుకూలేన వై మునే।
సశిష్యస్సాంజలిస్స్వాభ్యాం హస్తాభ్యాం ప్రాఙ్ముఖో యథా ॥
తథోపవేష్టితస్తస్మిన్మండపే సమలంకృతే।
గుర్వాసనవరే శుద్ధ చైలాజినకుశోత్తరే ॥

**అథ దేశిక ఆదాయ శంఖం సాధారమస్త్ర తః।**

**విశోధ్య తస్య పురతః స్థాపయేత్సానుకూలతః ॥**

**సాధారం శంఖమపి చ సంపూజ్య కుసుమాదిభిః।**

**నిఃక్షిపేదస్త్ర వర్మభ్యాం శోధితం తత్ర సజ్జలమ్ ॥**

**ఆపూర్య పూర్వవత్పూజ్యే షడంగోక్తక్రమేణ చ।**

**ప్రణవేన పునస్తద్వై సప్తధైవాభిమంత్రయేత్ ॥**

శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఇట్లు పలికెను -

ఓ వామదేవా! గురుస్థానమును ఇచ్చే యోగపట్టమును చెప్పెదను. మిక్కిలి రహస్యమైనది, మోక్షమునిచ్చునది. అగు దీనిని నీయందలి ప్రేమచే చెప్పుచున్నాను (11). వైశాఖ- శ్రావణ- ఆశ్వయుజ-కార్తిక-మార్గశీర్ష-మాఘములలో ఏదో ఒక మాసములో శుక్లపక్షములో శుభదినము అగు (12) పంచమినాడు గానీ, లేదా పూర్ణిమ నాడు గానీ, ప్రభాతకృత్యములను నెరవేర్చుకొని గురువు వద్ద అనుమతిని పొంది, స్నానమును చేసి, ఏకాగ్రమగు మనస్సు గలవాడై (13), వీరాసనములో నడుము మరియు మోకాళ్ల చుట్టూ కట్టే బట్టను ఉతికి, దానితో శరీరమును తుడుచుకొని, దానికి రెండు పేటల త్రాడును కట్టి, రెండు వస్త్రములను ధరించి (14), కాళ్లను కడుగుకొని, రెండు సార్లు ఆచమనమును చేసి, సద్యోజాతం ప్రపద్యామి --- (సద్యోజాతుని నేను శరణు పొందుచున్నాను ---) అనే మంత్రముతో భస్మను స్వీకరించి, శరీరముపై పూసుకొని, తరువాత దానిని ధరించవలెను (15). ఓ మునీ! అపుడు అనుకూలుడగు గురువు తన శిష్యులతో గూడి ఆతని చేతిని తన రెండు చేతులలో పట్టుకొని తూర్పు ముఖముగా కూర్చుండబెట్టవలెను (16). ఆతడు ఆ విధముగా అలంకరించిన మండపములో దర్భలు, దానిపై మృగచర్మము, దానిపై వస్త్రము పరచిన, గురువు కూర్చుండదగిన శుభ్రమగు ఆసనముపై గురువు కూర్చుండబెట్టిన విధముగా కూర్చుని యుండవలెను (17). తరువాత గురువు శంఖమును దాని ఆధారముతో సహా తీసుకొని, అస్త్ర మంత్రముతో దానిని విశేషముగా శుభ్రము చేసి, అనుకూల్యమును బట్టి ఆతనికి ఎదురుగా పెట్టవలెను (18). ఆతడు ఆధారముతో సహా శంఖమును పుష్పములు మొదలగు వాటితో పూజించి అస్త్ర మంత్రముతో మరియ కవచమంత్రముతో దానిని శుభ్రము చేసి, పూర్వమునందు చెప్పిన విధముగా పూజింపదగిన ఆ శంఖములో షడంగములలో చెప్పబడిన క్రమములో శుభ్రమగు నీటిని నింపి, మరల దానిని ఏడు సార్లు ఓంకారముతో అభిమంత్రించవలెను.

**అభ్యర్చ్య గంధపుష్పాద్యైర్ధూపదీపౌ ప్రదర్శ్య చ।**

**సంరక్షా స్త్రేణ తం శంఖం వర్మణాఽథావగుంఠయేత్ ॥**

**ధేనుశంఖాఖ్యముద్రే చ దర్శయేదథ దేశికః।**

**పునస్స్వపురతశ్శంఖదక్షిణే దేశ ఉత్తమే ॥**

**పూజార్థోక్తవిధానేన సుందరం మండలం శుభమ్।**

**కుర్యాత్సంపూజయేత్తం చ సుగంధకుసుమాదిభిః ॥**

సాధారం శోధితం శుద్ధం ఘటం తంతుపరిష్కృతమ్।
ధూపితం స్థాపితం శుద్ధవాసితోదప్రపూరితమ్ ॥
పంచత్వక్ పంచపత్రై శ్చ మృత్తికాభిశ్చ పంచభిః।
మిలితం చ సుగంధేన లేపయేత్తం మునీశ్వర ॥
వస్త్రా మ్రదలదూర్వాగ్రనారికేలసుమైస్తతః।
తం ఘటం వస్తుభిశ్చాన్యైస్సంస్కుర్యాత్సమలంకృతమ్ ॥
విన్యసేత్పంచ రత్నానీ ఘటే తత్ర మునీశ్వర।
హిరణ్యం చాపీ తేషాం వాభావే భక్త్యా ప్రవిన్న్యసేత్॥
నీలాఖ్యరత్నం చ తథా రత్నే మాణిక్యహేమనీ।
ప్రవాలగోమేధకే చ పంచరత్నమిదం స్మృతమ్ ॥
నృల్కామితి సంప్రోచ్య గ్లూమీత్యంతే థ దేశికః।
సమ్యగ్విధానతః ప్రీత్యా సానుకూలస్సమర్చయేత్ ॥
ఆధారశక్తిమారభ్య యజనోక్తవిధానతః।
పంచావరణమార్గేణ దేవమావాహ్య పూజయేత్ ॥

గంధము, పుష్పములు మొదలగువాటితో చక్కగా పూజించి, ధూపదీపములను చూపిం◌ిచి, ఆ శంఖమును తరువాత సంరక్షాస్త్ర మంత్రముతో మరియు కవచమంత్రముతో కప్పి రక్షించవలెను (21). తరువాత గురువు ధేనుముద్రను, శంఖముద్రను చూపించవలెను. తరువాత ఆతడు మరల తన యెదుట శంఖమునకు దక్షిణమునందు ఉత్తమమగు స్థానములో (22) అందమైన మంగళకరమైన మండలమును పూజావిధానములో చెప్పిన విధముగా తయారు చేసి, దానిని కూడ సుగంధము, పుష్పములు మొదలగు వాటితో చక్కగా పూజించవలెను (23) మంత్రములచే శుచిగా చేయబడిన శుభ్రమగు ఘటమును మట్టితో సహా తీసుకొని దానికి దారములను చుట్టి, దానికి ధూపమును వేసి, పరిశుభ్రమైన సుగంధజలముతో దానిని నింపి అచట నుంచవలెను (24). ఓ మహర్షీ! ఐదు చెట్టు బెరడులు, ఐదు ఆకులు మరియు ఐదు రకముల మట్టి కలిపిన సుగంధమును దానికి పూయవలెను (25). ఈ విధముగా చక్కగా అలంకరించబడియున్న ఆ ఘటమును వస్త్రములు, మామిడి ఆకులు, దూర్వ (గడ్డిపోచ) ల అగ్రభాగములు, పుష్పములు మరియు ఇతరవస్తువులతో సంస్కరించి, దానిపై కొబ్బరికాయను ఉంచవలెను (26). ఓ మహర్షీ! ఆ ఘటములో అయిదు రత్నములనుంచవలెను. రత్నములు లేనిచో బంగారమును దానియందు భక్తితో వేయవలెను (27). ఇంద్రనీలము, మాణిక్యము, బంగారము, పగడము, గోమేధము అనువాటికి పంచరత్నములు అని పేరు (28). తరువాత శిష్యునకు అనుకూల్యమును చేసే ఆ ఆచార్యుడు నృమస్కం గ్లూమ్ అనే బీజాక్షరములను పలికి ప్రేమతో యథావిధిగా చక్కగా పూజించవలేను (29). పూజావిధానములో చెప్పిన విధముగా పంచావరణపూజాపద్ధతిని అనుసరిస్తూ సాధకుడు పరమేశ్వరుని ఆవాహన చేసి, ఆధారశక్తితో మొదలిడి పూజించవలెను.

నివేద్య పాయసాన్నం చ తాంబూలాది యథా పురా।
నామాష్టకార్చనాంతం చ కృత్వా తమభిమంత్రయేత్ ॥
ప్రణవాష్టోత్తరశతం బ్రహ్మభిః పంచభిః క్రమాత్।
సద్యాదీశాంతమప్య స్త్రం రక్షితం వర్మనా పునః ॥
అవగుంఠ్య ప్రదర్శ్యాథ ధూపదీపౌ చ భక్తితః।
ధేనుయోన్యాఖ్యముద్రే చ సమ్యక్తత్ర ప్రదర్శయేత్ ॥
తతశ్చ దేశికస్తస్య దర్భైరాచ్ఛాద్య మస్తకే।
మండలస్యేశదిగ్భాగే చతురస్రం ప్రకల్పయేత్ ॥
తదుపర్యాసనం రమ్యం కల్పయిత్వా విధానతః।
తత్ర సంస్థాపయేచ్ఛిష్యం తం శిశుం సానుకూలతః ॥
తతః కుంభం సముత్థాప్య స్వస్తివాచనపూర్వకమ్।
అభిషించేద్గురుశిష్యం ప్రాదక్షిణ్యేన మస్తకే ॥
ప్రణవం పూర్వముచ్చార్య సప్తధా బ్రహ్మభిస్తతః।
పంచభిశ్చాభిషేకాంతే శంఖోదేనాభివేష్టయేత్ ॥
చారుదీపం ప్రదర్శ్యాథ వాససా పరిమృజ్య చ।
నూతనం దోరకౌపీనం వాససీ పరిధాపయేత్ ॥
క్షాలితాంఘ్రిర్ద్విరాచమ్య ధృతభస్మగురుశిశుమ్।
హస్తౌ భ్యామవలంబ్యాథ హస్తౌ మండపమధ్యతః ॥
తదంగేషు సమాలిప్య తద్భస్మ విధినా గురుః।
ఆసనే సంప్రవేశ్యాథ కల్పితే స్థాపయేత్సుఖమ్ ॥

పాయసాన్నమును నైవేద్యమిడి, తాంబూలము మొదలగు వా◌ాటిని సమర్పిం◌ిచి, పూర్వమునందు చెప్పిన విధముగా ఎనిమిది నామములతో పూజ వరకు పూర్తి చేసి, ఆ ఘటమును నూట యెనిమిది ఓంకారములతో మరియు సద్యోజాతమ్ అను మంత్రముతో మొదలిడి ఈశానస్సర్వ--- అను మంత్రము వరకు గల పంచబ్రహ్మమంత్రములతో క్రమముగా అభిమంత్రించి అస్త్ర కవచమంత్రములతో మరల దానికి రక్షణను కల్పించి (31,32), దానిని వస్త్రముతో కప్పి, ధూపదీపములను భక్తితో చూపించి, తరువాత ధేనుముద్రను మరియు యోనిముద్రను సరియగు విధానములో ప్రదర్శించవలెను (33). తరువాత ఆచార్యుడు ఆ శిష్యుని తలను దర్భలతో కప్పి, మండలమునకు ఈశాన్య దిక్కునందు చతురస్రమును గీయవలెను (34). దానిపై యథావిధిగా సుందరమగు ఆసనమును ఏర్పాటు చేసి, దానియందు తన పుత్రునివంటి ఆ శిష్యుని అనుకూలముగా నుండు విధములో కూర్చుండబెట్టవలెను (35). తరువాత గురువు ఆ కుండను స్వస్తిమంత్రములతో పైకి తీసి శిష్యుని శిరస్సుపై ప్రదక్షిణవిధానములో అభిషేకించవలెను (36). ముందుగా ఓంకారమును ఏడు సార్లు ఉచ్చరించి, తరువాత పంచబ్రహ్మమంత్రములతో అభిషేకించి, ఆఖరులో శంఖమునందలి జలమును చుట్టూ చల్లవలెను (37), తరువాత సుందరమగు దీపమును చూపించి, వస్త్రముతో తుడిచి, కొత్త లంగోటీని మరియు రెండు కొత్తవస్త్రములను ధరింపజేయవలెను (38). గురువు కాళ్లను కడుగుకొని రెండు సార్లు ఆచమనమును చేసి, భస్మను చేతబట్టుకొని, తన పుత్రునివంటి శిష్యుని రెండు చేతులను తన రెండు చేతులతో పట్టుకొని, మండపమునకు మధ్యములో ఆ భస్మను యథావిధిగా వాని ఆవయవములయందు ధరింపజేసి, తరువాత అచట ఏర్పాటు చేయబడిన సుఖాసనమునందాతనిని కూర్చుండ బెట్టవలెను.

పూర్వాభిముఖమత్మీయతత్త్వజ్ఞానాభిలాషిణమ్।
స్వాసనస్థో గురుర్బ్రూ యాదమలాత్మా భవేతి తమ్ ॥
గురుశ్చ పరిపూర్ణోఽస్మి శివ ఇత్యచలస్థితిః।
సమాధిమాచరేత్సమ్యజ్ ముహూర్తం గూఢమానసః ॥
పశ్చాదున్మీల్య నయనే సానుకూలేన చేతసా।
సాంజలిం సంస్థితం శుద్ధం పశ్యేచ్ఛిష్యమనాకులః ॥
స్వహస్తం భసితాలిప్తం విన్యస్య శిశుమస్తకే।
దక్షశ్రుతావుపదిశేద్ధంసస్సోఽహమితి స్ఫుటమ్ ॥
తత్రాద్యహంపదస్యార్థశ్శక్త్యాత్మా స శివస్స్వయమ్।
స ఏవాహం శివోఽస్మీతి స్వాత్మానం సంవిభావయ ॥
య ఇత్యణో రర్థతత్త్వముపదిశ్య తతో వదేత్।
అవాంతరాణాం వాక్యానామర్థతాత్పర్యమాదరాత్ ॥
వాక్యాని వచ్మి తే బ్రహ్మన్ సావధానమతిః శృణు।
తాని ధారయ చిత్తే హి స బ్రూయాదితి సంస్ఫుటమ్ ॥
ఇతి శ్రీశివమహాపురాణే కైలాససంహితాయాం శిష్యకరణవిధిర్నామ
అష్టాదశోఽధ్యాయః ॥

గురువు తన ఆసనమునందు తూర్పు ముఖముగా కూర్చుండి ఆత్మతత్త్వమును తెలియవలెననే అభిలాషను కలిగియున్న ఆ శిష్యుని ఉద్దేశించి, స్వచ్ఛమైన మనస్సు కలవాడవు కమ్ము అని చెప్పవలెను (41). గురువు కూడ నేను పరిపూర్ణుడనగు శివుడను అనే భావనలో స్థిరముగా ముహూర్తకాలము ఉన్నవాడై ఆత్మయందు లగ్నమైన మనస్సు గలవాడై సమాధిని అనుష్ఠించవలెను (42). తరువాత ఆయన కన్నులను తెరచి, కంగారు లేనివాడై, చేతులను కట్టుకొని నిలబడియున్న పవిత్రుడగు శిష్యుని ప్రసన్నమగు మనస్సుతో చూడవలెను (43). భస్మ పూయబడిన తన చేతిని తన పుత్రుని వంటి శిష్యుని తలపై నుంచి కుడి చెవిలో హంసస్సోహమ్ (పరబ్రహ్మస్వరూపుడను నేనే) అని స్పష్టముగా ఉపదేశించవలెను ( 44). ఆ మంత్రములో మొదటి అక్షరమగు హం పదమునకు శక్తిస్వరూపము అని యర్థము. ఈ సకారము సాక్షాత్తుగా శివుడే. ఆ శివుడను ఆత్మస్వరూపుడనగు నేనే అని తెలుసుకొనుము (45). ఇట్లు బోధించిన తరువాత గురువు అణో రణీయాన్ --- (సూక్ష్మమైనదానికంటే కూడ ఆత్మ సూక్ష్మమైనది ---) అని ఆరంభమయ్యే మంత్రమయొక్క అర్థము అగు ఆత్మతత్త్వమును ఉపదేశించి, తరువాత అవాంతర (మహావాక్యముల మధ్యలో వచ్చే) వాక్యముల అర్థమును, తాత్పర్యమును సాదరముగా చెప్పవలెను (46). ఓ బ్రహ్మస్వరూపుడా! నీకు కొన్ని వాక్యములను చెప్పెదను. సావధానమగు మనస్సు గలవాడవై విని, వాటిని మనస్సులో నిలబెట్టుకొనుము అని ఆయన ఆతనితో స్పష్టముగా చెప్పవలెను.

శ్రీశివమహాపురాణములోని కైలాససంహితయందు యోగపట్టము కొరకై శిష్యుని సంసిద్ధుని చేసే ప్రక్రియను వర్ణించే పదునెనిమిదవ అధ్యాయము ముగిసినది.

# 19 - మహావాక్య నిరూపణము

శ్రీసుబ్రహ్మణ్య ఉవాచ।

అథ మహావాక్యాని।

ప్రజ్ఞానం బ్రహ్మ।

అహం బ్రహ్మాస్మి।

తత్త్వమసి।

అయమాత్మా బ్రహ్మ।

ఈశావాస్యమిదం సర్వమ్।

ప్రాణోఽస్మి।

ప్రజ్ఞానాత్మా।

యదేవేహ తదముత్ర యదముత్ర తదన్విహ।

అన్యదవ తద్విదితాదథో అవిదితాదపి।

ఏష త ఆత్మాంతర్యామ్యమృత:।

స యశ్చాయం పురుషే యశ్చాసావాదిత్యే, స ఏకః।

అహమస్మి పరం బ్రహ్మ పరం పరపరాత్పరమ్।

వేదశాస్త్ర గురుత్వాత్తు స్వయమానందలక్షణమ్।

సర్వభూతస్థితం బ్రహ్మ తదేవాహం న సంశయః।

తత్త్వస్య ప్రాణోఽహమస్మి పృథివ్యాః ప్రాణోఽహమస్మి।

అపాం చ ప్రాణోఽహమస్మి తేజసశ్చ ప్రాణోఽహమస్మి।

వాయోశ్చ ప్రాణోఽహమస్మి ఆకాశస్య ప్రాణోఽహమస్మి।

త్రిగుణస్య ప్రాణోఽహమస్మి।

సర్వోఽహం సంసారీ యద్భూతం యచ్చ భవ్యం యద్వర్తమానం
సర్వాత్మకత్వాదద్వితీయోఽహమ్।

సర్వం ఖల్విదం బ్రహ్మ।

సర్వోఽహం విముక్తోఽహమ్।

యోఽసౌ సోఽహం హంసస్సోఽహమస్మి।

ఇత్యేవం సర్వత్ర సదా ధ్యాయేదితి ॥

ఈ పైన చెప్పబడిన మహావాక్యములను సర్వకాలములలో సర్వదేశములలో ధ్యానించ వలెనని గురువు ఉపదేశించవలెను.

అథ మహావాక్యానామర్థమహ।
ప్రజ్ఞానం బ్రహ్మ వాక్యార్థః పూర్వమేవ ప్రబోధితః।
అహంపదస్యార్థభూతశ్శక్త్యాత్మా పరమేశ్వరః ॥
అకారస్సర్వవర్ణాద్యః ప్రకాశః పరమశ్శివః।
హకారో వ్యోమ రూపస్స్యాచ్ఛక్త్యాత్మా సంప్రకీర్తితః ॥
శివశక్త్యోస్తు సంయోగాదానందస్సతతో దితః।
బ్రహ్మేతి శివశక్త్యోస్తు సర్వాత్మత్వమితి స్ఫుటమ్ ॥
పూర్వమేవోపదిష్టం తత్సోఽహమస్మీతి భావయేత్।
తత్త్వమిత్యత్ర తదితి తచ్ఛబ్దార్థః ప్రబోధితః ॥
అన్యథా సోఽహమిత్యత్ర విపరీతార్థభావనా।
అహంశబ్దస్తు పురుషస్తదితి స్యాన్నపుంసకమ్।
ఏవమన్యోన్యవైరుధ్యాదన్వయో న భవేత్తయోః ॥
స్త్రీ పుంరూపస్య జగతః కారణం చాన్యథా భవేత్।
స తత్త్వమసి ఇత్యేవముపదేశార్ధభావనా ॥
అయమాత్మేతి వాక్యే చ పుంరూపం పదయుగ్మకమ్।
ఈశేన రక్షణీయత్వాదీశావాస్యమిదం జగత్ ॥
ప్రజ్ఞానాత్మా యదేవేహ తదముత్రేతి చింతయేత్।
యస్స ఏవేతి విద్వద్భిస్సిద్ధాంతిభిరిహోచ్యతే ॥
ఉపరిస్థితవాక్యే చ యోఽముత్ర స ఇహ స్థితః।
ఇతి పూర్వవదేవార్థః పురుషో విదుషాం మతః ॥
అన్యదేవ తద్విదితాదథో అవిదితాదపి।
అస్మిన్వాక్యే ఫలస్యాపి వైపరీత్యవీభావనా ॥
యథా స్యాత్తద్వదేవాత్ర వక్ష్యామి శ్రూయతాం మునే।
అయథావిదితాచ్ఛబ్దో పూర్వవద్విదితాదితి ॥
ప్రవృత్తిస్స్యాత్తద్విదితాత్తథైవావిదితాత్పరమ్।
అన్యదేవ హి సంసిద్ధ్యైన భవేదితి నిశ్చితమ్ ॥

తరువాత గురువు మహావాక్యముల అర్థమును చెప్పుచున్నానాడు. ప్రజ్ఞానం బ్రహ్మ అనే వాక్యముయొక్క అర్థము పూర్వమే చెప్పబడినది. ఈ అహమ్ అను పదమునకు అర్థము శక్తిస్వరూపుడగు పరమేశ్వరుడు (1). అక్షరములన్నింటికీ మొదట ఉండే అకారము ప్రకాశస్వరూపుడగు పరమశివుని బోధించును. ఆకాశస్వరూపమగు హకారము శక్తిస్వరూపమని చెప్పబడినది (2). శివశక్తుల సంయోగము శాశ్వతానందమునకు హేతువు, బ్రహ్మశబ్దము ఆ శివశక్తులే సర్వజగద్రూపముగా నున్నారని స్పష్టము చేయును (3), పూర్వమునందు ఉపదేశించబడియున్న విధముగా అట్టి బ్రహ్మము నేనేనని భావన చేయవలెను. తత్త్వమసి అను వాక్యములోని తత్ అను పదమునకు సోహమస్మి అను వాక్యము లోని సః అను పదముకు అర్థము సమానమే (4). అట్లు గానిచో, సోహమస్మి అను వాక్యమునకు విరుద్ధార్థము సంప్రాప్తమగును. ఏల యనగా, అహమ్ అనునది పుంలింగశబ్దము కాగా, తత్ అనునది నపుంసకలింగము. ఈ విధముగా ఈ రెండింటి లింగములలో భేదముండుటచే, వాటికి పరస్పరాన్వయము కుదరదు (5). స్త్రీ పురుషరూపములో నున్న జగత్తునకు కారణము ఈ లింగములకు అతీతమై యుండవలెను. మహావాక్యోపదేశములోని తాత్పర్యమేమనగా, సోహమస్మి అను వాక్యములోనీ సః అను పదమునకు, తత్త్వమసిలోని తత్ నకు అర్థము సమానమే (6). అయమాత్మా బ్రహ్మ (ఈ ఆత్మ బ్రహ్మయే) ఆనే వాక్యములో ఈ రెండు పదములు పుంలింగపదములే. ఈ జగత్తును రక్షించువాడు ఈశ్వరుడు. కావున, ఈ జగత్తును ఈశ్వరభావనచే కప్పివేయవలెను (7). ఆత్మ చైతన్యఘనము. ఎనిమిదవ వాక్యములో యత్ నకు యః అనియు, తత్ నకు సః అనియు అర్థము అని విద్వాంసులు సిద్ధాంతమును చేయుచున్నారు. సాధకుడు అటులనే భావన చేయవలెను (8). ఏడవ వాక్యములో చెప్పబడిన చైతన్య-ఆత్మయే ఈ దేహములో మాత్రమే గాక పరలోకములో లభ్యమయ్యే దేహములో కూడ పురుషరూపములో నుండునని విద్వాంసుల సిద్ధాంతము (9). ఆ ఆత్మ తెలిసిన దానికంటే, తెలియని దానికంటే భిన్నమైనది. ఈ వాక్యములో జ్ఞానఫలమగు మోక్షమును గురించి తప్పుగా తెలుసుకొనే అవకాశము గలదు (10). ఓ మునీ! ఆ వివరమును నేను చెప్పెదను వినుము. విదితాత్ అను పదమునకు ఉన్నది ఉన్నట్లుగా గాక తప్పుగా తెలియబడినది అని అర్థము (11). ఆత్మ అట్టి విదితము కంటే మరియు తెలియబడనిదాని కంటే (అవిదితాత్) అతీతమైనది. పరమాత్మకంటే భిన్నముగా జగత్తును దర్శించుట మోక్ష హేతువు కాదని నిశ్చయించబడినది.

ఏష త ఆత్మాంతర్యామీ యోఽమృతశ్చ శివస్స్వయమ్।
యశ్చాయం పురుషే శంభుర్యశ్చాదిత్యే వ్యవస్థితః ॥
స చాసౌ సేతి పార్థక్యం నైకం సర్వం స ఈరీతః।
సోపాధిద్వయమస్యార్థ ఉపచారాత్తథోచ్యతే ॥
తం శంభునాథం శ్రుతయో వదంతి హి హిరణ్మయమ్।
హిరణ్య బాహవ ఇతి సర్వాంగస్యోపలక్షణమ్ ॥
అన్యథా తత్ప్రతిత్వం తు న భవేదితి యత్నతః।
య ఏషోంతరితి శంభుశ్ఛాందోగ్యే శ్రూయతే శివః ॥
హిరణ్య శ్మశ్రువాంస్తద్వద్ధిరణ్యమయకేశవాన్।
నఖమారభ్య కేశాంతం సర్వత్రాపి హిరణ్మయః ॥
అహమస్మి పరం బ్రహ్మ పరాత్పరపరాత్పరమ్।
ఇతి వాక్యస్య తాత్పర్యం వదామి శ్రూయతామిదమ్ ॥
అహంపదస్యార్థభూతశ్చిక్త్యాత్మా శివ ఈరితః।
స ఏవాస్మీతి వాక్యార్థయోజనా భవతి ధ్రువమ్ ॥
సర్వోత్కృష్టశ్చ సర్వాత్మా పరబ్రహ్మ స ఈరితః।
పరశ్చాథాపరశ్చేతి పరాత్పరమితి త్రిధా ॥
రుద్రో బ్రహ్మ చ విష్ణుశ్చ ప్రోక్తాః శ్రుత్యైవ నాన్యథా।
తేభ్యశ్చ పరమో దేవః పరశబ్దేన బోధితః ॥
వేదశాస్త్ర గురూణాం చ వాక్యాభ్యాసవశాచ్ఛిశోః।
పూర్ణానందమయశ్శంభుః ప్రాదుర్భూతో భవేద్ధృది ॥

నీ లోపలనుండి నిన్ను నియంత్రించే ఈ నీ వినాశము లేని ఆత్మ సాక్షాత్తుగా శివుడే. ఈ పురుషునియందు ఏ శివుడు గలడో, ఆయన సూర్యునియందు కూడ స్థిరముగా నున్నాడు (13). సః ( ఆతడు), అసౌ ( వీడు), సః అను మూడు పదములు కలిసి భేదమును నిరాకరించి, సర్వము శివుడేనని బోధించుచున్నవి. ఈ రెండు ఉపాధులు వేరుగా నుండుటచే, లోకములో పురుషుడు మరియు ఆదిత్యుడు అనే గౌణవ్యవహారము కలిగినది ( 14). ఆ శంభునాథుని వేదములు హిరణ్మయుడని వర్ణించుచున్నవి. నమో హిరణ్య బాహవే (హిరణ్యవికారములగు చేతులు గల రుద్రునకు నమస్కారము) అను మంత్రములో బాహుశబ్దము శరీరములోని అవయవములను అన్నింటిని నిర్దేశించును (15). అట్లు గానిచో, ఆయన హిరణ్యపతి అయి ఉండెడి వాడు కాదు. అందువలననే, వేదము ఛాందోగ్యములో య ఏషోంతరాదిత్య --- (ఆదిత్యుని యందు గల ఈ పురుషుడు) ఇత్యాదిగా శివుని వర్ణించుచున్నది. శివుడు హిరణ్మయ ( జ్యోతిర్మయ) మగు శిరోజములు, గెడ్డము, మీసములు గలవాడనియు, కాలిగోటితో ఆరంభించి కేశములవరకు సర్వత్రా హిరణ్మయుడనియు వర్ణించబడినది (16, 17). అహమస్మి పరం బ్రహ్మ పరో పరపరాత్పరమ్ అను వాక్యమునకు ఇపుడు తాత్పర్యమును చెప్పెదను. దీనిని వినుము (18). అహమ్ అను పదమునకు శక్తిస్వరూపుడగు శివుడు అర్థమని చెప్పబడినది. అట్టి శివుడను నేనే అగుచున్నాను అని ఈ వాక్యమునకు తాత్పర్యము నిశ్చితము (19). సర్వమునకు ఆత్మ, సర్వముకంటే ఉత్కృష్టుడు అగు ఆ పరబ్రహ్మ పరుడనియు, అపరుడనియు మరియు పరాత్పరుడనియు మూడు విధములుగా వర్ణించబడుచున్నాడు (20). ప్రకాశస్వరూపుడగు శివుడు బ్రహ్మవిష్ణురుద్రులకంటే ఉత్కృష్టుడు గనుక, వేదములు ఆయనను పరశబ్దముచే నిర్దేశించుచున్నవి. దీనిలో వికల్పము లేదు (21). అజ్ఞానియగు సాధకుడు గురువుచే ఉపదేశించబడిన వేదశాస్త్ర ముల వాక్యములను అభ్యాసము చేయుట వలన, పూర్ణానందస్వరూపుడగు శివుడు హృదయమునందు ఆవిర్భవించును.

సర్వభూతస్థితశ్శంభుస్స ఏవాహం న సంశయః।
తత్త్వజాతస్య సర్వస్య ప్రాణోఽస్మ్యహమహం శివః ॥
ఇత్యుక్త్వా పునరప్యాహ శివస్తత్త్వత్రయస్య చ।
ప్రాణోఽస్మీత్యత్ర పృథ్వ్యాదిగుణాంతగ్రహణాన్మునే ॥
ఆత్మతత్త్వాని సర్వాణి గృహీతానీతి భావయ।
పునశ్చ సర్వగ్రహణం విద్యాతత్త్వే శివాత్మనోః ॥
తత్త్వయోశ్చాస్మ్యహం ప్రాణస్సర్వస్సర్వాత్మకో హ్యహమ్।
జీవస్య చాంతర్యామిత్వాజ్జీవోఽహం తస్య సర్వదా ॥
యద్భూతం యచ్చ భవ్యం యద్భవిష్యత్సర్వమేవ చ।
మన్మయత్వాదహం సర్వస్సర్వో వై రుద్ర ఇత్యపి ॥
శ్రుతిరాహ మునే సాహి సాక్షాచ్ఛివముఖోద్గతా।
సర్వాత్మా పరమైరేభిర్గుణైర్నిత్యసమన్వయాత్ ॥
స్వస్మాత్పరాత్మవిరహాదద్వితీయో ఽ హమేవ హి।
సర్వం ఖల్విదం బ్రహ్మేతి వాక్యార్థః పూర్వమీరితః ॥
పూర్ణోఽహం భావరూపత్వాన్నిత్యముక్తోహమేవ హి।
పశవో మత్ప్ర సాదేన ముక్తా మద్భావమాశ్రితాః ॥
యోఽసౌ సర్వాత్మకశ్శంభుసోఽసోఽహం హంసశ్శివోకఽస్మ్యహమ్।
ఇతి వై సర్వవాక్యార్థో వామదేవ శివోదితః ॥
ఇతీశశ్రుతివాక్యాభ్యాముపదిష్టార్థమాదరాత్।
సాక్షాచ్ఛివైక్యదం పుంసాం శిశోర్గురురుపాదిశేత్ ॥
ఆదాయ శంఖం సాధారమస్త్ర మంత్రేణ భస్మనా।
శోధ్య తత్పురతః స్థాప్య చతురస్రే సమర్చితే ॥

సకలప్రాణులలోనున్న శంభుడను నేనే. సందేహము లేదు. సకలతత్త్వముల ప్రాణమును నేనే. శివుడను నేనే (23) అనీ చెప్పి, మహావాక్యము మరల ఇట్లు చెప్పుచున్నది : మూడు తత్త్వములకు ప్రాణమగు శివుడను నేనే అగుచున్నాను. ఓ మునీ! పృథివి మొదలగు వాటి గుణముల వరకు గ్రహించుటచే, ఆత్మతత్త్వములన్నియు గ్రహింపబడినవనియే యెరుంగుము. మరల సర్వశబ్దమును చెప్పుటచే, విద్యాతత్త్వమునందు, శివుడు మరియు ఆత్మ అను తత్త్వములయందు గల ప్రాణశక్తి నేనే అగుచున్నాను అని స్పష్టము చేయబడినది. సర్వుడను, సర్వముయొక్క స్వరూపమును నేనే. నేను సర్వకాలములలో జీవునియందు అంతర్యామినై యున్నాను గనుక, జీవుని ప్రాణశక్తి.నేనే (24-26). భూతభవిష్యద్వర్తమానకాలములలోని సర్వము నాతో నిండి యున్నది గనుక, సర్వము నేనే. ఓ మునీ! సర్వో వై రుద్రః (సర్వము రుద్రుడే అని కూడ వేదము చెప్పుచున్నది. ఆ శ్రుతి సాక్షాత్తుగా శివుని ముఖమునుండి పుట్టినది. జగత్కారణమగు ఈ గుణముల యందు సర్వకాలములలో అనుగతుడై యుండుటచే, సర్వమునకు ఆత్మ శివుడే (27,28). నా కంటే భిన్నముగ మరియొక ఆత్మ లేదు గనుక, అద్వితీయుడను (రెండవ తత్త్వము లేకుండుట) నేనే. సర్వం ఖల్విదం బ్రహ్మ అను వాక్యమునకు అర్థము పూర్వములో చెప్పబడినది (29). నేను సత్త (ఉనికి) యే స్వరూపముగా గలవాడనగుటచే, పూర్ణుడను. నేను సర్వకాలములలో ముక్తుడనే. జీవులు నా స్వరూపమగు చైతన్యమును ఆశ్రయించినవారై నా అనుగ్రహముచే ముక్తులగుదురు (30). సర్వమునకు ఆత్మయగు శంభుడను నేనే. అజ్ఞాననాశకుడగు శివుడను నేనే. ఓ వామదేవా! ఈ విధముగా వాక్యములన్నింటి యొక్క అర్థమును శివుడు చెప్పియున్నాడు (31). ఈ విధముగా ఈశావాస్యోపనిషత్తులోని రెండు వాక్యములచే ఉపదేశించబడినది, మానవులకు సాక్షాత్తుగా శివునిలో ఐక్యమును కలిగించునది అగు మహావాక్యార్థమును గురువు తన పుత్రునివంటి శిష్యునకు బోధించవలెను (32). శంఖమును ఆధారపీఠముతో సహా తీసుకొని, అస్త్ర మంత్రముతో మరియు భస్మతో దానిని పవిత్రము చేసి, పూజింపబడియున్న చతురస్రమునందు శిష్యునకు ఎదురుగా నుంచవలెను.

ఓమిత్యభ్యర్చ్య గంధాద్యైరస్త్ర వస్త్రో పశోభితమ్।
వాసితం జలమాపూర్య సంపూజ్యోమితి మంత్రతః ॥
సప్తధైవాభిమంత్ర్యాథ ప్రణవేన పునశ్చ తమ్।
యస్త్వంతరం కించిదపి కురుతే సోఽతిభీతిభాక్ ॥
ఇత్యాహ శ్రుతిసత్తత్త్వం దృఢత్మా గతభీర్భవ।
ఇత్యా భాష్య స్వయం శిష్యం దేవం ధ్యాయన్ సమర్చయేత్ ॥
శిష్యాసనం సంప్రపూజ్య షడుత్థాపనమార్గతః।
శివాసనం చ సంకల్ప్య శివమూర్తిం ప్రకల్పయేత్ ॥
పంచ బ్రహ్మాణి విన్యస్య శిరః పాదావసానకమ్।
ముండవక్త్ర కలాభేదైః ప్రణవస్య కలా అపి ॥
అష్టత్రింశన్మంత్రరూపాశిష్యదేహేఽథ మస్తకే।
సమావాహ్య శివం ముద్రాః స్థాపనీయాః ప్రదర్శయేత్ ॥
తతశ్చాంగాని విన్యస్య సర్వజ్ఞానీత్యను క్రమాత్। (?)
కల్పయేదుపచారాంశ్చ షోడశాసనపూర్వకాన్ ॥
పాయసాన్నం చ నైవేద్యం సమర్ప్యోమగ్నిజాయయా।
గండూషాచమనార్ఘ్యాది ధూపదీపాదికం క్రమాత్ ॥
నామాష్టకేన సంపూజ్య బ్రాహ్మణైర్వేదపారగైః।
జపేద్బ్ర హ్మవిదాప్నోతి భృగుర్వై వారుణిస్తతః ॥
యో దేవానాముపక్రమ్య యః పరస్స మహేశ్వరః।
ఇత్యేతం తస్య పురతః కహ్లారాదివినిర్మితామ్ ॥
ఆదాయ మాలాముత్థాయ శ్రీవిరూపాక్షనిర్మితే।
శా స్త్రే పంచాశికే రూపే సిద్ధిస్కంధం జపేచ్చనైః ॥

ఓంకారమునుచ్చరించి దానిని గంధము పుష్పములు మొదలగు వాటితో పూజించి, అస్త్ర మంత్రమును పఠించి, వస్త్రమును దానికి చుట్టి, సుగంధభరితమైన నీటిని దానిలో నింపి, చక్కగా పూజించి, ఏడు సార్లు ఓంకారమునుచ్చరించి దానిని అభిమంత్రించి, తరువాత గురువు శిష్యునకు ఇట్లు బోధించవలెను; ఓమ్. ఎవడైతే లేశమైననూ భేదభావనను చేయునో, వాడు మహాభయమును పొందునని వేదము సద్రూపమగు ఆత్మతత్త్వమును బోధించుచున్నది. కావున, నీవు దృఢమగు మనస్సు గలవాడవై భయమును విడిచిపెట్టుము. గురువు శిష్యునకు ఈ విధముగా బోధించి, తాను స్వయముగా శిష్యుని శివుని రూపములో ధ్యానిస్తూ పూజించవలెను (34-36). షడుత్థాపన (?) విధానములో శిష్యునీ ఆసనమును చక్కగా పూజించి, దానియందు శివుని ఆసనమును భావన చేసి, శిష్యునియందు శివస్వరూపమును భావన చేయవలెను (37). శిష్యుని శిరస్సునుండి పాదముల వరకు పంచ బ్రహ్మమంత్రముల న్యాసమును చేసి, శిష్యుని దేహమునందలి తల నోరు మొదలగు అవయవములయందు ముప్పది ఎనిమిది మంత్రముల రూపములోనున్న ఓంకారకళలను కూడ న్యాసము చేసి, తరువాత ఆతని శిరస్సుపై శివుని ఆవాహన చేసి, స్థాపనీ మొదలగు ముద్రలను ప్రదర్శించవలెను (38, 39), తరువాత క్రమముగా అంగన్యాసమును చేసి, ఆసనము మొదలగు పదునారు ఉపచారములను చేయవలెను (40). క్రమముగా ధూపదీపములను ప్రదర్శించి, ఎనిమిది నామములతో పూజించి, ఓమ్ స్వాహా అను మంత్రముతో పాయసాన్నమును నైవేద్యమిడి, ఉత్తరాపోశనమును హస్తాదిప్రక్షాళనము కొరకు జలమును సమర్పించి, వేదవేత్తలగు బ్రాహ్మణులతో కలిసి బ్రహ్మవిదాప్నోతి పరమ్ (బ్రహ్మను తెలిసిన వాడు మోక్షమును పొందును) అను ప్రశ్నను, భృగుర్వై వారుణిః (వరుణుని పుత్రుడగు భృగువు) అను ప్రశ్నను పఠించి, తరువాత (41,42) యో దేవానాం --- (దేవతలలో అగ్రేసరుడు) తో మొదలిడి, యః పరస్స మహేశ్వరః (మహేశ్వరుడు ప్రకృతికి అతీతుడు) అను వాక్యముతో అంతమయ్యే అనువాక్యమును పఠించవలెను. తరువాత ఆ శిష్యుని వద్దకు కహ్లారము (ఎర్ర కలువ) మొదలగు పుష్పములతో తయారు చేసిన మాలను తెచ్చి, గురువు శ్రీవిరూపాక్షునిచే నిర్మించబడిన పంచాశిక (ఏబది అధ్యాయముల) శాస్త్ర ములోని సిద్ధిస్కంధమును మెల్లగా జపము చేయవలెను.

ఖ్యాతి: పూర్ణో ఽహమిత్యేతం సానుకూలేన చేతసా।
దేశికస్తస్య శిష్యస్య కంఠదేశే సమర్పయేత్ ॥
తిలకం చందనేనాథ సర్వాంగాలేపనం పునః।
స్వసంప్రదాయానుగుణం కారయేచ్చ యథావిధి ॥
తతశ్చ దేశికః ప్రీత్యా నామశ్రీపాదసంజ్ఞితమ్।
ఛత్రం చ పాదుకాం దద్యా ద్దూర్వాకల్పవికల్పనమ్ ॥
వ్యాఖ్యాతృత్వం చ కర్మాది గుర్వాసనపరిగ్రహమ్।
అనుగృహ్య గురుస్తస్మై శిష్యాయ శివరూపిణే ॥
శివో ఽ హమస్మీతి సదా సమాధిస్థో భవేతి తమ్।
సంప్రోచ్యాథ స్వయం తస్మై నమస్కారం సమాచరేత్।
సంప్రదాయానుగుణ్యేన నమస్కుర్యుస్తథాపరే ॥
శిష్యస్తదా సముత్థాయ నమస్కుర్యాద్గురుం తథా।
గురో రపి గురుం తస్య శిష్యాంశ్చ స్వగురోరపి ॥
ఏవం కృతనమస్కారం శిష్యం దద్యాద్గురుస్స్వయమ్।
సుశీలం యతవాచం తం వినయావనతం స్థితమ్ ॥
అద్య ప్రభృతి లోకానామనుగ్రహపరో భవ।
పరీక్ష్య వత్సరం శిష్యమంగీకురు విధానతః ॥
రాగాదిదోషాన్ సంత్యజ్య శివధ్యానపరో భవ।
సత్సంప్రదాయసంసిద్ధైస్సంగం కురు న చేతరైః ॥
అనభ్యర్చ్య శివం జాతు మా భుంక్ష్వా ప్రాణసంక్షయమ్।
గురుభక్తిం సమాస్థాయ సుఖీ భవ సుఖీ భవ ॥
ఇతి క్రమాద్గురువరో దయాలు: జ్ఞానసాగరః।
సానుకూలేన చిత్తేన సమం శిష్యం సమాచరేత్ ॥
తవ స్నేహాన్మయా ఽ యం వై వామదేవ మునీశ్వర।
యోగపట్టప్రకారస్తే ప్రోక్తో గుహ్యతరో ఽ పి హి ॥
ఇత్యుక్త్వా షణ్ముఖస్తస్మై క్షౌరస్నానవిధిక్రమమ్।
వస్తుమారభతే ప్రీత్యా యతీనాం కృపయా శుభమ్ ॥
ఇతి శ్రీశివమహాపురాణే కైలాససంహితాయాం యోగపట్టవిధివర్ణనం
నామ ఏకోనవింశోఽధ్యాయః ॥

ఈ శిష్యుడు నాకు కీర్తిని దెచ్చును; నేను పూర్ణుడనైతిని అని ఆ గురువు ప్రసన్నమగు మనస్సుతో భావన చేసి, పూర్ణో హం అను మంత్రమును పఠించి, ఆ మాలను శిష్యునీ కంఠములో వేయవలెను (45). తమ సంప్రదాయమునకు అనురూపముగా యథావిధిగా ఆతనికి తిలకమును దిద్ది, గంధమును అవయవములన్నింటియందు పూయవలెను (46). తరువాత గురువు ప్రేమతో శ్రీపాద అను బిరుదముతో బాటు ఆతనికి పేరును పెట్టి, గొడుగును చెప్పులను ఈయవలెను (47). గురువు శివరూపుడగు ఆ శిష్యునకు శాస్త్ర ములను వ్యాఖ్యానించే అధికారమును, దేవపూజ మొదలగు కర్మలయందు అధికారమును, గురువు యెదుట ఆసనముపై కూర్చుండుటకు అనుజ్ఞను అను గ్రహించవలెను (48). శివోऽహమస్మి (నేనే శివుడను అగుచున్నాను' అని సర్వదా భావన చేస్తూ సమాధియందు ఉండుము అని ఆయన అతనికి బోధించి, తరువాత తాను స్వయముగా. ఆతనికి నమస్కరించవలెను. తరువాత సంప్రదాయమునకు అనురూపముగా ఇతరులు కూడ నమస్కరించెదరు (49). అపుడు ఆ శిష్యుడు లేచి, గురువునకు, గురువుయొక్క గురువునకు, ఆ పరమగురుని శిష్యులకు, తన గురువుయొక్క ఇతరశిష్యులకు నమస్కరించవలెను (50): ఈ విధముగా నమస్కారములను చేసి వినయముతో తలను వంచి నిలబడియున్న, వాజీయమము మరియు మంచి శీలము గల ఆ శిష్యునకు గురువు స్వయముగా ఇట్లు బోధించవలెను (51). ఈ నాటినుండియు జనులను అనుగ్రహించుచుండుము. ఒక వ్యక్తిని సంవత్సరకాలము పరీక్షించిన తరువాత యథావిధిగా శిష్యునిగా స్వీకరించుము (52). రాగము మొదలగు మానసిక దోషములను విడిచి పెట్టి, శివధ్యానమునందు నిమగ్నుడవై యుండుము. చక్కని సంప్రదాయమునందు సిద్ధిని పొందినవారితో మాత్రమే స్నేహమును చేయుము. ఇతరులకు దూరముగా నుండుము (53). శివుని పూజించకుండగా ఒక్కనాడైననూ భోజనమును చేయకుము. ప్రాణము పోవువరకు గురుభక్తిని కలిగియుండీ సుఖమును పొందుము (54). దయామయుడు, జ్ఞాననిధి అగు ఆ గురుశ్రేష్ఠుడు ప్రసన్నమగు మనస్సు గలవాడై, ఈ విధముగా క్రమముగా శిష్యుని తనతో సమానునిగా చేయవలెను (55). ఓ వామదేవమహర్షి! ఈ యోగపట్టపద్ధతి చాల రహస్యమైనదే అయిననూ, నీయందలి ప్రేమచే నేను నీకు చెప్పియుంటిని (5 6), కుమారస్వామి ఇట్లు పలికి, యతుల యెడల దయ గలవాడై శుభకరమగు క్షౌరస్నానవిధిని ప్రీతితో చెప్పుటకు మొదలిడెను.

శ్రీ శివమహాపురాణములోని కైలాససంహితయందు యోగపట్టవిధిని వర్ణించే పంధొమ్మిదవ అధ్యాయము ముగిసినది.

# 20 - యతి నియమములు

**శ్రీసుబ్రహ్మణ్య ఉవాచ।**

**క్షౌరస్నానవిధిం వక్ష్యే వామదేవ మహామునే।**
**యస్య సద్యో విధానేన శుద్ధిస్స్యాద్యతినః పరా ॥**
**యోగపట్టప్రకారస్య విధిం ప్రాప్య మునీశ్వర।**
**స శిష్యస్స్యాద్వ్రతీ పూర్ణః క్షౌరకర్మోద్యతో భవేత్ ॥**
**గురుం నత్వా విశేషేణ లబ్ధానుజ్ఞస్తతో గురోః।**
**శిరస్సంక్షాల్య చాచమ్య సవాసాః క్షౌరమాచరేత్ ॥**
**క్షాలయేద్వసనం పశ్చాన్మృదంభోభిః క్షురాదికమ్।**
**తద్ధస్తౌ చ మృదాలిప్య క్షాలయేతి మృదం దదేత్ ॥**
**స్థాపితం ప్రోక్షితం తోయైశ్శివం శివమితీరయన్।**
**స్వనేత్రే పిహితే చైవానామాంగుష్ఠాభిమంత్రితే ॥**
**అస్త్రే ణోన్మీల్య సందృశ్య క్షురాది క్షౌరసాధనమ్।**
**అభిమంత్ర్య ద్వాదశాథ ప్రోక్షయేదస్త్ర మంత్రతః ॥**
**క్షురం గృహీత్వా తారేణ దక్షభాగే నికృంతయేత్।**
**కేశాంశ్చ కాంశ్చిదగ్రేషు వప్త్వా సర్వం చ వాపయేత్ ॥**
**పృథివ్యాం పర్ణమాదాయ విక్షిపేన్న భువః స్థలే।**
**శ్మశ్రూణి హస్తపాదస్థనఖాని చ నికృంతయేత్ ॥**
**బిల్వాశ్వత్థతులస్యాదిస్థానే సంగృహ్య మృత్తికామ్।**
**ద్విషడ్వారం నిమజ్యాప్సు తీరం గత్వోపవిశ్య చ ॥**
**శుద్ధే దేశే తు సంస్థాప్య మృదం త్రేధా విభజ్య చ।**
**ఏవం పునస్త్రి ధా కృత్వా ప్రోక్ష్యాస్త్రేణాభిమంత్రయేత్ ॥**

శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఇట్లు చెప్పెను -

ఓ వామదేవమహర్షీ! ఇప్పుడు క్షౌరస్నానవిధిని చెప్పెదను. దీనిని పాటించుట వలన యతికి వెనువెంటనే శ్రేష్ఠమగు శుద్ధి లభించును (1). ఓ మహర్షీ! యథావిధిగా యోగపట్టమును పొంది పూర్ణుడై యున్న ఆ శిష్యుడు వ్రతనిష్ఠను స్వీకరించి, క్షౌరకర్మకు సంసిద్ధుడు కావలెను (2). గురువునకు ప్రత్యేకముగా నమస్కరించి, గురువుయొక్క అనుమతిని పొంది, శిరస్సును నీటితో కడిగి, ఆచమనము చేసి అదే వస్త్రముతో క్షౌరమును చేయించుకొన వలెను (3). తరువాత ఆ వస్త్రమును మట్టితో మరియు నీటితో శుభ్రము చేయవలెను. కత్తిని కడిగి చేతులను కడుగుకొనుమని చెప్పి మంగలికి మట్టిని ఈయవలెను (4) నేలపై నుంచబడిన కత్తిపై శివమ్, శివమ్ అనీ ఉచ్చరిస్తూ నీటిని చల్లి, బొటన వ్రేలు మరియు అనామికలతో తన కళ్లను మూసుకొనవలెను. అస్త్ర మంత్రముచే అభిమంత్రించి కళ్లను తెరచి, కత్తి మొదలగు క్షౌరసాధనములను చూచి, అస్త్ర మంత్రమును పన్నెండు సార్లు పఠించి వాటిపై నీటిని చల్లవలేను (5,6). ఓంకారము

నుచ్చరించి కత్తిని తీసుకొని, కుడివైపున కొన్ని కేశముల చిగుళ్లను కోసి, తరువాత మొత్తము ముండనము చేయించవలెను (7). ఆ కేశములను నేలపై ఆకును ఉంచి దానిలో వేయవలెనే గాని, నేలపై పారవేయరాదు. మీసములను, గెడ్డమును గీయించుకొని, చేతివ్రేళ్లకు కాలి వేళ్లకు గల గోళ్లను కత్తిరింపజేయవలెను (8). మారేడు, రావి, తులసి మొదలైన చెట్ల మొదలు వద్ద గల మట్టిని తీసుకొని, పన్నెండు సార్లు నీటిలో మునిగి, గట్టు మీదకు వచ్చి కూర్చుండి (9), శుద్ధమగు ప్రదేశమునందు ఆ మట్టిని ఉంచి, దానిని మూడు భాగములుగా విభజించి, మరల ప్రతి భాగమును మూడుగా విభజించి, వాటిపై అస్త్ర మంత్రముతో నీటిని చల్లవలెను.

**తత్రైకాం మృదయాదాయ దాపయిత్వాఽన్యపాణినా।**
**కరౌ ద్వాదశధాలిప్య ప్రత్యేకం కేన క్షాలయేత్ ॥**
**పునరేకాం పాదయోశ్చ ముఖే చాన్యాం కరే క్రమాత్।**
**సంలిప్యాక్షాల్య చాంభోభిః పునశ్చ జలమావిశేత్ ॥**
**అన్యాం మృదం భాగయిత్వా శిరసి ద్వాదశ క్రమాత్।**
**ఆలిప్య మృదయాస్యాంతం నిమజ్య చ పునః పునః ॥**
**తీరం గత్వా తు గండూషాన్ షోడశాచమనం ద్విధా।**
**ప్రాణానాయమ్య చ పునః ప్రణవం ద్వ్యష్టసంఖ్యయా ॥**
**మృదమన్యం పునస్త్రే ధా విభజ్య చ తదేకయా।**
**కటిశౌచం పాదశౌచం విధాయాచమ్య చ ద్విధా ॥**
**ప్రణవేనాథ షోడశ ప్రాణానాయమ్య వాగ్యతః।**
**పునరన్యాం స్వోరుదేశే త్రిధా విన్యస్య చోమితి ॥**
**ప్రోక్ష్యాభిమంత్రయేత్సప్త స్వపాణ్యోస్తలమేఽథా।**
**త్రిధాలిప్యాథ సంపశ్యేత్సూర్యమూర్తిం చ పావనీమ్ ॥**
**స్వకక్షయోస్సమాలిప్య వ్యత్యస్తాభ్యామథాన్యయా।**
**పాణిభ్యాం చ మృదా శిష్యస్సుమతిర్దృఢమానసః ॥**
**గృహీత్వాన్యాం మృదం శుద్ధాం తథాసౌ గురుభక్తిమాన్।**
**శిర ఆరభ్య పాదాంతం విలిప్యాదిత్యదృష్టమా ॥**
**సముత్థాయ తతోక సా వై దండయాదాయ భూతలే।**
**స్వగురుం మంత్రదం భక్త్యా సంస్మరేత్ జ్ఞాననిష్ఠయా ॥**

వాటిలో ఒక మట్టిముద్దను తీసుకొని, రెండవ చేతికి రాసుకొని, రెండు చేతులను పన్నెం౹న్నెండు సార్లు రుద్దుకొని, చేతులను విడివిడిగా నీటితో కడుగవలెను (11). వరుసగా ఒక ముద్దను కాళ్లకు, ఒక ముద్దను ముఖమునకు, ఒక ముద్దను మరల చేతులకు రాసుకొని, నీటితో కడిగి, మరల నీటిలోనికి దిగవలెను (12). మరియొక ముద్దను పన్నెండు భాగములుగా చేసి, శిరస్సునకు ముఖమునకు మెడవరకు రాసుకొని, పలుమార్లు నీటిలో మునగవలెను (13). ఒడ్డు మీదకు వచ్చి, పదునారు పర్యాయములు పుక్కిలించి ఊసి, రెండు సార్లు ఆచమనమును చేసి,

ప్రాణాయామమును చేసి, పదునారు పర్యాయములు ఓంకారమును జపించవలెను (14). మరియొక మట్టిముద్దను మరల మూడుగా విభజించి వాటిలో ఒకదానితో నడుమును, మిగిలిన రెండింటితో పాదములను శుభ్రము చేసుకొని, రెండు సార్లు ఆచమనమును చేసి (15), పదునారు సార్లు ఓంకారమును జపించి, ప్రాణాయామమును చేసి, మౌనముగా నుండవలెను. మరియొక మట్టిముద్దను తన తొడపై నుంచి మూడు సార్లు ఓంకారమును జపించవలెను (16). ఓంకారమును ఏడు సార్లు జపించి దానిపై నీటిని చల్లవలెను. తరువాత అరచేతులకు ముందుగా ఒకసారి, తరువాత మూడు సార్లు మట్టిని రాసుకొని, పావనమగు సూర్యబింబమును దర్శించవలెను (17). బుద్ధిమంతుడు, దృఢమగు చిత్తము గలవాడు అగు ఆ శిష్యుడు కుడిచేతిలోని మట్టిని ఎడమ, ఎడమచేతిలోని మట్టిని కుడి బాహుమూలములయందు రాసుకొనవలెను (18). గురువుయందు భక్తి గల ఆతడు అదే విధముగా మరియొక స్వచ్ఛమగు మట్టిముద్దను తీసుకొని, దానికి సూర్యకిరణములను సోకనిచ్చి, తలనుండి పాదము వరకు రాసుకొనవలెను (19). తరువాత ఆతడు లేచి నిలబడి దండమును నేలపై ఆన్చి మంత్రమునిచ్చిన తన గురువును జ్ఞానమునందు నిష్టగల భక్తితో స్మరించవలెను.

తతస్సాంబం మహేశానం శంకరం చంద్రశేఖరమ్।
సంస్మరేద్భక్తితశ్శిష్యస్సర్వైశ్వర్యపతిం శివమ్ ॥
త్రివారం ప్రణమే త్ప్రీత్యా సాష్టాంగం చ గురుం శివమ్।
పంచాంగేనైకవారం చ సముత్థాయ చ వందయేత్
తీర్థం ప్రవిశ్య తన్మధ్యే నిమజ్యోన్మజ్య తాం మృదమ్।
స్కంధే సంస్థాప్య పూర్వోక్తప్రకారేణ విలేపయేత్ ॥
తత్రావశిష్టం సంగృహ్య జలమధ్యే ప్రవిశ్య చ।
విలోడ్య సమ్యక్ తాం తత్ర సర్వాంగేషు వీలిప్య చ ॥
త్రివారమోమితి ప్రోచ్య శివపాదాంబుజం స్మరన్।
సంసారాంబుధిసంతారం సదా యద్విధితో హీ సః ॥
అభిషిచ్యోమితి జలం విరజాభస్మలోలితమ్।
అంగోపమార్జనం కృత్వా సుస్నాయాద్భస్మనా తతః ॥
త్రిపుండ్రం చ విధాయాథ యథోక్తవిధినా శుభమ్।
యథోక్తాంగేషు సర్వేషు సావధానతయా మునే ॥
తతశ్శుద్ధమనా భూత్వా కుర్యాన్మధ్యదిన క్రియాః।
మహేశ్వరం నమస్కృత్య గురూంస్తీర్థాదికాని చ ॥
సంపూజయేన్మహేశానం భక్త్యా పరమయా మునే।
సాంబికం జ్ఞానదాతారం పాతారం త్రిభవస్య వై ॥
తతోఽసౌ దృఢచేతస్కో యతిస్స్వవృషసంస్థితః।
భిక్షార్థం ప్రవ్రజేచ్ఛుద్ధో విప్రవర్గేషు సాధుషు॥

తరువాత జగన్మాతతో కూడియున్నవాడు, మహేశ్వరుడు, మంగళకరుడు, చంద్రుని శిరస్సుపై ఆభరణముగా దాల్చినవాడు, సమస్తములగు ఐశ్వర్యములకు ప్రభువు అగు శివుని ఆ శిష్యుడు భక్తితో స్మరించవలెను (21). ఆతడు శివస్వరూపుడగు గురువునకు మూడు సార్లు సాష్టాంగనమస్కారమును చేసి, లేచి నిలబడి ఒకసారి పంచాంగ ( అయిదు అవయవములతో కూడియున్న) నమస్కారమును చేయవలెను (22). తరువాత జలాశయములోనికి దిగి దానిలో మునిగి మట్టిని కడిగి వేసుకొని మరల మట్టిని పూర్వములో చెప్పిన విధముగా భుజమునకు రాసుకొనవలెను (23}. అచట మిగిలియున్న మట్టిని తీసుకొని నీటి మధ్యలోనికి ప్రవేశించి దానిని అచట నీటితో కలిపి శరీరమంతటా రాసుకొని (24), మూడు సార్లు ఓంకారమును జపించి, సంసారసముద్రమును దాటించే శివుని పాదపద్మములను స్మరించవలెను. సర్వ కాలములలో శివుని ధ్యానము విధింపబడినది గదా! (25) ఓంకారముతో అభిషేకమును చేసి, ప్రజాహోమము చేసిన అగ్నిలోని భస్మను శరీరమునకు రాసుకొని, తరువాత చక్కగా భస్మస్నానమును చేయవలెను (26). ఓ మునీ! తరువాత పూర్వము చెప్పబడిన అవయవములన్నింటియందు పూర్వము చెప్పబడిన విధముగా సావధానముగా శుభకరమగు త్రిపుండ్రమును ధరించవలెను (27). ఓ మునీ! తరువాత ఆతడు పవిత్రమగు మనస్సు గలవాడై మాధ్యందినకర్మలను చేసుకొని, మహేశ్వరునకు గురువునకు నదీజలమునకు నమస్కరించి, జగన్మాతతో కూడియుండువాడు, జ్ఞానమునిచ్చువాడు, ముల్లోకములను రక్షించువాడు అగు మహేశ్వరుని పరమభక్తితో చక్కగా పూజించవలెను (28, 29). తరువాత పరిశుద్ధుడగు ఆ యతి దృఢమగు మనస్సు గలవాడై తన ధర్మమునందు ఉన్నవాడై బ్రాహ్మణులు మరియు సాధువుల సమూహములోనికి భిక్ష కొరకై వెళ్లవలెను.

తతస్తత్ర చ శుద్ధాత్మా పంచధా పరికల్పితమ్।

భక్ష్యం యథోచితం కుర్యాద్దూషితాన్నం వివర్జయేత్ ॥

శౌచస్నానం తథా భిక్షాం నిత్యమేకాంతసేవనమ్।

భిక్షోశ్చత్వారి కర్మాణి పంచమం నైవ విద్యతే ॥

అలాబుం వేణుపాత్రం చ దారవం మృణ్మయం తథా।

భిక్షాశ్చత్వారి పాత్రాణి పంచమం నైవ విద్యతే ॥

తాంబూలం తైజసం పాత్రం రేతస్సేకం సితాంబరమ్।

దివస్వాపో ఏ నక్తాన్నం యతీనాం షడ్ వివర్జితాః ॥

సాక్షరా వీపరీతాశ్చ రాక్షసాస్త ఇతి స్మృతాః।

తస్మాద్వై విపరీతం చ కర్మ నైవాచరేద్యతిః ॥

యతిః ప్రయత్నతః కుర్యాత్ క్షౌరస్నానం చ శుద్ధయే।

సంస్మరన్మనసా శుద్ధం పరం బ్రహ్మ సదాశివమ్ ॥

ఇత్యేవం మునిశార్దూల తవ స్నేహాన్మయాఖిలః।

క్షౌరస్నానవిధిః ప్రోక్తః కిం భూయః శ్రోతుమిచ్ఛసి ॥

తరువాత అక్కడ ఆతడు ఆహారమును అయిదు భాగములుగా చేసి సరియగు విధానములో భుజించవలెను. అపవిత్రమగు అన్నమును తినరాదు (31). శుద్ధికర్మలు, స్నానము, భిక్ష, సర్వదా ఏకాంతమునందుండుట అను నాలుగు పనులను మాత్రమే భిక్షువు చేయవలెను. భిక్షువునకు ఐదవ పని లేదు (32). డొల్ల ఆసకాయ, వెదురు పాత్ర, చెక్క పాత్ర, మట్టి పాత్ర అను నాలుగు రకముల ఏ తలను మాత్రమే యతి వాడవలెను. యతి ఐదవ రకము పాత్రను వాడరాదు (33). తాంబూలము, బంగరు పాత్ర, రేతస్సేచనము, తెల్లని వస్త్రములు, పగలు నిద్రించుట, రాత్రి భోజనము చేయుట అను ఆరు పనులను యతి విడువవలెను (34). యోగ్యులగు యతులు సాక్షరాః (అక్షరపరబ్రహ్మతో కూడియున్నవారు) అనబడుదురు. వారే విరుద్ధముగా ప్రవర్తించినచో రాక్షసాః (రాక్షసులు) అగుదురు. కావున, యతి విపరీతకర్మను చేయనే రాదు (35). యతి శుద్ధి కొరకై శుద్ధుడు, పరబ్రహ్మ అగు సదాశివుని మనస్సులో స్మరిస్తూ క్షౌరస్నానమును ప్రయత్నపూర్వకముగా చేయవలెను (36). ఓ మహర్షీ! నీయందలి ప్రేమచే నేను క్షౌరస్నానవిధానమునంతనూ చెప్పియుంటిని. నీవు ఇంకనూ ఏమి వినగోరుచున్నావు?

శ్రీ శివమహాపురాణములోని కైలాససంహితయందు క్షౌరస్నానవిధిని వర్ణించే ఇరువదియవ అధ్యాయము ముగిసినది.

# 21 – సన్న్యాసికి అంతిమసంస్కారము

**వామదేవ ఉవాచ।**

**యే ముక్తా యతయస్తేషాం దాహకర్మ నవిద్యతే।**
**మృతే శరీరే ఖననం తద్దేహస్య శ్రుతం మయా ॥**
**తత్కర్మాచక్ష్వ సుప్రీత్యా కార్త్తికేయ గురో మమ।**
**త్వత్తోఽన్యో న హి సంవక్తా త్రిషు లోకేషు విద్యతే ॥**
**పూర్ణాహంభావమాశ్రిత్య యే ముక్తా దేహపంజరాత్।**
**యే తూపాసనమార్గేణ దేహముక్తాః పరం గతాః ॥**
**తేషాం గతివిశేషం చ భగవన్ శంకరాత్మజ।**
**వక్తుమర్హసి సుప్రీత్యా మాం విచార్య స్వశిష్యతః ॥**

వామదేవుడు ఇట్లు పలికెను –

జీవన్ముక్తులగు యతులకు దహనము ఉండదు. వారు మరణించినప్పుడు ఆ దేహమును పాతి పెట్టవలెనని నేను వినియున్నాను (1). ఓ కార్త్తికేయా! నీవు నాకు గురుడవు. ఆ కర్మను గురించి అతిశయించిన ప్రీతితో నాకు చెప్పుము. ఈ ముల్లోకములలో ఈ విషయమును చెప్పగలవాడు నీకంటే మరియొకడు లేడు (2). ఎవరైతే పూర్ణాత్మభావము గలవారై దేహము అనే బందిఖానానుండి విముక్తిని పొందియున్నారో, ఎవరైతే ఉపాసనామార్గముచే దేహమునుండి విముక్తులై పరమేశ్వరుని పొందెదరో (3), వారు పయనించే మార్గముయొక్క విశేషమును పరమప్రీతితో చెప్పుము. ఓ పూజ్యా! శంకరపుత్రా! నీవు నన్ను నీ శిష్యునిగా భావించుము.

**సూత ఉవాచ।**

**మునివిజ్ఞప్తిమాకర్ణ్య శక్తిపుత్రస్సురారిహా।**
**ప్రాహాత్యంతరహస్యం తద్భృగుణా శ్రుతమీశ్వరాత్ ॥**

సూతుడు ఇట్లు పలికెను –

రాక్షససంహారి, పార్వతీపుత్రుడు అగు కార్త్తికేయుడు ఆ మునియొక్క విన్నపమును విని, శివునివద్ద భృగుమహర్షి వినియున్న మిక్కిలి రహస్యమగు ఆ విషయమును చెప్పెను. **శ్రీసుబ్రహ్మణ్య ఉవాచ।**

ఇదమేవ మునే గుహ్యం భృగవే శివయోగినే।
ఉక్తం భగవతా సాక్షాత్ సర్వజ్ఞేన పినాకినా ॥
వక్ష్యే యదద్య తే. బ్రహ్మన్న దేయం యస్య కస్యచిత్।
దేయం శిష్యాయ శాంతాయ శివభక్తియుతాయ వై ॥
సమాధిస్థో యతిః కశ్చచ్ఛివభావేన దేహముక్।
అస్తి చేత్స మహాధరః పరిపూర్ణశ్శివో భవేత్ ॥
అధైర్య చిత్తో యః కశ్చిత్సమాధిం న చ విందతి।
తదుపాయం ప్రవక్ష్యామి సావధానతయా శృణు ॥
త్రిపదార్థపరిజ్ఞానం వేదాంతాగమవాక్యజమ్।
శ్రుత్వా గురోర్ముఖాద్యోగమభ్యసేత్స యమాదికమ్ ॥
తత్కుర్వన్ స యతిస్సమ్యక్ శివధ్యానపరో భవేత్।
నియమేన మునే నిత్యం ప్రణవాసక్తమానసః ॥
దేహదౌర్బల్యవశతో యద్యధైర్య ధరో యతిః।
అకామశ్చ శివం స్మృత్వా స జీర్ణం స్వాం తనుం త్యజేత్ ॥
సదాశివానుగ్రహతో నందినా ప్రేరితా మునే।
అతివాహికరూపిణ్యో దేవతాః పంచ విశ్రుతాః ॥
ఆత్మహంతాకృతిః కాచిజ్జ్యోతిఃపుంజవపుష్మతీ।
అహ్నోఽభిమానినీ కాచిచ్ఛుక్లపక్షాభిమానినీ ॥
ఉత్తరాయణరూపా చ పంచానుగ్రహతత్పరాః ।
ధూమ్రా తమస్వినీ రాత్రిః కృష్ణపక్షాభిమానినీ ॥
దక్షిణాయనరూపేతి విశ్రుతాః పంచ దేవతాః।
తాసాం వృత్తిం శృణుష్వాద్య వామదేవ మహామునే ॥

శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఇట్లు పలికెను –

ఓ మునీ! ఈ రహస్యమునే సర్వజ్ఞుడు, పినాకధారి యగు శివభగవానుడు స్వయముగా శివయోగియగు భృగువునకు చెప్పియున్నాడు (6). ఓ బ్రహ్మన్!. నేను దానిని నీకు ఇప్పుడు చెప్పెదను. దీనిని ఎవరికి పడితే వారికి చెప్పరాదు. శాంతస్వభావము మరియు శివభక్తి గల శిష్యునకు చెప్పవలెను (7). శివభావముతో నిండినవాడై సమాధియందు దేహమును విడిచిపెట్టే యతి ఎవరైనా ఉన్నచో, అట్టి మహాజ్ఞానీ పరిపూర్ణుడగు శివుడు అగును (8), ఎవని చిత్తములో జ్ఞానము లేని కారణముచే సమాధి లభించదో, వాని కొరకే ఉపాయమును చెప్పెదను. సావధానముగా వినుము (9), యతి ఉపనిషత్తులను మరియు ఆగమములలోని వాక్యములను గురువు ముఖమునుండి వీని, జీవుడు జగత్తు మరియు ఈశ్వరుడు అనే మూడు తత్త్వముల పరిజ్ఞానము గలవాడై, యమనియమాది యోగాంగములను అభ్యసించవలెను (10). ఓ మునీ! యతి యోగమును అభ్యసిస్తూ, నిత్యము నియమముతో ఓంకారమునందు లగ్నమైన మనస్సు గలవాడై, చక్కగా శివధ్యానమునందు నిష్ఠ కలవాడు కావలెను (11). యతి

దేహములో బలము లేని కారణముగా అధైర్యము కలవాడైనచో, కోరికలను విడిచిపెట్టి, శివుని స్మరిస్తూ, శిథిలమై యున్న తన దేహమును విడిచిపెట్టవలెను (12). ఓ మునీ! అయిదుగురు అతివాహిక (జీవుని పుణ్యలోకములకు గొనిపోవువారు) దేవతలు వేదమునందు చెప్పబడినవి. ఈ దేవతలు సదాశివుని అనుగ్రహముచే నందికి వశములో నుండెదరు (13). ఒక దేవత దేహమును దహించే అగ్ని-అభిమాని, మరియొక దేవత కాంతి ముద్ద యనదగిన దేహమును కలిగియుండును. ఒక దేవత పగటికి, మరియొక దేవత శుక్లపక్షమునకు, ఇంకో దేవత ఉత్తరాయణమునకు అభిమాని లేక అధిష్ఠానము అగును. ఈ అయిదు దేవతలు పుణ్య జీవులను అను గ్రహించుటయందు తత్పరులై యుందురు. ధూమ (పొగ) - అభిమాని, చీకటి - అభిని, రాత్రి - అభిమాని. కృష్ణపక్షదేవత మరియు దక్షిణాయనదేవతలతో కలిసి వీరు అయిదుగురు దేవతలు వర్ణింపబడినారు. ఓ వామదేవమహర్షీ! ఇప్పుడు వారి ప్రవృత్తిని గురించి వినుము.

**తాః పంచదేవతా జీవాన్ కర్మానుష్ఠానతత్పరాన్।**
**గృహీత్వా త్రిదివం యాంతి తత్పుణ్యవశతో మునే ॥**
**భుక్త్వా భోగాన్ యథోక్తాంశ్చ తే తత్పుణ్య క్షయే పునః।**
**మానుషం లోకమాసాద్య భజంతే జన్మ పూర్వవత్ ॥**
**తాః పునః పంచధా మార్గం విభజారభ్య భూతలమ్।**
**అగ్న్యాదిక్రమతాం గృహ్యా సదాశివపదం యయుః ॥**
**నినీయ వంద్యచరణౌ దేవదేవస్య పృష్ఠతః।**
**తిష్ఠంత్యనుగ్రహకరాః కర్మణ్యేవ ప్రయోజితాః ॥**
**సమాగతమభిప్రేక్ష్య దేవదేవస్సదాశివః।**
**విరక్తశ్చేన్మహామంత్రతాత్పర్యముపదిశ్య చ ॥**
**స్వసామ్యం చ వపుర్దత్తే గాణపత్యేఽభిషిచ్య చ।**
**అనుగృహ్ణాతి సర్వేశశ్శంకరస్సర్వనాయకః ॥**
**మృగటంకత్రిశూలాగ్ర్యవరదానవిభూషితమ్।**
**త్రినేత్రం చంద్రశకలం గంగోల్లాసి జటాధరమ్ ॥**
**అధిష్ఠిత విమానా గ్ర్యం సర్వదం సర్వకామదమ్।**
**ఇతి శాఖావిరక్తశ్చే ద్రుద్రకన్యాసమావృతమ్ ॥**
**నృత్యగీతమృదంగా దివాద్యఘోషమనోహరమ్।**
**దివ్యాంబరస్రగాలేపభూషణైరపి భూషితమ్ ॥**
**దివ్యామృతఘటైః పూర్ణం దివ్యాంభఃపరిపూరితమ్।**
**సూర్యకోటిప్రతీకాశం చంద్రకోటిసుశీతలమ్ ॥**
**మనోవేగం సర్వగం చ విమానమనుగృహ్యా చ।**
**భుక్తభోగస్య తస్యాపి భోగకౌతూహలక్షయే ॥**
**నిపాత్య శక్తిం తీవ్రతరం ప్రకృత్యా హ్యతిదుర్గమామ్।**
**కాంతారం దగ్ధుకామాం తాం ప్రలయానలసుప్రభామ్ ॥**

అనుగృహ్య మహామంత్రతాత్పర్యం పరమేశ్వరః।
పూర్ణోఽహంభావనారూపశ్శంభురస్మీతి నిశ్చలమ్ ॥
అనుగృహ్య సమాధిం చ స్వదాస్యస్పందరూపిణీః।
రవ్యాదికర్మసామర్థ్యరూపాస్సిద్ధీరనర్గలాః ॥
ఆయుఃక్షయే పద్మయోనేః పునరావృత్తివర్జితామ్।
ముక్తిం చ పరమాం తస్మై ప్రయచ్ఛతి జగద్గురుః ॥

ఓ మునీ! ఆ అయిదు దేవతలు కర్మలననుష్ఠించుటలో నిష్ఠగల జీవులను తీసుకొని, వారి పుణ్యవశముచే స్వర్గమునకు గొనిపోయెదరు (17). వారు పూర్వములో వర్ణింపబడియున్న భోగములననుభవించి, ఆ పుణ్యము ఖర్చు కాగానే, మరల మనుష్యలోకమును చేరి, పూర్వమునందు వలెనే జన్మను పొందెదరు (18). ఇంతే గాక, అనుగ్రహరూపులు, పుణ్యాత్ములను పుణ్యలోకములకు గొనిపోయే పనియందు నియమింపబడినవారు అగు ఆ అయిదుగురు దేవతలు యతీశ్వరుడు పయనించే మార్గమును భూమినుండి అగ్ని మొదలగు క్రమములో అయిదు రకములుగా విభజించి, ఆ యతిని సదాశివుని స్థానమునకు గొనిపోయి, ఆ దేవదేవుని పాదములకు నమస్కరించి, ఆయన వెనుక నిలబడియుందురు (19,20). దేవదేవుడు, సర్వేశ్వరుడు, మంగళకరుడు, సర్వమునకు ప్రభువు అగు సదాశివుడు తన వద్దకు వచ్చియున్న యతిని చూచి, ఆతడు విరాగియైనచో మహామంత్రముయొక్క తాత్పర్యమునుపదేశించి, తనతో సమానమైన దేహమునిచ్చి, గణాధ్యక్షస్థానమునందు అభిషేకించి అనుగ్రహించును (21, 2 2). ఆతడు మృగము పరశువు మరియు త్రిశూలము అనువాటిచే అలంకరింపబడి, మూడు కన్నులు కలిగి, చంద్రవంకతో మరియు గంగతో ప్రకాశించే జటాజూటము కలవాడై, గణాధ్యక్షుడై వరములనిచ్చే మహిమతో నలరారును (23). ఆతడు కోరికలన న్నిటినీ ఈడేర్చే సామర్థ్యము గలవాడై, సర్వమును ఇచ్చే శ్రేష్ఠమైన విమానమునధిష్ఠించియుండును. ఆతడు విరక్తుడు కానిచో, రుద్రకన్యలతో నిండియున్నది, నృత్యము, గీతము, మృదంగము మొదలైన వాద్యముల ఘోషతో మనస్సునకు ఆహ్లాదమును కలిగించునదీ, దివ్యమగు వస్త్రములతో, మాలలతో, సుగంధద్రవ్యముల లేపనములతో మరియు భూషణములతో అలంకరింపబడియుండునదీ, దివ్యమగు అమృతము గల 'ఘటములతో నిండియున్నది, దివ్యమగు జలములతో నిండియున్నది, కోటి సూర్యుల కాంతి గలది, కోటి చంద్రుల చల్లదనము గలది (24-26), మనస్సుయొక్క వేగముతో సర్వస్థానములకు వెళ్లునది అగు విమానమును శివుడు ఆతనికి అనుగ్రహించును, ఆతడు భోగములననుభవించిన పిదప భోగములపై ఉత్సాహము తగ్గును (27). చాల తీవ్రమైనది, స్వభావముచేతనే మిక్కిలి అధిగమించ శక్యము కానిదీ, సంసారమనే అడవిని తగులబెట్టే కోరిక గలది, ప్రళయకాలాగ్నివంటి గొప్ప కాంతులు గలది అగు శక్తిని. శివుడు ఆతనికి ఇచ్చును (? 28) పరమేశ్వరుడాతనికి మహామంత్రముయొక్క తాత్పర్యమునను గ్రహించును. నేను పూర్ణుడను, నేను శంభుడను, అనే భావనయొక్క రూపములోనుండే నిశ్చలమగు సమాధిని కూడ ఆయన ఆతనికి అనుగ్రహించును. ఆ భక్తుడు తనను ఈశ్వరుని దాసునిగా

భావించును. ఆ మానసికస్పందనలే ఆటంకములు లేని సిద్ధుల రూపమును దాల్చును. దాని వలన ఆతనికి సూర్యుడు మొదలగు దేవతల కర్మలను చేసే సామర్థ్యము కలుగును (29,30). బ్రహ్మయొక్క ఆయుర్దాయము పూర్తి అయిన పిదప జగద్గురువగు శివుడు అతనికి పునరావృత్తి (మరలి వచ్చుట) లేని సర్వోత్కృష్టమగు మోక్షమును ఇచ్చును.

**ఏతదేవ పదం తస్మాత్సర్వైశ్వర్యసమష్టిమత్।**
**ముక్తిఘంటాపథం చేతి వేదాంతానాం వినిశ్చయః ॥**
**మముమూర్షోస్తస్య మందస్య యతేస్సత్సంప్రదాయనః।**
**యతయస్సానుకూలత్వాత్త్రిషేయుః పరితస్తదా ॥**
**తతస్సర్వే చ తే తత్ర ప్రణవాదీన్యనుక్రమాత్।**
**ఉపదిశ్య చ వాక్యాని తాత్పర్యం చ సమాహితాః ॥**
**వర్ణయేయుస్ఫుటం ప్రీత్యా శివం సంస్మారయన్ సదా।**
**నిర్గుణం పరమం జ్యోతిః ప్రణమ్య విలయావధి ॥**
**ఏతేషాం సమమేవాత్ర సంస్కారక్రమ ఉచ్యతే।**
**అసంస్కృతశరీరాణాం దౌర్గత్యం నైవ జాయతే ॥**
**సన్న్యస్య సర్వకర్మాణి శివాశ్రయపరా యతః।**
**దేహం దూషయతస్తేషాం రాజ్ఞో రాష్ట్రం చ నశ్యతి ॥**
**తద్గ్రామవాసినస్తేఽపి భవేయుర్భృశదుఃఖినః।**
**తద్దోషపరిహారాయ విధానం చైవముచ్యతే ॥**
**స తు నమ ఇరిణ్యాయ చేత్యారభ్య వినమ్రధీః।**
**నమ ఆమీవత్కే భ్యాంతం తత్కాలే ప్రజపేన్మనుమ్ ॥**
**ఓమిత్యంతే జపన్ దేవయజనం పూరయేత్తతః।**
**తతశ్శాంతిర్భవేత్తస్య దోషస్య హి మునీశ్వర ॥**
**పుత్రాదయో యథాన్యాయం కుర్యుస్సంస్కారముత్తమమ్।**
**వచ్మి తత్కృపయా విప్ర సావధానతయా శృణు ॥**

సమస్తములగు ఐశ్వర్యముల సమాహారస్థానమనదగిన ధామము ఇదియే. ఇదియే మో◌ో్క్షమునకు రాజమార్గమని ఉపనిషత్తులు నిశ్చయించుచున్నవి (32). మంచి సంప్రదాయమునకు చెందిన ఆ యతి మెల్లగా మరణమునకు చేరువ అగుచుండగా, ఆ సమయములో ఇతరసన్న్యాసులు ఆతనికి అనుకూలముగా నుండు విధముగా చుట్టూ కూర్చుండవలెను (33). అపుడు వారు ఏకాగ్రచిత్తము గలవారై ఓంకారముతో మొదలిడి క్రమముగా మహావాక్యములను ఉపదేశించి, వాటి తాత్పర్యమును స్పష్టముగా ప్రీతితో వర్ణించవలెను. నిర్గుణుడు,. పరమప్రకాశస్వరూపుడు అగు శివుని ఆయనకు వారు నిరంతరముగా గుర్తు చేయుచుండవలెను. మరియు వారు ఆతడు మరణించువరకు ఆతనికి నమస్కారమును చేయవలెను (34,35). యతులందరికీ మరణించినప్పుడు చేసే సంస్కార క్రమము సమానమే. దానిని చెప్పుచున్నాను. ఈ యతులు

మరణించినప్పుడు దేహమునకు సంస్కారమును చేయనిచో వారికి దుర్గతి కలుగనే కలుగదు (36). ఏలయనగా, వారు సర్వకర్మలను విడిచిపెట్టి శివుని శరణాగతి చేసి యుందురు. కావున, అట్టివారి దేహమునకు సంస్కారము లేకుండా వదిలి పెట్టినచో, ఆ రాజునకు మరియు రాష్ట్ర మునకు వినాశము కలుగును (37), ఆ గ్రామములో నివసించు జనులకు అధికమగు దుఃఖములు కలుగును. ఈ దోషములనుండి తప్పించుకొనుట కొరకై సంస్కారమును చేసే విధి చెప్పబడుచున్నది (38), సంస్కారమును చేయు వ్యక్తి వినయముతో నిండిన మనస్సు గలవాడై, నమ ఇరిణ్యాయ చ (ఎడారియందు ఉండు రుద్రునకు నమస్కారము) అని ప్రారంభమై, నమ ఆమీవత్కే భ్యః (సర్వమును వ్యాపించి పాపులను శిక్షించు రుద్రులకు నమస్కారము) అని అంతమయ్యే అనువాకము రూపములోనున్న మంత్రమును ఆ కాలమునందు జపించవలెను (39). ఆఖరుగా ఓంకారమునుచ్చరించి మట్టితో దేవయజనము (సన్న్యాసి దేహమును ఉంచే గొయ్యి) ను నింపవలెను. ఓ మహర్షీ! అట్లు చేయుట వలన యతికి సంస్కారము చేయక పోవుటచే కలిగే దోషము శాంతించును (40). ఆయనయొక్క పుత్రుడు మొదలగు వారు యథావిధిగా ఉత్తమమగు అంత్యసంస్కారమును చేయవలెను. ఓ బ్రాహ్మణా! ఆ విధానమును దయతో నీకు చెప్పెదను. సావధానముగా వినుము.

అభ్యర్చ స్నాప్య శుద్ధోదైరభ్యర్చ్య కుసుమాదిభిః।
శ్రీరుద్రచమకాభ్యాం చ రుద్రసూక్తేన చ క్రమాత్ ॥
శంఖం చ పురతః స్థాప్య తజ్జలేనాభిషిచ్య చ।
పుష్పం నిధాయ శిరసి ప్రణవేన ప్రమార్జయేత్ ॥
కౌపీనా దీని సంత్య జ్య పునరన్యాని ధారయేత్।
భస్మనోద్ధూలయేత్తస్య సర్వాంగం విధినా తతః ॥
త్రిపుండ్రం చ విధానేన తిలకం చందనేన చ।
విరచ్య పుష్పైర్మాలాభిరలంకుర్యాత్కలేవరమ్ ॥
ఉరఃకంఠశిరో బాహు ప్రకోష్ఠశ్రుతిషు క్రమాత్।
రుద్రాక్షమాలాభరణైరలంకుర్యాచ్చ మంత్రతః ॥
సుధూపితం సముత్థాయ శిక్యోపరి విధాయ చ।
పంచబ్రహ్మమయే రమ్యే రథే సంస్థాపయేత్తనుమ్ ॥
ఓమాద్యైః పంచభిర్బ్ర హ్మమంత్రి స్సద్యాదిభిః క్రమాత్।
సుగంధకుసుమైర్మాల్యే రలంకుర్యాద్రథం చ తమ్ ॥
నృత్యవాద్యైర్బ్రా హ్మణానాం వేదఘోషైశ్చ సర్వతః।
గ్రామం ప్రదక్షిణీకృత్య గచ్ఛేత్ప్రేతం తముద్వహన్ ॥
తతస్తే యతినస్సర్వే తథా ప్రాచ్యామథాపి వా।
ఉదీచ్యాం పుణ్యదేశే తు పుణ్యవృక్షసమీపతః ॥
ఖనిత్వా దేవయజనం దండయాత్ర ప్రమాణతః।
ప్రణవవ్యాహృతిభ్యాం చ ప్రోక్ష్య చాస్తీర్య చ క్రమాత్॥

**శమీపత్రైశ్చ కుసుమైరుత్తరాగ్రం తదూర్ధ్వతః।**

**ఆస్తీర్య దర్భాంస్తత్రీతం చైలాజినకుశోత్తరమ్ ॥**

ఆ దేహమును పూజించి, శుభ్రమగు జలములతో స్నానమును చేయించి, శ్రీరుద్రారాధ్యాయమును, చమకమును, రుద్రసూక్తమును ఆ వరుసలో పఠించి, పుష్పములు మొదలగు వాటితో పూజించి (42), దానికి యెదుట శంఖమునుంచి, దానియందలి జలముతో అభిషేకించి, శిరస్సుపై పుష్పమునుంచి, ఓంకారమునుచ్చరించి దేహమును తుడువవలెను (43}. కౌపీనము మొదలగు వాటిని తీసివేసి కొత్త వాటిని కట్టవలెను. తరువాత ఆ యతియొక్క దేహము అంతట భస్మను యథావిధిగా పూయవలెను (44). యథావిధిగా త్రిపుండ్రమును మరియు గంధముతో తిలకమును దిద్ది, పుష్పములతో మాలను గుచ్చి దానితో ఆ దేహమును అలంకరించవలెను (45), వక్షఃస్థలము, కంఠము, శిరస్సు, బాహువులు, ముంజేతులు, చెవులు అను స్థానములను వరుసగా మంత్రపూర్వకముగా రుద్రాక్షలతో అలంకరించవలెను (46). సాంబ్రాణి పొగను దట్టముగా వేసి, ఆ దేహమును లేవదీసి చిక్కముపై పెట్టి, పంచబ్రహ్మస్వరూపమగు సుందరమగు రథమునందు కూర్చుండబెట్టవలెను (47). సద్యోజాతాది పంచబ్రహ్మమంత్రములను ఓంకారపూర్వకముగా వరుసగా పఠించి, ఆ రథమును సువాసనలను వెదజల్లే పుష్పములతో మరియు మాలలతో అలంకరించవలెను (48). నృత్యవాద్యముల ఘోష మరియు బ్రాహ్మణుల వేదఘోష నిరంతరముగా ప్రతిధ్వనించుచుండగా, ఆ దేహమును మోసుకొనుచూ గ్రామమును ప్రదక్షిణము చేయవలెను (49). తరువాత ఆ సన్న్యాసులు అందరు తూర్పునందు, లేదా ఉత్తరమునందు పవిత్రమగు స్థానములో పవిత్రమగు చెట్టునకు దగ్గరలో (50) ఒక చేతికర్రతో సమానమగు లోతు గల గోతిని (దేవయజనమును) తవ్వి, దానియందు ఓంకారముతో మరియు భూర్భువస్సువః అనే వ్యాహృతులతో నీటిని చల్లి, వరుసగా జమ్మి ఆకులను, పుష్పములను పరచి, వాటి పైన ఉత్తరము వైపునకు కొనలు ఉండునట్లుగా దర్భలను పరచి, ఆ యతి యొక్క పీటను వేసి, దానిపై దర్భలను మృగచర్మమును మరియు వస్త్రమును ఆ క్రమములో వేయవలెను.

**ప్రణవేన బ్రహ్మభిశ్చ పంచగవ్యేన తాం తనుమ్।**

**ప్రోక్ష్యాభిషిచ్య రౌద్రేణ సూక్తేన ప్రణవేన చ ॥**

**శంఖతో యేనా భిషిచ్య మూర్ధ్ని పుష్పం వినిఃక్షిపేత్।**

**తద్గర్తస్యానుకూలోఽసా శివస్మరణతత్పరః ॥**

**ఓమీత్యథ సముద్ధృత్య స్వస్తివాచనపూర్వకమ్।**

**గర్తే యోగాసనే స్థాప్య ప్రాఙ్ముఖం స్యాద్యథా తథా ॥**

**గంధపుష్పైరలంకృత్య ధూపగుగ్గులునా తతః।**

**విష్ణో హవ్యమితి ప్రోగ్య రక్షస్వేతీ వదన్ దదేత్ ॥**

**దండం దక్షిణహస్తే తు వామే దద్యాత్కమండలుమ్।**

**ప్రజాపతే నత్వదేతాన్యన్యో మంత్రేణ సోదకమ్ ॥**

బ్రహ్మజజ్ఞానం ప్రథమమితి మంత్రేణ మస్తకే।
స్పృశన్ జప్త్వా రుద్రసూక్తం భువోర్మధ్యే స్పృశన్ జపేత్ ॥
మా నో మహాంతమిత్యాది చతుర్భిర్మస్తకం తతః।
నాలికేరేణ నిర్భిద్యాదవటం పూరయేత్తతః ॥
పంచభిర్బ్రహ్మభిః స్పృష్ట్వా జపేత్ స్థలమనన్య ధీః।
యో దేవానాముపక్రమ్య యః పరస్స మహేశ్వరః ॥
ఇతి జప్త్వా మహాదేవం సాంబం సంసారభేషజమ్।
సర్వజ్ఞమపరాధీనం సర్వానుగ్రహకారకమ్ ॥
ఏకారత్నిసముత్సే ధమరత్నిద్వయవిస్తృతమ్।
మృదా పీఠం ప్రకల్ప్యాథ గోమయేనోపలేపయేత్ ॥

ఓంకారమును మరియు పంచబ్రహ్మమంత్రములను పఠించి పంచగవ్యము ( గోవునుండి లభించే అయిదు ద్రవ్యముల కలయిక) ను ఆ దేహముపై చల్లి, రుద్రసూక్తముతో అభిషేకించి, ఓంకారమునుచ్చరిస్తూ (53), శంఖమునందలి నీటితో అభిషేకించి శిరస్సుపై పుష్పమునుంచవలెను. ఈ కర్మలను చేయుచున్న వ్యక్తి ఆ గోతివద్ద సరియగు విధములో నిలబడి, ఆ యతికి అనుకూలముగా శివుని తదేక ధ్యానముగా స్మరిస్తూ (54), ఓం అని గట్టిగా పలికి స్వస్తిపుణ్యాహవాచనమంత్రములతో ఆ దేహమును ఎత్తి, ఆ గోతిలో యోగాసనమునందు ముఖము తూర్పు వైపునకు ఉండునట్లుగా కూర్చుండబెట్టి (55), గంధముతో మరియు పుష్పములతో అలంకరించి, తరువాత విష్ణో హవ్యగ్ం రక్షస్వ (ఓ విష్ణూ! ఆహుతిద్రవ్యమును రక్షించుము) అని పలికి సాంబ్రాణి ధూపమును వేయవలెను (5 6). ప్రజాపతే నత్వదేతాన్యన్య: ( ఓ ప్రజాపతీ! ఈ సర్వము నీనుండి పుట్టినది; నీకంటే భిన్నముగా ఏదీ లేదు) అను మంత్రముతో కుడి చేతిలో దండమును, ఎడమ చేతిలో నీటిని నింపిన కమండలమును ఉంచవలేను (57). బ్రహ్మజజ్ఞానం ప్రథమమ్ (సృష్ట్యాదియందు బ్రహ్మనుండి ముందుగా జన్మించిన సూర్యుడు) అను మంత్రముతో శిరస్సుపై స్పృశించి, రుద్రసూక్తమును జపించి కనుబొమల మధ్యలో స్పృశించవలెను (58). మా నో మహాంతమ్ --- ( ఓ రుద్రా! మా ఇంటిలో పెద్దవారిని హింసించకుము ---} అని మొదలయ్యే నాలుగు మంత్రములను పఠించి, కొబ్బరికాయతో శిరస్సును భేదించి, తరువాత గోతిని పూడ్చవలెను (59). ఆ కర్మను చేయు వ్యక్తి ఏకాగ్రమగు మనస్సుతో పంచబ్రహ్మమంత్రములను జపిస్తూ ఆ స్థానమును స్పృశించవలెను. యో దేవానాం --- ( ఏ పరమేశ్వరుడు దేవతలలో ప్రధానుడగు హిరణ్యగర్భుడు జన్మించుచుండగా చూచునో --- అను మంత్రముతో మొదలిడి, యః పరస్స మహేశ్వరః అని అంతమయ్యే మంత్రమును (60) జపించి, పార్వతీసమేతుడు, సంసారమనే రోగమునకు వైద్యుడు, సర్వజ్ఞుడు, స్వతంత్రుడు, అందరినీ అనుగ్రహించువాడు అగు మహాదేవుని స్మరించవలెను (61). ఒక మూర యెత్తు, రెండు మూరల వైశాల్యము గల పీఠమును మట్టితో నిర్మించి, దానిని గోమయముతో అలకవలెను.

చతురస్రం తు తన్మధ్యే గంధాక్షతసమన్వితైః।
సుగంధకుసుమైర్బిల్వైస్తులస్యా చ సమర్చయేత్ ॥
ప్రణవేన తతో దద్యాత్ ధూపదీపౌ పయో హవిః।
దత్వా ప్రదక్షిణీకృత్య నమస్కుర్యాచ్చ పంచధా ॥
ప్రణవం ద్వాదశావృత్త్యా సంజప్య ప్రణమేత్తతః।
దిగ్విదిక్క మతో దద్యాద్బహ్మోద్యం ప్రణవేన చ ॥
ఏవం దశాహపర్యంతం విధిస్తే సముదాహృతః।
యతీనాం మునివర్యాథైకాదశాహవిధిం శృణు ॥

దాని మధ్యలో చతురస్రమును గంధము, అక్షతలు, పరిమళములను వెదజల్లే పుష్పములు, మారేడు పత్రి మరియు తులసి ఆకులు అనువాటితో పూజించవలెను (63). తరువాత ఓంకారముతో ధూపదీపములను పాలను నేతిని సమర్పించి, ప్రదక్షిణమును చేసి, అయిదు సార్లు నమస్కరించవలెను (64). తరువాత ఓంకారమును పన్నెండు సార్లు జపించి, నమస్కారమును చేయవలెను. తరువాత ఓంకారముతో నాలుగు దిక్కులు మరియు నాలుగు మూలల యందు ఆహారమును నైవేద్యము పెట్టవలెను (65). ఈ విధముగా పది రోజుల వరకు చేయవలెను. ఓ మహర్షీ! ఈ విధముగా యతులు మరణించినప్పుడు చేయవలసిన పది రోజుల విధిని నీకు చెప్పియుంటిని. ఇప్పుడు పదకొండవ రోజునాటి కార్య క్రమమును గురించి వినుము.

శ్రీ శివమహాపురాణములోని కైలాససంహితయందు యతులు మరణించినప్పుడు చేయదగిన కర్మను గురించి వర్ణించే ఇరువది ఒకటవ అధ్యాయము ముగిసినది.

# 22 - సన్న్యాసులకు పదకొండవనాడు చేయవలసిన కృత్యము

శ్రీసుబ్రహ్మణ్య ఉవాచ।

ఏకాదశే ఽహ్ని సంప్రాప్తే యో విధిస్సముదాహృతః।
తం వక్ష్యే మునిశార్దూల యతీనాం స్నేహతస్తవ ॥
సమ్మార్జ్య వేదిమాలిప్య కృత్వా పుణ్యాహవాచనమ్।
ప్రోక్ష్య పశ్చిమమారభ్య పూర్వాంతం పంచ చ క్రమాత్ ॥
మండలాన్యుత్తరాశస్యః కుర్యాత్స్వయమవస్థితః।
ప్రాదేశమాత్రం సంకల్ప్య చతురస్రం చ మధ్యతః ॥
బిందు త్రికోణషట్కోణవృత్తాకారాణి చ క్రమాత్।
శంఖం చ పురతః స్థాప్య పూజోక్తక్రమమార్గతః ॥
ప్రాణానాయమ్య సంకల్ప్య పూజయిత్వా సురేశ్వరీః।
దేవతాః పంచ పూర్వోక్తా అతివాహికరూపిణీః ॥
సంత్య జ్యోత్తరతో దర్భాన్ యశ్చ సంస్పృశతే తతః।
పశ్చిమాది సమారభ్య షడుత్థాపనమార్గతః ॥
మండలాని చ తేష్వంతః పుష్పాణ్యాధాయ పీఠవత్।
ఓం హ్రీమిత్యుక్త్వాగ్నిరూపాం తామతివాహికదేవతామ్ ॥
ఆవాహయామి నమ ఇత్యంతం సర్వత్ర భావయేత్।
దర్శయేత్ స్థాపనాద్యాస్తు ముద్రాః ప్రత్యేకమాదరాత్ ॥

ఓ మహర్షీ! యతి మరణించిన తరువాత పదకొండవ దినము రాగానే చేయదగిన కర్మకాండను గురించి శాస్త్ర ములలో చెప్పబడినది. నీయందలి ప్రేమచే దానిని నీకు చెప్పెదను (1) వేదికను తుడిచి అలికి, పశ్చిమమునుండి మొదలిడి తూర్పు వరకు వరుసగా పుణ్యాహవాచనమంత్రములతో అయిదు సార్లు నీళ్లను చల్లి (2), ఉత్తరాభిముఖముగా కూర్చుండి స్వయముగా మండలములను చేయవలెను. మధ్యలో పదునెనిమిది జానల చతురస్రమును గీయవలెను (3), బిందువు, త్రికోణము, షట్కోణము మరియు వృత్తము అనే ఆకారములను క్రమముగా గీసి, పూజావిధానములో చెప్పిన పద్ధతిలో శంఖమును ముందు ఉంచవలెను (4). ప్రాణాయామమును చేసి, సంకల్పమును చేసి, దేవతలపై ఆధిపత్యము గల పూర్వమునందు చెప్పబడిన అయిదుగురు అతివాహిక (పుణ్య జీవులను స్వర్గాదిలోకములకు గొనిపోయే) దేవతామూర్తులను పూజించవలెను (5). ఉత్తరదిక్కునందు దర్భలను విడిచిపెట్టి నీటిని స్పృశించ వలెను. పశ్చిమదిక్కునందు మొదలిడి తూర్పు దిక్కు వరకు గల మండలముల మధ్యలో పీఠాకారములో పుష్పములనుంచి, ఓం హ్రీం అని పలికి, అగ్నిరూపాం తామతీవాహికదేవతామావాహయామి నమః ( అగ్నిస్వరూపిణియగు ఆ అతివాహికదేవతను నేను ఆవాహన చేసి నమస్కరించుచున్నాను) అని సర్వత్రా

భావన చేయవలెను. ప్రతి మండలమువద్ద స్థాపనము మొదలగు ముద్రలను ప్రదర్శించవలెను.

ప్రాం ప్రీమిత్యాదినా కుర్యాదాసామంగాని చ క్రమాత్।
పాశాంకుశాభయాభీష్టపాణిచంద్రోపలప్రభాః ॥
రక్తాంగులీయకచ్ఛాయరంజితాఖిలదిఙ్ముఖాః।
రక్తాంబరధరా హస్తపదపంకజశోభితాః ॥
త్రినేత్రోల్లాసివదనపూర్ణచంద్రమనోహరాః।
మాణిక్యముకుటో ద్భాసిచంద్రలేఖావతంసితాః ॥
కుండలామృష్టగండాశ్చ పీనోన్నతపయోధరాః।
హారకేయూరకటకకాంచీదామమనోహరాః ॥
తనుమధ్యాః పృథుశ్రోణ్యో రక్తదివ్యాంబరావృతాః।
మాణిక్యమయమంజీరసింజత్పదసరోరుహాః।
పాదాంగులీయకశ్రేణీర్మంజులాతిమనోహరాః ॥
అను గ్రహేణ మూర్త్యైన శివవత్కిం న సాధ్యతే।
తస్మాచ్ఛక్త్యాత్మమూర్తేన సర్వం సాధ్యం మహేశవత్ ॥
సర్వానుగ్రహకర్త్రై వ స్వీకృతాః పంచ మూర్తయః।
సర్వకార్యకరా దివ్యాః పరానుగ్రహతత్పరాః ॥
ఏవం ధ్యాత్వా తు తాస్సర్వా అనుగ్రహపరాశ్శివాః।
పాదయోః పాద్యమేతాసాం దద్యాచ్ఛంఖో దబిందుభిః ॥
హస్తేష్వాచమనీయం చ మౌలిష్వర్ఘ్యం ప్రదాయేత్।
శంఖోదబిందుభిస్తాసాం స్నానకర్మ చ భావయేత్ ॥
రక్తాంబరాణి దివ్యాని సోత్తరీయాణి దాపయేత్।
ముకుటాదీన్యనర్ఘ్యాణి దద్యాదాభరణాని చ ॥
సువాసితం చ శ్రీఖండమక్షతాంశ్చాతిశోభనాన్।
సురభీణి మనోజ్ఞానీ కుసుమాని చ దాపయేత్ ॥

ప్రాం ప్రీం మొదలగు బీజాక్షరములతో ఈ దేవతల అంగన్యాసము ను వరుసగా చేయవలెను. చేతులయందు పాశము, అంకుశము, అభయముద్ర, వరముద్రలను దాల్చినవారు, చంద్రకాంతమాణిక్యముయొక్క ప్రకాశము గలవారు (9), ఎర్రని మణులు పొదిగిన ఉంగరముల కాంతులచే ఎర్రగా చేయబడిన సర్వదిక్కులు గలవారు, ఎర్రని వస్త్రములను దాల్చినవారు, పద్మములవలె శోభిల్లు చేతులు కాళ్లు గలవారు (10), మూడు నేత్రములను కలిగి పూర్ణచంద్రుని వలె మనస్సునకు ఆహ్లాదమును కలిగించు. ముఖములు గలవారు, మాణిక్యములను పొదిగిన కిరీటములతో ప్రకాశించువారు, చంద్రవంకయే శిరోభూషణముగా గలవారు (11), కుండలములచే స్పృశించబడే చెక్కిళ్లు గలవారు, సుందరమగు వక్షస్థలములు గలవారు, హారములు కేయూరములు హస్తాభరణములు బంగరు మొలత్రాడు అనే ఆభరణములచే మనస్సునకు

ఆహ్లాదమును కలిగించువారు (12), సన్నని నడుము విశాలమగు జఘనము గలవారు, ఎర్రని దివ్యమగు కోకలను దాల్చినవారు, మాణిక్యములను పొదిగిన నూపురములతో చిరు శబ్దమును చేయు పద్మములవంటి పాదములు గలవారు, పాదములయందు వ్రేళ్లకు గల అందమైన అంగులీయకములతో మిక్కిలి మనోహరముగా నున్నవారు అగు ఆ దేవతలను ధ్యానించవలెను (13). అనుగ్రహ స్వరూపిణి యగు ఆ దేవతకు శివునకు వలె ఏది సాధ్యము కాదు? కావున, శక్తిస్వరూపిణియగు దేవతామూర్తి మహేశ్వరునివలే సర్వమును సాధించిపెట్టును (14). సర్వకార్యములను చేయునవి, గొప్ప అనుగ్రహమునందు నిమగ్నమైనవి అగు ఈ దేవతామూర్తులను సర్వానుగ్రహములనిచ్చు శివుడు స్వీకరించినాడు (15). అనుగ్రహమును చేయుటలో తత్పరమైనవి, మంగళకరమైనవి అగు ఆ దేవతామూర్తులనందరినీ ఈ విధముగా ధ్యానించి, వారికీ శంఖములోని జలముతో పాదములకు పాద్యమును ఈయవలెను (16), శంఖములోని నీటితో వారికి చేతులకు అర్ఘ్యమును, ఆచమనీయమును ఇచ్చి, శిరస్సులపై అభిషేకమును మానసికముగా చేయవలెను (17). వారికీ ఉత్తరీయముతో కూడిన ఎర్రని వస్త్రములను సమర్పించవలెను. కిరీటము మొదలగు విలువైన ఆభరణములను కూడ ఈయవలెను (18). పరిమళములను వెదజల్లే గంధపు చెక్కను, మిక్కిలి శోభను చేకూర్చే అక్షతలను, పరమళము గలవీ సుందరమైనవి అగు పుష్పములను కూడ సమర్పించవలెను.

ధూపం చ పరమామోదం సాజ్యవర్తి చ దీపకమ్।
సర్వం సమర్పయామీతి ప్రణవం హ్రీముపక్రమాత్ ॥
నమోఽంతం చ తతో దద్యాత్పాయసం మధునాప్లుతమ్।
సాజ్యశర్కరయాఽపూపకదలీగుడపూరితమ్ ॥
ప్రత్యేకం కదలీపత్రే భరితం చ సు వాసితమ్।
భూర్భువస్స్వరితి ప్రోచ్య ప్రోక్షణా దీని కారయేత్ ॥
ఓం హ్రీమితిసముచ్చార్య నైవేద్యం వహ్నిజాయయా।
పానీయం నమ ఇత్యుక్త్వా పరం ప్రేమ్ణాసమర్పయేత్ ॥
తత ఉద్వాసయేత్త్రీ త్వా పూర్వతో మునిసత్తమ।
స్థలం విశోధ్య గండూషాచమనార్ఘ్యాణి దాపయేత్ ॥
తాంబూలం ధూపదీపౌ చ ప్రదక్షిణనమస్కృతీ।
విధాయ ప్రార్థయేదేతాశిరస్యంజలిమాదరాత్ ॥
శ్రీమాతరస్సు ప్రసన్నా యతీం శివపదైషిణమ్।
రక్షణీయం ప్రబ్రువంతు పరమేశపదాబ్దయోః ॥
ఇతి సంప్రార్థ్య తాస్సర్వా విస్పృజ్య చ యథాగతమ్।
తాసాం ప్రసాదముద్ధృత్య కన్యకాభ్యః ప్రదాపయేత్ ॥
గోభ్యో వా జలమధ్యే వా నిక్షిపేనాన్యథా క్వచిత్।
అత్రైవ పార్వణం కుర్యాన్నైకోద్దిష్టం యతేః క్వచిత్ ॥

అత్రాయం పార్వణశ్రాద్ధే నియమః ప్రోచ్యతే మయా।

తం శృణుష్వ మునిశ్రేష్ఠ యేన శ్రేయో భవేత్తతః ॥

కర్తా స్నాత్వా ధృతప్రాణ ఉపవీతీ సమాహితః।

సపవిత్రకరస్త్వస్యాం పుణ్యతిథ్యామితి బ్రువన్ ॥

కరిష్యే పార్వణం శ్రాద్ధమితి సంకల్ప్య చోత్తరే।

దద్యాద్దర్భానుత్తమాంశ్చ హ్యాసనార్థం జలం స్పృశేత్ ॥

తత్రోపవేశయేద్భక్త్యా సాభ్యంగం కృతమజ్జనాన్।

ఆహూయ చతురో విప్రాంశివభక్తాన్ దృఢవ్రతాన్ ॥

ఓం హ్రీం సర్వం సమర్పయామి నమః (సర్వమును సమర్పించుచున్నాను; నమస్కా◌్కారమగుగాక!) అని పలికి, చక్కని సుగంధము గల ధూపమును, నేతిలో తడిపిన వత్తితో దీపమును సమర్పించవలెను. తరువాత తేనెతో చేసిన పాయసమును సమర్పించవలేను. నెయ్యి, పంచదార, అప్పములు, అరటిపళ్లు, బెల్లము మరియు సుగంధద్రవ్యములు అను వాటితో కూడిన నైవేద్యమును ప్రతి ఒక్క దేవతకు ఒక్కొక్క అరటి ఆకులో నింపి, భూర్భువస్సువః అని పలికి, నీటిని చల్లుట మొదలగు విధులను పూర్తి చేయవలెను (20-22). ఓం హ్రీం స్వాహా అని పలికి నైవేద్యమునిడవలెను. తరువాత నమః (నమస్కారమగుగాక!) అని పలికి, శ్రేష్ఠమగు పానీయమును ప్రేమతో సమర్పించవలెను (23). ఓ మహర్షీ! తరువాత ప్రీతిపూర్వకముగా ఉద్వాసన (దేవతలను సాగనంపుట) ను చెప్పవలెను. తూర్పు వైపున మొదలిడి ఆ స్థలమును శుద్ధి చేసి, ఉత్తరాపోశనము, హస్తప్రక్షాళనము మరియు ఆచమనము అనువాటి కొరకై నీటిని ఈయవలెను (24). తాంబూలమును, ధూపదీపములను, ప్రదక్షిణనమస్కారములను సమర్పించి, శిరస్సుపై చేతులను జోడించి, ఈ దేవతలను ప్రార్థించవలెను (25). పూజ్యులైన ఓ తల్లులారా! మీరు అనుగ్రహము గలవారై, శివధామమును కోరే యతిని రక్షించుడు. పరమేశ్వరుని పాదపద్మముల వద్ద ఈతని గురించి మీరు చెప్పేదరు గాక! (26) ఈ విధముగా ప్రార్థించి, ఆ దేవతలనందరినీ వచ్చిన దారిన సాగనంపి, వారి ప్రసాదమును పైకి తీసి, కన్యకలకు ఈయవలెను (27). లేదా, గోవునకు పెట్టవలెను. లేదా, నీటిలో విడిచిపెట్టవలెను. ఎట్టి పరిస్థితులలోనైననూ మరియొక విధముగా దానిని వినియోగించరాదు. సన్న్యాసికి ఈ విధమగు పార్వణకర్మయే గాని, ఏకోద్దిష్టశ్రాద్ధము ( ఒక విశిష్టజీవుని ఉద్దేశించి చేసే శ్రాద్ధము) ఏ కాలమునందైననూ తగదు (28). ఈ విధమగు పార్వణ శ్రాద్ధములోని నియమములను నేను చెప్పెదను. ఓ మహర్షీ! నీవు వినుము. దీని వలన శ్రేయస్సు కలుగును (29). ఈ కర్మను చేయు వ్యక్తి స్నానమును చేసి, ఏకాగ్రమగు మనస్సుతో ప్రాణాయామమును చేసి, యజ్ఞోపవీతమును ధరించి, దర్భతో చేసిన పవిత్రమును చేతియందు ధరించి, అస్యాం పుణ్యతిథ్యాం పార్వణం శ్రాద్ధం కరిష్యే (ఈ పుణ్య తిథినాడు పర్వమునాడు చేసే శ్రాద్ధమును చేసెదను) అని సంకల్పించి, ఉత్తరదిక్కునందు మంచి దర్భలను ఆసనము కొరకై సమర్పించి నీటిని స్పృశించవలెను'(30,31). శివభక్తులు, దృఢమగు వ్రతము గలవారు, అభ్యంగనస్నానమును చేసినవారు అగు నలుగురు బ్రాహ్మణులను భక్తితో ఆహ్వానించి, అక్కడ కూర్చుండబెట్టవలెను.

విశ్వేదేవార్థం భవతా ప్రసాదః క్రియతామితి।
ఆత్మనే భవతా పశ్చాదంతరాత్మన ఇత్యపి ॥
పరమాత్మన ఇత్యేవం ప్రోచ్య ప్రార్థ్య చ తాన్ యతిః।
శ్రద్ధయా వరణం తేషాం కుర్యాద్యాథార్థ్యమాదరాత్ ॥
పాదౌ ప్రక్షాల్య తేషాం తు ప్రాఙ్ముఖానుపవేశ్య చ।
గంధాదిభిరలంకృత్య భోజయేచ్చ శివాగ్రతః ॥
గోమయేనోపలిప్యాత్ర దర్భాన్ ప్రాగగ్రకల్పితాన్।
ఆస్తీర్య సంయతప్రాణః పిండానాం చ ప్రదానకమ్ ॥
కరిష్య ఇతి సంకల్ప్య మండలత్రయమర్చ్య చ।
ఆత్మానమంతరాత్మానం పరమాత్మానమప్యతః ॥
చతుర్థ్యంతం వదన్ పశ్చాదిమం పిండమితీరయన్।
దదామీతి చ సంప్రోచ్య దద్యాత్పిండాన్ స్వభక్తితః ॥
కుశోదకం తతో దద్యాద్యథావిధి విధానతః।
తత ఉత్థాప్య వై కుర్యాత్ప్ర దక్షిణనమస్కృతీ ॥
తతో దత్వా బ్రాహ్మణేభ్యో దక్షిణాం చ యథావిధి।
నారాయణబలిం కుర్యాత్తస్మిన్నేవ స్థలే దినే ॥
రక్షార్థమేవ సర్వత్ర విష్ణోః పూజావిధిస్స్మృతః।
కుర్యాద్విష్ణోర్మహాపూజాం పాయసాన్నం నివేదయేత్ ॥
ద్వాదశాథ సమాహూయ బ్రాహ్మణాన్ వేదపారగాన్।
కేశవాదిభిరభ్యర్చ్య గంధపుష్పాక్షతాదిభిః ॥
ఉపానచ్ఛత్రవస్త్రాదీ దత్వా తేభ్యో యథావిధి।
సంతోషయేన్మహాభక్ష్యా వివిధైర్వచనైశ్శుభైః ॥
ఆస్తీర్య దర్భాన్ పూర్వాగ్రాన్ భూస్స్వాహా చ భువస్సువః।
ప్రణవాది ప్రోచ్య భూమౌ పాయసాన్నం బలిం హరేత్ ॥
ఏకాదశాహసువిధిర్మయా ప్రోక్తో మునీశ్వర।
ద్వాదశాహవిధిం వక్ష్యే శృణుష్వాదరతో ద్విజ ॥
ఇతి శ్రీశివమహాపురాణే కైలాససంహితాయాం
యతీనామేకాదశాహకృత్య వర్ణనం నామ ద్వావింశోఽధ్యాయః ॥

మీరు విశ్వే దేవతల కొరకై ఇచట శ్రాద్ధమును గ్రహించి అనుగ్రహించెదరు గా◌ా◌క! ఆత్మనే అంతరాత్మనే పరమాత్మనే ( ఆత్మ, అంతరాత్మ మరియు పరమాత్మ కొరకు) భవతా ప్రసాదః క్రియతామ్ (మీరు శ్రాద్ధమును గ్రహించి అనుగ్రహించెదరు గాక!) అని పలికి, కర్మను చేయు ఆ యతి వారిని ప్రార్థించి, వారిని యథావిధిగా శ్రద్ధతో ఆదరముతో వరణము చేయవలెను (33,34). వారి పాదములను కడిగి, వారిని తూర్పు ముఖముగా కూర్చుండబెట్టి, గంధము మొదలగు వాటితో అలంకరించి, శివుని యెదుట వారిని భుజింపజేయ వలెను (35). ఆ స్థానమును గోమయముతో అలికి, తూర్పు వైపు కొనలు ఉండునట్లుగా దర్భలను పరచి, ప్రాణాయామమును చేసి, పిండానాం ప్రదానకం కరిష్యే (పిండములను సమర్పించెదను) అని సంకల్పించి, మూడు మండలములను, ఆత్మను అంతరాత్మను మరియు పరమాత్మను పూజించి {36, 37), ఆత్మనే అంతరాత్మనే పరమాత్మనే ఇమం పిండం దదామి (ఆత్మ అంతరాత్మ పరమాత్మల కొరకు ఈ పిండమునిచ్చుచున్నాను) అని పలుకుతూ పిండములను భక్తితో సమర్పించవలెను (38). తరువాత యథావిధిగా దర్భజలమును ఇచ్చి, వారు లేచి నిలబడిన తరువాత ప్రదక్షిణము చేసి నమస్కరించవలెను (39). తరువాత యథావిధిగా బ్రాహ్మణులకు దక్షిణనిచ్చి, అదే స్థలములో అదే రోజున నారాయణబలి (నారాయణునకు నైవేద్యమునిడుట) నీ ఈయవలెను (40) సర్వదేశములలో మరియు కాలములలో రక్షణను పొందుట కొరకై విష్ణువును పూజించవలెనని మహర్షులు చెప్పుచున్నారు. కావున, విష్ణువును ఉద్దేశించి మహాపూజను చేసి పాయసాన్నమును నైవేద్యము పెట్టవలెను (41). తరువాత వేదవేత్తలైన పన్నెండు మంది బ్రాహ్మణులను ఆహ్వానించి, కేశవనామములతో గంధమును పుష్పములను మరియు అక్షతలను సమర్పించి పూజించి (42), చెప్పులు గొడుగు మరియు వస్త్రములు మొదలగు వాటిని వారికి యథావిధిగా సమర్పించి, మహాభక్తితో అనేకములగు మధురవచనములను పలికి, వారిని సంతోషపెట్టవలెను (43). తూర్పు వైపు కొనలు ఉండునట్లుగా దర్భలను పరచి, ఓం భూస్స్వాహా, ఓం భువస్స్వాహా, ఓం సువస్స్వాహా అని పలించి, సేలపై పాయసాన్నమును బలి ( ఆహారము) గా ఈయవలెను ( 44), ఓ మహర్షీ! పదకొండవనాడు చేయదగిన పవిత్రమగు విధిని గురించి నేను నీకు చెప్పియున్నాను. ఓ బ్రాహ్మణా! పన్నెండవ నాడు చేయదగిన విధిని గురించి చెప్పెదను. ఆదరముతో వినుము.

శ్రీ శివమహాపురాణములోని కైలాససంహితయందు సన్యాసికి పదకొండవనాడు చేయదగిన కృత్యములను వర్ణించే ఇరుపదీ రెండవ అధ్యాయము ముగిసినది.

# 23 - సన్న్యాసికి పన్నెండవనాడు చేయదగిన కృత్యము

శ్రీసుబ్రహ్మణ్య ఉవాచ।

ద్వాదశాహే సముత్థాయ ప్రాతస్స్నాత్వా కృతాహ్నికః।
శివభక్తాన్ యతీన్ వాపి బ్రాహ్మణాన్ వా శివప్రియాన్ ॥
నిమంత్ర్య తాన్ సమాహూయ మధ్యాహ్నే చాప్లుతాన్ శుచీన్।
విధివద్భోజయేద్భక్త్యా స్వాద్వన్నైర్వివిధైశ్శుభైః ॥
సన్నిధౌ పరమేశస్య పంచావరణమార్గతః।
పూజయేత్తత్ర సంస్థాప్య ప్రాణానాయమ్య వాగ్యతః ॥
మహాసంకల్పమార్గేణ సంకల్ప్యాస్మద్గురోరిహ।
పూజాం కరిష్య ఇత్యుక్త్వా తతో దర్భానుపస్పృశేత్ ॥
పాదౌ ప్రక్షాల్య చాచమ్య స్వయం కర్తా చ వాగ్యతః।
స్థాపయేదాసనే తాన్ వై ప్రాఙ్ముఖాన్ భస్మభూషితాన్ ॥
సదాశివాదిక్రమతో ధ్యాయేదష్టౌ చ తత్ర తాన్।
పరయా సంభావనయేతరానపి మునే ద్విజాన్ ॥
పరమేష్ఠిగురుం ధ్యాయేత్సాంబబుద్ధ్యా స్వనామతః।
గురుం చ పరమం తస్మాత్పరాత్పరగురుం తతః ॥
ఇదమాసనమిత్యుక్త్వా చాసనాని ప్రకల్పయేత్।
ప్రణవాది ద్వితీయాంతే స్వస్య నామ సముచ్చరన్ ॥
ఆవాహయామి నమ ఇత్యావాహ్యార్ఘ్యోదకేన తు।
పాద్యమాచమనం చార్ఘ్యం వస్త్ర గంధాక్షతానపి ॥
దత్త్వా పుష్పైరలంకృత్య ప్రణవాద్యష్టకామభిః।
సచతుర్థీనమో ఒ ం తైశ్చ సుగంధకుసుమైస్తతః ॥
ధూపదీపౌ హి దత్త్వా చ సకలారాధనం కృతమ్।
సంపూర్ణమస్త్వితి ప్రోచ్య నమస్కుర్యాత్సముత్థితః ॥

శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఇట్లు చెప్పెను -

సన్న్యాసి మరణించిననాటినుండి పన్నెండవ రోజున విధిని నిర్వహించే కర్త ఉదయమే నిద్ర లేచి, స్నానమును చేసి, నిత్యకర్మలను చేసుకొని, శివభక్తులగు యతులను గానీ, లేదా శివునకు ప్రియులగు బ్రాహ్మణులను గాని (1), పూర్వమే నియంత్రింపబడియున్నవారిని ఆహ్వానించి, వారు స్నానము చేసిన తరువాత మధ్యాహ్నమునందు వారికి భక్తితో వివిధములగు శుభకరములైన ఆహారపదార్థములను యథావిధిగా వడ్డించి, వారిచే భుజింపజేయ వలెను (2), వారిని పరమేశ్వరసన్నిధిలో అచట కూర్చుండబెట్టి పంచవరణవిధానములో

పూజించవలెను. ప్రాణాయామమును చేసి, వాఙ్నియమము గలవాడై (3), మహాసంకల్పమును చెప్పి, అస్మద్గురోరిహ పూజాం కరిష్యే ( ఇచట మా గురువును పూజించేదను) అని సంకల్పించి, తరువాత. దర్భలను స్పృశించవలెను (4). వారి కాళ్లను కడిగి, తాను స్వయముగా ఆచమనమును చేసి, ప్రాజియమము గలవాడై, భస్మను అలంకరించుకొనియున్న ఆ బ్రాహ్మణులను ఆసనములయందు తూర్పు ముఖముగా కూర్చుండబెట్టవలెను (5). ఓ మునీ! సదాశివునితో మొదలిడి వరుసగా ఎనిమిది నామములను ధ్యానించవలెను. ఆ బ్రాహ్మణులను మరియు అచట ఉన్న ఇతరులను కూడ గొప్పగా మర్యాద చేయవలెను (6), గురువు, పరమగురువు, పరాత్పర గురువు, పరమేష్ఠి గురువు అను నాలుగు గురువులు గలరు. కర్త తన పేరును ఉచ్చరించి, తన గురువును సాంబమూర్తి అనే భావనతో ధ్యానించవలెను. తరువాత తన గురువుయొక్క గురువును, మరియు పరాత్పరగురువు (సంప్రదాయప్రవర్తకుడగు ఆచార్యుడు) ను ధ్యానించవలెను (7). ఇదమాసనమ్ ( ఇది ఆసనము) అని పలికి, ఓంకారమును మరియు ద్వితీయావిభక్తితో తన పేరును ఉచ్చరించి, ఆసనములను ఈయవలెను (8), ఆవాహయామి నమః (నేను ఆవాహన చేయుచున్నాను, నమస్కారమగుగాక!) అని పలికి, పవిత్రమగు ఉదకముతో పాద్యమును, అర్ఘ్యమును మరియు ఆచమనీయమును సమర్పించి, వస్త్రమును, గంధమును మరియు అక్షతలను కూడ (9) సమర్పించి, పుష్పములతో అలంకరించి, ఓంకారముతో మొదలిడి ఎనిమిది నామములను చతుర్థి విభక్తితో చెప్పి నమః (నమస్కారమగుగాక!) తో పూర్తి చేసి, తరువాత పరిమళభరితములగు పూవులతో పూజించవలెను (10). ధూపదీపములను సమర్పించి, సకలారాధనం కృతమ్, సంపూర్ణమస్తు (సకలములగు ఆరాధనలను చేసితిని, ఈ కర్మ పరిపూర్ణమగుగాక!) అని పలికి, లేచి నిలబడి నమస్కరించవలెను.

**పాత్రాణి కదలీపత్రాణ్యాస్తీర్యాద్భిర్విశోధ్య చ।**
**శుద్ధాన్నపాయసాపూపసూపవ్యంజనపూర్వకమ్ ॥**
**దత్త్వా పదార్థాన్ కదలీనాలికేరగుడాన్వితాన్।**
**పాత్రాసనాని చ పృథగ్దద్యాత్సంప్రోచ్య చ క్రమాత్ ॥**
**పరిషిచ్య చ సంప్రోక్ష్య విష్ణో హవ్యమితీ బ్రువన్।**
**రక్షస్వేతి కరస్పర్శం కారయిత్వా సముత్థితః ॥**
**ఆపోశనం సమర్ప్యాథ ప్రార్థయేత్తానిదం ప్రతి।**
**సదాశివాదయః ప్రీతా వరదాశ్చ భవంతు మే ॥**
**యే దేవా ఇతి చ తతో జప్త్వేదం సాక్షతం త్యజేత్।**
**నమస్కృత్య సముత్థాయ సర్వత్రామృతమస్త్వితి ॥**
**ఉక్త్వా ప్రసాద్య చ జపన్ గణానాం త్వేత్యుపక్రమాత్।**
**వేదాదీన్ రుద్రచమకౌ రుద్రసూక్తం చ పంచ చ ॥**
**విప్రాణాం భోజనాంతే తు యావన్మంత్రాంశ్చ సాక్షతాన్।**
**దత్త్వోత్తరాపోశనం చ హస్తాంఘ్రిముఖశోధనమ్ ॥**

కృత్వాఽఽచాంతాన్ స్వాసనేషు స్థాపయిత్వా యథాసుఖమ్।

శుద్ధోదకం ప్రదాయాథ కర్పూరాది యథోదితమ్ ॥

ముఖవాసం దక్షిణాం చ పాదుకాసనపత్రకమ్।

వ్యజనం ఫలకాన్ దండం వైణవం చ ప్రదాయ తాన్ ॥

ప్రదక్షిణనమస్కారైస్సంతోష్యాశిషమావహేత్।

పునః ప్రణమ్య సంప్రార్థ్య గురుభక్తిమచంచలామ్ ॥

అరటి ఆకులను భోజనపాత్రలుగా వాడవలెను. వాటిని నీటితో కడిగి, పరిశుభ్రమగు అన్నమును, పాయసమును, అప్పములను, పులుసును, పచ్చడిని (12), అరటి పళ్లను, కొబ్బరి ముక్కలను మరియు బెల్లమును వడ్డించవలెను. ఈ అరటి ఆకుల క్రింద వేర్వేరుగా దర్భలను వేయవలెను. వాటి చుట్టూ పరిషేచనమును చేసి (నీటిని చుట్టూ సన్నని ధారగా పోసి), విష్ణో హవ్యం రక్షస్వ ( ఓ విష్ణూ! ఆహుతిద్రవ్యమును రక్షించుము అని పలికి వరుసలో నీటితో సంప్రోక్షించవలెను. వాటిని ఆ బ్రాహ్మణులు తమ మధ్య వ్రేలితో స్పృశించిన తరువాత కర్త లేచి నిలబడవలెను (13, 14). తరువాత వారి చేతులలో ఉదకమును వేసి, వారిని ఇట్లు ప్రార్థించవలెను: సదాశివుడు మొదలగు దేవతలు నాయందు ప్రీతి గలవారై నాకు వరములనిచ్చెదరు గాక! (15) తరువాత యే దేవాః --- అని మొదలయ్యే మంత్రమును జపించి, నమస్కరించి లేచి నిలబడి సర్వత్రామృతమస్తు ( అంతటా అమృతమగుగాక!) అని పలికి అక్షతలను విడిచిపెట్ట వలెను. వారిని ఈ విధముగా ప్రసన్నులను చేసి, గణానాం త్వా (గణములకు ప్రభువగు నిన్ను) అను మంత్రముతో ఆరంభించి, నాలుగు వేదముల మొదటి మంత్రములను, నమకచమకములను, రుద్రసూక్తమును, పంచబ్రహ్మమంత్రములను జపించవలెను (16, 17). ఈ మంత్రములను జపించునంత లో ఆ బ్రాహ్మణుల భోజనము పూర్తి యగును. వారికి అక్షతలతో పాటు ఉత్తరాపోశనమునిచ్చి (భోజనము అయిన తరువాత నీటిని ఇచ్చుట), వారికి చేతులను ముఖమును కాళ్ళను కడుగుకొనుటకు నీటిని ఏర్పాటు చేసి, వారు ఆచమనము చేసిన తరువాత వారి వారి ఆసనములయందు సుఖముగా కూర్చుండబెట్టి, శుభ్రమగు నీటిని ఇచ్చి, తరువాత కర్పూరము మొదలగు వాటిని, తాంబూలమును మరియు దక్షిణను ఇంతకు ముందు చెప్పిన విధముగా ఈయవలెను. వారికి చెప్పులను, ఆసనమును, తమలపాకులను, విసనకర్రను, బల్లలను, వెదురు కర్రను కూడ ఈయవలెను (18-20). వారికి ప్రదక్షిణము చేసి నమస్కారముతో వారిని సంతోషపెట్టి, ఆశీస్సులను స్వీకరించవలెను. మరల వారికి నమస్కరించి చలనము లేని గురుభక్తిని అనుగ్రహించుడని ప్రార్థించవలెను.

సదాశివాదయః ప్రీతా గచ్ఛంతు చ యథాసుఖమ్।
ఇత్యుద్వాస్య ద్వారదేశావధి సమ్యగను వ్రజన్ ॥
నిరుద్ధస్తైః పరివృత్య ద్వాఃస్థైర్విపై శ్చ బంధుభిః।
దీనానాథైశ్చ సహితో భుక్త్వా తిష్ఠేద్య థాసుఖమ్ ॥
వికృతం న భవేత్క్వాపి సత్యం సత్యం పునః పునః।
ప్రత్యబ్దమేవం కుర్వాణో గుర్వారాధనముత్తమమ్।
ఇహ భుక్త్వా మహాభోగాన్ శివలోకమవాప్నుయాత్ ॥

సదాశివుడు మొదలగు దేవతలు ప్రీతిని పొందినవారై సుఖముగా వెళ్లిదరు గాక! అని ఉద్వాసనను చెప్పి, ఆ బ్రాహ్మణులను అనుసరిస్తూ ద్వారము వరకు వెళ్లవలెను (22). ద్వారము వద్ద తిరిగి వెళ్లుడని వారు చెప్పిన తరువాత వెనుకకు మరలి వచ్చి, బ్రాహ్మణులతో, బంధువులతో, దీనులతో మరియు అనాథులతో కలిసి భోజనమును చేసి సుఖముగా నుండవలెను (23). ఈ ప్రక్రియలో ఎక్కడైననూ లోపము జరుగరాదు. ఇది ముమ్మాటికీ యథార్థము. ప్రతి సంవత్సరము ఈ విధముగా గురువుయొక్క ఉత్తమమగు ఆరాధనను చేయు వ్యక్తి ఇహలోకములో గొప్ప భోగములననుభవించి, శివలోకమును పొందును.

సూత ఉవాచ।

ఏవం కృతానుగ్రహమాత్మశిష్యం శ్రీవామదేవం మునివర్యముక్త్వా।
ప్రసన్నధీః జ్ఞానివరో మహాత్మా కృత్వా పరానుగ్రహమాశు దేవః ॥
యన్నైమిషారణ్యమునీశ్వరాణాం ప్రోక్తం పురా వ్యాసమునీశ్వరేణ।
తస్మాదసావాదిగురుర్భవాంస్తు ద్వితీయ ఆర్యో భువనే ప్రసిద్ధః ॥
శ్రుత్వా మునీంద్రో భవతో ముఖాబ్జాత్సనత్కుమారశ్శివభక్తిపూర్ణః।
వ్యాసాయ వక్తా స చ శైవవర్యశ్శుకాయ వక్తా భవితా చ పూర్ణః ॥
ప్రత్యేకం మునిశార్దూలం శిష్యవర్గచతుష్టయమ్।
వేదాధ్యయనసంవృత్తం ధర్మస్థాపనపూర్వకమ్ ॥
వైశంపాయన ఏవ స్యాత్పైలో జైమినిరేవ చ।
సుమంతుశ్చేతి చత్వారో వ్యాసశిష్యా మహౌజసః ॥
అగస్త్యశ్చ పులస్త్య శ్చ పులహః క్రతురేవ చ।
తవ శిష్యా మహాత్మానో వామదేవ మహామునే ॥
సనకశ్చ సనందశ్చ సనాతనమునిస్తతః।
సనత్సుజాత ఇత్యేతే యోగివర్యాశ్శివప్రియాః ॥
సనత్కుమారశిష్యాస్తే సర్వవేదార్థవిత్తమాః।
గురుశ్చ పరమశ్చైవ పరాత్పరగురుస్తతః।
పరమేష్ఠిగురుశ్చైతే పూజ్యాస్స్యుశ్శుకయోగినః ॥
ఇదం ప్రణవవిజ్ఞానం స్థితం వర్గచతుష్టయే।
సర్వోత్కృష్టనిదానం చ కాశ్యాం సన్ముక్తికారణమ్ ॥

ఏతన్మండలమద్భుతం పరశివాధిష్ఠానరూపం సదా
వేదాంతార్థవిచారపూర్ణమతిభిః పూజ్యం యతీంద్రైః పరమ్।
వేదాదిప్రవిభాగకల్పితమహాకాశాదినావ్యావృతం త్వత్సంతోషకరం
తథాస్తు జగతాం శ్రేయస్కరం శ్రీ ప్రదమ్ ॥
ఇదం రహస్యం పరమం శివోదితం వేదాంతసిద్ధాంతవినిశ్చితం పరమ్।
మత్తః శ్రుతం యద్భవతా తతో మునే భవన్మతం ప్రాజ్ఞతమా వదంతి ॥

సూతుడు ఇట్లు పలికెను –

ప్రసన్నమగు మనస్సు గలవాడు, జ్ఞానులలో శ్రేష్ఠుడు, మహాత్ముడు అగు స్కందదేవుడు ఈ విధముగా అనుగ్రహించి తన శిష్యునిగా చేసుకొనియున్న వామదేవమహర్షితో ఇట్లు పలికి, సర్వోత్కృష్టమగు అనుగ్రహమును చూపుతూ వెంటనే ఇట్లు పలికెను (25). పూర్వము వ్యాసమహర్షి ఈ జ్ఞానమును నైమిషారణ్యమునందలి మహర్షులకు చెప్పియుండెను. కావుననే, ఆయన జగత్తునకు మొదటి గురువు. పూజ్యుడవగు నీవు లోకములో రెండవ గురువుగా ప్రసిద్ధిని పొందగలవు (26). నీ ముఖపద్మమునుండి దీనిని విని శివభక్తితో నిండిన సనత్కుమారమహర్షి వ్యాసునకు చెప్పగలడు, ఆ శివభక్తాగ్రగణ్యుడు శుకునకు బోధించి పూర్ణుడు కాగలడు (27). వ్యాసుడు నలుగురు మహర్షులను తన శిష్యులుగా చేసుకొని వారికి ఒక్కొక్క వేదమును బోధించి వారి ద్వారా లోకములో ధర్మమును స్థాపించును (28). వైశంపాయనుడు, పైలుడు, జైమిని, సుమంతుడు అను మహాతేజశ్శాలురగు నలుగురు వ్యాసుని శిష్యులు (29). ఓ వామదేవమహర్షి! అగస్త్యుడు, పులస్త్యుడు, పులహుడు, క్రతువు అను మహాత్ములు నీకు శిష్యులు (30). యోగశ్రేష్ఠులు, శివునకు ప్రియమైనవారు, వేదముల సారమునంతనూ తెలిసినవారిలో ఉత్తములు అగు సనక, సనందన, సనాతన, సనత్సుజాతులనే మహర్షులు సనత్కుమారుని శిష్యులు. ఈ విధముగా శుకయోగియొక్క గురువు (వ్యాసుడు), పరమగురువు (సనత్కుమారుడు), పరమేష్ఠిగురువు(వామదేవమహర్షి) మరియు పరాత్పరగురువు (కుమారస్వామి) అనువారు పూజింపదగినవారు (31,32). కాశీయందు సద్రూపమగు ముక్తికి కారణమైనది, సమస్తవిధముల ఔన్నత్యమునకు హేతువు అయినది ఆగు ఈ ఓంకారవిజ్ఞానము నాలుగు పురుషార్థముల యందు ఉన్నది (వాటికి హేతువు అగును) (33). అద్భుతమైనది, సర్వకాలములలో ఆ పరమశివునకు నివాసస్థానము అయినది, ఉపనిషత్తుల తాత్పర్యమును విచారించుటచే పూర్ణమైన మనస్సు గల యతిశ్రేష్ఠులచే విశేషముగా ఆరాధింపబడునది, వేదకర్తయగు పరమేశ్వరునిలో భాగమైన మాయాశక్తియందు కల్పించబడిన ఆకాశము మొదలగు పంచమహాభూతములచే చుట్టు వారబడియున్నది అగు ఈ మండలము నీకు సంతోషమును, జగత్తులకు శ్రేయస్సును కలిగించి, సంపదలనిచ్చును (34). ఓ మునీ! పరమరహస్యము, శివునిచే చెప్పబడినది, ఉపనిషత్సిద్ధాంతమునందు నిశ్చయించబడి యున్నది అగు ఈ జ్ఞానమును నీవు నానుండి వినియుంటివి. కావున, గొప్ప బుద్ధిమంతులు దీనిని నీ మతమని వర్ణించెదరు.

తస్మాదనేనైవ పథా గతశ్శివం శివోஉహమస్మీతి శివో భవేద్యతిః।
పితామహాదిప్రవిభాగముక్తయే నద్యో యథా సింధుమిమాః ప్రయాంతి ॥

ఏవం మునీశ్వరాయైతదుపదిశ్య సురేశ్వరః।
సంస్కృత్య చరణాంభోజే పిత్రోస్సర్వసురార్చితే ॥

కైలాసశిఖరం ప్రాప కుమారశ్శిఖరావృతమ్।
రాజితం పరమాశ్చర్యం దివ్య జ్ఞానప్రదో గురుః ॥

వామదేవోஉపి సచ్ఛిష్యైసంవృతశ్శిఖివాహనమ్।
సంప్రణమ్య జగామాశు కైలాసం పరమాద్భుతమ్ ॥

గత్వా కైలాసశిఖరం ప్రాప్యేశనికటం మునిః।
దదర్శ మోక్షదం మాయానాశం చరణమీశయోః ॥

భక్త్యా చార్పితసర్వాంగో విస్మృత్య స్వం కలేవరమ్।
పపాత సన్నిధౌ భూయో భూయో నత్వా సముత్థితః ॥

తతో బహువిధైః స్తోత్ర ర్వేదాగమరసోత్కటైః।
తుష్టావ పరమేశానం సాంబికం ససుతం మునిః ॥

నిధాయ చరణాంభోజం దేవదేవ్యోస్స్వమూర్ధని।
పూర్ణానుగ్రహమాసాద్య తత్రైవ న్యవసత్సుఖమ్ ॥

భవంతోஉపి విదిత్వైవం ప్రణవార్థం మహేశ్వరమ్।
వేదగుహ్యం చ సర్వస్వం తారకం బ్రహ్మ ముక్తిదమ్ ॥

అత్రైవ సుఖమాసీనాః శ్రీవిశ్వేశ్వరపాదయోః।
సాయుజ్యరూపామతులాం భజధ్వం ముక్తిముత్తమామ్ ॥

అహం గురుపదాంభోజసేవాయై బాదరాశ్రమమ్।
గమిష్యే భవతాం భూయస్సత్సంభాషణమస్తు మే ॥

ఇతి శ్రీశివమహాపురాణే కైలాససంహితాయాం ద్వాదశాహకృత్యవర్ణనం నామ త్రయోవింశోஉధ్యాయః ॥

॥సమాప్తేయం షష్ఠీ కైలాససంహితా ॥

కావున, యతి ఇదే మార్గములో పయనించి, శివోశ్హమస్మి (నేను శివుడనే అగుచు◌న్నాను) అని ధ్యానించి, నదులు సముద్రమును చేరు విధముగా శివుని చేరుకొని శివుడు అగును. బ్రహ్మతో మొదలయ్యే ఈ ద్వైతప్రపంచమునుండి ఆతడు ముక్తిని పొందును (36). దేవతలకు ప్రభువు, దివ్యజ్ఞానమునిచ్చే గురువు అగు కుమారస్వామి ఈ విధముగా వామదేవమహర్షికి ఈ జ్ఞానమును ఉపదేశించి, సకలదేవతలచే ఆరాధించబడే తన తల్లిదండ్రుల పాదపద్మములను స్మరించి, వెండి శిఖరములతో కూడి పరమాశ్చర్యమును కలిగించు కైలాసపర్వతముయొక్క శిఖరమును చేరెను (37,38). వామదేవుడు కూడ మంచి శిష్యులతో కూడినవాడై, మయూరవాహనుడగు కుమారస్వామికి చక్కగా ప్రణమిల్లి, వెంటనే పరమాశ్చర్యకరమగు కైలాసమునకు వెళ్లెను (39). ఆ ముని కైలాసశిఖరమునకు వెళ్లి, ఈశ్వరుని సమీపమును చేరి, మాయను నశింపజేసి మోక్షమునిచ్చే పార్వతీపరమేశ్వరుల పాదములను దర్శించెను (40). ఆయన భక్తితో నిండిపోయిన సకలావయవములు గలవాడై, తన దేహమును మరచి, శివుని సన్నిధిలో పలుమార్లు సాష్టాంగముగా ప్రణమిల్లి లేచి నిలబడెను (41). తరువాత ఆ ముని జగన్మాతతో మరియు పుత్రులతో కూడియున్న పరమేశ్వరుని అనేకరకములైన వేదశాస్త్ర ముల సారముతో నిండి గంభీరముగా నున్న స్తోత్రములతో స్తుతించెను (42). ఆయన పార్వతీపరమేశ్వరుల పాదపద్మములను తన శిరస్సుపై దాల్చి, పూర్ణమగు అనుగ్రహమును సంపాదించి అచటనే సుఖముగా నివసించెను (43). మీరు కూడా ఇదే విధముగా ఓంకారముయొక్క అర్థము, వేదముల రహస్యము, సర్వస్వరూపము, సంసారతారకము, పరంబ్రహ్మము అగు మహేశ్వరతత్త్వమును తెలుసుకొనుడు (44). మీరు ఇక్కడనే సుఖముగా నున్నవారై, శ్రీవిశ్వేశ్వరుని పాదపద్మముల సాయుజ్యము అనే రూపములో నున్న సాటిలేని ఉత్తమమగు ముక్తిని సేవించుడు (45). నేను గురువుయొక్క పాదపద్మములను సేవించుటకై బదరికాశ్రమమునకు వెళ్లేదను. నాకు మరల మీతో మంచి సంభాషణము కలుగుగాక!

శ్రీశివమహాపురాణములోని కైలాససంహితయందు సన్న్యాసికి పన్నెండవ రోజు చేయుదగిన కృత్యములను వర్ణించే ఇరువది మూడవ అధ్యాయము ముగిసినది.

శ్రీ శివమహాపురాణములో ఆరవదియగు కైలాససంహిత ముగిసినది.

॥ శ్రీకృష్ణార్పణమస్తు ॥

॥ శ్రీ సాంబ సదాశివార్పణమస్తు ॥